ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
23-3-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 52 పేజీలు: 16 వెల: 6.50

ప్రధాని మోడీకి భూటాన్ అత్యున్నత పురస్కారం 5లో

ట్రంప్ ఆస్తుల స్వాధీనానికి చర్యలు

## పేదరిక నిర్మూలన దిశగా
# నూతన మేనిఫెస్టో



ఐదేళ్లలో ఇప్పటి వరకు రూ.1లక్ష53వేల కోట్లు విలువగల 30,65,315 ఇళ్ల స్థలాలు పంపిణీ

రూ.32,909 కోట్లతో జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు

66లక్షల,35వేల మంది లబ్ధిదారులకు వైఎస్సార్ పెన్షన్

నవరత్నాలు కొనసాగిస్తూ సామాజిక భద్రతా వలయం రూపకల్పన: సిఎం జగన్

**విజయవాడ,మార్చి22,ప్రభాతవార్త:** ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వారి అవసరాలను తీర్చడానికి మన ప్రభుత్వం విశేష కృషి చేసిందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.పేదల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వారి కోసం ఒక బలమైన సామాజిక భద్రతా వలయాన్ని రూపొందించిందన్నారు.ఆ దిశలో మన గత ఎన్నికల వాగ్దానంలోని నవరత్నాలు పథకాలను కొనసాగిస్తూ, పేదరిక నిర్మూలన దిశలో నూతన మేనిపెస్టో రూపొందిస్తున్నామన్నారు. ఎన్నికలకు కార్యకర్తలను సన్నద్ధం చేసే దిశలో సీఎం జగన్ తన కార్యాలయం నుంచి రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల వారికి విస్తృతంగా స్థాయిలో వర్చువల్‌గా, మౌఖికంగా సూచనలు అందిస్తున్నారు.ఈ క్రమంలో శుక్రవారం క్యాంపు కార్యాలయంలో తనను కలుసుకున్న ఆయా జిల్లా నాయ కులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవానికి ఆస్తి హక్కు కల్పించే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు.నివేశన స్థలం,ఇంటి నిర్మాణం,సంక్షేమ ఫించనులు, ప్రజాపంపిణీ వ్యవస్థ(పీడీఎస్) ద్వారా ఇంటింటికి రేషన్‌ను పంపిణీ చేస్తున్నామన్నారు.వివిధ పథకాల ద్వారా సామాన్యులకు ఆర్థిక మద్దతును ఇస్తోందన్నారు.ఈ కృషి పేదరికాన్ని దాని మూలల నుండి నిర్మూలించాలనే తపన, నిబద్ధతను గట్టిగా చెబుతుందన్నారు.గత ప్రభుత్వం తన ఐదేళ్ళ కాలంలో 4,63,697 ఇళ్ళ పట్టాలు మాత్రమే పంపిణీ చేసిందన్నారు.మన ప్రభుత్వం 2019నుంచి ఇప్పటి వరకు రూ.1లక్ష53 వేల కోట్లు విలువగల 30,65,315 ఇళ్ళ స్థలాలను ఇచ్చిందన్నారు. పేదలందరికి ఇళ్ళ పథకం ద్వారా మా ప్రభుత్వం ప్రతి లబ్ధిదారునికి ఇంటి ఖర్చుకు రూ.1.80లక్షలు ఇవ్వడమే కాకుండా మౌలిక సదుపాయాల కల్పనకు ఒక్కో ఇంటికి రూ 6.90లక్షలు కేటాయించిందన్నారు.దీని వలన గృహనిర్మాణ పనుల్లో వేగం పుంజుకుందన్నారు.ఈ పథకం కింద 22 లక్షల ఇళ్ళు కేటాయించామన్నారు.వాటిలో దాదాపు 10లక్షల ఇళ్ళు పూర్తయ్యాయన్నారు. మిగిలిన ఇళ్ళను 2024 డిసెంబరు నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నాయన్నారు.తమ ప్రభుత్వం రూ.32,909 కోట్లు అంచనా వ్యయంతో వైఎస్సార్ జగనన్న కాలనీల్లో మంచినీటి సరఫరా, విద్యుత్తు,రోడ్లు మొదలైన మౌలిక సదుపాయాలు కల్పించి ఆదర్శ గ్రూపులుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.వైఎస్సార్ జగనన్న కాలనీల్లో కాలనీల్లో ఇప్పటి వరకు 1,62,538 మంది లబ్దిదారులు నివాసముంటున్నారన్నారు.ఎలాంటి వివక్ష లేకుండా అన్ని సంక్షేమ పథకాల అర్హులందరికి అందాలనే ప్రభుత్వ విధానానికి అనుగుణంగా,ఎలాంటి అవకతవకలు లేకుండా ప్రయోజనాలు అందేలా చూడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామ,వార్డు సచివాలయాలు, వాలంటీర్లు ద్వారా ప్రత్యక్ష నగదు బదిలీ పథకం విధానంలో అమలు చేస్తోంది.కులం,మతం,ఇతరంశాలతో సంబంధం లేకుండా ప్రయోజనాలు అందరికి చేరేలా చేస్తుందన్నారు. ప్రత్యక్ష నగదు బదిలీ పథకం,సంక్షేమ కార్యక్రమాల వలన కోవిడ్-19 మహమ్మారి సమయంలో కలిగిన ఆర్థిక ఇబ్బందుల నుండి ప్రజలకు భరోసానిచ్చి రక్షణ కల్పించామన్నారు. ప్రభుత్వ దార్శినికతను సాకారం చేసి దేశానికే ఆదర్శంగా నిలిపేందుకు నిస్వార్థంగా, అవిశ్రాంతంగా పనిచేసిన గ్రామ,వార్డు సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లుకు మనం కృతజ్ఞులుగా ఉండాలన్నారు.వారి సేవలను అడ్డుకోవాలని విపక్షాలు ప్రయత్నిస్తున్నాయి.అయినప్పటికి సంక్షేమ కార్యక్రమాలు మనం కొనసాగి స్తామన్నారు.ఎన్నికల నిబంధనలను అతిక్రమించకుండా ప్రతి సంక్షేమ కార్యక్రమం అమలవుతుందన్నారు. గత అయిదేళ్ళ కాల వ్యవధిలో తమ ప్రభుత్వం ప్రత్యక్ష నగదు బదిలీ పథకం (డిబిటి) ద్వారా రూ.2.53 లక్షల కోట్లను ఇతర పథకాల ద్వారా రూ.1.68లక్షల కోట్లను బదిలీ చేసామన్నారు.గత అయిదేళ్ళలో రూ.4,21లక్షల కోట్లను ప్రజలకు బదిలీ చేసామన్నారు. విజయవంతమైన,సమగ్రమైన ఈ ప్రత్యక్ష, ఇతర పథకాల అమలుకారణంగా లక్షలాది కుటుంబాలను పేదరికం >>2



శుక్రవారం న్యూఢిల్లీలో సిఎం కేజ్రీవాల్‌ను ఇడి కార్యాలయానికి తరలిస్తున్న అధికారులు

ఢిల్లీ లిక్కర్ స్కాం..సిఎం కేజ్రీవాల్‌కు
# ఆరు రోజుల కస్టడీ

ఇడి కార్యాలయానికి తరలింపు

జైల్లో వున్నా నా జీవితం ప్రజలకే అంకితం: ఢిల్లీ సిఎం

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయిన ఆ రాష్ట్రముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఈ నెల 28వ తేదీ వరకు ఈడీ కస్టడీ ఇస్తూ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారంరాత్రి ఆదేశాలు జారీ చేసింది. కేజ్రీవాల్ కస్టడీ గురించి శుక్రవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు అటు ఈడీ తరపు న్యాయవాదులు ఇటు కేజ్రీవాల్ తరపు న్యాయవాదుల మధ్య హోరాహోరీగా వాదనలు జరిగిన తరువాత రాత్రి ఎనిమిదిన్నర గంటల సమయంలో రౌస్ అవెన్యూకోర్టు ఈ ఆదేశాలను జారీ చేసింది. రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశాలు వెలువడిన వెంటనే ఈడీ అధికారులు కేజ్రీవాల్‌ను ఈడీ ప్రధాన కార్యాలయానికి భారీ భద్రత మధ్య తరలించారు. మరోవైపు ఈడీ కస్టడీలో వున్న కేజ్రీవాల్ కీలక వ్యా ఖ్యలు చేశారు. తాను జైల్లో వున్నా ఎక్కడ వున్నా తన జీవితం ప్రజలకే అంకితమని తెలిపారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో గురువారం రాత్రి అరెస్టయిన ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ను శుక్రవారం మధ్యాహ్నం ఈడీ అధికారులు భారీ బందోబస్తు మధ్య రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచారు. ఈ సందర్భంగా ఈడీ తరపు న్యాయవాదులు కేజ్రీవాల్‌పై తీవ్రమైన ఆరోపణలు చేశారు. లిక్కర్ స్కాం వంద కోట్ల రూపాయలకే పరిమితం కాలేదని, ఇది 600 కోట్ల రూపాయలకు మించి పోయిందని వారు కోర్టులో వాదించారు. ఈ కేసులో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత సౌత్ గ్రూప్ తరపున రాగా ఈ మొ త్తం వ్యవహారం కేజ్రీవాల్ అండదండలతో నడిచిందని ఈడీ తరపు న్యాయవాదులు పేర్కొన్నారు. గత గోవా అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ అభ్యర్థు తరపున ఖర్చు చేసేందుకు వాడిన 45 కోట్ల రూపాయల సొమ్ము ఢిల్లీ లిక్కర్ నుంచి వచ్చినవేనివారు వాదించారు. దీనికి సంబంధించిన ఫోన్ సమాచారం తాలూకు రికార్డులు ఈడీ వద్ద వున్నాయని, ఢిల్లీ లిక్కర్ పాలసీలో కేజ్రీవాల్ కీలక కుట్రదారుడుగా వున్నారని వారు >>2

## వేసవి నీటి ఎద్దడి నివారణకు
# రూ.115కోట్లు


శివారు ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా: సిఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి



మంచినీటి ఎద్దడిపై అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న సీఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి

**విజయవాడ,మార్చి22,ప్రభాతవార్త:** రాష్ట్రంలో వేసవిలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి స్పష్టం చేసారు.ఆ దిశ వచ్చే జూన్ నెలాఖరు వరకు కార్యచరణ రూపొందించామని స్పష్టం చేసారు.వేసవి నీటి ఎద్దడిని అధిగమించేందుకు రూ.115కోట్లుతో ప్రణాళిక సిద్ధం చేసామన్నారు. సచివాలయంలో ఆయన వివిధ భాగాల అధికారులతో వేసవి మంచినీటి ఎద్దడి, >>2

## టిడిపి మూడో జాబితాలో
# బిసిలకు పెద్దపీట
## టిడిపి అధినేత చంద్రబాబు



**అమరావతి, మార్చి 22, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న ఎన్నికలకు సంబంధించి టిడిపి అభ్యర్థుల మూడవ జాబితాను శుక్రవారం పార్టీ అధిష్ఠానం విడుదల చేసింది. ఈ జాబితాలో 11 అసెంబ్లీ స్థానాలతోపాటు 13 పార్లమెంట్ స్థానాలకు సంబంధించిన అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. ఇదిలా ఉండగా, టిడిపి, జనసేన, బిజెపి పొత్తులోభాగంగా 144 అసెంబ్లీ, 17 పార్లమెంట్ స్థానాల్లో టిడిపి బరిలోకి దిగనుంది. ఇప్పటికే 128 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను టిడిపి ప్రకటించింది. తాజాగా మరో 11 మంది అభ్యర్థులను పార్టీ అధిష్ఠానం ప్రకటించింది. కాగా పార్టీకి సంబంధించి 5 అసెంబ్లీ స్థానాలతోపాటు 4 ఎంపి స్థానాలకు సంబంధించిన అభ్యర్థుల జాబితాను పెండింగ్‌లో ఉంచింది.

**టిడిపి మూడవ జాబితాలో .. అసెంబ్లీ స్థానాలకు సంబంధించిన అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి**

పలాస-గౌతు శిరీష్,. పాతపట్నం మామిడి గోవిందరావు, శ్రీకాకుళం-గొండు శంకర్, శృంగవరపుకోట- కోట లలితకుమారి, కాకినాడ సిటీ-వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), అమలాపురం (ఎస్సీ)-అయితాబత్తుల ఆనంద రావు, పెనమలూరు-బోడె ప్రసాద్, మైలవరం-వసంత వెంకట కృష్ణప్రసాద్, నరసరావుపేట-డాక్టర్ చదలవాడ అరవిందబాబు, చీరాల-మద్దలూరి మాలకొండయ్య యాదవ్, సర్వేపల్లి- సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఉన్నారు.

**లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులు:** శ్రీకాకుళం-కింజారపు రామ్మోహన్‌నాయుడు, విశాఖపట్నం-మతుకుమిల్లి భరత్, అమలాపురం-గంటి హరీష్, ఏలూరు-పుట్టా మహేశ్ యాదవ్, విజయవాడ- కేశినేని శివనాథ్ (చిన్ని), గుంటూరు- డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, నరసరావుపేట- లావు శ్రీకృష్ణదేవరాయలు, బాపట్ల-టి.కృష్ణ ప్రసాద్, నెల్లూరు-వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, చిత్తూరు-దగ్గుమళ్ల ప్రసాదరావు, కర్నూలు-బస్తిపాటి నాగరాజు (పంచలింగాల నాగరాజు), నంద్యాల- బైరెడ్డి శబరి, హిందూపురం-బీకే పార్థసారధి ఉన్నారు.

**ప్రజలందరూ ఆశీర్వదించాలి: చంద్రబాబు**

రానున్న ఎన్నికలకు సంబంధించి టిడిపి మూడవ జాబితా విడుదల సందర్భంగా పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఎక్స్ (ట్విట్టర్) ద్వారా శుక్రవారం పోస్ట్ చేశారు. రాష్ట్ర >>2



విశాఖ డ్రగ్స్‌కేసులో
## చంద్రబాబు, పురందేశ్వరి బంధువులు
ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయాలనుకుని భంగపడ్డారు: సజ్జల

**విజయవాడ,మార్చి22,ప్రభాతవార్త:** విశాఖ డ్రగ్స్ విషయంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. డ్రగ్స్ విషయంలో భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం నేత పాత్ర ఉందని అనుమానం ఉందన్నారు.డ్రగ్స్ విషయంలో భారతీయ జనతాపార్టీ, తెలుగుదేశం నేతల ఉందన్నారు.శుక్రవారం తాడేపల్లి ఆయన మీడియాతో మాట్లాడుతూ విశాఖ పోర్టులో సీబీఐ డ్రగ్స్‌ను సీజ్ చేసింది.పురందేశ్వరి బంధువులకు ఆ కంపెనీతో సంబంధాలు ఉన్నాయి. టీడీపీనేతలు కావాలనే మాపై ఆరోపణలు చేస్తున్నారు.చంద్రబాబు ఇంగితం లేకుండా మాటాడుతున్నారు.వ్యవస్థల మీద గౌరవం లేని వ్యక్తి చంద్రబాబు వీధి స్థాయి మనస్తత్వం చంద్రబాబుదన్నారు. తప్పు చేసి రివర్స్ >>2

# 'పుష్పక్' ప్రయోగం సక్సెస్



రెక్కలు చక్రాలతో రూపొందించిన పునర్వినియోగ రాకెట్ పుష్పక్

అంతరిక్ష యాత్రల ఖర్చు తగ్గించడమే లక్ష్యం

స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానానికి గీటురాయి

ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ సమక్షంలో చిత్రదుర్గలో ప్రయోగం

**శ్రీహరికోట (తడ), మార్చి 22 ప్రభాతవార్త:** అంతరిక్ష యాత్రల ఖర్చు తగ్గించడమే లక్ష్యంగా ఇస్రో పునర్వినియోగ రాకెట్ల ప్రయోగంలో కీలక ఘట్టాన్ని చేరుకుంది. కొన్ని దశాబ్దాలుగా రీయూజబుల్ రాకెట్ల తయారీ, పరీక్షలు, ప్రయోగాలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం ఈ తరహా కీలక ప్రయోగం విజయవంతంగా జరిపారు. అంతరిక్షంలోకి రాకెట్ల ద్వారా ఉపగ్రహాలను ప్రయోగించిన తర్వాత మళ్లీవాటిని వినియోగించే ప్రక్రియలో భాగంగానే ఇస్రో ఈ పునర్విని >>2

ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీల్లో
## రూ.9.75 లక్షల నగదు స్వాధీనం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అల్లవరం, మార్చి 22, ప్రభాతవార్త :** అల్లవరంలో ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ కార్ల తనిఖీల్లో రూ.9.75లక్షల నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ నుంచి కొమరగిరిపట్నం వైపుగా వస్తున్న కారులో ఈ నగదు లభ్యం అయినట్లు అల్లవరం ఎంపిడీఓ బి.కృష్ణమోహన్ తెలిపారు. ఈ నగదు అమలాపురంలో బ్యాంకులో డ్రా చేసినట్లు కారు యజమాని తెలిపారని, భూమి రిజిస్ట్రేషన్ కోసం తీసుకెళ్తున్నట్లు చెప్పాడని చెప్పారు. సరైన పత్రాలు చూపకపోవడంతో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. కలెక్టర్ సూచనలతో ఆనగదును డీఆర్డీఏ పీడీ వద్దకు పంపించారు. అయితే ఈ నగదు వివరాలు తెలిపేందుకు బ్యాంకు >>2

# కాంగ్రెస్‌కు బిజెపి ఎంపి కంపెనీ విరాళం!

**చెన్నై, మార్చి 21:** రాజకీయ పార్టీలకు ఇస్తున్న విరాళాలపై నడుస్తున్న వివాదం వేళ బిజెపి రాజ్యసభ సభ్యుడు సిఎంరమేష్ కుటుంబ కంపెనీ కాంగ్రెస్ పార్టీకి ఇచ్చిన విరాళాలు ఇపుడు చర్చనీయాంశం అయ్యాయి. బిజెపి తరపున ఎంపిగా కొనసాగుతున్న సీఎం రమేష్ కంపెనీ కాంగ్రెస్ పార్టీకి రెండు విడతలుగా రూ.45 కోట్ల విలువైన ఎన్నికల బాండ్లను అందచేసింది. హిమాచల్‌ప్రదేశ్‌లో 1098 కోట్ల రూపాయల వ్యయంతో కూడిన సున్నీ హైడ్రో ఎలక్రిక్‌ప్రాజెక్టును ఇపిసి పద్దతిలో కాంట్రాక్టు పొందిన వెంటనే ఐదు కోట్ల విలువైన బాండ్లను కొనుగోలుచేసింది. త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ అసెంబ్లీ ఎన్నికలకు కొద్దిరోజులముందే ఈ బాండ్లను కొనుగోలుచేసారని, తిరిగి మళ్లీ రెండునెలల తర్వాత 40 కోట్ల విలువైన ఎన్నికల బాండ్లను సిఎంరమేష్ కంపెనీ కాంగ్రెస్ పార్టీకోసం కొనుగోలుచేసిందని కాంగ్రెస్ పార్టీకి ఇచ్చిన విరాళాల జాబితాలో తేలింది. హిమాచల్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో ఎంపిగా బిజెపినుంచి కొనసాగుతున్నా ఆయన కంపెనీ పరంగా కాంగ్రెస్ పార్టీకి భారీ మొత్తం బాండ్లరూపంలో విరాళం ఇచ్చింది. రిత్విక్‌ప్రా జెక్ట్స్‌ప్రైవేట్ లిమిటెడ్ ప్రైవేటు లిస్టెడ్ కంపెనీ హైదరాబాద్ కేంద్రంగాపనిచేస్తోంది. హిమాచల్‌ప్రదేశ్‌లో 382మెగావాట్ల సున్నీ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు కాంట్రాక్టు పొందిన తర్వాతనే ఈ కంపెనీ బాండ్లరూపంలో విరాళాలిచ్చింది. ఉత్తరాఖండ్‌లో తపో వన్ విష్ణుగడ్ హైడ్రో ఎలక్ట్రిక్‌ప్రాజెక్టు కాంట్రాక్టు పొందిన తర్వాతకూడా ఈ మొత్తం 45 కోట్ల రూపాయల బాండ్లను విరాళాలుగా ప్రకటించింది. జోషిమఠ్‌లో రోడ్లు,ఇళ్లు



సిఎం రమేష్

రెండు విడతలుగా రూ.45 కోట్ల బాండ్ల కొనుగోళ్లు

కూలిపోతున్న జోషిమట్‌కు ఈప్రాజెక్టు ప్రాంతం అతి సమీపంలోనే ఉంది. ఈప్రాంతవాసులు కొందరునిపుణులు ఈప్రాంతంలో భూగర్భ టన్నెలింగ్‌వల్ల పర్యావరణ పరిస్థితులు దెబ్బతింటాయని హెచ్చరించారు. సున్నీ డామ్ కాంట్రాక్టు పొందిన తర్వాతనే ఆర్వీపీఎల్ కోటి రూపాయలు చొప్పున ఐదు బాండ్లను 2023 జనవరి 27వ తేదీ కొనుగోలుచేసింది. మరో విడతగా 40 బాండ్లను 40 కోట్లవిలువైన వాటిని 2023 ఏప్రిల్ 11వ తేదీ కొనుగోలుచేసింది. కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ కొనుగోళ్లు జరిగాయి. ఆర్థికవ్యవహారాల కేబినెట్‌కమిటీ గత ఏడాది జనవరి 4వ తేదీ 2614 కోట్ల విలువైన సున్నీ డామ్‌ప్రాజెక్టును ఆమోదించింది. పదిరోజుల తర్వాత ఆర్వీపీఎల్‌కు ఈ డామ్‌కాంట్రాక్టు లభించింది. అయితే ఈ కంపెనీ నిర్మాణం, మౌలిక వనరుల అభివృద్ధిరంగంలో అగ్రగామిగా కొనసాగుతున్నట్లు తెలిపింది. హైడ్రోపవర్‌ప్రాజెక్టులు, కాంక్రీటు డ్యామ్‌లు, స్పిల్‌వేలు, సోలార్‌ప్రాజెక్టులు, టన్నెళ్లు, ఇరిగేషన్ కాలువలు,వంతెనలు, హైవేలు, హౌసింగ్‌కాలనీలు వంటి వాటిని దేశవ్యాప్తంగా తమ కంపెనీ నిర్మించిందని చెప్పుకుంటున్నది. సిమ్లా మండి జిల్లాలమధ్య ప్రవహిస్తున్న సట్లెజ్ నదిపై ఈ హైడ్రో ఎలక్ట్రిక్‌ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్నది. ఈప్రాజెక్టువల్ల స్థానికులు, పరిసర గ్రామాల ప్రజలు తమ భూములు, వ్యవసాయం దెబ్బతిన్నాయని,చట్టపరంగా తమకు రావాల్సిన సహాయ పునరావాస పథకం కింద పరిహారాలు అందడంలేదనిఆరోపిస్తున్నా ప్రాజెక్టుపనులు మాత్రం సాగుతున్నాయన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నది. ప్రాజెక్టు సైట్‌నుంచి శిథిలాలు తమ ప్రాంతంలో పడుతున్నాయని, వాస్తవానికి ప్రాజెక్టుపరిసరాల్లో 900 మీటర్ల రేడియస్‌గా నిర్దేశించినా అంతకుమించి శిథిలాలు పడుతూ తమ పంటపొలాలునాశనం అవుతు న్నాయని ఆరోపిస్తున్నారు. అలాగే చట్టపరంగా ఈ ప్రాజెక్టులో స్థానికులకు ఉపాధి కూడా కల్పించడంలేదన్న విమర్శలు ఎదురయ్యాయి. గత ఏడాది డిసెంబరులోనే ఈప్రాజెక్టుపై నిరసనలు భారీ ఎత్తున నిర్వహించారు. సుమారు వెయ్యిమందికిపైగా భూమి యజమానులు తమ భూములను పాక్షికంగాను,మొత్తంగానో నష్టపోయారు. అందువల్లనే ఈరైతులు కూడా దేశవ్యాప్తంగా రైతులు నిర్వహించే నిరసనోద్యమంలో కూడా పాల్గొంటున్నారు. వాస్తవానికి సీఎం రమేష్ రెండుపర్యాయాలు రాజ్యసభ ఎంపిగా ఉన్నారు. ఈసారి ఎన్నికల్లో పార్టీ హైకమాండ్ తనను విశాఖపట్టణం నియోజక వర్గంనుంచి పోటీచేయమని ఆదేశించిందని చెపుతున్నారు. టిడిపి, జనసేన, >>2

23-3pg2exHMNWJQE.qxd:23-3pg2exHMNWJQE.qxd 1/1/02 6:50 AM Page 1





శుక్రవారం ఉదయం నేల నుంచి నింగికి ఎగురుతున్న పుష్పక్

# 'పుష్పక్' ప్రయోగం సక్సెస్

>> యోగ ప్రయోగాలకు 2012లోనే శ్రీకారం చుట్టింది. అయితే శుక్రవారం జరిపిన ప్రయోగంలో నాటికి నూరుశాతం ఉపయోగించిన పునర్వినియోగ రాకెట్లను తిరిగి సేకరించగలిగింది. కర్ణాటకలోని చిత్రదుర్గ జిల్లా చల్లకెరె సమీపంలోని ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్ (ఎటిఆర్) నుంచి పుష్పక్ ప్రయోగం చేపట్టారు. ఇస్రో ఈ పునర్వినియోగ రాకెట్లకు రెక్కలు అమర్చి పుష్పక విమానాన్ని గుర్తుకుతెస్తూ పుష్పక్ పేరుపెట్టింది. ఇస్రో ఛైర్మన్ సోమనాథ్‌తో పాటు సీనియర్ శాస్త్రవేత్తలు, ఉన్నతాధికారుల సమక్షంలో శుక్రవారం ఉదయం 7 గంటలకు ఈ ప్రయోగం జరిపారు. ఇందుకు సంబంధించి చిత్రదుర్గలో ఉన్న అనుకూల ప్రదేశాన్ని ఎంచుకున్నారు. ఇంతకుముందు కూడా అక్కడ హెలికాఫ్టర్ ద్వారా ఆర్‌ఎల్‌వి తరహా ప్రయోగం జరిపి ఉన్నారు. ఇస్రో తయారు చేసిన రీయూజబుల్ లాంచ్ వెహికల్‌ఆటానమస్ ల్యాండింగ్ ప్రయోగాన్ని (ఆర్‌ఎల్‌వి ఎల్‌ఇఎక్స్-02)ను విజయవంతంగా జరిపారు. గత ఏడాది ఈ తరహాలో ఎల్‌ఇఎక్స్-01ను పూర్తి చేసిన ఇస్రో శాస్త్రవేత్తలు స్వతంత్ర ల్యాండింగ్‌లో ప్రస్తుత పుష్పక్ సామర్థ్యాన్ని ఎల్‌ఇఎక్స్-02 ద్వారా పరీక్షించారు. ఇదిపూర్తిగా మన స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించడం విశేషం.

**4.5 కిలోమీటర్ల ఎత్తుకు:** ఐఎఎఫ్‌కు చెందిన చినూక్ హెలికాప్టర్‌లో ఆర్‌ఎల్‌విని 4.5 కిలోమీటర్ల ఎత్తుకు తీసుకెళ్లి వదిలిపెట్టారు. అవరోధాలు ఏర్పడినా వాటిని సరిదిద్దుకుంటూ నిర్దేశిత మార్గంలోకి వచ్చిన ఆర్‌ఎల్‌వి స్వయంగా ల్యాండ్ అయ్యింది. అత్యంత ఖచ్చితత్వంతో నిర్దేశించిన వేగంతో ప్రయాణించి రన్‌వేపై దిగిన ఈ వాహక నౌక బ్రేక్ పారాషూట్, ల్యాండింగ్ గేర్ బ్రేక్స్, నోస్ వీల్స్ స్టీరింగ్ సిస్టం సాయంతో తనకు తానుగానే నిలిచిపోయింది. ఆర్‌ఎల్‌వి స్వతంత్ర ల్యాండింగ్‌కు అవసరమైన నావిగేషన్, కంట్రోల్ సిస్టమ్స్, ల్యాండింగ్ గేర్ వంటి వాటిని డిసెలరేషన్ సిస్టమ్స్‌లో దేశీయంగా అభివృద్ధి చేసిన సాంకేతిక సామర్థ్యం నిరూపితమైంది. ఎల్‌ఇఎక్స్-1లో ఉపయోగించిన బాడీ ఫ్లైట్ సిస్టమ్స్‌నే ఈ ప్రయోగంలోనూ వాడారు. దీనితో హార్డ్‌వేర్, ఫ్లైట్ సిస్టమ్స్ పునర్వినియోగ సామర్థ్యం కూడా నిరూపించినట్లయింది. ఎల్‌ఇఎక్స్-01 పరిశీలన అనంతరం అధిక లోడ్‌ను తట్టుకునేలా ఎయిర్ ఫ్రేమ్ స్ట్రక్చర్, ల్యాండింగ్ గేర్‌ను ఇస్రో ఈసారి మరింత బలోపేతం చేసినట్లు ఇస్రో తెలిపింది. ఈ ప్రయోగాన్ని ఇస్రో ఇనర్షియల్ సిస్టం యూనిట్ లిక్విడ్ ప్రొపెల్షన్ సిస్టం సెంటర్‌తో కలిసి విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ వారు విజయవంతంగా చేపట్టారు.

ఐఎఎఫ్, ఎడిఇ, ఎడిఆర్‌డిఇ, సిఇఎంఏ ఎల్‌ఎసి కూడా సహకరించాయి. ఈ సందర్భంగా ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆర్‌ఎల్‌విరాకెట్‌తో పాటు ఇందులో ఉపయోగించిన పరికరాలను సేకరించారు. ఇది భారత దేశపు మొట్టమొదటిపూర్తిస్థాయి పునర్వినియోగ వాహక నౌకగా చెబుతున్నారు. భవిష్యత్తులో జరిగే గగన్‌యాన్ ప్రయోగానికి సంబంధించిన క్షేమంగా అంతరిక్షం నుంచి తిరిగి వచ్చే సిస్టంల రూపకల్పనకు ఈ సాంకేతిక పరిజ్ఞానం కూడా అంతో ఇంతో దోహదపడుతుందని నమ్ముతున్నారు.

# రూ.9.75 లక్షల నగదు స్వాధీనం

>> మేనేజర్ కూడా అధికారుల వద్దకు వచ్చినట్లు తెలిసింది. నగదు లభ్యం అయిన నేపథ్యంలో అల్లవరం తహశీల్దారు పి.సునీల్‌కుమార్ కూడా వచ్చి పరిశీలించారు. నగదుకు సంబంధించి పత్రాలు సంతృప్తి కరంగా ఉంటే నగదు వెనక్కు అప్పగిస్తామని అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో ఎంపిడీఓ కృష్ణమోహన్‌తో పాటు హెడ్ కానిస్టేబుల్ శేఖర్‌బాబు, ఏంఈఓ 2 ఎస్ ఏడుకొండలు, కానిస్టేబుల్ లక్ష్మీ పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలన దిశగా నూతన మేనిఫెస్టో

>> నుండి తప్పించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచి కొత్త అవకాశాలను కల్పిస్తూ వారి అభివృద్ధి, అభ్యున్నతికి ప్రభుత్వం దోహద పడుతుందన్నారు. 2019 స్థిరధర సూచి ప్రకారం మన రాష్ట్ర తలసరి ఆదాయం రూ.1,54,031గా ఉండన్నారు.అప్పట్లో మన రాష్ట్రం 18వ స్థానంలో ఉండన్నారు.మన రాష్ట్రం ఇప్పుడు తలసరి ఆదాయం రూ.2,19,618గా ఉండి,9వ ర్యాంకు సాధించిందన్నారు.మన ప్రభుత్వం వైఎస్సార్ పెన్షన్ కానుక పథకం పరిధిలో గరిష్ఠ వయోపరిమితిని 60 సంవత్సరాలకు తగ్గించి సంతృప్త స్థాయిలో అమలు చేస్తోందన్నారు,ఈ పథకం కింద పెన్షన్ మొత్తం జనవరి2024 నుండి నెలకు రూ.మూడువేలకు,ఆరోగ్య ఫించన్లు రూ.10వేలకు పెంచ బడ్డాయన్నారు.2019లో పెన్షనుల పంపిణీ మొత్తం నెలకు రూ.1,385 కోట్లు ఉండేదన్నారు.2024 జనవరి నాటికి రూ.1,986 కోట్లకు పెంచి అమలు చేస్తున్నామన్నారు.2019 నుండి తమ ప్రభుత్వం 66లక్షల,35వేల మంది లబ్దిదారులకు వైఎస్సార్ పెన్షన్ కానుక ద్వారా రూ.84వ731 కోట్లు పంపిణీ చేసామన్నారు.ప్రజల కష్టాలను పాదయాత్ర సమయంలో తాను నేరుగా గమనించానన్నారు.పేదరికం ఎంత భయంకరమైందో కొన్ని కుటుంబాలను చూసినప్పుడు గమనించానన్నారు.పేదరిక నిర్మూలన దిశలో మన ప్రభుత్వం ఉండాలనే సంకల్పం ఆ క్షణంలోనే ఏర్పడిందన్నారు.కష్టమొస్తే మా జగన్ అన్న,మా బిడ్డ ఉన్నాడనే నమ్మకం ప్రజల్లో ఉందన్నారు.అందుకే తాను వారితోనే పొత్తుతో ముందుకు వెళ్తున్నానన్నారు. ప్రజలే మన ప్రభుత్వానికి అండాదండ అన్నారు. మంచి చేసాం.ప్రజలను వారి మద్దతు అడుగుతున్నామన్నారు.సీఎం జగన్ ఒక పక్క ఈ నెల 27 నుంచి ప్రారంభమయ్యే "మేమంతా సిద్ధం" బస్సు యాత్రకు సన్నద్ధమవుతూనే వీలైనంత వరకు ఆయా నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితులపై ఆరా తీస్తున్నారు.అక్కడి నేతలు,కార్యకర్తలతో నేరుగా ఇంట్రాక్ట్ అవుతున్నారు.పార్టీలో క్షేత్రస్థాయి కేడర్,గృహ సారథులకు ఆయన పలు నిర్దేశనం చేస్తున్నారు.కచ్చితంగా అన్ని అసెంబ్లీలో గెలిచే దిశలో పార్టీ క్యాడరు కృషి చేయాలని కోరుతున్నారు.

# చంద్రబాబు, పురందేశ్వరి బంధువులు

>> లో మాపైనే ఆరోపణలు చేస్తున్నారు. మళ్లీ ముఖ్యమంత్రి అవుతానని చంద్రబాబు కలలు కంటున్నారు.వాళ్లకు చెప్పుకోవడానికి ఏమీ లేక ఇలాంటి ప్రచారం చేస్తున్నారు. డ్రగ్స్ విషయంలో నిజాలు నిగ్గు తేల్చాలని సీబీఐకి లేఖ రాస్తామన్నారు. ఎన్నికల మిషన్ కూడా డ్రగ్స్‌పై దృష్టి పెట్టాలని కోరుతున్నామన్నారు. ప్రజలను కన్ఫ్యూజ్‌చేసి పబ్బం గడుపుకోవాలని టీడీపీ ప్రయత్నిస్తోందన్నారు.డ్రగ్స్ కేసులో దొంగా దొంగా అన్నట్లు టీడీపీ ఆరోపణలు చేస్తోందన్నారు. చంద్రబాబును,లోకేష్‌కుడా దీనిపై ట్వీట్ పెట్టడం ఎంటీ అన్నారు. నిజాలు తెలుసుకోకుండా ట్వీట్ ఎలా పెడతారు? పురందేశ్వరి కుమారుడు,వారి వియ్యంకుడు ఆ కంపెనీలో వాటాదారులు,చంద్రబాబు బంధువులు కూడా ఉన్నారు. వారి ప్రమేయం బయటపడటంతో ఇప్పుడు మాపై చేస్తున్నారు.ఈ డ్రగ్స్ దొరకటం వలన దేశానికి పెద్ద రిలీఫ్, దీని వెనక ఎవరు ఉన్నారో ఇప్పుడు దర్యాప్తులో తేలుతుంది.గతంలో గంజాయిని బాబు ప్రోత్సహిస్తే, గంజాయిని మా ప్రభుత్వం ధ్వంసం చేసింది. గంజాయి సాగు చేసేవారిని ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించింది.డ్రగ్స్ పట్టుబడితే సదరు ఆక్వా కంపెనీ మీద తమ ప్రభుత్వమే కేసులు కూడా పెట్టింది.డ్రగ్స్ కంటైనర్ వ్యవహారంపై పూర్తి వివరణ జరపాలని మిగతా దర్యాప్తు సంస్థలను కోరుతున్నామన్నారు.ఈ వ్యవహారానికి సంబంధించి తమపై తప్పుడు రాతలు రాసిన ప్రచురణ మాధ్యమాలపై ప్రెస్‌కౌన్సిల్‌కి ఫిర్యాదు చేసామన్నారు.రాష్ట్రంలో మళ్లీ సీఎం జగన్ ప్రభుత్వమే వస్తుంది, ఇందులో డౌట్ లేదు, ఎలా ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయాలన్నదే చంద్రబాబు ఆలోచనన్నారు.మేము పూర్తి ఆత్మవిశ్వాసంతో ఉన్నామన్నారు.సీఎం జగన్ 'మేమంతా సిద్ధం' పేరిట బస్సు యాత్రకు బయలు దేరుతుంటే చంద్రబాబు ఉలిక్కిపడుతున్నారన్నారు.పవన్ కళ్యాణ్ ఎక్కడ పోటీ చేసినా తమ పార్టీ అభ్యర్థులు గెలుస్తారన్నారు.పిఠాపురంలో తమ పార్టీ వంగ గీత పవన్ కళ్యాణ్‌పై అత్యధిక భారీ మెజార్టీతో గెలుస్తారన్నారు.

# టిడిపి మూడో జాబితాలో బిసిలకు పెద్దపీట

>> ప్రయోజనాలే లక్ష్యంగా, అజెండాగా ఎన్డీఏలో చేరినట్లు తెలిపారు. పార్లమెంట్‌లో బలమైన గళం విన్పించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం పోరాటం చేయాలన్నారు. గెలిచే అభ్యర్థులనూ బరిలోకి దించుతున్నట్టు చంద్రబాబు తెలిపారు. ప్రజాభిప్రాయం మేరకే ఎంపిక చేసి ప్రకటిస్తున్నామని, రాష్ట్ర ప్రజలంతా ఆశీర్వదించాలని చంద్రబాబు కోరారు.



శుక్రవారం భూటాన్ ప్రధాని త్సేరింగ్ తోబ్గేతో చర్చలు జరుపుతున్న ప్రధాని మోడీ

# కాంగ్రెస్‌కు బిజెపి ఎంపి కంపెనీ విరాళం

>> బిజెపి టైలపిలో విశాఖ బిజెపికి వెళ్లింది. అందువల్ల ఈసారానుంచే పోటీచేయాలని నిర్ణయించిన ఆయన చెబుతున్నారు. 2019వరకూ టిడిపిలోనే ఉన్న సీఎం రమేష్ పార్టీ రాజ్యసభ ఎంపీగా తెలంగాణనుంచి 2014నుంచి 2018వరకూ కొనసాగారు. మాజీ సీఎం చంద్రబాబునాయుడికి అత్యంత సన్నిహితునిగా మెలిగారు. ఆయన కుమారుడు రిత్విక్‌రమేష్ ఆర్‌పిపిఎల్‌కు అపరేషన్స్ ప్రెసిడెంట్‌గా వ్యవహరిస్తున్నారు. కుటుంబసభ్యులు కూడా కంపెనీ బోర్డులో సభ్యులుగాను. చంద్రబాబు హయాంలోనే రిత్విక్ అనేక భారీ నిర్మాణాలు, సాగునీటిప్రాజెక్టుల కాంట్రాక్టులు కూడా దక్కాయి. టిడిపి ఎంపీగా ఉన్న కాలంలో ఆనాటి వైఎస్‌ఆర్ సతీమణి వైఎస్ విజయలక్ష్మీ హైకోర్టులో పిటిషన్‌వేసి సిబిఐ దర్యాప్తును కోరారు. కంపెనీ రాబడులు 2003లో 61 కోట్లు ఉంటే ఒక్కసారిగా 2009నాటికి 488 కోట్లకు ఎలాపెరిగాయని ఆమెదర్యాప్తు జరిపించాలనికోరారు. అయితే ఆరోపణలు పూర్తిగా వచ్చిన పిటిషన్ అని హైకోర్టు కొట్టివేసింది. 2018 అక్టోబరునాటికి సీఎం రమేష్ టిడిపి ఎంపిగానే ఉన్నారు. ఆనాడు ప్రముఖ ఆంగ్లదినపత్రికలో ఆదాయపు పన్ను, ఈడీ అధికారులు సంయుక్తంగా దాడులు జరిపారని, కడపనివాసంలోను, ఆర్‌పిపిఎల్ ఆఫీసు ఆవరణల్లోను దాడులునిర్వహించారని, 100 కోట్లకు సంబంధించిన లావాదేవీలపై సోదాలునిర్వహించారన్నారు. ఆర్పీపీఎల్ లెక్కకు రాని లావాదేవీలలో 74 కోట్ల రూపాయలు నిధులు బదలాయించిన మరో 26 కోట్లరూపాయలు కూడా ఇదే విధంగాబోగస్ లావాదేవీలు ఉన్నట్లు ఈడీ, ఐటి అధికారులు గుర్తించారు. ఈ దాడులు జరిగిన కొన్ని నెలలకే అంటే 2019 జూన్‌నెలలో సిఎంరమేష్ బిజెపిలో చేరిపోయారు. ఆ తర్వాత ఆయన నివాసంలోకాని, కార్యాలయాల్లోకాని ఎలాంటి దాడులు, సోదాలు జరక్క పోవడం విశేషం.

# వేసవి నీటి ఎద్దడి నివారణకు రూ.115కోట్లు

>> భూగర్భజలాలు తగ్గిన ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తన కార్యాలయం నుంచి వివిధ విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పూర్తి కావచ్చిన మంచినీటి పథకాలన్నింటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను పూర్తిగా నీటితో నింపాలని ఆదేశించారు.మంచినీటి పథకాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయి నుంచి అన్ని స్థానిక సంస్థలు మంచినీటి విషయంలో తగిన చర్యలు తీసుకోవాలన్నారు,శివారు ప్రాంతాల్లో మంచినీటి సరఫరా దృష్టిపెట్టి మరి చేయాలన్నారు. ఇందు కోసం ప్రత్యేకంగా ఒక నిర్దిష్ట కార్యచరణ క్రమం తప్పకుండా జరగాలన్నారు. పంచాయితీల వారీ లీకేజీ బోర్లకు మరమ్మత్తులు చేయాలన్నారు. అవసరమైన చోట కొత్తబోర్లు ఏర్పాటు చేయాలన్నారు.రక్షిత మంచి నీటి పథకాల ట్యాంకులు అవసరతలకు అనుగుణంగా నీటిని కలిగి ఉండాలన్నారు.సంప్‌వెల్స్‌ని ఎప్పటికప్పుడు శుభ్రం చేసి మంచినీటి నిల్వలను కలిగి ఉండాలన్నారు.మంచినీటి కుళాయి ద్వారా నీటి సరఫరా చేయాలని సూచించారు.ఏదైనా మంచినీటికి ఇబ్బంది కలిగితే 1904 కాల్ సెంటర్ ద్వారా ఫిర్యాదులు స్వీకరించి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. పశువుల దాహార్తి కోసం నీటికి ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేటు బోరులను అద్దెకు తీసుకోవడంతో పాటు ఇప్పటికే ఉన్న బోరుల లోతు మరింతగా చేయాలన్నారు.

సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను పూర్తిగా నీటితో నింపడం వంటి పనులు చేస్తున్నట్లు చెప్పారు.నీటి ఎద్దడి ఉన్న ఆవాసాలు,శివారు కాలనీలకు ట్యాంకర్ల ద్వారా ప్రతి రోజు మంచినీటి సరఫరా చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేసారు. నీటి ఎద్దడి ఉన్న 1,354 ఆవాసాలకు జూన్ వరకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసామన్నారు.ఈ నెలలో 109 ఆవాసాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు అనుమతి మంజూరు చేసామని తెలిపారు. మున్సిపల్ పరిపాలన శాఖ కమీషనర్ శ్రీకేశ్ బాలాజీరావు,ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ఎస్ఎస్ రావత్,కేవీవీ సత్యనారాయణ,ఆర్వీ కృష్ణారెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఢిల్లీ లిక్కర్ స్కాం.. ఆరు రోజుల కస్టడీ

>> వాదించారు. సౌత్ గ్రూప్ తరపున కొందరి నుంచి కేజ్రీవాల్ వంద కోట్ల రూపాయలను డిమాండ్ చేశారని ఈడీ తరపున వాదించిన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు తెలిపారు. లిక్కర్ స్కాంలో ఈడీ అధికారులపై ఆప్ అధినేత కేజ్రీవాల్ నిఘా వుంచి, వారి రాకపోకలపై వివరాలను ముందుగానే సేకరించినట్లు తమకు ఆధారాలు లభించాయని ఆయన కోర్టుకు విన్నవించారు. లిక్కర్ స్కాంలో కేజ్రీవాల్ పాత్రపై ఇ ప్పటికే అరెస్టయిన నిందితులు అప్రూవర్లుగా మారి వాంగ్మూలం ఇచ్చారని, వీటన్నింటిని క్షుణ్ణంగా ప రిశీలించిన తరువాతే కోర్టు అనుమతితో ఆయన్ను అరెస్టు చేశామని, ఈ సందర్భంగా ఎక్కడా చట్టాన్ని ఉల్లంఘించలేదని, కేజ్రీవాల్ అరెస్టుపై కుటుంబ సభ్యులకు 28 పేజీలతో కూడిన రాతపూర్వక సమాచారం అందించామని అదన పు సొలిసిటర్ జనరల్ కోర్టుకు వివరించారు. కేజ్రీవాల్‌ను విచారించేందుకు వరుసగా తొమ్మిదిసార్లు సమన్లు జారీచేసినా విచారణకు రాలేదని, ప్రతీసారి ఏదో కహాని చెబుతూ గైర్హాజర్ అవడం పరిపాటిగా మారిందని ఆయన తెలిపారు. ఈ కేసులో కేజ్రీవాల్ నుంచి అనేక విషయాలను రాబట్టాల్సి వున్నందున ఆయనను పది రోజుల కస్ట డీకి ఇవ్వాలని అదనపు సొలిసి టర్ జనరల్ కోర్టును అభ్యర్థించారు. కేజ్రీవాల్‌తో పాటు ఇప్పటికే ఈడీ కస్టడీలో వున్న కవిత నుంచి లభించిన సమాచారం ఆధారంగా వి చారణలో కొత్త విషయాలు వె లుగుచూసే వీలుందని ఆయన తెలిపారు. ఈ కేసులో కవిత వెల్లడించిన వాంగ్మూలంలోనూ కేజ్రీవాల్ పాత్రపై నమ్మదగ్గ ఆధారాలు లభి ంచాయని ఆయన కోర్టుకు వివ రించారు. లిక్కర్ స్కాంలో భారీగా డబ్బులు చేతులు మారాయని, ఇదంతా హవాలా రూపంలో కొనసాగిందని, ఇందులో మనీలాండరి ంగ్ కోణం దాగి వుందని అదనపు సొలిసిటర్ జనరల్ కోర్టుకు వివరించారు. కాగా కేజ్రీవాల్‌పై ఈడీ అధికారులు మోపిన అభియోగాలను ఆయన తరపు న్యాయవాదులు తోసిపుచ్చారు. ఇది ముమ్మాటికీ కేజ్రీవాల్‌ను రాజకీయంగా అంతమొందించడానికేనని వారు పేర్కొన్నారు. ఢిల్లీ మద్యం పాలసీలో అక్రమాలు జరిగాయని ఈడీ చెబుతు న్నదాంటో ఎంతమాత్రం వాస్తవం లేదని, ఇందులో ఆప్ నేతల పాత్ర వుందనడానికి కూడా ఎలాంటి సాక్ష్యాలు లేవని కేజ్రీవాల్ తరపు న్యాయవాదులు కోర్టుకు వివరి ంచారు. ప్రతీ రాష్ట్రం తనకు అనుకూ లమైన మద్యం పాలసీని తయారు చేసుకున్నట్లుగానే ఢిల్లీ కూడా సొంతంగా ఒక విధానాన్ని ఎంచుకుందని, ఇందులో ఎవరికీ ఎ లాంటి అభ్యంతరాలు వుండాల్సి న అవసరం లేదని వారు వాదించారు. ఇతర రాష్ట్రాల మద్యం పాలసీల్లో లేని అడ్డంకులు ఒక్క ఢిల్లీలోనే వున్నాయని ఈడీ ఆరోపిస్తుండడం వింతగా వుం దని కేజ్రీవాల్ తర పు న్యాయవాదులు వెల్లడించారు. కేజ్రీవాల్ ప్రస్తుతం ఢిల్లీ సిఎంగా వుండడంతో పాటు త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎని ్నకల్లో కీలకంగా వ్యవహ రించనున్నారని, ఈ సమయంలో ఈడీ అధికారులు కావాలని ఆయనను అరెస్టు చేయడం వెనుక రాజకీయ కుట్ర వుందని వారు వాదించారు . పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కేజ్రీవాల్‌ను అరెస్టు చేసి ఆప్‌ను ఒంటరి చేయాలనుకోవడంలో ఇదో కుట్రగా వారు అభివర్ణించారు. కేజ్రీవాల్ అరెస్టు పూర్తిగా అక్రమ మని, ఆయనను వెంటనే విడుదల చేయాలని న్యాయవాదులు కోర్టును అభ్యర్థించారు. ఇరువర్గాల వాదనలు విన్న తరువాత రౌస్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి కేజ్రీవా ల్‌కు ఆరు రోజుల ఈడీ కస్టడీ ఇస్తూ ఆదేశాలు ఇచ్చారు. అంతకు ముందు దీనిపై తీర్పును రిజర్వ్ చేసిన న్యాయమూర్తి రాత్రి ఎనిమిదిన్నర గంటల సమయంలో కస్ట డీకి ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు. రౌస్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి ఆదేశాల తరువాత ఈడీ అధికారులు కేజ్రీవాల్‌ను తమ కార్యాలయానికి తరలించారు. మరోవైపు కోర్టులో కేజ్రీవాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను జైల్లో వున్నా ఎక్కడవున్నా తన జీవితం పూర్తిగా ప్రజలకే అంకితమని పేర్కొన్నారు.

**ముగిసిన కవిత ఆరవ రోజు ఈడీ విచారణ:** ఇదిలావుండగా లిక్కర్ స్కాం కేసులో అరెస్టయి ఈడీ కస్టడీలో వున్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత ఆరవ రోజు విచారణ శుక్రవారం నాడు ముగిసింది. ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సాగిన ఈ విచారణలో ఈడీ తరపున డిప్యూటీ డైరక్టర్ భానుప్రియా మీనాతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఆరవ రోజు విచారణలో ఈడీ అధికారులు పలు అంశాలను కవిత ముందు వుంచి ప్రశ్నల వర్షం కురిపించారని సమాచారం. ఈడీ అధికారుల ప్రశ్నలకు కవిత కొన్నిం టికే సమాధానాలు ఇచ్చారని, మిగతా వాటికి మౌనం వహించారని తెలిసింది. మరోవైపు కవిత ఈడీ కస్టడీ శనివారంతో ముగియనుంది. మధ్యాహ్నం 12 గంటల స మయంలో కవితను ఈడీ అధికారులు రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరచనున్నారు. అనంతరం కవితను తీహార్ జైలుకు తరలించే వీలుంది. మరోవైపు ఇదే కేసులో ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ సైతం ఈడీ కస్టడీకి రావడంతో శనివారం ఉదయం ఆయనను, కవితను ఎదురెదురుగా వుంచి విచారించే వీలుందని సమాచారం. ఇందుకోసం ఈ డీ అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. లిక్కర్ స్కాంలో కవితతో పాటు కేజ్రీవాల్ కీలకంగా వ్యవహరించారని ఈడీ అధికారులు మొదటి నుంచి ఆరో పిస్తుండడం తెలిసిందే. వీరిద్దరిని కలిపి విచారిస్తే అనేక విషయాలు వెలుగు చూస్తాయని కూడా ఈడీ అధికారులు అనేకమార్లు తెలిపారు. ఈ అవకాశం ఇప్పుడు లభిం చడంతో ఈడీ అధికారులు శనివారం నాడు కవితతో పాటు కేజ్రీవాల్‌ను ఒకేచోట వుంచి విచారించేందుకు సిద్దమవుతున్నారని తెలిసింది. మరోవైపు కవితను మరో వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని ఈడీ అధికారులు కోరే వీలుంది. వారం రోజుల కస్టడీలో కవిత పెద్దగా సమాచారం ఏమీ వెల్లడించనందున ఆమెను మరోదఫా విచారి ంచేందుకు అనుమతించాలని ఈడీ కోర్టును కోరనుందని సమాచారం. కేజ్రీవాల్ కూడా తమ కస్టడీలో వుండడంతో ఈ కేసులో ఇద్దరిని కలిపి విచారిస్తే మరిన్ని విషయా లు వెలుగుచూసే వీలుందని ఈడీ అధికారులు భావిస్తున్నారు. దీనిపై కోర్టు ఎలా స్పందిస్తుందో చూడాల్సి వుంది.

## వారం - వర్జ్యం

**తేది: 23-03-2024,శనివారం,**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,**
**ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం**
**శిశిర ఋతువు, శుక్ల పక్షం**
త్రయోదశి ఉ 7:18 , పుబ్బ పూర్తి
వ,మ 01:29 -3:17,
దు:ఉ 06:18 - 07:55,
శుభసమయం ఉ.8:00-8:30,
రాహుకాలం - ఉ. 09:00-10:30 వరకు

## వార్తాఫలం

**మేషం**:దూరప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

**వృషభ**:నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ప్రముఖుల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**మిథునం**: నూతన పెట్టుబడులకు అనుకూలం కాలం. ఉద్యోగ, వివాహ ప్రయత్నాలు అనుకూలం.

**కర్కాటకం**: సోదరులతో ఏర్పడిన తగాదాలు పరిష్కారమవుతాయి. పరీక్షల్లో విజయం సాధిస్తారు.

**సింహం**: వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

**కన్య**: ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. అనుకోని అతిథి నుంచి శుభవార్తలు వింటారు.

**తుల** : నూతన మిత్రులు పరిచయమై సహాయం అందిస్తారు. పరీక్షల్లో విజయం సాధిస్తారు.

**వృశ్చికం**:నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. కుటుంబంలో కలహాలు సంభవిస్తాయి.

**ధనుస్సు**: సోదరులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. శుభకార్యాలు ఘనంగా చేస్తారు.

**మకరం** :దూరప్రయాణాలు లాభిస్తాయి. బాధ్యతలు పెరుగుతాయి.

**కుంభం**:ఇంటర్వ్యూలలో పాల్గొంటారు.క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**మీనం**: బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. సంగీతం ఆకర్షిస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:22/03/24

DAY - SINGAM SERIES Dr No:231
1st Prize Rs.100000/- 285237
2nd Prize Rs.7000/- 15581
3rd Prize Rs.3500/-
15461 31659 48841 52439 56103
66150 84718 85323 88796 98070
4th Prize Rs.200/-
0519 0714 0887 1684 2592 2980 3958
5590 6318 9751
5th Prize Rs.100/-
1807 1961 2665 4665 5537 6459 6748
7449 8433 8681
6th Prize Rs.50/-
0178 1776 3869 5195 6544 8036 8954
0366 1895 3887 5206 6644 8161 8959
0568 1995 3920 5209 6650 8184 9319
0570 2120 3946 5217 6716 8233 9459
0669 2175 3971 5385 7056 8253 9493
0684 2475 3984 5440 7087 8359 9562
0697 2722 4094 5608 7203 8374 9631
0746 2746 4351 5744 7551 8437 9654
0861 2809 4450 5815 7552 8482 9766
0875 2912 4544 5935 7637 8495 9811
0935 3251 4625 5963 7643 8512
0997 3290 4823 5995 7847 8589
1191 3525 4876 6053 7866 8672
1314 3529 4913 6076 7881 8695
1552 3745 4929 6405 7884 8812

DAY - KUIL SERIES Dr No:231
1st Prize Rs.100000/- 329996
2nd Prize Rs.7000/- 21415
3rd Prize Rs.3500/-
15333 27141 35098 35202 38270
55474 75320 75840 77436 99380
4th Prize Rs.200/-
0280 1228 2828 4643 5083 5458 6147
7883 9426 9501
5th Prize Rs.100/-
0551 3329 3793 3930 3946 5108 8035
8642 8705 9553
6th Prize Rs.50/-
0085 1401 2645 4539 5315 6691 8428
0105 1601 2788 4544 5373 6847 8479
0108 1651 3062 4548 5554 7169 8759
0205 1663 3203 4589 5597 7177 8880
0290 1678 3259 4595 5603 7463 8984
0606 1701 3303 4656 5726 7555 9172
0657 1714 3315 4687 5744 7659 9276
0715 1729 3331 4706 5836 7824 9331
0840 1730 3444 4709 5870 7869 9615
0856 1876 3490 4777 5953 7935 9836
0927 1982 3718 4854 6331 8095
0992 1994 3728 5095 6505 8183
1086 2025 3933 5143 6561 8278
1089 2061 4004 5168 6631 8318
1235 2268 4215 5232 6677 8397

## THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:22/03/24

DAY - THANGAM SERIES Dr No:231
1st Prize Rs.100000/- 462884
2nd Prize Rs.7000/- 38768
3rd Prize Rs.3500/-
04870 07876 08649 50455 51278
53827 59193 73258 93119 98511
4th Prize Rs.200/-
0104 0869 2665 4680 5731 7190 8010
8213 8898 8964
5th Prize Rs.100/-
1013 2785 3014 3209 5248 5776 6352
6456 8016 8035
6th Prize Rs.50/-
0507 1676 2846 4722 6041 7635 8747
0676 1878 3065 4737 6121 7741 8769
0703 1909 3166 4739 6193 7787 8813
0735 1914 3207 4938 6208 7834 8859
1012 1991 3620 4948 6340 7879 9328
1114 2017 3738 4966 6426 7918 9334
1243 2019 3781 5190 7075 7984 9467
1323 2046 3947 5389 7087 8101 9481
1334 2409 4078 5449 7104 8106 9506
1346 2517 4167 5508 7247 8401 9647
1387 2579 4259 5568 7270 8454
1535 2617 4288 5616 7289 8489
1555 2642 4454 5627 7397 8567
1563 2668 4621 5845 7515 8579
1597 2720 4659 5963 7600 8681

DAY - VAIRAM SERIES Dr No:90
1st Prize Rs.50000/- 719916
2nd Prize Rs.7000/- 43466
3rd Prize Rs.3500/-
05518 12322 32210 34351 43961
47611 56100 58464 76279 85188
4th Prize Rs.200/-
0351 0418 1503 4001 4716 4951 5670
7115 7866 7917
5th Prize Rs.100/-
1092 1413 2584 3094 4593 6069 6583
7167 7485 7522
6th Prize Rs.50/-
0170 1707 3703 5547 7080 8063 9347
0179 1906 3811 5597 7099 8076 9498
0220 2150 3879 5637 7160 8097 9558
0275 2300 4052 5976 7257 8269 9586
0468 2429 4088 6143 7277 8295 9621
0556 2455 4115 6286 7390 8339 9772
0571 2473 4216 6508 7456 8402 9794
0654 2509 4484 6517 7642 8527 9823
0782 2556 4557 6778 7691 8613 9917
1024 2644 5057 6808 7695 8641 9990
1492 2711 5156 6855 7763 8695
1626 2851 5239 6892 7797 8801
1632 3203 5358 6999 7803 8843
1645 3266 5364 7024 7804 8921
1670 3684 5479 7051 7823 9111

## KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:22/03/24

DAY - KUMARAN SERIES Dr No:231
1st Prize Rs.50000/- 976743
2nd Prize Rs.7000/- 57624
3rd Prize Rs.3500/-
01997 11854 41608 44074 55580
68237 68485 77106 79097 84393
4th Prize Rs.200/-
2117 2627 2812 2946 3522 4118 4748
5302 6619 8990
5th Prize Rs.100/-
2333 4793 5040 6170 6485 7975 8009
8729 9051 9076
6th Prize Rs.50/-
0098 1548 4592 5565 6584 8351 9265
0125 1620 4642 5704 6690 8386 9347
0150 1867 4671 5710 6844 8410 9359
0216 2059 4682 5770 6927 8456 9409
0223 2105 4747 5957 7005 8560 9500
0272 2423 4765 6064 7252 8759 9512
0661 3238 4782 6102 7421 8788 9535
0721 3296 4844 6127 7641 8810 9542
0731 3423 4970 6206 7654 8960 9769
1131 3632 5123 6276 7692 9054 9989
1207 3640 5176 6359 7713 9067
1216 3790 5328 6450 7996 9077
1302 3962 5334 6452 8108 9085
1406 4041 5479 6463 8188 9105
1430 4212 5535 6500 8206 9106

DAY - VISHNU SERIES Dr No:231
1st Prize Rs.50000/- 552314
2nd Prize Rs.7000/- 36765
3rd Prize Rs.3500/-
02131 08318 15139 36671 45780
57686 59719 66815 86365 98587
4th Prize Rs.200/-
0025 1140 1348 1436 1959 2847 5933
8794 8900 9723
5th Prize Rs.100/-
0186 0507 2088 2715 4502 5517 6026
6123 8797 9174
6th Prize Rs.50/-
0066 2185 3635 4173 5655 7093 8197
0114 2229 3700 4180 5942 7124 8513
0116 2249 3711 4200 6032 7187 8916
0390 2361 3732 4222 6170 7198 8944
0476 2534 3818 4309 6214 7425 9238
0733 2588 3848 4602 6251 7528 9258
0858 2639 3894 4627 6270 7534 9344
0973 2769 3972 4782 6310 7591 9610
1246 2797 3984 4810 6383 7626 9749
1300 3302 4029 5053 6385 7895 9811
1406 3322 4068 5058 6530 8014
1580 3347 4088 5097 6540 8042
1786 3388 4103 5121 6715 8125
1859 3406 4113 5227 6735 8162
1864 3626 4128 5504 6998 8177

## ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:22/03/24

DAY - ROSA SERIES Dr No:231
1st Prize Rs.100000/- 171585
2nd Prize Rs.7000/- 83249
3rd Prize Rs.3500/-
11224 12740 16590 53116 59599
63152 77509 82954 83285 94667
4th Prize Rs.200/-
0025 2076 3767 3952 4406 5265 5893
7588 7811 9503
5th Prize Rs.100/-
0286 0383 1505 1578 1741 2467 2643
3816 5675 7006
6th Prize Rs.50/-
0255 1544 3159 4505 5692 7660 9580
0343 1560 3219 4558 5861 7679 9621
0434 2111 3270 4736 5898 7744 9636
0462 2127 3455 4816 6015 7814 9675
0473 2229 3525 4830 6118 7817 9776
0509 2277 3653 4842 6163 8094 9804
0535 2379 3681 4991 6223 8120 9810
0697 2451 3693 5080 6470 8500 9821
0736 2697 3910 5228 6548 8618 9833
0855 2774 4002 5259 6777 8722 9911
1105 2798 4027 5270 6821 9099
1111 2808 4079 5338 6827 9132
1114 2837 4341 5394 6839 9286
1134 3020 4356 5654 7169 9488
1204 3134 4438 5667 7330 9495

DAY - DEAR SERIES Dr No:231
1st Prize Rs.100000/- 631439
2nd Prize Rs.7000/- 94882
3rd Prize Rs.3500/-
02318 23208 37625 39796 46726
58380 63054 65187 80833 99635
4th Prize Rs.200/-
0496 2424 2552 2635 3179 5567 5850
7955 8677 8970
5th Prize Rs.100/-
0099 0851 1597 2983 4565 5195 6016
7721 9133 9444
6th Prize Rs.50/-
0003 1256 2656 4717 6178 7699 8921
0031 1424 2768 4813 6246 7989 8957
0046 1591 2922 4872 6269 8009 9169
0110 1732 3004 5096 6313 8075 9182
0385 1842 3182 5150 6405 8463 9285
0472 1877 3226 5291 6491 8483 9358
0505 1990 3477 5375 6612 8500 9622
0534 2031 3606 5571 6960 8512 9782
0594 2066 3731 5624 6974 8514 9885
0683 2084 4080 5752 7235 8538 9964
0879 2221 4306 5753 7369 8582
0983 2245 4392 5977 7490 8602
1054 2250 4439 6098 7563 8760
1104 2464 4638 6142 7586 8765
1115 2560 4702 6144 7666 8787

## NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:22/03/24

DAY - NALLANERAM SERIES Dr No:231
1st Prize Rs.50000/- 521339
2nd Prize Rs.7000/- 87523
3rd Prize Rs.3500/-
07696 18542 21515 25147 26543
33196 41905 42980 44113 52382
4th Prize Rs.200/-
0984 1233 3575 3911 4681 6866 7012
8985 9091 9484
5th Prize Rs.100/-
0079 2439 3306 3486 4365 7282 8094
9241 9462 9597
6th Prize Rs.50/-
0061 1051 2419 3837 5097 6940 8675
0087 1272 2628 3846 5160 6948 8753
0164 1375 2681 4020 5415 7027 8803
0168 1549 2741 4104 5432 7052 9078
0228 1551 2764 4118 5578 7175 9378
0276 1554 2896 4128 5640 7322 9433
0360 1723 3186 4154 6080 7596 9495
0496 1804 3245 4317 6160 7598 9538
0709 1848 3289 4401 6234 7633 9641
0762 1988 3349 4407 6240 7920 9990
0838 2160 3601 4444 6287 7928
0861 2209 3616 4516 6337 8016
0912 2228 3640 4743 6529 8087
0926 2252 3757 4815 6657 8322
0935 2404 3788 4950 6703 8587

DAY - MANI SERIES Dr No:90
1st Prize Rs.50000/- 824738
2nd Prize Rs.7000/- 07378
3rd Prize Rs.3500/-
21873 32057 34952 40064 48727
60339 70107 71826 78606 79017
4th Prize Rs.200/-
0075 0500 1354 2882 3108 3465 3485
5902 6928 9612
5th Prize Rs.100/-
1670 2090 2802 3021 3520 3812 4681
4897 7601 8852
6th Prize Rs.50/-
0352 1553 3722 4916 6716 7788 8818
0625 1676 3774 5019 6816 7836 8963
0664 1844 3861 5261 6827 8113 8986
0690 1930 3916 5275 6924 8190 9115
0794 2012 3984 5628 6964 8233 9411
0815 2077 4075 5738 7229 8298 9604
0817 2364 4141 5793 7270 8311 9633
0942 2830 4324 5803 7307 8420 9677
0949 2918 4391 5804 7503 8599 9906
0997 3024 4439 6123 7524 8636 9946
1018 3045 4543 6127 7608 8668
1037 3101 4593 6150 7707 8678
1176 3440 4689 6351 7745 8679
1402 3708 4772 6418 7750 8721
1450 3719 4863 6437 7784 8785

## SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:22/03/24

SWARNALAXMI SERIES Dr No:231
1st Prize Rs.50000/- 735202
2nd Prize Rs.7000/- 68712
3rd Prize Rs.3500/-
13704 24332 24632 35951 46451
57766 68372 79143 81678 92201
4th Prize Rs.200/-
1333 2285 3915 5844 5923 6179 6251
6428 8062 8248
5th Prize Rs.100/-
1051 4118 4479 5177 5244 5330 6354
6921 7448 9307
6th Prize Rs.50/-
0194 2101 3977 4827 6419 7270 9099
0482 2227 4087 5071 6430 7542 9207
0486 2236 4093 5122 6548 7685 9282
0563 2248 4126 5134 6598 7868 9292
0889 2428 4129 5148 6633 7878 9434
1106 2506 4246 5153 6690 7922 9570
1114 2668 4436 5219 6782 8182 9655
1250 2781 4454 5521 6829 8214 9918
1320 2786 4539 5800 6875 8242 9922
1350 3003 4550 6038 6966 8301 9941
1537 3059 4650 6119 6991 8442
1590 3417 4659 6264 7092 8726
1672 3592 4751 6350 7149 8858
1682 3916 4779 6355 7228 8954
1914 3919 4792 6374 7250 9060

DAY - LION SERIES Dr No:90
1st Prize Rs.50000/- 745666
2nd Prize Rs.7000/- 89121
3rd Prize Rs.3500/-
12692 23179 34548 45549 56192
56619 67274 78748 89556 91824
4th Prize Rs.200/-
0974 1201 1540 2623 3136 7131 7346
7369 8426 9257
5th Prize Rs.100/-
1458 1778 2205 2897 4042 4311 4655
5139 7693 9656
6th Prize Rs.50/-
0216 1920 3472 4563 6080 7256 8852
0319 1990 3532 4681 6121 7385 8886
0479 2256 3747 4701 6174 7415 9013
0712 2552 3776 4846 6506 7430 9217
0755 2602 3805 5044 6659 7578 9697
0790 2626 3818 5095 6854 7685 9770
0919 2676 3833 5189 6860 7859 9805
1065 2737 3988 5265 6861 8004 9877
1118 2777 4028 5289 7012 8196 9899
1336 2988 4040 5686 7021 8200 9930
1408 3088 4300 5814 7114 8363
1568 3173 4397 5889 7145 8469
1580 3295 4455 5913 7179 8622
1705 3324 4486 5967 7193 8781
1742 3345 4545 6004 7234 8810



## కోనలో పెనుశిల లక్ష్మీనృసింహ స్వామిని దర్శించుకున్న మాజీ సిఎం చంద్రబాబు

**రాపూరు,(నెల్లూరు) మార్చి22ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారిని శుక్రవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దర్శించుకొన్నారు. హైదరాబాదులోని బేగంపేట ఎయిర్ పోర్టు నుండి గోనుపల్లికి హెలికాప్టర్‌లో చేరుకున్న చంద్రబాబు నాయుడు అక్కడి నుండి నేరుగారోడ్డు మార్గాన పెంచలకోన చేరుకున్నారు.కోనకు వచ్చిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికారు. కోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారికి చంద్రబాబు నాయుడు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారు, శ్రీ ఆంజనేయ స్వామి వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు ఆయనకు స్వామి వారి చిత్రపటాన్ని, స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. అర్చకస్వాములు ఆయనకు వేదమంత్రాలతోఆశీర్వచనాలు అందజేశారు.అనంతరం ఆయన నేరుగా గోనుపల్లి గ్రామం వద్ద వున్న హెలిప్యాడ్‌కు చేరుకొని విజయవాడకు బయలుదేరి వెళ్లారు. చంద్రబాబు వెంట మాజీ మంత్రి,టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, వెంకటగిరి,సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థులురుగొండ్ల సాయిప్రియ,మాజీ ఎమ్మెల్యేలు నెలవల సుబ్రమణ్యం,పరసా రత్నం, ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్ర శేఖర్ రెడ్డి, టిడిపి నాయకులు కోడేపి గంగా ప్రసాద్,వేమిరెడ్డి పట్టాభి రామి రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి,మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మీ, రాపూరు మండల టిడిపి అధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి, కొండ్లపూడి రాఘవ రెడ్డి, పచ్చిగళ్ల రత్నం, తిరుపతిపార్లమెంట్ టిడిపి మైనారిటీ ఉపాధ్యక్షుడు షేక్ ముక్తియార్, పెంచలకోన దేవస్థానం మాజీ సభ్యుడు పీర్ల సోమయ్య, వెంకటగిరి,రాపూరు మాజీ ఏఎంసీ ఛైర్మన్‌లు రాజేశ్వర రావు, బెల్లంకొండ మస్తాన్ నాయుడు, వెంకటగిరి నియోజకవర్గం పరిధి లోని పలువురు టిడిపి,జనసేన నాయకులు వున్నారు.

## భద్రాచలంలో భారీగా గంజాయి పట్టివేత!



**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణంలో శుక్రవారం పోలీసులు గంజాయి పట్టుకున్నారు. భద్రాచలం మీదుగా హైద్రాబాద్‌కు బొలేరో వాహనంలో తరలిస్తున్న గంజాయిని భద్రాచలం చెక్‌పోస్టు వద్ద పోలీసులు పట్టుకున్నారు. 66 కేజీల గంజాయి పట్టుకున్నట్లు తెలిసింది. 32 ప్యాకెట్ల రూపంలో దొరికినట్లు సమాచారం. దీని విలువ సుమారు రూ.17లక్షలు అంచనా ఉండవచ్చునని తెలుస్తోంది. గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించి పోలీసు శాఖ అధికారికంగా ఎటువంటి ప్రకటన జారీ చేయలేదు.

# ప్రచారాల్లో పాల్గొన్న వలంటీర్లు ఔట్ సోర్సింగ్ సిబ్బంది తొలగింపు

## రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి



**గుంటూరు నగరపాలక సంస్థ, మార్చి 22.ప్రభాతవార్త :** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాజకీయ పార్టీల ప్రచారాల్లో ఉద్యోగులు,వాలంటీర్లు,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఎవరూ పాల్గొన్నా కఠిన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ మరియు గుంటూరు తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి స్పష్టం చేశారు.సార్వత్రిక ఎన్నికల ఎన్నికోడ్ అమల్లోకి వచ్చిన అనంతరం రాజకీయ పార్టీల నాయకుల సమావేశాలకు హాజరైన 12మంది వాలంటీర్లను,ప్రజాప్రతినిధులతో ప్రచారాల్లో ఉన్న ఇద్దరు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను తొలగిస్తూ కమిషనర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనలను ప్రతి ఒక్కరూ విధిగా పాటించాల్సిందేనని,నిబంధనలు మీరి ఉద్యోగులు రాజకీయ పార్టీల ప్రచారాలు సభల్లో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఐటీఏసి ప్రతిపాదు నియోజకవర్గ ఓ రాజకీయ పార్టీ అభ్యర్థి తన ఇంట్లో నిర్వహించిన రాజకీయ సమావేశానికి స్థానిక సచివాలయాల పరిధిలోని వాలంటీర్లు హాజరైనట్లు గుర్తించడం జరిగిందన్నారు. గుంటూరు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ నివేదిక మేరకు సమావేశానికి హాజరైన అల్లాడి పార్వతి, ఎస్. సుధాకృష్ణవేణి, కె.నాగవర్ధినిదేవి, యు. పుష్పాంజలి,డి.నీలిమ, ఎం. నాగేశ్వరరావు, ఎ.భాగ్యలక్ష్మీ, ఎం.శిరీష, డి.శిరీష, బి. సాయి, పి.భాగ్యశ్రీ, పి. సురేంద్రబాబులను వాలంటీర్ విధుల నుండి తొలగించినట్లు తెలిపారు. అలాగే నగరపాలక సంస్థకు చెందిన ముఖ్య ప్రజాప్రతినిధి వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఇద్దరు మినహా అందరూ రిపోర్టు చేశారని,రిపోర్టు చేయకుండా ఎన్నికల ప్రచారంలో ఉన్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులైన నాగ కుమార్,సతీష్‌లను విధుల నుండి తొలగించామన్నారు.అలాగే డిప్యూటీ మేయర్‌ల వద్ద ఉన్న నగరపాలక సంస్థ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది అందరూ నగరపాలక సంస్థకు రిపోర్టు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ప్రభుత్వ ఉద్యోగులు, వాలంటీర్లు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎవరైనా రాజకీయ పార్టీల ప్రచారాల్లో లేదా సభల్లో పాల్గొంటే చర్యలు తీసుకొక తప్పదని హెచ్చరించారు.

# విశాఖ డ్రగ్స్ అంశంపై ఎన్నికల కమిషన్‌కు వైఎస్సార్సీ ఫిర్యాదు

## - ఘటన పరిధిలో చంద్రబాబు, లోకేష్, పురేందశ్వరిల పాత్రపై అనుమానం



మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి పేర్ని నాని

**విజయవాడ,మార్చి22, ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖలో డ్రగ్స్ పట్టుబడ్డ అంశంపై ఏపీ అధికార పార్టీ వైఎస్సార్సీపీ ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేసింది. విశాఖ మాదక ద్రవ్యాల ముఠా పరిధిలో టీడీపీ అధినేతలు నారా చంద్రబాబు,ఆయన కుమారుడు లోకేష్‌ను,మాజీ కేంద్రమంత్రి పురందేశ్వరి, ఇతర కుటుంబ సభ్యుల కార్యకలపాలపై రాష్ట్ర ఎన్నికల ముఖ్య అధికారికి ఫిర్యాదు చేసారు. ఎన్నికల్లో అసాంఘిక శక్తులను ప్రోత్సహించడడానికి టీడీపీ నేతలు ఈ డ్రగ్స్‌ని తెప్పించే ప్రయత్నం చేసారని ఫిర్యాదులో ఆరోపించారు. వై కాంగ్రెస్ పార్టీ నేతలు పేర్ని వెంకట్రామయ్య (నాని), లేళ్ళ అప్పిరెడ్డి, మల్లాది విష్ణు, మనోహర్ రెడ్డి, నారాయణ మూర్తి సీఈవో తో బేటీ అయ్యారు. చంద్రబాబు అవాస్తవాలతో వై ఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై చేసిన ఎక్స్ వేదికలో చేసిన ట్వీట్‌పైన చర్యలు తీసుకోవాలని వారు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ అంశంపై లోతుగా విచారణ జరపాలన్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల అధికారికి డ్రగ్స్ వ్యవహారంపై ఫిర్యాదు చేసామన్నారు. ఈ ఘటనలో చంద్రబాబు, పురందేశ్వరి, లోకేష్ పాత్రలపై విచారణ జరపాలని కోరారమన్నారు. ఈ డ్రగ్స్ వ్యవహారం బయటకు రాగానే తమ పార్టీని బదనాం చేసేందుకు ఎందుకు చంద్రబాబు అతని అనుకూల మాధ్యమాలు ప్రయత్నిం చాయో కుడా నిగ్గు తేల్చాలని డిమాండ్ చేసారు. విశాఖలో డ్రగ్స్‌ను సీబీఐ పట్టుకుందన్నారు. ఈ విషయంలో సీబీఐ నోరు విప్పకుండానే చంద్రబాబు తమ పార్టీపై విషం కక్కాడన్నారు. ఆ డ్రగ్స్ లావాదేవీలు జరిపిన సంస్థలు ఎవరో తెలకుండానే చంద్రబాబు ట్వీట్ చేసాడు. చంద్రబాబు మరిది, వదినకి చుట్టాల పిల్లలే డ్రగ్స్ వ్యవహారంలో ఉన్నారన్నారు. చంద్రబాబు ఓటు కోసం డ్రగ్స్ పంచేందుకు తెచ్చారేమో అన్న అనుమానం ఉందన్నారు. దీనిలో చంద్రబాబు,లోకేష్‌లపై విచారణ జరపాలని కోరామన్నారు. గతంలో అయిదేళ్ళ కిందట సింగ్‌పూర్ మంత్రిని తెచ్చాడు. ఆ మంత్రి జైల్లో ఉన్నాడు,చంద్రబాబుకు పలు దేశాల్లో మాఫియాలతో అంటకాగిన చరిత్ర ఉందన్నారు. రాజకీయాల కోసం ఆయన ఎంతకైనా దిగజారి పోతారన్నారు. డ్రగ్స్‌ను ఓట్లను పంచకుండా అడ్డుకోవాలని ఈసీని కోరామన్నారు. తప్పుడు ఆరోపణలు చేస్తే చర్యలు తీసుకోవాలని ఈసీ నిబంధనలు ఉన్నాయన్నారు. చంద్రబాబు సతీమణి ఎన్నికల కోడ్‌ను వినియోగించి ఓటర్లను ప్రభావితం చేయడానికి చెక్కులు పంచారన్నారు. ఈ వ్యవహారాలన్నింటిపై ఈసీని విచారణ కోరామన్నారు.

## విజయవాడలో కారులో తరలిస్తున్న రూ.1.60కోట్లు విలువైన నగలు,నగదు స్వాధీనం

**విజయవాడ,మార్చి22,ప్రభాతవార్త:** ఎన్నికల కమీషన్ నిబంధనలను అనుసరించి ఏపీలో పోలీసులు వాహానాలను ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలోనే విజయవాడ గవర్నర్‌పేట పోలీసు స్టేషన్ పరిధిలో వాహానాలు తనిఖీ చేస్తుండగా 1,60కోట్లు నగలు.నగదును ఒక కారునుంచి స్వాధీనం చేసుకున్నారు.గాదె రవీంద్రబాబు అనే వ్యక్తి ఎన్టీఆర్ కాంప్లెక్స్ సమీపంలో కారును పార్కు చేస్తుండగా ప్లైయింగ్ స్క్వాడ్ ఇంచార్జీ గోవింద్‌హకుమార్, జి.సుబ్బారెడ్డి,గవర్నర్‌పేట సీఐ.ఎస్ఐ అనుమానంతో పట్టుకున్నారు.కారును తనిఖీ చేయగా 26.33లక్షల నగదు,2.6కేజీల బంగారు నగలు గుర్తించారు.వీటికి రవీంద్రబాబు తగిన ఆధారాలు చూపకపోవడంతో సీజ్ చేసారు.వాటిని ఆదాయ పన్ను శాఖ, జీఎస్టీకి పరిశీలన కోసం సమాచారం అందించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసారు. నగలు.నగదుకు సఒబంధించి పోలీసులు విచారణ చేస్తున్నారు. నగదు అంశాల గురించి పోలీసులు బస్సు.రైలు ప్రయాణీకులను తనిఖీ చేస్తున్నట్లు సమాచారం.

# తిరుమల సమాచారం

## తుంబురుతీర్ధ ముక్కోటి భక్తులకు సకల సౌకర్యాలు

### -24,25తేదీల్లో నిర్ణీత సమయంలోనే అనుమతి



**తిరుమల,మార్చి 22ప్రభాతవార్తప్రతినిధి:** ఫాల్గుణి మాసం ఉత్తర ఫల్గుణి నక్షత్రంలో పౌర్ణమి సందర్భంగా ఆది,సోమవారాల్లో తిరుమలలో తుంబురుతీర్థ ముక్కోటి వేడుకలు జరుగనున్నాయి. ఈ తీర్థంలో వేలాదిమంది భక్తులు పవిత్రస్నానాచరించేందుకు వస్తుండడంతో అవసరమైన సకల సౌకర్యాలు కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమైంది. ఇప్పటికే తుంబురుతీర్థం వెళ్ళే అటవీప్రాంతంలో ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు, తాగునీటి సదుపాయం. అల్పాహారం, అన్నప్రసాదాలు ,వైద్యసదుపాయాలు సిద్ధం చేసుకునేలా ప్రణాళికలు రూపొందించారు. పూర్తిగా టిటిడి అటవీశాఖ, విజిలెన్స్, పోలీసు,పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చూస్తున్నారు. ఇప్పటికే తుంబురుతీర్థ ముక్కోటి ఏర్పాట్లపై టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్, విఎస్ఓ నందకిశోర్, తిరుమల 1టౌన్ సిఐ విజయకుమార్ ,2టౌన్ సిఐ సత్యనారాయణతో సమీక్షించారు. 24,25తేదీల్లో ఆదివారం.సోమవారం రెండు రోజులు తుంబురుతీర్థ ముక్కోటితీర్థంకు భక్తులను అనుమతించనున్నారు. తొలిరోజు ఆదివారం ఉదయం 5గంటల నుండి మధ్యాహ్నాం 3గంటల వరకు భక్తులను అనుమతించి తీర్థంలో పుణ్యస్నానాచరించేలా చూస్తారు. 25వతేదీ పౌర్ణమి వేళ ఉదయం 5గంటల నుండి 11గంటల వరకు మాత్రమే అనుమతినిస్తారు. పాపవినాశనం డ్యామ్ వద్ద భక్తులకు సౌకర్యాలు కల్పిస్తున్నారు. తీర్థానికి విశేషంగా భక్తులు విచ్చేస్తున్నారు. తీర్థానికి అటవీప్రాంతంలో ఎక్కువ దూరం నడవాల్సి వస్తుండటంతో గుండె,శ్వాసకోశ సమస్యలు, స్థూలకాయం ఉన్నవారికి అనుమతిలేదు. భక్తులు వంటసామాగ్రి, కర్పూరం, అగ్గిపెట్టెలు తీసుకురాకూడదని టిటిడి విజ్ఞప్తి చేసింది. ప్రకృతి సౌందర్యాలనడుమ నిర్వహించే తుంబురుతీర్థ ముక్కోటిని దర్శించి స్నానమాచరించడం ఒక ప్రత్యేక అనుభూతిగా భావిస్తారు.

## తెప్పపై మురిసిన మలయప్ప

**తిరుమల, మార్చి 22ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామికి తిరు మలలోని ఆలయ పుష్కరిణిలో జరుగుతున్న సాలకట్ల వార్షిక తెప్పోత్సవాల్లో మూడవరోజు శుక్రవారం రాత్రి శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి దర్శన మిచ్చారు. సాయంత్రం ఆలయం నుండి నాలుగ మాఢవీధుల్లో ఊరేగింపుగా పుష్కరిణి వద్దకు చేరుకుని ఇక్కడ తెప్పపై ఉత్సవ మూర్తులను వేంచేపు చేశారు. ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఉభయదేవేరులను, స్వామి వారిని కొలువుదీర్చి భక్తుల గోవింద నామ స్మరణల మధ్య తెప్పను కదిలించారు. పుష్కరిణిలో నాలుగు చుట్లు ప్రదక్షణలు చేశారు. ఈ తెప్పోత్సవంలో టిటిడి పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, విఎస్ఓలు నందకిశోర్, గిరిధర్, తిరుమల 1టౌన్ సిఐ విజయకుమార్, 2 టౌన్ సిఐ సత్యనారాయణ. ఆలయ అర్చకులు ,భక్తులు పాల్గొన్నారు.




# రాష్ట్రంలో నెలాఖరు వరకు పలు రైళ్ల రద్దు

## - మరికొన్ని దారి మళ్లింపు..

**గుంతకల్లు రైల్వే, మార్చి 22 ప్రభాతవార్త** రాష్ట్రంలోని, దక్షిణ మధ్యరైల్వే గుంతకల్లు డివిజన్‌లో గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో, బుగ్గానిపల్లి సిమెంట్ నగర్-బేతం చెర్ల స్టేషన్ల మధ్య యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న 6.61 కిలోమీటర్ల డబ్లింగ్ రైలు మార్గం పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టినందున ఈ మార్గంలో నిత్యం తిరిగే పలు రైలు సర్వీసుల న ఇర్వహణకు అంతరాయం ఏర్పడింది. దీంతో ఈ నెలాఖరు వరకు పలు రైలు సర్వీసులను రద్దు చేయడంతోపాటు, మరికొన్ని రైలు సర్వీసులను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. గుంటూరు- సికింద్రాబాద్-గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 17253/54, ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 27నుంచి 30 వరకు రద్దు చేయడంతోపాటు, గుంటూరు నుంచి ద్రోణాచలం వెళ్లే నెంబర్ 17227 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 27 నుంచి 31 వరకు రద్దు చేశారు. గుంతకల్లు నుంచి ద్రోణాచలం వెళ్లే నెంబర్ 07288 ప్రత్యేక పాసింజర్‌ను ఈ నెల 27 నుంచి 30 వరకు, ద్రోణాచలం-గుత్తి-గ్రోణాచలంల మధ్య తిరిగే నెంబర్ 07289/90 ప్రత్యేక పాసింజర్ రైళ్లను ఈ నెల 27 నుంచి 30 వరకు రద్దు చేశారు. ద్రోణాచలం నుంచి కర్నూలు సిటీ వెళ్లే నెంబర్ 07291 ప్రత్యేక పాసింజర్‌ను ఈ నెల 27 నుంచి 30 వరకు, కర్నూలు నుంచి నంద్యాల వెళ్లే నెంబర్ 07499 ప్రత్యేక పాసింజర్‌ను ఈ నెల 27 నుంచి 30 వరకు, నంద్యాల నుంచి కర్నూలు సిటీ వెళ్లే నెంబర్07498 ప్రత్యేక పాసింజర్ రైలును ఈనెల 27 నుంచి 31 వరకు,కర్నూలు సిటీ నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07292 ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను ఈ నెల 27 నుంచి 31 వరకు రద్దు చేశారు.ఈనెల 27న, హౌరా నుంచి సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టప్తి)కు బయల్దేరే నెంబర్ 22831 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను నంద్యాల, ఎర్రగుంట్ల, గుత్తి కోటల మీదుగా మళజ్లంచారు. అలాగే ఈ నెల 29న, సత్యసాయి ప్రశాతి నిలయం (పుట్టపర్తి) నుంచి హౌరాకు బయల్దేరే నెంబర్ 22832 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 29న పూరి నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 2283 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను కూడా నంద్యాల, ఎర్రగుంట్ల, గుత్తి కోటల మీదుగా మళ్లించామన్నారు.

# కోతుల దాడిలో విద్యార్థికి తీవ్ర గాయాలు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 22, ప్రభాతవార్త :** కోతులు నుండి ప్రాణాలు రక్షించుకునే క్రమంలో మొదటి అంతస్తు నుంచి కింద పడిపోయిన విద్యార్థికి తీవ్ర గాయాలైన సంఘటన గోపాలపురంలో శుక్రవారం చోటుచేసుకుంది. గాయపడిన విద్యార్థి తల్లిదండ్రులు ముస్తఫా, షహనాజ్ మాట్లాడుతూ గోపాలపురం మసీదు వీధిలో ఒక బిల్డింగ్‌లో మొదటి అంతస్తులో గత కొంతకలంగా అద్దెకు ఉంటున్నారు. తమ కుమారుడు సయ్యద్ అమన్ వేలచింతలగూడెం సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 9వ తరగతి చదువుతున్నాడు. మధ్యాహ్నాం నుండి స్కూల్ జరగడంతో స్కూలుకు వెళ్లే క్రమంలో ఒక్కసారిగా సుమారు 10 కోతులకు పైగా ఆ విద్యార్థినిపై దాడికి తెగబడ్డాయి. వాటి నుంచి తప్పించుకునే క్రమంలో మొదటి అంతస్తు నుండి ఒక్కసారిగా కిందకు పడిపోయాడు. వెంటనే తల్లిదండ్రులు, బంధువుల సహాయంతో హుటాహుటీన కొయ్యలగూడెం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ స్కానింగ్లు నిర్వహించగా ఎడమ చెయ్యి పెరగడంతో చెయ్యికి సిమెంట్ కట్టు వేసినట్లు తెలిపారు. నడుము భాగంలో, దెబ్బలు తగలాయని తల్లిదం డ్రులు వాపోయారు.కోతులు బెడదతో బెంబేలెత్తి పోతున్నా మని అధికారులకు ఎన్నిసార్లు మరో ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించు కోవడం లేదని ఆరోపించారు. ఎప్పటికైనా వాటిని పట్టుకుని అటవీ ప్రాంతంలో వదలాలని కోరారు.

# ప్రతి ఒక్కరు జకాత్ చెల్లిస్తే ముస్లిం సమాజంలో పేదరికమే ఉండదు! :హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్



జామియా మజిద్‌లో ప్రసంగిస్తున్న రేహాన్

**శ్రీకాళహస్తి,మార్చి 22 ప్రభాతవార్త** ఇస్లాం మతంలో పేర్కొన్నట్లు మానవుడు ఆచరించాల్సిన ఐదు సిద్ధాంతాల్లో ఒకటైన జకాత్ చెల్లింపును నిబంధనల మేరకు చెల్లిస్తే ముస్లిం సమాజంలో పేదరికమే ఉండదని హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్ అన్నారు.శుక్రవారం జామియా మస్‌జిద్‌లో రంజన్ మాసం రెండవ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక సమావేశంలో ఆయన ముస్లింలకు దిశ దెశ నిర్దేశం చేస్తూ జకాత్,ఫిత్రా చెల్లింపులకు సంబంధించి వివరించారు.నేడు సమాజంలో పేదరికం విలయ తాండవ చేస్తుందన్నారు.ఈ దుర్భర పరిస్థితి పోవాలంటే ప్రతి ఒక్కరు ఇస్లాం మత సిద్ధాంతం మేరకు జకాత్‌ను చెల్లించాలని సూచించారు. ముస్లింగా జన్మించిన ప్రతి ఒక్కరు తన సంపాదనలో ఏడాదికి ఒక సారి 2శాతం జకాత్ గా నిరుపేదలకు అందించాలని దివ్యఖుర్ ఆన్‌లో పేర్కొనబడిందన్నారు. అలాగే మన వద్ద ఉన్న బంగారు మీద కూడా లెక్క కట్టాల్సి ఉంటుందన్నారు. ముస్లింలు ఆచరించాల్సిన ఐదు ధర్మాలు కలిమా, నమాజు, ఉపవాస దీక్ష,హాజ్, జకాత్ ఎంతో ప్రాధాన్యత కల్గినదన్నారు. కలిమా,నమాజు ప్రతి రోజు ఆచరించాల్సింది కాగా రంజాన్ పవిత్ర మాసంలో అల్లాహ్ ఇచ్చిన వరం ఉపవాసదీక్షలతో పాటు జకాత్ చెల్లించాలన్నారు. అయితే జకాత్ నిరుపేదలైన బంధువులకు, సమాజంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి అందించాలని సూచించారు.మనం ఇచ్చే ఆర్థిక సహాయంతో ఆ కుటుంబం బాగుపడాలన్నారు. మనం అల్లాహ్‌పేరుతో అందించే సహాయం మన సంపాదనలో ఎంతో ఒదుగు అవుతుందన్నారు. అలాగే జీవించి ఉన్న ప్రతి ఒక్కరు ఫిత్రా చెల్లించాలన్నారు. పూర్వం అందించిన సమాచారం మేరకు గోధుమలు రెండుంపావు కిలో లేదా మూడుకిలోల ఎండు ద్రాక్ష,లేదా ఖర్జూరపు కాయలు, బార్లీ బియ్యం ధరలను బేరిజు వేసుకొని ఫిత్రా చెల్లించాలని సూచించారు. రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరు రాత్రి వేళ తరావీహ్ నమాజులను ఆచరించాలని పిలుపు నిచ్చారు.

# రాజంపేట పార్లమెంట్ పై ఉత్కంఠ

## కడప ఎంపిగా వీరశివారెడ్డి, ఉమ్మడి కడప జిల్లాలో పెండింగ్‌లోనే నాలుగు అసెంబ్లీ స్థానాలు

**కడప,ప్రభాతవార్త బ్యూరో,మార్చి 22 :** తెలుగు దేశం పార్టీలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపికపై ఉత్కంఠ నెలకొంది. ఆపార్టీ పోటీ చేసే 144 స్థానాల్లో ఇప్పటి వరకు 3 విడతల్లో 139 మంది అభ్యర్థులను మాత్రమే ప్రకటించింది. కేవలం 5 సీట్లు మాత్రమే ప్రకటించాల్సి ఉంది. వీటిలో 4 సీట్లు ఉమ్మడి కడప జిల్లా పరిధిలోనివే జమ్మలమడుగు, బద్వేల్, రాజంపేట, రైల్వే కోడూరు స్థానాలు ఉన్నాయి. బిజెపి, జెనసేన పొత్తుల కారణంగా ఈ సీట్లపై ప్రతిష్టంభన కొనసాగుతొంది జమ్మలమడుగు, బద్వేల్ సీట్లను బిజెపి కి కేటాయిస్తారని ప్రచారం జరుగుతోంది. అలాగే రైల్వే కోడూరు జనసేనాకు కేటాయించినట్లు సమాచారం. రాజంపేట మాత్రం టిడిపికే దక్కుతుందని తెలుగు తమ్ముళ్లు బావిస్తున్నప్పటికి కొంత సందిగ్ధత నెలకొంది జమ్మల మడుగు, బద్వేల్ బిజెపి ఖాతాలోనికి పోయినప్పటికీ బద్వేల్‌లో భలమైన అభ్యర్థి లేకపోవడంతో టిడిపికే కేటాయిస్తారన్నది కూడా సస్పెన్స్ గానే ఉంది. ఎలాగైనా తమకే కేటాయించాలని స్థానిక టిడిపి నేతలు పట్టుబడుతున్నారు. దీంతో అభ్యర్థుల ప్రకటనలో గందరగోళం నెలకొంది. రాజంపేట పార్లమెంట్‌కు అభ్యర్థి ఎంపికలో హై టెన్స్ న్ నెలకొంది. టిడిపి కా లేక బిజెపి కి పోతుందా అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది. చంద్రబాబు హామీతో సుగవాసి బాలసుబ్రమణ్యం రాజంపేట టిడిపి ఎంపీ అభ్యర్థిగా ప్రచారం చేస్తున్నారు. అయితే బిజెపికి ఈ సీటు వెళుతుందని జోరుగా ప్రచారం జరుగుతుండడంతో బాల సుబ్రమణ్యం ముందుకు వెళ్లాలంటే ఆలోచనలో పడ్డారు. రాజంపేట నుండి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి బిజెపి తరపున పోటీ చేయడం ఖాయమని ఆపార్టీ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ సీటు కోసం బిజెపి డిల్లీ పెద్దలు చంద్రబాబు నాయుడుపై వత్తిడి తీసుకువస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. తెలుగుదేశం పార్టీ 17 ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తుండగా ఇప్పటికీ మెదటి విడతలో 13 సీట్లకు అభ్యర్థులను ప్రకటించారు. రాయలసీమలో అనంతపురం, తిరుపతి, రాజంపేట, కడప సీట్లు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో బిజెపి కి ఎన్ని సీట్లు కేటాయిస్తారన్నది తేలాల్సి ఉంది. కడప బరిలో కమలాపురం మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి ని దింపున్నట్లు తెలిసింది. ఇటీవలే చంద్రబాబు సమక్ష్యంలో టిడిపిలో చేరిన వీరశివారెడ్డిపై సర్వే చేస్తున్నట్లు సమాచారం శనివారం విజయవాడలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న టిడిపి అభ్యర్థులకు వర్క్‌షాపు నిర్వహిస్తున్నారు. పొత్తుల కారణంగా టిక్కెట్లు కోల్పోతామని బావించిన కొంత మంది ఆశావహులు ప్రచారాలకు దూరంగా ఉండడంతో ఆయా నియోజక వర్గాల్లో పార్టీ కార్యక్రమాలు స్థంబించాయి.

**FINKURVE FINANCIAL SERVICES LIMITED**
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202, Kamala Mill Compound Lower Parel (W), Mumbai, Maharashtra - 400013
**PUBLIC NOTICE**
Finkurve Financial Services LTD., through his facilitated partner Augmont Gold Tech Pvt. Ltd., వారి వద్ద తనఖా పెట్టిన బంగారు ఆభరణాల వేలం తేదీ : 27.03.2024 వ సమయం 10 గంటలకు Augmont Gold For All, #22-10-18/3 , 1st floor Tatvarthi Vari Street , Opp. IDBI Bank, Bhimavaram- 534201 West Godavari (A.P) వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.
BHIMAVARAM FINCARE : BHIM-28174, BHIM-53307, BHIM-99711, BHIM-48135, BHIM-98230, BHIM-01497.
For More Details, Contact:
VEERA BHADRARAO, Mobile : 8106610946
(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

**FINKURVE FINANCIAL SERVICES LIMITED**
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202, Kamala Mill Compound Lower Parel (W), Mumbai, Maharashtra - 400013
**PUBLIC NOTICE**
Finkurve Financial Services LTD., through his facilitated partner Augmont Gold Tech Pvt. Ltd., వారి వద్ద తనఖా పెట్టిన బంగారు ఆభరణాల వేలం తేదీ : 27.03.2024 వ సమయం 10 గంటలకు Door No. 12-60-6, First Floor, Upstair Manikanta Jewellers, B.C Road, Gajuwaka, Visakhapatnam, Andhra Pradesh - 530026. వద్ద జరుగుతుంది అని ఇందువమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.
DWARAKANAGAR VIZAG: DWAR-57273, DWAR-16316, DWAR-87651, DWAR-86101. MANDATPETA : MAND-19957, MAND-61549, MAND-66094, MAND-57687, MAND-83423, MAND-90834, MAND-49517, MAND-77688, MAND-02468, MAND-85291, MAND-00574, MAND-17260, MAND-41650, MAND-77786, MAND-50930, MAND-45897, MAND-66743, MAND-80402, MAND-62225, MAND-58939, MAND-41090. NARASANNAPETA VIZAG: NARA-14295, NARA-83106, NARA-52600, NARA-87824, NARA-11757. SRIKAKULAM OBS: SRIK-03453, SRIK-08462, SRIK-88100. SRIKAKULAM VIZAG : SRIK-16269, SRIK-77332, SRIK-30285, SRIK-66173, SRIK-69609, SRIK-77464, SRIK-75488, SRIK-15708, SRIK-66919, SRIK-49379, SRIK-67940, SRIK-51343, SRIK-70310, SRIK-84606, SRIK-75721, SRIK-33356. VIZAG: VIZA-67031, VIZA-94932, VIZA-39168, VIZA-26957, VIZA-57414, VIZA-34908, VIZA-67460, VIZA-95093, VIZA-70822, VIZA-99949, VIZA-48804, VIZA-29466, VIZA-69065, VIZA-62280, VIZA-30849, VIZA-10662, VIZA-85218, VIZA-16195, VIZA-89733.
For More Details, Please Contact:
VEERA BHADRARAO, Mobile : 8106610946
(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

వార్త

అడుగు తర్వాత అడుగు వేసుకుంటూనే ఏ నిచ్చెన అయినా ఎక్కడం అవసరం.

-అర్బత్ నాట్

# సూత్రధారులే మూలం

చట్టాలకు సామాన్యులు లోకువ. సమర్థులకు చట్టాలు లోకువ అంటారు. ఏ సందర్భంలో ఎవరిని ఉద్దేశించి అన్నారో కానీ మారిన, కాలమాన పరిస్థితుల్లో ఇది అక్షరాలనిజం అనిపిస్తుంది. ఆర్థిక, అంగ, అధికార, రాజకీయ బలం ఉన్నవారు తప్పు చేస్తే చర్యల సంగతి అటుంచి వేలెత్తి చూపడానికి కూడా జంకే దురదృష్టపు రోజులు దాపురించాయి. మిగిలిన విషయాలు ఎలాఉన్నా మానవ జాతిని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల నియంత్రణలో అటుపాలకులు కానీ, ఇటు అధికార యంత్రాంగంకానీ సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారేమోననిపిస్తున్నది. దేశవ్యాప్తంగాఎంతో పోలీసు సిబ్బంది ఉంది. నిఘా వ్యవస్థలు ఉన్నాయి. ఏకంగా నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఉంది. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తదితర విభాగాలు ఎన్నో ఉన్నాయి. నిత్యం నిఘా పెడుతున్నారు. అయినా ఒకటి, రెండు కాదు. వేలాది టన్నుల మాదకద్రవ్యాలు తరలిరావడం ఆందోళన కలిగిస్తున్నది. ఈ మత్తుపదార్థాలు పట్టుబడుతున్నా, కేసులుపెట్టి జైళ్లకు పంపుతున్నా అవేమీ ఆగడం లేదు. సరఫరా అవుతన్న దాంట్లో పదోవంతు కూడా పట్టుబడడం లేదనేది అధికారవర్గాలు కూడా అంగీకరిస్తున్నాయి. ఇప్పుడు ఎక్కడ పట్టుకున్నా వందల కోట్లల్లో పట్టుబడుతుంది. రెండేళ్ల కిందట విజయవాడ చిరునామాతో అఫ్ఘానిస్థాన్ నుంచి వచ్చిన వేలకోట్ల రూపాయల విలువైన హెరాయిన్ గుజరాత్‌లో ముంద్రాపోర్టులో పట్టుబడడం సంచలనం అయితే ఇప్పుడు తాజాగా ఎన్నికల తరుణంలో నేరుగా బ్రెజిల్ నుంచి విశాఖపోర్టుకే లక్షలాది కోట్ల రూపాయల విలువైన మాదకద్రవ్యాలు పట్టుబడడం గురువారం పెను సంచలనంగా మారింది. సిబిఐ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నది. గతంలో కేరళ సమీపంలో, అరేబియా సముద్రంలో నౌకాదళం స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాల్లో దాదాపు నాలుగువేల కోట్ల రూపాయలకుపైగా ఉంటుందని అప్పట్లో అధికార వర్గాలు అంచనా వేశాయి. ఆ తర్వాత కూడా అరేబియా సముద్రంలో పట్టుబడుతూనే ఉన్నాయి. ఏదో వ్యూహం ప్రకారం వలపన్ని పట్టుకున్నవి కావు. నావికాదళానికి చెందిన అధికారులు చేస్తున్న తనిఖీల్లో పట్టుబడుతున్నవి, అలాగే విమానాశ్రయాల్లో పట్టుబడుతున్నవి కూడా కస్టమ్స్ అధికారుల తనిఖీల్లో కనుగొన్నవి, ఇక్కడాఅక్కడా అని కాదు నిత్యం ఈ తనిఖీల్లో పట్టు బడుతున్నాయి. ఆహార సరఫరా ముసుగులో మత్తుపదార్థాల రవాణా, పంపిణీ చేస్తున్న బాగోతం దేశంలో పలురాష్ట్రాల్లో వెలుగుచూస్తూనే ఉన్నది. పంజాబ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, గోవా, తదితర రాష్ట్రాల్లో మత్తుపదార్థాల వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నదని అధికార వర్గాలే అంగీకరిస్తున్నాయి. ముంబయి మహానగరం కొకైన్‌కు కేంద్రంగా మారినట్లు మాదకద్రవ్యాల నియంత్రణ సంస్థ అంగీకరించక తప్పడంలేదు. ఇక అధికారుల కళ్లుగప్పి ఎన్నివందల టన్నుల మాదకద్రవ్యాలు తరలిస్తున్నారో అంచనాలకే అందవు. ఇక గంజాయి సాగు దేశంలో అనేక రాష్ట్రాలతోపాటు తెలుగు రాష్ట్రాల్లో కూడా భారీగానే సాగు అవుతున్నట్లు సమాచారం. అప్పుడప్పుడు ఎక్సైజ్‌శాఖ అధికారులు దాడులుచేసి గంజాయి పంటను ధ్వంసం చేస్తున్నా రెండు, మూడునెలల్లో యథావిధిగా సాగులోకి వస్తున్నాయి. అడవుల్లో ఉన్న ప్రభుత్వ భూముల్లో ఈ సాగు చేసే స్మగ్లర్లు పట్టుబడగానే అదృశ్యమైపోతున్నారు. కేవలం ఆ ప్రాంతాల్లో ఉన్న అమాయక రైతు కూలీలు కేసుల్లో ఇరుక్కుంటున్నారు. ఏళ్లతరబడి కోర్టులచుట్టూ తిరుగుతున్నారు. సూత్రధారులు మాత్రం తమచేతికి మట్టి అంటకుండా మళ్లీ అదేవ్యాపారంలో కొనసాగుతున్నారు. అందుకే గంజాయి ఆంధ్రప్రదేశ్ నుంచి దేశమంతా సరఫరా అవుతున్నదని వస్తున్నవార్తలను ఖండించలేనిపరిస్థితి. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది కోట్లవిలువైన వ్యాపారం జరుగుతున్నది. తరచుగా నైజీరియన్లు పట్టుబడుతున్నారు. వారిని పట్టుకొని కేసులుపెట్టి, జైలుకుపంపించి శిక్షలువేయించినా తిరిగి వచ్చి అదేవ్యాపారంలో కొనసాగుతున్నారు. పోలీసులన్నా, చట్టాలన్నా, జైళ్లన్నా ఈ వ్యాపారులకు భయభక్తులు లేవనే విషయం మళ్లీమళ్లీ పట్టుబడుతున్న సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. మొత్తంమీద ఈ మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే. ఎనిమిది, తొమ్మిదో తరగతి చదువుతున్న బాలబాలికలను ఒక వ్యూహం ప్రకారం ఎరవేసి ఈ మత్తులోకి దించుతున్నారంటే పరిస్థితి ఎంతవరకు వచ్చిందో ఊహించుకోవచ్చు. ఈమత్తుకు అలవాటుపడిన పిల్లలను మాన్పించేందుకు తల్లిదండ్రులుపడుతున్న వ్యయప్రయాసలు అన్నీ ఇన్నీ కావు. బయటకు చెప్పుకోలేరు. అలాని మాన్పించే ప్రయత్నం కోసం డాక్టర్ల వద్దకు వెళ్లకుండా ఉండలేరు. ఎంతటి మానసిక వేదనకు గురవుతున్నారో మాటల్లో చెప్పలేం. కొన్ని నగరాల్లో సిగరెట్లల్లో మాదకద్రవ్యాలు నింపి అమ్ముకుంటున్నారు. మాదకద్ర వ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాల్సిన తరుణమిది. అవసరమైతే చట్టానికి మరింతపదును పెట్టాలి. వినియోగం, ఉత్పత్తి, నిల్వవ్యాపారానికి పాల్పడడం అత్యంత తీవ్రమైన నేరాలుగా కొన్నిదేశాలు పరిగణిస్తున్నాయి. వియత్నాం, కాంబోడియా, థాయిలాండ్ లాంటి దేశాలు ఈ నేరానికి ఏకంగా మరణశిక్షను విధిస్తున్నాయి. పాల కులు అలాంటి కఠిన శిక్షలవైపు దృష్టి సారించాలి. పాత్రధారులతోపాటు సూత్రధారులను కూడా పట్టుకోవాలి. అందులో ఏమాత్రం జాప్యం చేసినా ఈజాడ్యం యువతపై తీవ్ర ప్రభావం చూపి, నేరప్రవృత్తి పెరిగి అరాచకం ప్రబలే ప్రమాదం ఉంది.

సరిదిద్దకుండా వదిలేసిన తప్పులను మించిన ఆపదలు మరేమీ ఉండవు



వివేకానంద

ఇతరులు అనుసరించడానికి తమనే ఉదాహరణగా తీసుకోవాలని తమకు తామే ఎవరైతే అనుకుంటారో వారు అభివృద్ధి చెందలేరు.



గోల్డ్‌స్మిత్

# ప్రజావాక్కు



## పబ్లిక్ రిలేషన్స్ ముఖ్యం

**సామాన్య** ప్రజలతో ఎలాంటి సంబంధం లేకుండా ఖరీదైన బెంజికార్లలో తిరగడం పెద్ద పెద్ద భవనాల్లో, ఎసి రూముల్లో కూర్చుని విలాసవంతమైన జీవితాలు గడపడం సినిమా స్టార్లకి, బడా వ్యాపారస్తులకు, కార్పొరేట్ శక్తులకు చెల్లుతుంది. కానీ రాజకీయ నాయకులకు ఇలాంటి కుదరవు. వారు పేదలు, సామాన్య జనాల గురించి ఆలోచిస్తూ వారిమధ్యకొచ్చి తిరుగుతుండాలి. కష్టసుఖాలు తెలుసుకుంటుండాలి. ఇలా ఉండే నాయకులువెంటనే కాకపోయినా కొంతకాలానికైనా ఫైన్‌అవుతారు. రాజకీయాలలో రాణించి ఉన్నత పదవులను పొందుతారు. గతంలో పనిచేసిన కొందరు ప్రధాన మంత్రులు, ముఖ్యమంత్రులు ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండేవారు, సెక్యూరిటీ ప్రాబ్లమ్ ఉన్నా లెక్క చేసేవారు కాదు. ప్రజల గుంపులోకి వెళ్లిపోతుండేవారు వారి సమస్యలను పరిష్కరించడంలో శ్రద్ధ చూపుతుండేవారు. నాటి పాలకులకి మాటల కన్నా చేతలు ఎక్కువగా ఉండేవి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## వాహనాలపై పర్యవేక్షణ అవసరం

విద్యార్థులను బడికిచేర్చే ఆటోలభద్రత ప్రశ్నార్థకంగా మారింది. ఆటో డ్రైవర్ల అత్యాశ తల్లిదండ్రులను ఆందోళనకు గురి చేస్తోంది. ప్రైవేట్ బస్సులకు ఫీజులు చెల్లించే స్థోమత లేని కారణంగా తప్పని పరిస్థితుల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను ఆటోలో పంపించాల్సి వస్తోంది. రాష్ట్రంలో ప్రధాన పట్టణాల్లో ఉదయం 9గంటల లోపు సాయంత్రం 4గంటల తర్వాత నగర వీధుల్లో కిక్కిరిసి బడిఆటోలు దర్శనమిస్తున్నాయి. ఒకొక్క ఆటోలో కనీసం 10 నుంచి 14 మంది విద్యార్థులను కుక్కేస్తున్నారు. స్కూల్స్ చేర్చే ప్రైవేట్ వాహనాలపై పర్యవేక్షణ లేకపోవడం కలవరానికి గురి చేస్తోంది.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## గోహింస మహాపాపం

**గోమాత** దైవస్వరూపం. పెద్దలు గోసంరక్షణ చేస్తూ ఉదయాన్నే గోవునుచూసి తృప్తిపడుతుంటారు. భూమాతలాగా ఆవుకూడా ఎంతో శాంతమైనది. మనం దాన్ని కొట్టి సాధించినా పాలు ఇవ్వడంమానదు. పశువులన్నింటిలో ఆవులు అమాయక ప్రాణులు. కల్మషం మచ్చుకైనా లేని జీవులు. పాలు మాత్రమే కాదు గోమ యం కూడా మనకెంతో ఉపయోగమైనది.

-ఎం.సుధాకర్‌గౌడ్, కరీంనగర్

## కాంగ్రెస్‌కు కష్టమే

**ముఖ్యమంత్రి** రేవంత్‌రెడ్డి పనితనంలో వేగాన్ని కనబరుస్తున్నారు. ప్రతిపక్ష బిఆర్‌ఎస్, బిజెపిలు ఎన్ని విమర్శలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. సమస్యలను ఎక్కడికక్కడ పరిష్కరిస్తూ ఆరు గ్యారెంటీల అమలుకోసం ప్రయత్నిస్తూ ముందుకు పోతున్నారు. తమది చేతల ప్రభుత్వమని నిరూపిస్తున్నారు. ఇంతకు ముందు పనిచేసి, ముఖ్యమంత్రులకు భిన్నమైన పాలన అందిస్తున్నారు. రేవంత్ రెడ్డి పాలన ఇలానే కొనసాగి పేద ప్రజానీకం సుఖ సంతోషాలతో ఉండాలంటే కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే ఏర్పడాలి. బిజెపి గెలిస్తే రేవంత్‌రెడ్డి హయంలో నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కష్టాలు తప్పవు. ప్రభుత్వ మనుగడ కూడా ప్రశ్నార్థకమవుతుంది.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## ఓటు రూటు మారుతున్నది!

**ఒకనాడు** ఎన్నికల్లో నిలిచేనాయకులు ప్రజలు తమను గెలిపిస్తే ప్రజల సమస్యలను పరిష్కరిస్తామనే వారు. నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో ఉంటామని చెప్పి ఓట్లు అడిగేవారు. సేవాభావంతో మెలుగుతామని హామీ ఇచ్చేవారు. కానీ నేడు ఎన్నికల ప్రచారంలో ఆతరహా ప్రస్తావన తగ్గిపోతున్నది. ఎంత సేపటికీ కరెంట్‌ఫ్రీ, బస్సు ఫ్రీ, వంటగ్యాస్ ఫ్రీఅంటూ ఉచితాల లిస్టు ఏకరువు పెడుతున్నారు. ఇంకా పెన్షన్ పెంచుతాం, యువతకు నిరుద్యోగ భృతి పెంచుతాం అంటూ ప్రలోభాల ఎరకు గురి చేస్తున్నారు. ఇంకా మద్యపాన ప్రియులకు మందుఇస్తాం, ఓటస్తే మాకు నోటిస్తాం అని తెగబడి చెప్తున్నారు. ఈ విధంగా తయారైంది మన నాయకుల పోకడ. ప్రజాస్వామ్య వ్యవస్థలో అతి విలువైన ఓటు ఉచితాల రూటు పట్టిపోవడం ప్రలోభాల ఎరలో చిక్కుకుపోవడం విచారకరం.

-తాతినేని, తులసీమోహన్, గుంటూరుజిల్లా

## వేసవి జాగ్రత్తలు

మార్చి నెలలోనే ఎండలు మండిపోతున్నాయి. ఎండకు గొడుగులు పట్టుకునే అవకాశం ఏర్పడుతుంది. దాహం కోసం వాటర్ బాటిల్‌లు అందుబాటులో ఉండాలి. తెల్లటిటవల్ తలకు చుట్టుకోవాలి. ఏప్రిల్ నెలలో వడగాలులు ఉధృతం అయ్యే అవకాశం ఉంది. అవసరమైతేనే కల్తీలేని చల్లటిపానీయాలను తీసుకోవాలి. విద్యార్థులకు వేసవి సెలవుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యార్థులు స్నేహితులతో కలిసిఈతలు కొట్టడం, ఎండ సమయంలో వాహనాలు నడవడం వంటివి చేయరాదు.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఐక్యతతోనే లక్ష్యం సాధ్యం!

**కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కనిపిస్తున్న ఐక్యత మునుపెన్నడూ చూడని ఒక సానుకూల రాజకీయ పరిణామం కాబట్టే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బలంగా కనిపిస్తుంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నాన్చుడి ధోరణి కాకుండా వేగంగా నిర్ణయాలు తీసుకోవటం కూడా ప్రజలు హర్షిస్తున్నారు. ఇంటర్మీయట్ పరీక్షల సందర్భంగా ఒక్క నిమిషం నిబంధన విద్యార్థులకు నష్టం చేస్తుంది. ఆందోళన కలిగిస్తుందనే విషయం ప్రభుత్వం దృష్టికిరాగానే ప్రభుత్వం తక్షణం స్పందించి చర్యలు చేపట్టడం ఇందుకు ఉదాహరణ. ఈ వందరోజులలో మాది ప్రజాపాలన మేము ప్రజా సేవకులమని నిరూపించుకోవడానికి కాంగ్రెస్‌ప్రభుత్వం తాపత్రయపడినట్లుగానే కనిపిస్తుంది. భవిష్యత్తులో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల మేరకు జనరంజకంగా పాలిస్తే ప్రజల నుండి మద్దతు లభిస్తుంది అనటంలో సందేహంలేదు. ఆ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు నిర్ణయాలు ఉండాలని ఆశిద్దాం.**

డాక్టర్ తిరునహరి శేషు

వంద రోజుల పరిపాలనలో ఒక ప్రభుత్వ పనితీరుని అంచనా వేయటం అంత సహేతుకం కాదు కానీ ప్రభుత్వ ప్రాధాన్యతాక్రమాలను, ప్రభుత్వ ఉద్దేశాలను తెలుసుకోవడానికి 100 రోజుల సమయం సరిపోతుందనే చెప్పాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత మూడో పర్యాయం జరిగిన శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మొదటిసారి విజయం సాధించి డిసెంబర్ 3న ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి వంద రోజులు అవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ పనితీరుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంపై అటు ప్రజలు ఇటు రాజకీయ వర్గాలలో విస్తృతమైన చర్చ జరుగుతుంది. మార్పుకావాలి కాంగ్రెస్ రావాలనే నినాదంతో శాసనసభ ఎన్నికలను ఎదుర్కొన్న కాంగ్రెస్‌పార్టీ దరిదాపు దశాబ్దకాలం పాటు పాలించిన బిఆర్‌ఎస్ పార్టీని కాదని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన నేపథ్యంలో ఈ వందరోజులలో కొత్త ప్రభుత్వం గత ప్రభుత్వానికి భిన్నంగా ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేయబోతుందనే నమ్మకం కలిగిందనే చెప్పాలి. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ఒక దశాబ్దం పాటు కొనసాగిన బిఆర్‌ఎస్ ప్రభుత్వ పాలన ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టక పోవడం వలన ఆపార్టీ ఓటమి పాలైంది అనే విషయాన్ని చెప్పాలి. పాలన ప్రజల కేంద్రంగా కాకుండా ప్రజల అభీష్టం మేరకు కాకుండా ప్రాజెక్టులు పథకాలు, ప్రభుత్వ విధాన నిర్ణయాలు అన్ని ప్రభుత్వ అధినేత అభీష్టం మేరకే తీసుకున్నారనే అభిప్రాయం కలగక మానదు. నాటి ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను, వాగ్దానాలను నెరవేర్చటంలో గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించిందని ప్రజలు భావించారు. కాబట్టే బిఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని అధికారం నుండి దించివేశారు. తెలంగాణ ఉద్యమ కాలంలో ఉద్యమ నినాదమైన నీళ్ళు, నిధులు, నియామకాలు లాంటి ప్రధాన అంశాల విషయంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం అనుసరించిన వైఖరి ఆ పార్టీ అధికారం కోల్పోవడానికి కారణమైందనే చెప్పాలి. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ వందరోజులలో శాసన సభ ఎన్నికల సందర్భంగా ప్రజలకి హామీగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలులోకి తెచ్చినమహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల రూపాయల నుండి 10 లక్షల రూపాయలకు పెంచడంతోపాటు 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్తు వినియోగించే గృహాలకి ఉచిత విద్యుత్ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్ల లాంటి హామీలను అమలులోకి తీసుకురావటం ఆరు గ్యారంటీల అమలు కోసం బడ్జెట్‌లో 53000 కోట్ల రూపాయలను కేటాయించటంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలలో ముఖ్యంగా మహిళా వర్గాలలో నమ్మకం కలిగిందనే చెప్పాలి. విద్యుత్ బిల్లులు గ్యాస్ సిలిండర్ ధరలు భరించలేని, పేద మధ్యతరగతి వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వ గ్యారంటీల అమలు ఊరట నిలిచిందనే చెప్పాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత



ప్రజాపాలనలో భాగంగా ఆరు గ్యారంటీల ద్వారా లబ్ధి పొందటానికి అభయహస్తం కింద దరిదాపు ఒక కోటి 25 లక్షల మంది ప్రజలు దరఖాస్తు చేసుకున్నారంటేనే ఆరు గ్యారెంటీలపై ప్రజలు పెట్టుకున్న ఆశలను అర్థం చేసుకోవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ వంద రోజులలో గత ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తి చేయకుండా వదిలి వేసిన పోలీస్ కానిస్టేబుల్స్, నర్సింగ్ ఆఫీసర్స్ సింగరేణి గురుకులాలకు సంబంధించిన ఉద్యోగాల భర్తీకి ఉన్న అన్ని అడ్డంకులను తొలగించిన 31 వేలమంది నిరుద్యోగులకు, ఉద్యోగనియామక పత్రాలు అందజేయటమే కాదు. రాష్ట్రంలో ప్రధాన రిక్రూట్మెంట్ ఏజెన్సీ అయిన ఈపీఎస్సీ ఎస్సీని ప్రక్షాళన చేసే యువత నిరుద్యోగులు, విద్యార్థులలో ఒక విధంగా నమ్మకం కలిగించారనే చెప్పాలి. గ్రూప్‌వన్ కొత్త నోటిఫికేషన్ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీకి కొత్త నోటిఫికేషన్ ఇవ్వటం కూడా నిరుద్యోగులలో ప్రభుత్వం పట్లనమ్మకం పెంచిందనే చెప్పాలి. గత ప్రభుత్వం హయాంలో ప్రాజెక్టుల నిర్మాణంలో జరిగిన అవినీతి ముఖ్యంగా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతి నిర్మాణంలో నాణ్యతా లోపాలను రాష్ట్ర ప్రభుత్వంపై మోపిన అప్పుల భారాన్ని శ్వేతపత్ర రూపంలో ప్రజల ముందు పెట్టడమే కాదు. రాష్ట్ర అభివృద్ధికి దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో పాల్గొని 43 వేలకోట్ల రూపాయల పెట్టుబడులకి సంబంధించిన ఒప్పందాలను వివిధ కంపెనీలతో చేసుకోవటంతోపాటు గత ప్రభుత్వానికి భిన్నంగా కేంద్రంతో ఫెడరల్ స్ఫూర్తితో స్నేహ సంబంధాలను మెరుగుపరుచుకొని నిధులను అనుమతులను సాధించడానికి ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రయత్నాలే కృషి రాష్ట్రానికి సంబంధించిన వివిధ సమస్యలను విజ్ఞప్తులను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లటం కూడా ప్రజలలో ప్రభుత్వ ప్రతిష్టను పెంచింది. ప్రభుత్వం ఏర్పాటైన ఈ మూడునెలల్లోనే రెండు ఎలివేటెడ్ కారిడార్లకు కేంద్ర నుండి అనుమతులు సాధించటం ప్రధాన మంత్రి రాష్ట్రపర్యటన వచ్చిన సందర్భంగా 11 అంశాలతో కూడిన వినతి పత్రం అందించటం, హైదరాబాద్ లాంటి కీలకమైన నగర అభివృద్ధికి మూడుఅంచెల విధానం చేపట్టటం రాష్ట్ర అభివృద్ధిపట్ల కొత్త ప్రభుత్వం చిత్తశుద్ధికి అద్దం పడుతుంది. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గతకాంగ్రెస్ ప్రభుత్వాలకు భిన్నంగా కనిపిస్తుంది. గతంలో ఎన్నడూ లేని విధంగ ఆ కాంగ్రెస్ సాంస్కృతికి భిన్నంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సమిష్టిగా కలిసి పనిచేస్తున్నారనే చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కనిపిస్తున్న ఐక్యత మునుపెన్నడూ చూడని ఒక సానుకూల రాజకీయ పరిణామం కాబట్టే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బలంగా కనిపిస్తుంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నాన్చుడిధోరణి కాకుండా వేగంగా నిర్ణయాలు తీసుకోవటం కూడా ప్రజలు హర్షిస్తున్నారు. ఇంటర్మీయట్ పరీక్షల సందర్భంగా ఒక్క నిమిషం నిబంధన విద్యార్థులకు నష్టం చేస్తుంది. ఆందోళన కలిగిస్తుందనే విషయం ప్రభుత్వం దృష్టికిరాగానే ప్రభుత్వం తక్షణం స్పందించి చర్యలుచేపట్టడం ఇందుకు ఉదాహరణ. ఈ వందరోజులలో మాది ప్రజాపాలన మేము ప్రజా సేవకులమని నిరూపించుకోవడానికి కాంగ్రెస్‌ప్రభుత్వం తాపత్రయ పడినట్లుగానే కనిపిస్తుంది. భవిష్యత్తులో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలమేరకు జనరంజకంగా పాలిస్తే ప్రజలనుండిమద్దతు లభిస్తుంది అనటంలో సందేహంలేదు. ఆ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు నిర్ణయాలు ఉండాలని ఆశిద్దాం. ●

# మానవ మనుగడనే ప్రశ్నార్థకం చేస్తోన్న వాతావరణం

ఎక్కులూరి నాగార్జున్‌రెడ్డి

ప్రకృతి తన సహజమైన నీరు, ఆక్సిజన్, నైట్రోజన్, కార్బన్, చక్రీయ విధానాలతో పర్యావరణంలో సామరస్యత నేర్పుతూ మొదట్లో మానవుడు తనచర్యల ద్వారా పర్యావరణానికి ఏ ఇబ్బంది కలుగని విధంగా జీవించాడు. కాని కాలక్రమేణా మన జీవన శైలిని మార్చుకునే క్రమంలో ప్రకృతి నిర్వహిస్తున్న సమతాస్థితికి ఆటంకాలు కలిగిస్తున్నాడు. తన ఆశలు అవసరాలు తీర్చుకుని వాటికోసం ప్రకృతిలోని సహజ వనరులను విపరీతంగా వాడుకోవడం మొదలుపెట్టి తన మనుగడకే ప్రమాదం కొనితెచ్చుకుంటున్నారు. జనాభా పెరుగుదల, పారిశ్రామిక అభివృద్ధి కారణంగా ప్రకృతి వనరులు తరిగిపోతున్నాయి. మానవుడు ప్రకృతిలో లభ్యమయ్యే ఎన్నో పదార్థాలను కృత్రిమంగా తయారు చేస్తున్నాడు. దీనిలో భాగంగా ఎన్నో పరిశ్రమలు స్థాపిస్తూ ముందుకు దూసుకెళుతున్నాడు. ఇలా ఎన్నో సాంకేతిక పద్ధతులను ప్రవేశపెట్టడం జరిగింది. ఈ అభివృద్ధి కార్యకలాపాలతో ఎన్నోవ్యర్థ పదార్థాలు, పర్యావరణంలోకి వచ్చి దాన్ని భయంకరంగా కలుషితం చేస్తున్నాయి. దీంతో కాలుష్య భూగోళ ప్రక్రియగా మారింది. కాలుష్యానికి కారణాలు జనాభా పెరుగుదల, పట్టణాభివృద్ధి, అడవుల నరికివేత, ఇంధన దహనం మొదలైనవి కాలుష్యానికి కారణాలు. దుమ్ము, వాయువు, తేమ, వాసన, పొగ, పొగమంచు, ఆవిరులు వంటి మలినాలు మనుషులకు, మొక్కలకు నష్టం కలిగించే మోతాదులో వాతావరణంలో ఉంటే దాన్ని వాయు కాలుష్యం అంటారు. ఇది గాలిలోని సమతుల్యాన్ని దెబ్బతీసే జీవరాశులపై దుష్ప్రభావాలను చూపుతుంది. గాలిలో ఉండే కార్బన్ డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్, సల్ఫరాక్సైడ్, ఓజోన్, క్లోరోఫ్లోర్ కార్బన్, హైడ్రోకార్బన్, మోగ్ లోహాలు, ధూళీ వంటి కాలుష్య కారకాల వల్ల వాతావరణం కాలుష్యం అవుతుంది. కాలుష్య ప్రభావం వాతావరణం కాలుష్యం తీవ్ర ప్రభావాలను చూపుతూ మానవుని మనుగడనే ప్రశ్నిస్తున్న రోజులివి. కార్బన్ డై ఆక్సైడ్‌వల్ల దృష్టి కోల్పోవడం, తలనొప్పి, అలసట, స్పృహ కోల్పోవడం చివరకు మరణం సంభవించవచ్చు. నైట్రోజన్ ఆక్సైడ్ వల్లపళ్లు ఎర్రగా మారుట. శ్వాసకోశ సంబంధ వ్యాధులు కలుగుట, కిరణజన్య సంయోగక్రియ వేగం తగ్గి ఆకులు నాశనం అగుట, మానవ జీవ కణాలకు, లోహాలకు హాని కలిగించుట, సల్ఫరాక్సైడ్ వల్ల నైట్రోజన్ ఆక్సైజ్‌లతో కలిసి వర్షపు నీటితో వర్షాల రూపంలో భూమిని చేరుతుంది. దీంతో పురాతన కట్టడాలు తమ ఉనికిని కోల్పోతున్నాయి. క్లోరోఫ్లోర్ కార్బన్‌వల్ల పరిశ్రమలకు వరాలు కాని పర్యావరణానికి శాపాలు అని చెప్పవచ్చు. చవకగా ఉండటం సులువుగా ఉపయోగించడం వల్ల శీతలీకరణ సామాగ్రిలో రాలుతున్నాయి. కాని ఇది చెడిపోతే వాతావరణంపై తీవ్రప్రభావాన్ని చూపి ఓజోన్‌పొరను విచ్ఛిక్తి చెందిస్తాయి. దీంతో సూర్యుని నుంచి వెలువడే అతినీల లోహితకిరణాలు నేరుగా భూమిపై ప్రసారం చెందడంతో చర్మ కేన్సర్, దృష్టిలోపం మరణం సంభవించును. శిలాజ ఇంధనాల దహనాన్ని ఆపాలి. అటు ప్రభుత్వం, ఇటు అధికారులు తమ బాధ్యతలను సరిగానిర్వహించాలి. సామాన్యునికి వాతావరణంపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం చర్యలుతీసుకోవాలి. ●

# వైద్యనారాయణుడు సుధాకర్

దామెర్ల సాయిబాబ

మరణించిన వారందరూ కీర్తిశేషులు కాలేరు. కీర్తించబడే సేవలు శ్రమ, నిస్వార్థంగా సమాజానికిఅందించిన వారు మాత్రమే కీర్తిశేషులవుతారు. డాక్టర్ నెమురుగొమ్ముల సుధాకరరావు మరణం బంధుమిత్రులనేకాదు అనుచరులను, అభిమానులను ముఖ్యంగా ఆయనతో వైద్యసేవలు పొందిన ఎందరి మనసులనో కలచివేసే విషాదం. ప్రభుత్వ వైద్యుడుగా జీవితప్రస్థానం ప్రారంభించి ప్రజావైద్యుడుగా గుర్తింపు తెచ్చుకున్నారు. నాలుగున్నర దశాబ్దాలకు పైగా ఆయన అందించిన వైద్యసేవలు గురించి గొప్పగా చెప్పుకుంటారు. రోగి జేబును చూసి వైద్యంచేసే ఈ దురదృష్టపురోజుల్లో ఆయన ఎప్పుడూ డబ్బుకోసం వైద్యం చేయలేదు. అదొక విధిగా, ధర్మంగా భావించేవారు. గాంధీ ఆసుపత్రిలో ఎండోక్రైనాలజీ డిపార్టుమెంట్ అధిపతిగా ఎదిగేవరకు నిరుపేదలకు ఆయన అందించిన సేవలు నిరుపమానమైనవి. నిరుపేదలు అనారోగ్యసమస్యలతో తనవద్దకు వస్తే తన విభాగానికి సంబంధించిన సమస్య కాకపోయినా సంబంధిత డాక్టర్ల వద్దకు స్వయంగా ఆయనే వెళ్లి చికిత్స ఏర్పాట్లు చేసిన సందర్భాలెన్నో ఉన్నాయి. కొన్నిసార్లు మందుల కొనుగోళ్లకు చివరకు బస్సుఛార్జిలకు కూడా డబ్బులేకపోయినా ఆయనే ఇచ్చి పంపేవారు. ఇటు పేదలకే కాదు అటు సంపన్నులకు, రాజకీయ నాయకులకు ఉన్నతాధికారులకు వైద్యం అందించేవారు. ఆయన ఆకస్మిక మరణం అలాంటి వారి మనసులను అతలాకుతలం చేస్తున్నది. మందుల విషయం లోకూడా రాజీపడేవారు కాదు. కొన్ని హైడోసులను వ్యతి రేకించేవారు. ఒకసారి ఇలాంటి అనుభవం సాక్షాత్తూ తెలుగుదేశాధీశుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీరామారావుకు ఎదురైంది. ఎన్టీఆర్‌కు చక్కెర వ్యాధికి సంబంధించినంతవరకూ డాక్టర్ సుధాకర్‌రావు సలహాలు తీసుకొనేవారు. డాక్టర్ సుధాకర్‌రావును ఎన్టీఆర్ ఒకసారి పిలిచారు. తాను బలహీనంగా ఉన్నానని, బలం పెంచుకోవడానికి పలానా ఇంజెక్షన్ వాడవచ్చా అని అడుగుతూ ఒక చీటి చూపించారు. దానిని ఒక మిత్రుడు రాశాడని చెప్పారు. డాక్టర్ దిగ్భ్రాంతికి గురయ్యారు. అవి చాలా ప్రమాదకర ఔషధాలని, ఎమ్‌జిఆర్ ప్రాణాలు పోగొట్టుకున్నది ఇటువంటి మందులతో నేనని డాక్టరు సుధాకర్ ఎన్టీఆర్‌కు చెప్పారు. ఆ ఇంజెక్షన్ ఇవ్వడం వృత్తి పరమైన విలువలకు విరుద్ధమని, తాను ఆ పని చేయలేనని, స్పష్టంగా చెప్పడంతో ఎన్టీఆర్‌కు నచ్చలేదు. దాంతో ఎంతోకాలంగా కొనసాగుతున్న సంబంధాలు తెగిపోయాయి. ఎందరో విఐపిలకు ఆయన వైద్యం అందించేవారు. ఒక దశలో ఆయన ఉమ్మడిరాష్ట్రంలో ఉన్న అరడజన్ మంది సుప్రసిద్ధ దయాబెటిక్ స్పెషలిస్టుల్లో ఆయన ఒకరుగా గుర్తింపు తెచ్చుకున్నారు. దేశవ్యాప్తంగానే కాదు అంతర్జాతీయ సదస్సులలో పాల్గొని ప్రసంగాలిచ్చారు. వైద్యవృత్తి అంటే ఎనలేని అభిమానం. అందుకే కుమారుడు, కుమారైను, డాక్టర్లుగా చేయడమేగాక అల్లుడు, కోడలు కూడా డాక్టర్లనే తెచ్చుకొన్నారు. వైద్యవృత్తిపై అచెంచల మక్కువ, సేవాతత్పరత లాంటి బలాలెన్నో ఉన్నా మానవ సహజమైన బలహీనతలు కూడా కొన్నిఉన్నాయి. రాజకీయ వ్యాపకంపై మక్కువ ఎక్కువ. ఆయన కుటుంబానికి రాజకీయ నేపథ్యం ఉంది. తండ్రి శ్రీ యతిరాజారావు ఏడుసార్లు ఎమ్మెల్యే గా ఎన్నికై పంచాయితీ రాజ్‌పరిషత్ ఛైర్మన్‌గా, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్‌గా, ఎన్టీఆర్ కేబినెట్‌లో మంత్రిగా పని చేసా రు. తల్లి శ్రీమతి

ఒక్క మాట



డాక్టర్ నెమురుగొమ్ముల సుధాకర్‌రావు

విమలాదేవి ఒకసారి ఎమ్మెల్యేగా వరం గల్ జిల్లాపరిషత్ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. సుధాకరరావు కూడా ఒకసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. క్రమేపీ రాజకీయమే ప్రధాన వ్యాపకంగా మారడంతో తనకు అత్యంత ప్రీతి పాత్రమైన వైద్యవృత్తికి కొంతదూరం అయ్యారు. అయితే రాజకీయాలకు అవసరమైన అత్యంత కీలకమైన, గజకర్ణ, గోకర్ణ టక్కు టమార విద్యలలో ఆరితేరకపోవడంతో అంతగా రాణించలేకపోయారు. రెండుసార్లు పరాజయంపాలయ్యారు. అందుకే ఆయన అభిమానులు, అనుచరులు డాక్టర్‌సాబ్ అమాయకుడు ఇప్పటి రాజకీయాలకు సరిపోడు అంటుంటారు. అటు రాజకీయాలు ఇటు వైద్యసేవలు అనుచరుల సమస్యలు, సమన్వయపరుచు కుంటూ వేళాపాళా లేకుండా నిర్విరామంగా తిరగడంతో ఆరోగ్యంపై ప్రభావం చూపింది. అప్పుడప్పుడూ ఆసుపత్రిలోచేరి చికిత్స చేయించుకుని బయటకు రావడం సాధారణం అయిపోయింది. మొన్న చివరిసారిగా సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చేరారు. అక్కడ పని చేస్తున్న డాక్టర్లు, సిస్టర్లు, సిబ్బంది ఆయనకు సుపరిచితులే. కొందరు డాక్టర్లు ఆయన్ను గురువుగా భావిస్తారు. చికిత్స విషయంలో ఎలాంటి లోపం లేకుండా సేవలందించారు. ఈ ప్రతినిధికి కూడా అప్పుడ ప్పుడూ వెళ్లిచూసి కొంతసేపు మాట్లాడే అవకాశం దక్కింది. ఈనెల 13వ తేదీ ఉదయం 8.30 గంటలకు ఆసుపత్రికి ఈ ప్రతినిధి వెళ్లాడు. కొద్దిసేపు లోకాభిరామాయణం మాట్లాడుకున్న తర్వాత తనకు దోసె కావాలని అక్కడ ఉన్న తన శ్రీమతి విజయలక్ష్మిని అడిగారు. దోసె తిన్న తర్వాత మంచినీళ్లు, టీ తాగారు. కుమార్తె డాక్టర్ కార్తీక వచ్చారు. పదిన్నర గంటలప్రాంతంలో శ్వాస తీసుకోవడం కొంత ఇబ్బందిగా మారింది. సిస్టర్లు చేసిన ప్రయత్నాలు ఆయనకు సంతృప్తి నివ్వలేదు. డాక్టర్లకు సమాచారం అందడంతో నిమి షాల్లోనే డాక్టర్ శశికాంత్ చేరుకున్నారు. ఆయన్ను చూడగానే ఇబ్బందిగా ఉంది. తనను వెంటనే ఇన్సెంటివ్‌కేర్ యూనిట్‌కు మార్చాలని కోరారు. డాక్టర్ శశికాంత్‌కూడా మరో ఆలోచన లేకుండా ఆఘమేఘాలపై 11 గంటల ప్రాంతంలో ఐసియులోకి మార్చారు. అప్పటినుండి రాత్రి వరకూ మృత్యువుతో పోరాడిపోరాడి ఎనిమిది గంటల ప్రాంతంలో ఈ లోకం వీడిపోయారు. డాక్టర్‌సాబ్ మరణించారన్న వార్త తెలియగానే బంధుమిత్రులు పలువురు రాజకీయ నాయకులు విషణ్ణ వదనాలతో ఆసుపత్రికి చేరుకున్నారు. అంత్యక్రియలు ఆయన కోరికమేరకే మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం ఆయన స్వగ్రామం వద్దేకొత్తపల్లిలో చేయాలని, ఆరాత్రి యశోద ఆసుపత్రి మార్చురీలో ఉంచారు. మరుసటి రోజు ఉదయం ఆయనతో పనిచేసిన డాక్టర్లు, సిబ్బంది తదితరులు చివరిసారి కొద్ది సేపుచూసే అవకాశం కల్పించేందుకు ఆ నిర్ణయం తీసుకొన్నారు. ఉదయం ఆరుగంటల నుండే బంధుమిత్రులు డాక్టర్లు రాజకీయ నాయకులు రావడం ఆరంభం అయింది. కానీ డాక్టర్ సుధాకర్ భౌతిక కాయాన్ని సెల్లార్‌లోని పార్కింగ్‌లో ఉన్న చిన్న మార్చురీలో పెట్టడంతో దానిలోకి వెళ్లడం పూల మాలలు, పూలు సమర్పించి నివాళ్లు అర్పించడం ఇబ్బందిగా మారింది. అంత పెద్ద డాక్టరు, మరెంతో రాజకీయ నేపథ్యం ఉన్నా ఏమిటీపరిస్థితి అక్కడికి వచ్చిన ప్రముఖులు కూడా బాధపడ్డారు. ఈలోగా మాజీ మంత్రులు వస్తున్నారని సమాచారం అందడంతో హడావిడిగా ఆ శవాల గది నుంచి బయటకు తెచ్చిపెట్టారు. మాజీ మంత్రులు హరీశ్‌రావు, కడియం శ్రీహరి, దయాకరరావు, పొన్నాల లక్ష్మయ్య మరికొందరు ఉన్నతాధికారులు వచ్చి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడనుండి 8.30 గంటలకు బయలుదేరి 11.30 గంటల ప్రాంతంలో వద్దేకొత్త పల్లికి చేరుకునేసరికి జనం అక్కడ కిటకిటలాడిపోతున్నారు. పల్లె జనంఅయితే దుఃఖం ఆపుకోలేక వలవలా ఏడ్చారు. ఆప్తుణ్ణి, ఆత్మీయుణ్ణి కోల్పోయిన వారిలా కలత చెందారు. అశ్రునయనాలతో, విషణ్ణవదనాలతో ఆయన అంతిమయాత్ర నాలుగు గంటలప్రాంతంలో ప్రారంభమై ఆరున్నర గంటలకు ఆయన కుమారుడు డాక్టర్ వెంకట్ అనంతరావు చితికి నిప్పంటించడంతో అంత్యక్రియలు పూర్తయ్యాయి. అందుకే అంటారు మనం పుడితే తల్లిదండ్రులు సంతోషించాలి. బతికితే సమా జమే సంబరపడాలి. మరణిస్తే స్మశానం కూడా కన్నీరు పెట్టాలి. అదే జీవితం అంటారు. అలాంటి సార్థక మైన జీవితమాయనిది. ఒకసారి పదవివస్తే కోట్లాది రూపాయలు కూడపెట్టుకొనే ఈ దురదృష్టపు రోజుల్లో దశాబ్దాల తరబడి అటు సుప్రసిద్ధ వైద్యుడిగా, ఇటు రాజకీయాల్లో సేవలు అందించి తనకంటూ ఏమి సమకూర్చుకోకుండా, సంపాదించింది, వారసత్వంగా వచ్చిన సంపద ప్రజాసేవకు వెచ్చించిన నిస్వార్థపరుడు. అందుకే డాక్టర్ నెమురుగొమ్ముల సుధాకర్‌రావు కీర్తిశేషులు. ●

23-3pg5.qxd:23-3pg5.qxd 1/1/02 7:01 AM Page 1





## కుప్పకూలిన నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి..

### శిథిలాల కింద పడి ఒకరు మృతి, 30మందికి పైగా గాయాలు

**పాట్నా, మార్చి 22:** బీహార్‌లోని సుపాల్ జిల్లాలో నిర్మాణంలో ఉన్న నాలుగులైన్ల వంతెన శుక్రవారం ఒక్కసారిగా పేకమేడలా కుప్పకూలింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. సుపాల్ జిల్లాలోని మరీచా సమీపంలో భైజాచ బకౌర్ మధ్య కోసీ నదిపై భారీ వంతెనను నిర్మిస్తున్న విషయం విదితమే. నిర్మాణంలో ఉన్న ఈ వంతెన శుక్రవారం ఉదయం 7 గంటలకు బ్రిడ్జిలోని కొంత భాగం కూలిపోయింది. అప్పటికే నిర్మాణపనులు జరుగుతుండడంతో శిథిలాల కింద పడి 30 మందికిపైగా కార్మికులు చిక్కుకుపోయారు. కార్మికుల ఆహాకారాలతో ఆ ప్రాంతం అంతా భయంకరంగా మారింది. సమాచారం అందుకున్న స్థానిక అధికారులు, పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు గాయాలపాలైన తొమ్మిది మందిని రక్షించి ఆసుపత్రికి తరలించినట్లు సుపాల్ డిఎం కౌశల్ కుమార్ తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కాగా కోసీ నదిపై రూ.1700 కోట్లకుపైగా వ్యయంతో వంతెనను నిర్మిస్తున్నారు. భగల్‌పూర్, ఖగారియా జిల్లాలను కలిపేలా ఈ బ్రిడ్జిని నిర్మిస్తున్నారు. 2014లో దీని నిర్మాణానికి బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ శంకుస్థాపన చేశారు. 2019 నాటికి నిర్మాణ పనులు పూర్తి కావాల్సి ఉంది. కానీ ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఈ ప్రమాదం బీహారలోని భాగల్ పూర్‌లో నిర్మాణంలో ఉన్న వంతెన కూలిపోవడాన్ని పోలి ఉందని పలువురు నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. దీంతో తాజా ఘటన రాష్ట్ర అధికార ప్రభుత్వం, ప్రతిపక్ష బిజెపి మధ్య మాటల వాగ్వాదానికి దారితీసింది.

# 2జి స్కామ్ కలకలం..సిఎం సోదరికి షాక్

**న్యూఢిల్లీ, మార్చి 22:** 2జి స్కామ్ కేసులో కేంద్ర మాజీ మంత్రి ఎ.రాజా, డిఎంకె ఎంపి కనిమొళి తదితరుల విడుదలైన సిబిఐ దాఖలు చేసిన అప్పీళ్లను ఢిల్లీ హైకోర్టు శుక్రవారం విచారణకు అనుమతించింది. లోక్‌సభ ఎన్నికలకు షెడ్యూల్ ఖరారు అయిన తర్వాత యేళ్ల క్రితం నాటి 2జి స్కామ్ కేసు మరోసారి తెరమీదకు రావడంతో తమిళనాడులో అధికారంలో ఉన్న డిఎంకె ప్రభుత్వానికి పెద్ద తలనొప్పిగా తయారైయింది. ఈ 2జి స్పెక్ట్రమ్ దుర్వినియోగం కేసు చాలా ముఖ్యమైనది కావడంతో ఇప్పుడు డిఎంకెకు పెద్ద ఇబ్బందిని తెచ్చిపెట్టింది. తమిళనాడులో అధికారంలో ఉన్న డిఎంకె పార్టీకి 2జి స్కామ్ కేసు అప్రతిష్టను తెచ్చిపెట్టింది. 2జి స్కామ్ కేసులో డిఎంకె అధినేత, తమిళనాడు మాజీ సిఎం ఎం.కరుణానిధి కుమార్తె కనిమొళి తీహార్ జైలుకు వెళ్లారు. గతంలో 2జి స్కామ్ కేసు డిఎంకె పార్టీకి కష్టాలను తెచ్చిపెట్టింది. కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్

### సిబిఐ పిటిషన్లకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్



(యుపిఎ) ప్రభుత్వం ఏర్పడినప్పుడు డిఎంకె నాయకుడు ఎ.రాజా కేంద్ర టెలికమ్యూనికేషన్ మంత్రిగా ఉన్నారు. ఆ తర్వాత 2జి స్పెక్ట్రమ్ కేటాయింపుల్లో అవకతవకలు జరిగాయని ఫిర్యాదులు వచ్చాయి. అంటే పబ్లిక్ బిడ్డింగ్‌కు బదులుగా ముందుగా వచ్చిన వారికి లబ్ధి చేకూరే విధానాన్ని అనుసరించారని ఆరోపణలు ఉన్నాయి. లక్షల కోట్ల రూపాయల గోల్ మాల్ జరిగిందని అప్పట్లో సెంట్రల్ ఆడిట్ కమిటీ ఆరోపించింది. దీని ఆధారంగా ఎ.రాజా, కనిమొళి సహా మొత్తం17మందిని అరెస్టు చేసి తీహార్ జైలుకు పంపించారు. అనంతరం అందరూ బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ కేసులో నిందితులందరినీ నిర్దోషులుగా నిర్ధారించి 2018లో విడుదల చేశారు. ఢిల్లీ సిబిఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి తీర్పును సవాలుచేస్తూ సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఢిల్లీ హైకో ర్టులో అప్పీలు దాఖలుచేశారు. ఈ అప్పీలుపై విచారణ పూర్తయింది. ఈపరిస్థితిలో సిబిఐ దాఖలు చేసిన అప్పీలును స్వీకరించాలా వద్దా అనేది ఢిల్లీ హైకోర్టు నిర్ణయించవచ్చు. ఈ సమయంలో 2జి స్కామ్ కేసులో సంబంధించి సిబిఐ అప్పీళ్లను స్వీకరిస్తామని ఢిల్లీ హైకోర్టు శుక్రవారం స్పష్టం చేసింది. ఈ అప్పీళ్లపై మేనుంచి విచారణ చేపడతామని ఢిల్లీ హైకోర్టుతెలిపింది. లోక్‌సభ ఎన్నికలకు కౌంట్‌డౌన్ మొదలైన సమయంలో మరోసారి 2జిస్కామ్ తెరమీదకు రావడంతో తమిళనాడులోని డిఎంకెప్రభుత్వంతో పాటు ఇండియా కూటమిలోని పార్టీలకు ఇబ్బంది ఎదురైయిందని తెలిసింది.



## ప్రధాని మోడీకి భూటాన్ అత్యున్నత పౌర పురస్కారం 'డ్రూక్ గ్యాల్పో' అందజేత

**థింపూ, మార్చి 22:** భూటాన్ అత్యున్నత పౌర పురస్కారం 'ఆర్డర్ ఆఫ్ ది డ్రూక్ గ్యాల్పో'న్ను ప్రధాని నరేంద్ర మోడీ అందుకున్నారు. ఈ అవార్డు అందుకున్న తొలి విదేశీ ప్రభుత్వాధినేతగా నిలిచారు. ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ రెండు రోజుల పర్యటన నిమిత్తం శుక్రవారం ఉదయం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో బయల్దేరి థింపులో ల్యాండ్ అయ్యారు. తాజా పర్యటనలో భాగంగా భూటాన్ అత్యున్న పౌర పురస్కారం 'డ్యూక్ గ్యాల్పో'ను అందుకున్నారు. భూటాన్ రాజు జిగ్మేఖేసర్ నాంగ్మేల్ వాంగ్‌చుక్ దీన్ని ప్రదానం చేశారు. ఈ పురస్కారాన్ని అందకున్న తొలి విదేశీ ప్రభుత్వాధినేతగా నిలిచారు. ఈ అవార్డును మోడీకి 2021లోనే ప్రకటించారు. అప్పటి నుంచి ఆ దేశానికి వెళ్లే అవకాశం ప్రధానికి రాలేదు. ఇప్పుడు ఆ అవార్డును భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్మేల్ వాంగ్ చుక్ చేతులు మీదుగా మోడీ స్వయంగా అందు. ఇరు దేశాల సంబంధాలను బలోపేతం చేసినందుకు, కొవిడ్ సమయంలో తొలి విడతలోనే 5 లక్షల టీకాలను అంద జేయడం వంటి చర్యలు తీసుకొన్నందుకు గాను మోడీ ఈ అవార్డులను ప్రధానం చేస్తున్నారు. దీన్ని 140 కోట్ల మంది భారతీయులకు అంకితం ఇస్తున్నట్లు ప్రధాని మోడీ తెలిపారు. భూటాన్ ప్రధాని దాషో షెరింగ్ తాబ్గేతో ప్రధాని మోడీ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. పునరుత్పాదక ఇంధనం, వ్యవసాయం, పర్యావరణం, పర్యాటకం తదితర రంగాల్లో సహకారాన్ని మరింత పెంపొందించుకోవడంపై అవగాహన కుదుర్చుకున్నారు. రెండు రోజులు అధికార పర్యటను శుక్రవారం ఉదయం భూటాన్ చేరుకున్నారు. కాగా వాస్తవానికి మోడీ నిన్ననే వెళ్లాల్సి ఉంది. అయితే, అక్కడ ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా పర్యటన వాయిదా పడింది. ఒకరోజు ఆలస్యంగా ఇవాళ ఆ దేశ పర్యటనకు వెళ్లారు.

# తప్పు చేశాడు కాబట్టే అరెస్ట్ అయ్యారు

## కేజ్రీవాల్‌పై హజారే సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, మార్చి 22:** లిక్కర్ పాలసీ స్కాం కేసులో అరెస్ట్ అయిన ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌పై సామాజిక కార్యకర్త అన్నా హజారే సంచలన వ్యాఖ్యలు చేశారు. కేజ్రీవాల్ అరెస్ట్‌పై ప్రధాన ప్రతిపక్ష నేతలందరూ అతడికి మద్దతుగా నిలవగా, హజారే మాత్రం ఢిల్లీ సిఎంపై తీవ్ర విమర్శలు చేశారు. కేజ్రీవాల్ తప్పు చేశాడు కాబట్టి అరెస్ట్ అయ్యారని మండిపడ్డారు. తనతో కలిసి మద్యానికి వ్యతిరేకంగా గొంతెత్తి నిరసనలు చేసిన అరవింద్ కేజ్రీవాల్ లాంటి వ్యక్తి, ఈ రోజు మద్యం పాలసీ రూపొందించినందుకు బాధపడుతున్నానని అన్నారు. లిక్కర్ పాలసీపై కేజ్రీవాల్‌కు లేఖ రాశానని, కానీ ఆయన పట్టించుకోలేదన్నారు. తన సొంత లాభం కోసం పాలసీలు చేశారు కాబట్టే ఈడీ అరెస్ట్ చేసిందని దుయ్యబట్టారు. ఆప్ మద్యం పాలసీని రూపొందించకుండా ఉండాల్సిందని పేర్కొన్నారు. 'అరవింద్ కేజ్రీవాల్‌తో కలిసి పని చేసినందుకు సిగ్గుపడుతున్నా. అరవింద్ కేజ్రీవాల్, సిసోడియా నాతో ఉన్నప్పుడు నేను ఎల్లప్పుడూ దేశ సంక్షేమానికి ముందు ఉండాలని వారికి చెప్పాను. లిక్కర్ పాలసీని వదిలేయమని కేజ్రీవాల్‌కు చాలా సార్లు చెప్పారు. అయినా అతను వినలేదు. డబ్బులకు ఆశపడి పాలసీ రూపొందించారు. కేజ్రీవాల్ పరిస్థితి చూసి బాధగా అనిపించడంలేదు. ఇప్పుడు నేను అతనికి ఎటువంటి సలహా ఇవ్వను. అతను నా మాట వినలేదు. అయినా ఇప్పుడు ఏం చేయలేం. చట్టం తనపని తాను చేస్తుంది' అని అన్నా హజారే పేర్కొన్నారు. కాగా హజారే గతంలోనూ లిక్కర్ పాలసీకి వ్యతిరేకంగా మాట్లాడిన విషయం విదితమే. 2022లో ఆయన కేజ్రీవాల్‌కు రాసిన లేఖలో 'మీరు సిఎం బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి లేఖ రాస్తున్నాను. ఎందుకంటే మీ ప్రభుత్వ రూపొందించని మద్యం పాలసీ గురించి ఇటీవల వార్తల్లో చూసి నేను బాధపడ్డాను. మద్యం లాగే, అధికారం కూడా మత్తుగా ఉంటుంది. మీరు అధికారం మత్తులో ఉన్నారని అనిపిస్తుంది' అని పేర్కొన్నారు. అన్నా హజారే 2011లో అవినీతి వ్యతిరేక ఉద్యమం ప్రారంభించారు. దీని నుంచే ఆమ్ ఆద్మీ పార్టీ అవతరించింది. ఆ సమయంలో కేజ్రీవాల్‌కు తన ఆశీస్సులు అందించి, రాజకీయాల నుంచి దూరంగా ఉన్నారు హజారే. అయితే ఆ తర్వాత ఆప్ పార్టీపై హజారే పలు అంశాలపై విమర్శలు గుప్పించారు. కానీ కేజ్రీవాల్ అని ఆయన పార్టీ నేతలను కానీ హజారే విమర్శలపై స్పందించలేదు.

## ట్రంప్ ఆస్తుల స్వాధీనానికి చర్యలు!



**వాషింగ్టన్, మార్చి 22:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆస్తుల స్వాధీనానికి న్యూయార్క్ అటార్నీ జనరల్ చర్యలు మొదలుపెట్టారు. ఓ మోసం కేసులో 355 మిలియన్ డాలర్లు, దానిపై వడ్డీని చెల్లించాలని ఆయన్ను, ఆయన కుమారులు జూనియర్ ట్రంప్, ఎరిక్ ట్రంప్, ట్రంప్ ఆర్గనైజేషన్‌ను న్యూయార్క్ న్యాయస్థానం ఆదేశించింది. దీంతో ఈ మొత్తం 454 మిలియన్ డాలర్లకు చేరింది. చెల్లింపుల కోసం ట్రంప్ ఇప్పటివరకు ఎలాంటి యత్నం చేయకపోవడంతో అటార్నీ జనరల్ తదుపరి చర్యలు చేపట్టారు. ఉత్తర మాన్‌హట్టన్‌లోని ఆయన ప్రైవేట్ ఎస్టేట్ సెవన్ స్ప్రింగ్స్, గోల్ఫ్ కోర్సు స్వాధీనం చేసుకునే అవకాశాలున్నాయి. ఆస్తుల విలువపై యేళ్ల తరబడి అసత్యాలు చెప్పి బ్యాంకులు, బీమా కంపెనీలను మోసం చేశారని న్యూయార్క్ న్యాయస్థానం పేర్కొంది. ఈ కేసు ఓడిపోతే కచ్చితంగా అపరాధ రుసుం చెల్లించేలా గ్యారంటీ మొత్తాన్ని ఇచ్చి తీరాలని వెల్లడించింది. మరోవైపు ఇది రాజ్యాంగ విరుద్ధమని ట్రంప్ అంటున్నారు. సెవన్ స్ప్రింగ్స్ ఎస్టేట్ దాదాపు 230ఎకరాల విస్తీర్ణంలో ఉంది. దీనిని 1919లో నిర్మించారు. ట్రంప్ ఆర్గనైజేషన్ 7.5 మిలియన్ డాలర్లకు 1996లో కొనుగోలు చేసింది. దీనిని సమూలంగా మార్చాలని ట్రంప్ భావించినా ఆ ప్రణాళిక అమలు కాలేదు. ఆయన కుటుంబం తరచూ ఈ ఎస్టేట్‌కు వచ్చివెళుతుంటుంది. ఆయన గోల్ఫ్ కోర్స్‌లో 75వేల చదరపు అడుగుల క్లబ్ హౌస్‌ఉంది. దీనిని 1922లో ఏర్పాటు చేశారు. ఇప్పటికే పలు కేసుల్లో ట్రంప్‌పై నేరాభియోగాలు నమోదయ్యాయి. ఇటీవల లైంగిక వేధింపులకు సంబంధించిన పరువు నష్టం కేసులో అమెరికన్ మాజీ కాలమిస్ట్ జీన్ కరోల్‌కు 83.3మిలియన్ డాలర్లు అదనంగా చెల్లించాలని మాన్‌హటన్ ఫెడరల్ కోర్టు ఆదేశించిన విషయం విదితమే. ఇదే కేసులో అంతకుముందు ఆయనకు 5 మిలియన్ డాలర్ల జరిమానా పడింది.

# కర్మ ఎవర్నీ వదిలిపెట్టదు..

### కేజ్రీవాల్ అరెస్ట్‌పై మాజీ రాష్ట్రపతి కుమార్తె సంచనల వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, మార్చి 22:** మద్యం పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్‌పై మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ కుమార్తె శర్మిష్ఠ సంచలన వ్యాఖ్యలు చేశారు. కర్మను ఎవరినీ వదిలిపెట్టదని, అప్పటి ఢిల్లీ సిఎం, కాంగ్రెస్ నాయకురాలు షీలా దీక్షిత్‌పై అన్నా హజారే బృందం నిరాధార, బాధ్యతారాహిత్య ఆరోపణలు చేశారని ఆరోపించారు. షీలా దీక్షిత్‌కు వ్యతిరేకంగా బండిళ్ల కొద్దీ ఆధారాలున్నాయని ప్రకటనలు చేశారు. కానీ ఓ ఒక్క ఆధారం బయటపెట్టలేదని శర్మిష్ఠ ముఖర్జీ తెలిపారు. ఆమెపై తప్పుడు ఆరోపణలు చేసిన వ్యక్తులకు ఇప్పుడు కర్మ వెంటాడుతోందని, ఫలితాన్ని అనుభవిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ మేరకు ప్రణబ్ కుమార్తె ఎక్స్‌లో స్పందించారు. 'ఆయన అన్నా హజారే గ్యాంగ్ కాంగ్రెస్ నాయకురాలు షీలా దీక్షిత్‌పై అత్యంత బాధ్యతారహితం, తప్పుడు ఆరోపణలు చేశారు. ఆమెకు వ్యతిరేకంగా సాక్ష్యాలు ట్రంకు పెట్టెలకొద్దీ ఉన్నాయని అన్నారు. ఇప్పటి వరకూ ఎవరూ ఆ ట్రంకు పెట్టెను చూపించలేదు. కర్మ వెంటాడింది' అని శర్మిష్ఠ ట్వీట్ చేశారు. ఇంతకుముందు శర్మిష్ఠ ముఖర్జీ మాట్లాడుతూ, ఇటీవల పార్టీ, నాయకత్వంపై తాను చేసిన విమర్శలకు సోషల్ మీడియాలో కాంగ్రెస్ మద్దతుదారులు దుర్మార్గంగా ట్రోల్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

## హిమాచల్‌లో కాంగ్రెస్ సర్కారుపై నీలినీడలు

### బిజెపిలో చేరిన ముగ్గురు ఇండిపెండెంట్‌లు!



**సిమ్లా, మార్చి 22:** హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం నీలినీడలు కమ్ముతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు రాజ్యసభ ఎన్నికల సందర్భంగా పార్టీ విప్‌ను ధిక్కరించి ఎన్డీఏ అభ్యర్థికి ఓటు వేశారు. ప్రతిపక్ష బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తూ కాంగ్రెస్ సర్కారు తిరుగుబాటు చేశారు. దాంతో హిమాచల్ స్పీకర్ ఆ ఆరుగురు ఎమ్మెల్యేలను సస్పెండ్ చేశారు. ఇటీవల షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం ఆ ఆరు స్థానాలకు ఉప ఎన్నికలకు నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 68 స్థానాలు దక్కించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. మ్యాజిక్ ఫిగర్‌కు కేవలం 6 సీట్లు ఎక్కువగా కాంగ్రెస్‌కు వచ్చాయి. ఈ క్రమంలో బీజేపీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేసింది. అందులో భాగంగా ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేసి అనర్హత వేటుకు గురయ్యారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి 34 మందితో బొటాబొటీ తిరుగుబాటు చేసి అనర్హత వేటుకు గురయ్యారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి 34 మందితో బొటాబొటి మెజారిటీ మాత్రమే ఉన్నది. మరో ఎమ్మెల్యే జెజారిన హిమాచల్ కాంగ్రెస్ సర్కారు కూలినట్టే ఈ క్రమంలో ఆ రాష్ట్రంలో గెలిచిన ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలతో బీజేపీ రాజీనామా చేయించింది. త్వంలో వాళ్ల బీజేపీలో చేరేందుకు సిద్ధమయ్యారు. ఆరుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు, ప్రస్తుతం హిమాచల్ ప్రదేశ్‌లో ఎమ్మెల్యేల సంఖ్య 59కి తగ్గింది.

ప్రభుత్వ ఏర్పాటుకు 30 మంది మద్దతు అవసరం ప్రస్తుతం బీజేపీ 25 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఆరు అసెంబ్లీ స్థానా లకు జరిగే ఉప ఎన్నికల్లో ఆరుగు బీజేపీ అభ్య ర్థులు గెలిస్తే సభలో వారి బలం 31కి చేరుకుంది. ప్రభుత్వ ఏర్పాటుచే 33మంది మద్దదు అవసరమవుతుంది. కాంగ్రెస్‌నుంచి మరో నలుగురిని బీజేపీ తనవపు తిప్పుకుంటే బీజేపీకి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉంటుంది. ఒకవేళ స్పీకర్ గతంలోలాగే వారిపైన కూడా అనర్హత వేటు వేసినా కాంగ్రెస్ బలం 30 పడిపోతుంది. అప్పుడు 31 మంది ఎమ్యెల్యేల బలం ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేం దుకు అవకాశం ఉంటుంది.

## అరవింద్ కేజ్రీవాల్‌కు ప్రాణహాని

### ఆప్ మంత్రి సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, మార్చి 22:** ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో అరెస్టైన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రాణహాని ఉందంటూ ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత, కేబినేట్ మంత్రి సౌరభ్ భరద్వాజ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా అరెస్టు చేసిన కేజ్రీవాల్ ప్రాణహాని ఉందని పదే పదే చెబుతున్నారని భరద్వాజ్ అన్నారు. కేజ్రీవాల్ అరెస్ట్ నేపథ్యంలో ఏరాటు చేసిన మీడియా సమావేశంలో భరద్వాజ్ మాట్లాడారు. ఎక్సైజ్ పాలసీ కేసులో అరెస్టైన తర్వాత ఓ పార్మాకంపెనీ డైరక్టర్ ఎలక్టోరల్ బాండ్ల రూపంలో రూ.25కోట్లను బీజేపీకి అందించారని ఆరోపణలు చేశారు. అంతే కాదు ఈడీ అరెస్టుతో అరవింద్ కేజ్రీవాల్‌కు ప్రాణాలకు ముప్పు ఉందని అనుమానం వ్యక్తం చేశారు. హైదరాబాద్ కేంద్రంగా ఫార్మా కంపెనీ నిర్వహించే ఓ సంస్థ డైరెక్టర్‌ను ఈడీ అరెస్టు చేసింది. సదరు కంపెనీ ఫార్మా 2022 నవంబర్‌లో బీజేపీకి రూ.కోట్ల ఎలక్టోరల్ బాండ్లను చెల్లించిందని' ఆయన ఆరోపించారు. తమ ఆమ్ ఆద్మీపార్టీ, కేజ్రీవాల్‌పై అభియోగాలు మోపినట్లుగా సంబంధిత కేసులపై ఎలాంటి ఆధారాలు లేవని తెలిపారు. కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన తీరు అవమానవీయమన్న భరద్వాజ్.. ఢిల్లీ సీఎం అరెస్ట్ తర్వాత ఆయన కుటుంబ సభ్యులను కలిసేందుకు బంధువులకు, పార్టీనేతలకు అనుమతి ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బిజెపి నాలుగో జాబితా విడుదల

## బరిలో సీనియర్ నటి రాధికా శరత్‌కుమార్



**న్యూఢిల్లీ, మార్చి 22:** ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో 400పైగా సీట్లు సాధించడమే లక్ష్యంగా పావులు కదుపుతున్న ఎన్డీఏ కూటమి అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలోనే సెలబ్రిటీలకు లోక్‌సభ ఎంపి టికెట్లు కేటాయిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా విడుదల చేసిన జాబితాలో నటి రాధికా శరత్ కుమార్‌కు టికెట్ ఇచ్చింది. తమిళనాడులోని విరుధ్‌నగర్ నుంచి రాధికాశరత్‌కుమార్ లోక్‌సభ బరిలో నిలువనున్నారు. మొత్తం 15 మందితో నాలుగో జాబితా విడుదల చేసిన బిజెపి, అందులో 14 తమిళనాడు నుంచి మరొక స్థానం పుదుచ్చేరి నుంచి వెలువరించింది. విరుధ్‌నగర్ నుంచి రాధికాశరత్‌కుమార్ పోటీ చేయనుండగా తిరువల్లూర్ నుంచి వి.బాలగణపతి, చెన్నై నార్త్ నుంచి పాల్ కనగరాజ్, తిరువన్నామలై నుంచి అశ్వత్థామన్, నమక్కల్ నుంచి కెపి రామలింగం, తిరుప్పూర్ నుంచి ఎపి మురుగానందం పొలాచ్చి నుంచి వసంతరాజన్ కరూర్ నుంచి సెంథిల్ నాథన్, చిదంబరం నుంచి కార్తియాయిని, నాపట్టణం నుండి రమేష్‌కు బిజెపి నాలుగో జాబితాలో పేరు కల్పించింది. పుదుచ్చేరి నుండి ఎ.నమశ్శివాయమ్. తమిళనాడు తిరువల్లూరు నుంచి బి.బాలగణపతి, నార్త్ చెన్నై నుంచి ఆర్‌సి పాల్ కనగరాజ్. తిరువన్నామలై నుంచి ఎ. అశ్వత్థామ. నమక్కల్ నుండి డాక్టర్ కె పి రామలింగం. తిరుప్పూర్ నుండి ఎపి మురుగానందం. పొలాచ్చి నుండి కె వసంతరాజన్, కరూర్ నుండి వివి సెంథిల్‌నాథన్, చిదంబరం ఎస్సీ శ్రీమతి పి కార్తేయయిని. నాగపట్టినమ్ ఎస్సీ ఎస్‌జిఎం రమేష్. తంజావూర్ నుండి ఎం.మురుగానందం. శివగంగ డాక్టర్ దేవనాథన్ యాదవ్. మధురై ప్రొఫెసర్ రామశ్రీనివాసన్. విరుధ్‌నగర్ శ్రీమతి రాధికాశరత్‌కుమార్, తెంకాసి ఎస్సీ బి.జాన్ పాండియన్‌లు లోక్‌సభ స్థానాలకు పోటీ పడనున్నారు. తొలివిడతలో ఒకేసారి 195 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించి ఆశ్చర్యపరిచిన బిజెపి రెండో విడత జాబితాలో 72 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఇక మూడో జాబితాను విడుదల చేసిన కమలం పార్టీ ఒక్క తమిళనాడు నుంచి పోటీ చేసే 9 మంది అభ్యర్థుల పేర్లను వెల్లడించింది. ఈ జాబితాలో తెలంగాణ మాజీ గవర్నర్ సౌందరరాజన్‌కు చోటు కల్పించింది. చెన్నై సౌత్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి తమిళిసై పోటీ చేయనున్నారు.

## మా ఓట్లన్నీ నోటాకే వేస్తాం.. కేరళలోని కన్నూర్ ప్రజల హెచ్చరిక




**తిరువనంతపురం, మార్చి 22:** ఎన్నికల ప్రచారం ఎక్కడికక్కడే ఊపందుకుంటోంది. కానీ కేరళ రాష్ట్రం కన్నూర్‌లోని నడువిల్ గ్రామ వాసులు మాత్రం ప్రచారానికి నో చెబుతున్నారు. కారణం అధ్వానమైన రోడ్లు. మెరుగైన రోడ్లు వేయనందుకు నిరసనగా తమ గ్రామంలో ఎలాంటి ఎన్నికల ప్రచారానికి అనుమతించబోమని ఆ గ్రామస్తులు ప్రకటించారు. తమ ప్రాంతానికి ఓట్లు అడగడానికి అభ్యర్థులెవరూ రాకూడదంటూ వివిధ చోట్ల ఫ్లెక్స్ బోర్డులు ఏర్పాటు చేశారు. నడువిల్లి పంచాయతీ పరిధిలోని 9,10,11,12 వార్డుల్లోని నాలుగు ప్రధాన రహదారులు అధ్వాన్నంగా మారాయి. రోడ్ల మరమ్మతులకు ఎన్నిసార్లు విన్నవించినా ఏ రాజకీయ పార్టీ కూడా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. రోడ్డుపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్లు అధ్వాన్నంగా ఉండటంతో అత్యవసర పరిస్థితుల్లో తమ గ్రామానికి డ్రైవర్లు ఎవరూ రావడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ఈ బూటకపు వాగ్దానాలు వింటూనే ఉన్నాం. వారి మాటలను ఇకపై విశ్వసించం. ప్రజాప్రతినిధులు, అధికారులు రాతపూర్వక హామీ ఇస్తేనే ఈ ఎన్నికల్లో పాల్గొంటాం. లేకపోతే అన్ని ఓట్లు నోటాకే వేసేస్తాం అని నడువిల్లి గ్రామస్తులు తెగేసి చెప్పేస్తున్నారు. కాగా ఇటీవలె రెండు రోడ్లకు నిధులు కేటాయించామని, వచ్చే ఆర్థిక సంవత్సరంలో పనులు చేపడతామని పంచాయతీ అధికారులు చెబుతున్నారు.




## మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన 'పొన్ముడి'

**చెన్నై, మార్చి 22:** సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన మరుసటిరోజు తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవి శుక్రవారం చైన్నై రాజ్‌భవన్‌లో డీఎంకే ఎమ్మెల్యేకే పొన్ముడితో ప్రమాణం చేయించారు. పొన్ముడి తిరిగి కేబినేట్‌లో చేర్చుకోవడంపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ చేసి సిఫార్సును గవర్నర్ ఆమోదించారు. ప్రస్తుతం మంత్ర ఇఆర్ ఎస్ రాజకన్నప్పన్ నిర్వహిస్తున్న సాంకేతిక, విద్య, ఎలక్ట్రానిక్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ ఉన్నత విద్య వంటివాటిని పొన్ముడికి కేటాయించాలని స్టాలిన్ గవర్నర్‌కు సిఫార్సు చేశారు. పొన్ముడిని మంత్రిగా నియమించేందుకు నిరాకరిస్తూ వచ్చిన తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవికి సుప్రీం చీవాట్లు పెడుతూ.. 24గం.ల్ల ఈ అంశంపై నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. దీంతో ఈ రోజు గవర్నర్ పొన్ముడి చేత మం త్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పొన్ముడికి పుష్పగుచ్ఛం అందించారు.

పొన్ముడి ప్రమాణ స్వీకారోత్సవం తర్వాత, సీఎం స్టాలిన్ తన ఎక్స్ ఖాతాలో సుప్రీం కోర్టుకు సకాలంలో జోక్యం చేసుకున్నం దుకు ధన్యవాదాలు తెలిపారు.

### రికార్డు స్థాయిలో వలసలు ..

## ఆస్ట్రేలియా స్టూడెంట్ వీసా నిబంధనలు కఠినతరం



**సిడ్నీ,మార్చి 22:** అంతర్జాతీయ విద్యార్థులు, కార్మికుల వలసలు రికార్డు స్థాయికి చేరుకోవడంతో ఆస్ట్రేలియా నియంత్రణ చర్యలకు దిగింది. 'స్టూడెంట్ వీస్లా నిబంధనలన్నీ కఠినతరం చేయబోతున్నది. మారిన నిబంధనల్ని శనివారం అమల్లో తీసుకొచ్చేందుకు ఆస్ట్రేలియా చర్యలు చేపట్టింది. ఆ దేశ హోం మంత్రి క్లారి ఓనీల్ ఓ ప్రకటన విడుదల చేశారు. దేశంలో 'రెండల్ మార్కెట్ల' తీవ్ర ఒత్తిడికి గురవుతున్నదని, దీంతో స్టూడెంట్ వీసా నిబంధనల్ని కఠినతరం చేసేందుకు సిద్ధమైనట్లు పేర్కొన్నారు. ఆస్ట్రేలియా ఉద్యోగం చేసే ఉద్దేశంతో వస్తున్న అంతర్జాతీయ విద్యార్థులను అడ్డుకునేందుకు 'జెన్యూన్ స్టూడెంట్ టెస్ట్'ను ప్రవేశపెట్టనున్నట్టు చెప్పారు. విజిటర్స్ వీసాపై వచ్చే వారికి షరతులు విధించనున్నామని అన్నారు. ఆ దేశానికి ఏటా వస్తువును అంతర్జాతీయ విద్యార్థుల్లో అత్యధిక మంది ఇండియా, చైనా, ఫిలిప్పైన్స్ దేశాలకు చెందిన వారే ఉన్నారు.

## దేశంలో కరోనా తాజా కేసులు 131, మరో ఇద్దరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మార్చి 22:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 131 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఇద్దరు మృతి చెందారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,33,332కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,98,805 మంది కోలుకోగా 992మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,535కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీరేటు) 98.81 శాతంగాఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,76,044కి చేరగా, 80,27,241మందివరకుకోలుకు న్నారు. 1,48,590మంది ప్రాణాలు కోల్పోయారు.

23-3pg6exHMNWJQE.qxd:23-3pg6exHMNWJQE.qxd 1/1/02 7:00 AM Page 1



# హైజీనిక్ ఆహార పదార్థాలతో మంచి ఆరోగ్యం

## ఆహార పదార్థాల తయారీ, నిల్వ, పంపిణి, విక్రయాలపై రెగ్యులర్ ఆడిట్‌లు, ఎఫ్ఎస్ఎస్ఏఐ సిఇఓ జి.కమల వర్ధనరావు

**సచివాలయం. మార్చి 22. ప్రభాతవార్త.** దేశ వ్యాప్తంగా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్, ఫుడ్ స్టోరేజ్, ట్రాన్స్ పోర్టేషన్, ఫుడ్ సెల్లింగ్ విధానాల ద్వారా 1.50 కోట్ల మంది ఫుడ్ బిజినెస్ అపరేటర్స్ ఫుడ్ సెక్టార్‌లో భాగస్వాములై ఉన్నారని ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్స్ ఆథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) సీఈవో జి.కమలవర్ధనరావు అన్నారు. ఫుడ్ సేఫ్టీ ఎన్‌ఫోర్స్ మెంట్ సిబ్బంది, ఫుడ్ బిజినెస్ అపరేటర్స్‌తో శుక్రవారం విజయవాడలో ఇంటరాక్షన్ కార్యక్రమం నిర్వహించగా ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్స్ ఆథారిటీ ఆఫ్ ఇండియా సీఈవో జి.కమలవర్ధన రావు ముఖ్యఅతిథిగా హాజరవటంతో పాటు క్షేత్ర స్థాయిలో ఫుడ్ సేఫ్టీ అధికారులు, అపరేటర్స్ ఎదుర్కొంటున్న సమ్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా సీఈవో కమలవర్ధన రావు మాట్లాడుతూ స్థిరమైన ప్రమాణాలను అభివృద్ధి చేయడంతో పాటు భవిష్యత్ తరాలకు మెరుగైన ఆహార పదార్థాలను అందించడంలో భద్రత, నాణ్యతా ప్రమాణాల సంస్థ-ఎఫ్ఎస్ఎస్ఏఐ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. అలాగే రోజువారి తీసుకునే ఆహారంలో విటమిన్ సప్లిమెంట్స్ ఉండేలా ప్రజలు కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలన్నారు. ఆహారానికి సంబంధించిన చట్టాలను ఏకీకృతం చేయడంతో పాటు ఆహార పదార్థాలను సైన్స్ ఆధారిత ప్రమాణాలను నిర్దేశించడానికి లభ్యతను నిర్ధారిండం ఎఫ్ఎస్ఎస్ఏఐ ప్రధాన లక్ష్యమన్నారు. సంపూర్ణ ఆరోగ్యం కోసం ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకోవాలో, విక్రయించాలో సూచిస్తూ ఎప్పటికప్పుడు మార్గదర్శకాలు తెలియజేస్తున్నామన్నారు. కరోనా మహమ్మారి ప్రభావం తర్వాత ఎఫ్ఎస్ఎస్ఏఐ మరింత అలర్ట్‌గా వ్యవహరిస్తోందన్నారు. సరైన జాగ్రత్తలు తీసుకోకుండా ఆహార పదార్థాలను ప్యాక్ చేయడం వల్ల ఆనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, ఈ మేరకు హోటల్ వ్యాపారులు, వినియోగదారులకు అవగాహన కల్పించాలన్నారు. ఆహార భద్రతా ప్రమాణాలను నిర్ధారించే విషయంలో నిర్లక్ష్యం వహించకూడదని, ఇందులో భాగంగా ఫుడ్ ప్రోడక్స్ తయారీ నిల్వ, పంపిణి, విక్రయంతో పాటు దిగుమతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. పోర్టిఫైడ్ బియ్యంలో మైక్రో న్యూట్రిషన్, ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి-12 వంటి మరికొన్ని పోషకాలు ఉంటాయన్నారు. ఆహార ఉత్పత్తిలో రాష్ట్రం, చిరు ధాన్యాల ఉత్పత్తిలో దేశం అగ్రభాగంలో ఉందన్నారు. రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె.నివాస్ మాట్లాడుతూ మంచి ఆరోగ్యానికి మంచి అలవాట్లతో పాటు మంచి ఆహార పదార్థాలు ముఖ్యమన్నారు. ఫుడ్ స్టేఫీ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా ఎపటికపుడూ తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆహార పదార్థాల నాణ్యతా ప్రమాణాలు పాటించని హోటళ్లు, దుకాణాలపై కేసులు కూడా పెట్టడం జరిగిందన్నారు. ఫుడ్ స్టేఫ్టీ అధికారులకు శిక్షణా కార్యక్రమాలు కూడా చేపటటం జరిగిందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్స్ ఇంచార్జ్ డైరెక్టర్ ఎస్.పూర్ణచంద్రరావు, ఫుడ్ స్టేఫ్టీ ఎన్‌ఫోర్స్ మెంట్ సిబ్బంది, ఫుడ్ బిజినెస్ అపరేటర్లు, రైస్ మిల్లర్ అసోసియేషన్, ఏపీ హోటల్స్ అసోసియేషన్, ఆయిల్ మరియు మర్చంట్ ఫెడరెషన్, కన్స్యూమర్ అసోసియేషన్, ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.



# సమాజ మనుగడకు మీడియా దిక్సూచిగా ఉండాలి

## - విసి ప్రొఫెసర్ రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 22,ప్రభాతవార్త :** సమాజాభివృద్ధిలో మీడియా పాత్ర చాలా కీలకంగా ఉందని సమాజాన్ని ముందుకు నడిపించే క్రమంలో మీడియా దిక్సూచిగా నిలవాలని విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్ అన్నారు.మీడియా పట్ల కనీస అవగాహన లేని సహవాసంతో ఎన్నో అనర్ధాలకు దారి తీసే అవకాశాలుంటాయన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో యుజిసి సహకారంతో డిజిటల్ మీడియా అన్‌ఫోల్డింగ్ ఆఫ్ న్యూ పొటెన్షియల్ అనే అంశంపై రెండు రోజుల జాతీయస్థాయి వర్క్‌షాప్ శుక్రవారం ప్రారంభమైంది.వర్క్‌షాప్‌కు విభాగాధిపతి,డైరెక్టర్ డాక్టర్ జి.అనిత అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ మీడియా రంగంలో అనేక పోకడలు వచ్చాయని,డిజిటల్ మీడియా,సోషల్ మీడియా,ఆన్‌లైన్ మీడియా, ప్రింట్ మీడియా,ఎలక్ట్రానిక్ మీడియా వంటి వాటిల్లోఏదైనా కనీస అవగాహన కలేకుంటే తీవ్ర అనర్థాలు కలిగే అవకాశాలు ఉన్నాయన్నారు. వెస్ట్రన్ మీడియాలో ఉన్నంత వాస్తవికత భారతీయ మీడియాలో కనిపించడం లేదని పలు సర్వేలు చెబుతున్నాయని వివరించారు. వ్యక్తిపూజ, కులం, మతం వంటి అంశాలపై అధికంగా ఉంటుందని పేర్కొన్నారు. నేటి జర్నలిజం విద్యార్థులు నైపుణ్యాలను పెంచు కోవాలని, భాషలను నేర్చు కొని తగిన సమాచారాన్ని పొందాలన్నారు. సమాచారం ఎవరి దగ్గరైతే ఉంటుందో వారు సాధికారత సాధించిన వారిగా నిలుస్తారని పేర్కొన్నారు.చాట్ జిపిటి కంటే వీకీపిడియాలోనే ఎక్కువ యధార్థత కనిపిస్తుందటంలో సందేహం లేదని పేర్కొన్నారు. ప్రముఖ ఆంగ్ల రచయిత మార్షల్ మెక్లుహార్ చెప్పిన విషయాలను గమనించినట్లుయితే డిజిటల్ మీడియాలో వ్యక్తి స్వాతంత్ర్యం,స్వేచ్ఛ అనేది కనిపంచవనే విషయాన్ని గుర్తుచేశారు.కీలకో పన్యాసకులుగా పాల్గొన్న చెన్నైలని అన్నా యూనివర్సిటీ మీడియా సైన్స్ విభాగం ప్రొఫసర్ ఆచార్య ఐ.అరుల్ ఆరం మాట్లాడుతూ డిజిటల్ మీడియా రంగంలో నూతన పోకడలను వివరించారు. ప్రత్యేక అతిధులుగా పాల్గొన్న ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ స్వరూపరాణి మాట్లాడుతూ డిజిటల్ మీడియాలో వస్తున్న కంటెంట్ విషయంలో సానుకూలమైన ప్రతికూలమైన కథనాలను గుర్తించే విషయంలో విద్యార్థులకు ఇలాంటి వర్క్‌షాపులు దోహదపడతాయన్నారు. పాలకమండలి సభ్యులు వి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం యువతలో ట్రెండీగా ఉంది డిజిటల్ మీడియా సోషల్ మీడియా అన్నారు.నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పూర్వ విభాగాధిపతి సారధి కృష్ణ మాట్లాడుతూ కంటెంట్ రూపకల్పనకు డిజిటల్ విధానం దోహదపడుతుందని డిజిటల్ కంటెంట్ రూపొందించే క్రమంలో సవాళ్లను అధికమించేలా ఉండాలన్నారు.గూగుల్ ఇనిషియేషన్ గ్లోబల్ ఎక్స్‌ఫర్ట్ ఫేక్ న్యూస్ ఫ్యాక్ట్ చెక్ ఇన్వెస్టిగేషన ఎడిటర్‌గా ఉన్న ఉడుముల సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ సోషల్ మీడియా పాత్ర నేడు అత్యంత వేగంగా పెరిగిందన్నారు. వర్క్‌షాప్ డైరెక్టర్ డాక్టర్ జి.అనిత మాట్లాడుతూ రెండు దశాబ్ధాల ఈ విభాగంలో దినదినాభివృద్ధి సాధిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే ఎంతవరకు వాటి ద్వారా సమాజం పునర్నిర్మాణమవుతుందో అనే విషయాలను, యువత అవకాశలు తెలియజెప్పే ఉద్దేశ్యాలతో ఈ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నామని, దీని ద్వారా విద్యార్థుల్లో మెళకువలు నేర్పి ఉత్తమ కంటెంట్ రైటర్‌గా సోషల్ మీడియా ఆన్‌లైన్ మీడియాల్లో ఉపాది పొందే విధంగా అవగాహన కల్పించ నున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో విభాగం అధ్యాపకులు డాక్టర్ జ్యోతిర్మయి,డాక్టర్ జె.మధుబాబు,డాక్టర్ ఎన్.మాణిక్యరావు,విభాగం అధ్యాపకులు పరిశోధకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏక కాలంలో చంద్రోదయం సూర్యాస్తమయం

**జగ్గయ్యపేట, మార్చి 22, ప్రభాతవార్త :** ప్రకృతి రమణీయత ఒక్కొక్కసారి హృదయాలను రంజింపజేస్తుంది. పాల్గుణమాసం పౌర్ణమి ముందు రోజుల్లో ఇలాంటి సన్నివేశం, సుదర్శనం భక్తులను మంత్రముగ్ధుల్ని చేసిన సంఘటన ఒకటి ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం వేదాద్రి పుణ్యక్షేత్రంలో శుక్రవారం సంభవించింది. పడమటి దిక్కున సూర్యభగవానుడు అస్తమిస్తున్న వేళ, తూర్పు దిక్కున చంద్రోదయ అయ్యింది. ఏకకాలంలో సూర్చచంద్రుల దర్శనం చూపరులను సమ్మోహపర్చింది. వేదాద్రి శ్రీయోగానంద లక్ష్మీ నరసింహస్వామి ఆలయ గోపురంపై దర్శనమిస్తూ సూర్యడు అస్తమిస్తున్నవేళ చంద్రోదయమై నేత్రపర్వంచేసింది. భక్తులు ఈ దివ్య క్షణాలను దర్శించి ఆనందపారవశ్యులయ్యారు.

# పిల్లలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా బాలల చట్టాలపై అవగాహన కలిస్తున్న అధికారులు

**జగ్గయ్యపేట, మార్చి 22, ప్రభాతవార్త :** బాలలు వారి రక్షణకోసం నిర్ధేశించి ప్రభుత్వం అమలుచేస్తున్న చట్టాలపై అవగాహన పెంచుకోవాలని అధికారులు సూచించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ శివారులోగల బాలికల గురుకుల పాఠశాలలో పోషకాహార పక్షోత్సవాల్లో భాగంగా శుక్రవారం బాలల చట్టాలపై అవగాహన కలిగిస్తూ చిల్లకల్లు ఐసిడిఎస్ ఏఇడిపిఓ నాగమణి ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిరోధక చట్టం-శిక్షల గురించి అధికారులు విద్యార్థినులకు వివరించారు. ప్రధానంగా బాలల ఎదుగుదల కుటుంబ సభ్యుల మధ్య తదనంతరం పాఠశాలల ద్వారానే జరుగుతుందని, చదువుకోవటం వలన పదోన్నతులు సాధించే క్రమంలో బాలల చట్టాలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఎవరైనా బాలికలపట్ల అనుచితంగా ప్రవర్తిస్తే 1098 (చైల్డ్‌కేర్) నెంబర్‌కు ఫోన్‌చేస్తే వెంటనే కాపాడే అవకాశాలు ఉన్నాయన్నారు. బాలలకు జీవించే హక్కుత, రక్షణ, అభివృద్ధి, భాగస్వామ్య హక్కుల ద్వారా చట్టాలను అమలు చేయించే సంస్థల ద్వారా కాపాడుకునే వీలవుతుందని వివరించారు. సమావేశంలో ఎన్‌టిఆర్ జిల్లా బాలల పరిరక్షణ అధికారి (డిసిపిఓ) రాజేశ్వరరావు, జిల్లా లీగల్ కమ్ ప్రొహిబిషన్ (పోక్సో) అధికారి కట్టా కిరణ్‌కుమార్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ జీవన్‌కుమార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఉషారాణి, గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, సామాజికవేత్త లత, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు రజనీజ్వాల, బిబిజాన్, శారద, సువర్ణ, పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రా-తెలంగాణా సరిహద్దు చెక్‌పోస్టు వద్ద పోలీస్ అధికారుల : తనిఖీలు

**జగ్గయ్యపేట, మార్చి 22, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం గరికపాడు రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు వద్ద శుక్రవారం ఉభయ తెలుగు రాష్ట్రాల పోలీసు అధికారులు సమావేశమై పరిస్థితులను సమీక్షించారు. తెలంగాణా రాష్ట్రంలోని సూర్యాపేట జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రాహుల్ హెగ్డే, ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ నుండి డిసిపి కంచి శ్రీనివాసరావు సంయుక్తంగా తెలంగాణా, ఆంధ్రా సరిహద్దులోగల ఉభయ చెక్‌పోస్టులను సందర్శించి పరిశీలించారు. సార్వత్రిక ఎన్నికలు జరుగనుండగా ఇప్పటికే ఎన్నికల కమిషన్ ఆదేశాలతో వాహనాల తనిఖీని గం.24ల పాటు సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద జగ్గయ్యపేట సర్కిల్ పోలీసులు నిర్వహిస్తున్నారు. అక్రమ లిక్కర్ రవాణా, లెక్కలు చూపకుండా రూ.50 వేలకు మంచిన నగదు కలిగివుండటంపై పోలీసులు డేగకండ్లతో పరిశీలిస్తున్నారు. ఈక్రమంలో ఇప్పటికే ఇరువురి నుండి రూ.40 లక్షల నగదు, మరొక సంఘటనలో ఒక వ్యక్తి నుండి రూ.8 లక్షల నగదు ఎలాంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న సంఘటనలపై జగ్గయ్యపేట సర్కిల్ పోలీసులు ఆదాయపన్నుశాఖ అధికారులకు కేసులను బదలాయించారు. ప్రస్తుతం ఉభయ తెలుగు రాష్ట్రాల సరిహద్దుగావున్న గరికపాడు చెక్‌పోస్టు, రామాపురం క్రాస్‌రోడ్‌లోగల తెలంగాణా బోర్డర్ చెక్‌పోస్టులలో పోలీసులు ప్రత్యేక తనిఖీలు ముమ్మరం చేశారు. శుక్రవారం సాయంత్రం ఉన్నతాధికారులు చెక్‌పోస్టుల నిర్వహణ తీరుతెన్నులు, అక్రమ రవాణాలను అడ్డుకోవటం వంటి పలు అంశాలపై సమీక్షించారు. రెండు రాష్ట్రాల పోలీసులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని నిర్ణయించారు. కాగా కార్యక్రమంలో నందిగామ ఏసిపి బి రవికిరణ్, డిసిపి కంచి ఉన్నారు.

# ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులు

## - ఎన్నికల ప్రధానాధికారికి టిడిపి నేతల ఫిర్యాదు



మీడియాతో వర్ల రామయ్య తదితరులు

**అమరావతి., మార్చి 22, ప్రభాతవార్త ప్రతినిధి:** అవినీతి అక్రమాలపై ఫిర్యాదుచేసినా పోలీసులు నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారని. గడువు ముగిసిన జెపి వెంచర్స్ బిల్లుతో పామర్రులో యధేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా సాగుతోందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, సీనియర్ నేత బోండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో అధికార పార్టీకి తొత్తులుగా పనిచేస్తున్న కొంతమంది ప్రభుత్వ అధికారులపై శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనాను కలిసి టిడిపి నేతలు ఫిర్యాదు చేశారు. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, ఎన్నికల అఫిడవిట్‌లో అభ్యర్థులపై ఉన్న కేసు వివరాలు జత చేయాల్సి ఉండగా, రాష్ట్ర డిజిపికి లేఖ రాసినా ఎస్పీని కోరండని నిర్లక్ష్య సమాధానం చెప్పారని, జిల్లా ఎస్పీలకు లేఖలు రాసినా కేసు వివరాలు వారు తెలియపరచటం లేదని ఎన్నికల ప్రధానాధికారికి వివరించారు..ఖనిజ సంపదను వైకాపి ప్రభుత్వం దోచుకుంటోందని అన్నారు. మోడల్ కోడ్ ఆప్ కండక్ట్ అమలులోకి వచ్చిన తర్వాత అవినీతి, అదికార దుర్వినియోగం, దోపిడీలు తగ్గాల్సింది పోయి అందుకు భిన్నంగా రాష్ట్రంలో పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ఎన్నికల కోడ్ అయితే మాకేంటి, మమ్మల్ని ఎవరు ఆపగలరు. అనే రీతిలో జగన్‌రెడ్డి ప్రభుత్వం నడుస్తోందని అన్నారు. ఖనిజ సంపదను వైకాపా ప్రభుత్వం దోచుకుంటూ, ఎన్నికల్లో ఆ డబ్బును వాడుకోవాలని చూస్తోందన్నారు.. వర్ల రామయ్య మాట్లాడుతూ, ఎన్నికల కోడ్ అయితే మాకేంటి అనే రీతిలో జగన్‌రెడ్డి ప్రభుత్వం నడుస్తోందని తెలిపారు. కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గంలో లంకపల్లిలో యధేచ్ఛగా, జరుగుతున్న ఇసుక మాఫియానే ముఖ్యఉదాహరణలు అని తెలిపారు . అక్రమ ఇసుక రవాణాను చిత్రీకరించి సిఇఓ ముకేష్ కుమార్ మీనాకు చూపించి ఫిర్యాదు చేశామని తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎస్పీల వద్ద నుంచి రిపోర్ట్ తీసుకుని తగుచర్యలు తీసుకుంటామని సిఇఓ హామీనిచ్చారు. ఎన్నికల కోడ్‌పేరుతో తప్పించుకుంటున్న మైనింగ్ ఏడీ, స్థానిక ఎస్ఐ ఇద్దరిని వెంటనే సస్పెండ్ చేయాలని కలెక్టర్, ఎస్పీకి విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. వైసిపి చేస్తునన అక్రమాలను గుర్తించి భవిష్యత్‌లో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలనుకోరతున్నామని కోరారు.



**గండేపల్లి , మార్చి 22, ప్రభాతవార్త :** రాజమండ్రి నుండి జగ్గంపేట వైపు వచ్చే రోడ్లో గండేపల్లి మండలం మురారి గ్రామం అంతర్‌జిల్లా పోలీస్ చెక్ పోస్ట్ వద్ద జగ్గంపేటకు చెందిన కాపవరపు బాలాజీ అతని స్నేహితుడైన నైనపు వెంకట సురేష్ కలిసి విశాఖ ఏజన్సీ ప్రాంతం దారకొండ నుండి సుమారు 23 కిలోల గంజాయిని తీసుకుని వారి పల్సర్ మోటార్ సైకిల్‌పై తీసుకుని వస్తుండగా వారు ఇరువురిని జగ్గంపేట సిఐ ఎస్ లక్ష్మణరావు ఉత్తర్వులు మేరకు గండేపల్లి ఎస్సై ఎం.రామకృష్ణ అరెస్టు చేసి వారి వద్ద 23 కిలోల గంజాయి నేరం చేయుటకు ఉపయోగించిన మోటార్ సైకిల్‌ని చేసి గండేపల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి వారిద్దరినీ పెద్దాపురం కోర్టులో రిమాండ్ నిమిత్తం హాజరు పరిచినట్లు ఎస్సై నౌడు రామకృష్ణ తెలిపారు.

# విజయవాడలో జియోగ్రాఫిక్ ఇండికేషన్ జిఐ ఫెస్టివల్

**విజయవాడ, మార్చి 22, ప్రభాత'వార్త' :** జియోగ్రాఫికల్ ఇండికేషన్ జిఐ ఫెస్టివల్ విజయవాడలో శుక్రవారం ప్రారంభమైంది. కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి జిఐ కోఆర్డినేటర్ భారత్ మహోత్సవ్ మెంబర్ గణేష్ ఆధ్వర్యంలో కెల్ యునివర్శిటీ ఏర్పాటు చేసిన ఈ ఫెస్టివల్‌ను యూనివర్శిటీ సెక్రటరి కోనేరు లత ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మొదటిసారిగా విజయవాడలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 10 నగరాల్లో జరిగిన ఈ కార్యక్రమంఓ జిఐ ట్యాక్ కలిగి వున్న నాణ్యత



గుర్తింపు కలిగిన వస్తువులు మాత్రమే ఈ ప్రదర్శనలో వుంటాయన్నారు. కార్యక్రమంలో యూనివర్శిటి ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రిలో 25న గిరి ప్రదక్షిణ



మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి వెంకటరమణకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, మార్చి 22, ప్రభాత'వార్త' :** ఈనెల 25న మార్గశిరమాసం పౌర్ణమి సందర్బంగా దుర్గమ్మ ఆలయ గిరి ప్రదక్షణ నిర్వహిస్తున్నట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. ఉదయం 5.55 గంటలకు గాలిగోపురం వద్ద వున్న శ్రీ కామధేను మాత ఆలయం వద్ద గిరి ప్రదక్షణ ప్రారంభమయ్యి, విద్యాధరపురం, కబేళా, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, బ్రాహ్మణ వీధి ద్వారా ఉదయం 9 గంటలకు మహామండపం వద్దకు చేరుకుంటారన్నారు. ఈ సందర్భంగా భక్తులు ఈ గిరి ప్రదక్షణ లో పాల్గొని అమ్మవారికృపకు పాత్రులవ్వాలని ఇఓ పేర్కొన్నారు. దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన ఎస్‌పి సాఫ్ట్వేర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎండి ఎస్ పుల్లారెడ్డి రు.10,03,000ల విరాళాన్ని కుటుంబసభ్యులతో కలిసి శుక్రవారం ఇఓ కెఎస్ రామారావు కు అందించారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మను శుక్రవారం మధ్యప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి వెంకటరమణ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ఇఓ కెఎస్ రామారావు స్వాగతం పలికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మను దర్శించుకోటానికి శుక్రవారం సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఆలయంలో నిత్యఅర్చనలైన శాంతికళ్యాణం, శ్రీచక్రనవణార్చన, ఖడ్గమాలార్చన, లక్షకుంకుమార్చన, చండీహోమం, తదితర సేవలను నిర్వహించగా భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# రాష్ట్రానికి, ప్రజలకు మంచి జరగాలని ప్రార్థించా -పెనుశిల లక్ష్మీ నరసింహస్వామి దర్శనానంతరం చంద్రబాబు

**అమరావతి, మార్చి 22, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉమ్మడి నెల్లూరు జిల్లా వెంకటగిరిలోని పెంచల కోన శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహస్వామివారిని దర్శించుకున్నానని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు శుక్రవారం సాయంత్రం ట్వీట్ చేశారు. అడవులు, కొండల మధ్య కొలువైన స్వామివారి దర్శనం ఎంతో సంతోషాన్ని, సంతృప్తిని ఇచ్చిందన్నారు.. ప్రజల కోసం పోరాడే శక్తిని, పనిచేసే సామర్థ్యాన్ని ఇవ్వాలని స్వామివారిని వేడుకున్నానని బాబు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రానికి, ప్రజలకు అంతా మంచి జరగాలని స్వామివారిని ప్రార్థించానని చంద్రబాబు తెలిపారు.

# కడప అసెంబ్లీ కూటమి అభ్యర్థిపై వైఎస్సార్సీ కార్యకర్తల దాడి

**గన్నవరం(కృష్ణా), మార్చి 22, ప్రభాతవార్త :** కడప అసీంబ్లీ టిడిపి మహిళా అభ్యర్ధి మాధవీరెడ్డిపై గన్నవరం తాజామాజీ ఎమ్మెల్యే అనుచరులు దాడికి యత్నించారు. వివరాల్లోకి వెళితే కడప టిడిపి అభ్యర్థి మాధవీరెడ్డి శుక్రవారం సాయంత్రం కారులో మరో యువతితో కలిసి కారులో విజయవాడ వెళుతుండగా గన్నవరం మాజీ ఎమ్మెల్యే వంశీ కార్యాలయం వద్ద రోడ్డు పక్కన ఎన్నికల నియమావళికి విరుద్ధంగా సిద్ధం బ్యానర్లు, జెండా దిమ్మపై వైసిపి గుర్తులు కనిపించటంతో కారు దిగిన ఆమె సెల్‌ఫోన్‌లో ఫోటో తీసి కారులోకి ఎక్కిన అనంతరం సి.విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేసేందుకు యత్నించారు. ఈమె ఫోటో తీస్తున్న సంగతి గమనించిన వంశీ అనుచరులు పెద్దఎత్తున కారు వద్దకు చేరుకుని కారును అడ్డగించారు. కారుకి ముందు వెనుక వాహనాలు అడ్డుపెట్టడంతోపాటు, కారుటైర్‌ల కింద రాళ్ళుపెట్టి దాడికి ప్రయత్నించారు. మాధవీరెడ్డి 100కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయటంతో సంఘటనస్థలికి చేరుకున్న పోలీసులు దాడులకు పాల్పడిన నిందితులను వదలివేసి మాధవీరెడ్డిని స్టేషన్‌కు రావాలని ఆదేశించారు.



మీడియాతో మాట్లాడుతున్న మాధవీరెడ్డి

దీంతో తాను చేసిన తప్పేంటో చెప్పాలని మాధవీరెడ్డి పోలీసులను నిలదీయటంతో మాధవీరెడ్డికి పోలీసులకు వాగ్వాదం చోటు చేసుకుంది. సమాచారం తెలుసుకున్న టిడిపి కార్యకర్తలు నాయకులు మాధవీరెడ్డికి మద్దతుగా పెద్దఎత్తున సంఘట నస్థలికి చేరుకోవటంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దాడి సంగతి తెలుసుకున్న గన్నవరం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావ్ తన అనుచరులతో సంఘటనస్థలికి చేరుకుని పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేసారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొనగా, పరిస్థితి అదుపుతప్పుతుందని భావించిన పోలీసులు మాధవీరెడ్డిని వెళ్ళిపోవాలని సూచించారు. టిడిపి కార్యకర్తలు ట్రాఫిక్‌ని క్లియర్‌చేసి బాధితులను క్షేమంగా సంఘటనస్థలి నుండి పంపించారు. మాధవీరెడ్డికి తోడుగా యార్లగడ్డ తన అనుచరులను మూడుకార్లలో పంపించారు. మాధవీరెడ్డి జరిగిన సంఘటనను మీడియాకు వివరిస్తూ ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై తాను సి.విజిల్‌యాప్‌లో ఫిర్యాదు చేసేందుకు ఫోటో తీస్తే మహిళ అని కూడా చూడకుండా తనపై 60మంది వైసిపి గూండాలు దాడికి తెగబడ్డారని ఆరోపించారు. పోలీసులు సైతం దాడిచేసిన వారికి మద్దతుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ గన్నవరంలో అరచకశక్తుల ఆగడాలకు చెక్‌పడే రోజు దగ్గర్లోనే ఉందన్నారు. గన్నవరం నియోజకవర్గంలో పోలీసులు దాడులు చేసిన వారికి అండగా ఉంటూ బాధితులను బెదిరించటం, కేసులు పెట్టడం చేస్తున్నారని తప్పుచేసే అధికారులకు శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఈరకమైన వాతావరణం సృష్టించే బదులు గన్నవరంలో పోలీస్‌స్టేషన్‌లు తీసేస్తే మంచిదని ప్రజలు ఎవరి ఆస్తులు, ప్రాణాలను వారే కాపాడుకుంటారని ఎద్దేవా చేసారు.

# స్థానిక వాల్మీకులకే టిడిపి ఎంపి టికెట్ ఇవ్వాలని ఒత్తిళ్లు

## తెరపైకి పార్థ డెంటల్ అధినేత పార్థసారధి పేరు -పరిశీలనలో జె.సి పవన్‌రెడ్డి

**అనంతపురం, మార్చి 22 ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి అనంతపురం జిల్లాలో హిందూపురం లోక్‌సభ స్థానానికి టిడిపి అభ్యర్థిగా కురుబ సామాజికవర్గానికి చెందిన బికె పార్థసారధి పేరును టిడిపి అధిష్టానవర్గం ఖరారు చేసిన నేపథ్యంలో అనంతపురం లోక్‌సభ స్థానానికి టిడిపి తరుపున అభ్యర్థి ఎవరుంటారన్నది ఆసక్తికరంగా వుంది. ఐవిఆర్‌ఎస్ సర్వేలో పేర్కొన్న పేర్లలో ఒకరికి టికెట్ ఇస్తారా లేక మరొకరికి ఇస్తారా అన్నది చర్చనీయాంశంగా మారింది. ఇటీవల అనంతపురం పార్లమెంట్ స్థానానికి టిడిపి తరుపున ఐవిఆర్‌ఎస్ సర్వే నిర్వహించారు. ఐవిఆర్‌ఎస్ సర్వే ప్రకారం బోయ సామాజిక వర్గానికి చెందిన అంబికా లక్ష్మినారాయణ, కమ్మూరు నాగరాజు, పార్థ డెంటల్ అధినేత పివి పార్థసారధి పేర్లపై నిర్వహించారు. ఈ ముగ్గురు బోయ సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో తాజాగా చర్చ ఆసక్తికరంగా మారింది. ఈ ముగ్గురిలో పార్థ డెంటల్ అధినేత పార్థసారధి పేరు కొత్తగా తెరపైకి వచ్చింది. అనంతపురం జిల్లాకు చెందిన ఒక టిడిపి ప్రముఖుడు పార్థసారధి పేరును టిడిపి అధిష్టానం దృష్టికి తీసుకొచ్చి పార్థసారధికి టికెట్ ఇప్పించాలని గట్టి ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది. పార్థ డెంటల్ క్లీనిక్‌ల పేరుతో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో సెంటర్లు వున్నాయి. గతంలో లోక్‌సత్తా, టిడిపి, వైకాపా తరుపున ఎన్నికల బరిలో నిలవాలని పార్థసారధి ప్రయత్నించారు. స్థానికేతరుడైన పార్థసారధికి టికెట్ ఇవ్వొద్దు స్థానిక వాల్మీకులకే ఎంపి టికెట్ ఇవ్వాలని కొందరు నేతలు పార్టీ అధిష్టానం వర్గంపై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. ఐవిఆర్‌ఎస్ సర్వేలో పేర్లు వున్న అంబికా లక్ష్మినారాయణ, కమ్మూరు నాగరాజుతో పాటు మాజీ జెడ్‌పిచైర్మన్ పూల నాగరాజు, కళ్యాణదుర్గం టిడిపి నాయకుడు బిఎస్ మూర్తి తదితరులు ఏకమై స్థానిక వాల్మీకి నాయకులకే టికెట్ ఇవ్వాలని పార్టీ అధిష్టాన వర్గంపై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా టిడిపి అధినేత చంద్రబాబునాయుడును శనివారం కలిసేందుకు వారు ప్రయత్నిస్తున్నట్లు తెలియవచ్చింది. ఈ విషయంలో పార్టీ అధిష్టాన వర్గం ఏమి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

## జగన్ సంక్షేమ పాలన చారిత్రాత్మకం

ప్రజలకు మరింత సంక్షేమం అభివృద్ధి అందాలంటే మరోమారు ఆశీర్వదించాలి -హామీలిచ్చి మోసం చేసిన ఘనత చంద్రబాబుదే : డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు



11లో

## పశ్చిమ పరిశీలకులు పేడాడ, పీలాకు ఘన సత్కారం



11లో

## విశాఖకు ఓ ఆయుధం దొరికింది..!



రాజకీయాలకు యువత దూరంగా ఉంటుందనే వారి ముందుకు -నేటి యువతకు తమ కెరీర్ తప్ప సామాజిక బాధ్యత ఉండదా అని ప్రశ్నించేవారికి -రాజకీయాలలో విలువలు ఎక్కడున్నాయండీ అని విమర్శించేవారికి -దేశ పార్లమెంట్‌లో మన సమస్యల గూర్చి మాట్లాడిన మనిషి ఏడండనే బాధపడే వారి ముందుకు ఓ ఆయుధం దొరికింది..

11లో

# మిరియాల చాటున డ్రగ్స్




సంధ్యా ఆక్వా వ్యవహారాలపై సీబీఐ దర్యాప్తు - అంతర్జాతీయ డ్రగ్ మార్కెట్‌తో సంబంధాలున్నట్టు నిర్ధారణ..! -సంధ్యా ఆక్వా పరిశ్రమలో సీబీఐ దాడులు

9లో

టీడీపీ పార్లమెంటు ప్రధాన కార్యదర్శిగా

## పొలమరశెట్టి శ్రీనివాసరావు ప్రమాణస్వీకారం



11లో

## ఖాకీ దాష్టీకం



9లో

## గండి బాబ్జికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తాం..

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ



11లో

## దక్షిణ సమస్యకు పరిష్కార మార్గమే లేదా?

పార్టీ క్రమశిక్షణా చర్యలు తీసుకోదు -పెద్ద నాయకులు నోరు విప్పరు

విశాఖపట్నం. మార్చి 22, ప్రభాతవార్త

విశాఖ దక్షిణ నియోజకవర్గంలో జనసేన వర్గ పోరును ముగించే నాధుడు కనిపంచడం లేదు. అడ్డం తిరిగిన వారిపై అధిష్ఠానం ఏమైనా క్రమశిక్షణా చర్యలు తీసుకుంటుందా అంటేఅదీలేదు. ముగ్గురు ప్రధాన సామాజిక వర్గాలకు చెందిన వారు కావడమే. పొత్తులో భాగంగా జనసేనకు దక్షిన సీటును నెలరోజులక్రితం పార్టీలో చేరిన వంశీకృష్ణ యాదవ్‌కు కేటాయించడంతో ఆ సీటును ఆశించిన దక్షిణ నియోజకవర్గ నేతలు తిరుగుబావుట ఎగురవేసారు. రోజుకోరకం నిరసనలతో వంశీకి చుక్కలు చూపిస్తున్నారు. పార్టీ అధిష్టానం జోక్యం చేసుకోకపోవడంతో అసమ్మతి నేతలతో చర్చలు సంప్రదింపులు జరిపి వారు కనిపించడం లేదు. అలా అని అసమ్మతి నేతలపై పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ చెప్పినట్టు క్రమశిక్షణా చర్యలూ లేవు. దీంతో సమస్యక పరిష్కారం ఏమిటో అంతుపట్టడం లేదు.

### క్రమశిక్షణా చర్యలూ లేనట్టే....

ఈ నియోజకవర్గం నుంచిసీటు ఆశించిన ముగ్గురు నేతలు కార్పొరేటర్లు సాధిక్, నాగరాజు, సీనియర్ నేత మూగి శ్రీనివాసరావులు ముగ్గురూ మూడు ప్రధాన సామాజిక వర్గాలకు చెందిన వారు. సాధిక్ ముస్లింకాగా,కందులనాగరాజు వైశ్యకులస్తులు, మూగి శ్రీనివాసరావు మత్స్యకారులు, విశాఖ దక్షిణ నియోజకవర్గంలో ఈ మూడు ప్రధాన సామాజిక వర్గాలు, వీరిపై చర్యలు తీసుకుంటే మిగతా 8లో

## ఉన్నతాధికారులతో ప్రధాన ఎన్నికల అధికారి సమీక్ష



11లో

## ఆడారి ఆనంద్‌కుమార్‌కి అడుగడుగునా నీరాజనాలు



9లో

## టీడీపీ కార్యకర్తల 25 కుటుంబాలు వైసీపీలో చేరిక

పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి



9లో

## రాష్ట్ర భవిష్యత్తు టీడీపీతోనే : చింతకాయల విజయ్


నర్సీపట్నం నియోజకవర్గంలో ఖాళీ అవుతున్న వైసీపీ -గొలుగొండ మండలంలో రోజురోజుకు తుడిచిపెట్టుకుపోతున్న వైఎస్సార్సీపీ



9లో

## వైసీపీ ఎమ్మెల్యే అసత్య ప్రచారం!

మభ్యపెడుతున్న వైసీపీ ఎమ్మెల్యే.. బయటపడిన వైసీపీ ఎమ్మెల్యే పెట్ల పన్నాగం -దిగజారిన రాజకీయానికి ఇదే నిదర్శనం!



9లో

## విశాఖ టీడీపీ ఎంపీ అభ్యర్థిగా శ్రీభరత్



9లో

## జగనన్న ఆలోచనా విధానం ప్రజాహితమే : ముత్తంశెట్టి

భీమిలి మండలంలో 5వ రోజు కూడా ఎన్నికల ప్రచారం



9లో

## కేకే రాజును ఎదుర్కొనలేక మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన విష్ణుకుమార్ రాజు



9లో

## ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవ ర్యాలీ



10లో

## చోడవరంలో ఓటర్లకు చీరలు పంచుతూ ఫ్లైయింగ్ స్క్వాడ్‌కు చిక్కిన వైసీపీ నాయకులు



విశాఖపట్నం మార్చి 22, ప్రభాతవార్త

చోడవరంలో ఓటర్లకు చీరలు పంచుతూ ఫ్లైయింగ్ స్క్వాడ్ కు చిక్కిన వైసీపీ నాయకులు, వైసీపీ జడ్పిటీసీ భర్త శ్రీకాంత్ కారు లో చీరలు లభ్యం స్వయాన చోడవరం ఎమ్మెల్యే ధర్మశ్రీ భార్యతో పాటు పలువురు వైసీపీ ఎంపీటీసీ లు,వార్డు మెంబర్లు తో పాటు వైసీపీ తాయిలాలు పర్వం ప్రారంభిం చన నేపథ్యంలో అధికారులు బ్రేక్ వేశారు. స్వయాన ఎమ్మెల్యే ధర్మశ్రీ భార్య కూడా ఉండటం ఘటనా స్థలంలో ఉండటం తో అధికారులు ఆవిడ పేరును తప్పించడానికి ప్రయత్నిస్తున్నారంటూ టీడీపీ శ్రేణులు ఆరోపణ చేశారు.

## ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే వెలగపూడి

ఆరిలోవ, మార్చి 22, ప్రభాతవార్త



స్థానిక 11వ వార్డు పరిధిలోగల ఆరిలోవ ముస్తాఫాకాలనీలో శుక్రవారం మసీద్ పెద్దలతో కలిసి తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పాల్గొన్నారు. ముస్లీం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధన చేసి పేద ముస్లీంలకు తోఫా అందజేసి శుభాకాంక్షలు తెలపారు. హిందు ముస్లీంలు ఐక్యతతో మెలగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మసీద్ పెద్దలు, పార్టీ నాయకులు ఒమ్మి అప్పలరాజు, రాగతి అచ్యుతరావు, గాడి సత్యం, ముగడ రాజారావు, మోదీ అప్పారావు, లింగం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖను గంజాయి రాజధానిగానే కాదని అంతర్జాతీయ డ్రగ్స్ రాజధానిగా మార్చారు

### దిగుమతి చేసుకొన్నవారు, చేయించిన వారు వైఎస్ఆర్ కాంగ్రెస్ నేతలే..

### -దీనిపై ఎన్నికల సంఘం సమగ్ర విచారణ జరిపి బాధ్యులను శిక్షించాలి



విశాఖసిటీ, మార్చి 22 ప్రభాతవార్త

విశాఖపోర్టులో సీబీఐ స్వాధీనం చేసుకొన్న 50 వేల కోట్ల రూపాయల డ్రగ్స్ కంటైనర్ అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ అంతటితో ఆగక విశాఖ ను అంతర్జాతీయ డ్రగ్స్‌హబ్‌గా మార్చి పరువుతీశారు. ఇటు ప్రతి పక్షాలతో పాటు అటు సోషల్ మీడియా అంతా అధికార పార్టీని తీవ్రంగా దూషిస్తుంటే ఆ పార్టీ నేతలు నోరు విప్పడంలేదని ఆయన ఆరోపించారు. డ్రగ్స్ వచ్చిన బ్రెజెల్ దేశాధ్యక్షుడిని కీర్తిస్తూ గతంలో పార్టీలో నెంబర్‌టూ అయిన విజయసాయిరెడ్డి ట్విటర్‌లో మెసేజ్ పెట్టడం అధికారపార్టీ బంధాన్ని బలపరుస్తున్నాయని గతంలో పౌడర్ ముసుగులో గుజరాత్ ముంద్రపోర్టులో 25 వేల కోట్ల రూపాయల డ్రగ్స్ స్వాధీనం చేసుకుంటే వాటి లింకులు విజయవాడలో తేలాయి. అప్పుడూ వైఎస్సార్ పెద్దలు నోరు విప్పకుండా కాలక్షేపం చేసారు. ఇప్పుడు వైజాగ్‌లో డ్రగ్స్ షిప్‌మెంట్ పట్టుబడ్డ సంధ్యా ఆక్వా కంపెనీకి జగన్ ప్రభుత్వానికి ఉన్న లింక్ బహిర్గతమైంది. కరోనా టైమ్‌లో ఆ సంస్థ అధినేత కూనం వీరభద్రరావు ముఖ్యమంత్రి సహాయ నిధికి 50 లక్షల చెక్ ఇచ్చారు. దీంతో పాటు వైస్సార్ కాంగ్రెస్ అభిమానులు సంధ్య ఆక్వా అధిపతి కూనం వీరభద్రరావు ఫోటోతో పత్రికలో ఇచ్చిన యాడ్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అంతటితో ఆగక వైకాపాను, తమ స్వంత నియోజకవర్గం శాసనసభ్యుడు సుధాకర్‌బాబును పొగడుతూ ఆయన కుటుంబ సభ్యుల పూర్ణ చంద్రరావు మాట్లాడిన వీడియోలు బయటకు వచ్చాయి. వీటన్నింటి ఆధారంగా చూస్తే వైఎస్సార్ పెద్దలే ఇందులో సూత్రధారులని అర్థం అవుతుంది.

### విజయసాయి ట్విట్టర్...

వైఎస్సార్ కాంగ్రెస్‌లో నెంబర్ టు అయిన రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి 2022 అక్టోబర్ 31వ తేదీ బ్రెజిల్ నూతన అధ్యక్షుడిగా లూల డి సిల్వాను అభినందిస్తు ట్విట్టర్‌లో మెసేజ్ పెట్టారు. ప్రపంచంలో 200కు పైగా దేశాలు ఉండగా వాటి గురించి ఎన్నడూ మాట్లాడని దేశంలోని ఒక ప్రాంతీయపార్టీ ఎక్కడో దూరాన ఉన్న బ్రెజిల్‌పై ఇంత ఆసక్తి చూపడం, నూతనాధ్యక్షుడికి అభినందనలు చెప్పడం వైకాపాకు డ్రగ్ మాఫియాకు ఉన్న సంబంధాలు తెలియచేస్తుంది. విశాఖలో పట్టుబడ్డ కంటైనర్ బ్రెజిల్ నుంచే వచ్చిన సంగతి తెలిసిందే.

### డిల్లీ లిక్కర్‌లోనూ వైకాపా మాఫియా...

డిల్లీ లిక్కర్ కేసులోను వైకాపా పెద్దల హస్తం ఉన్న సంగతి తెలిసిందే. విజయసాయి అల్లుడైన శరత్‌చంద్రారెడ్డి లిక్కర్‌కేసులో అరెస్టు అయి చాలాకాలం తీహార్ జైలులో ఉన్నారు. ఒంగోలు వైకాపా ఎంపి మాగుంట శ్రీనివాసరెడ్డి కుమారుడు రాఘవరెడ్డి జైలుకు వెళ్లి వచ్చారు. లిక్కర్ నుంచి వైకాపా నేతల అరచకాలు డ్రగ్స్‌కు ఎగబాగాయి. ఈ ఐదేళ్ళ జరిగిన వ్యవహారాలపై సిబిఐ విచారణ జరపాలి.ఇందులో భాగస్వాములైన వైకాపా నేత పేర్లు బయటపెట్టిఎన్నికలో వారిని అనర్హులుగా ప్రకటించాలి. ఈ సమావేశంలో జివిఎంసి ఫ్లోర్‌లీడర్ భీశెట్టివసంతలక్ష్మి, చోడవరం నియోజకవర్గం ఓ సమన్వయకర్త పివిఎస్ఎన్ రాజు, పోతు వెంకటప్రసాద్ పాల్గొన్నారు.

## గీతం టెక్ ఎక్స్‌పో-24లో యువ సాంకేతిక ప్రతిభ


విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూ నికేషన్ ఇంజ నీరింగ్ విభాగం మరియు ఇనిస్టి ట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూ నికేషన్ ఇంజనీర్స్ (ఐఇటిఇ) సంయుక్త నిర్వాహణ లో జరుగుతున్న జాతీయ స్థాయి సాంకేతిక యువజనోత్సవం ఐస్క్వేర్ ఆర్-204 లో భాగంగా శుక్రవారం టెక్ ఎక్స్‌పో నిర్వహించారు. ఇంజనీరింగ్ విద్యార్థుల నూతన ఆలోచనలకు వేదికగా టెక్ ఎక్స్‌పో విశేషంగా ఆకట్టుకుంది సెక్యూరిటీ అంశాలతో పాటు పంట పొలాల్లో పురుగుల మందులు పిచికారి చేసే డ్రోన్‌ను విద్యార్థులు ప్రదర్శనలో ఉంచారు అలాగే ఆటో మొబైల్ పరిశ్రమలకు ఉపయోగపడే రీజనరేటివ్ బ్రేకింగ్ పరిజ్ఞానం రోబోటిక్ ఐఓటి సహాయంతో స్మార్ట్ పార్కింగ్ వ్యవసాయ రంగంలో పంటలను క్రిమి కీటకాల పక్షుల నుంచి రక్షించే సాంకేతిక పరిజ్ఞానం మిద్దె పంటలు ఇస్రో రాకెట్ గార్డెనింగ్‌ను ఐఓటి సహాయంతో ఏ విధంగా పర్యవేక్షించవచ్చో వంటి నామూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. వీటితో పాటు విద్యార్థుల చిత్రలేఖనంలో తమ ప్రతిభను చాటుతూ పెయింటింగ్‌లను ప్రత్యేక గ్యాలరీలో ప్రదర్శించారు. సాంకేతిక యువజనోత్సవంలో భాగంగా విఎల్ఎస్ఐ డిజైన్ వెబ్ డవలప్‌మెంట్ పై వర్క్‌షాప్ లను ఏర్పాటు చేశారు. యువజనోత్సవం ముగింపు సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె నాగేంద్రప్రసాద్ హాజరయ్యారు ఇఇసిఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ పి భరణీచంద్రకుమార్, ఐ స్క్వేర్ ఆర్ కన్వీనర్ బి సెవెన్ లైన్ ఫ్యాకల్టీ సలహాదారులు డాక్టర్ పి రాజు, ఎస్ఎన్‌వి విజయకుమార్ డాక్టర్ ఎస్ శారద రాణి పాల్గొని స్పాంసర్ యువజనోత్సవం లో వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.

## 202 మంది గీతం విద్యార్థులకు ఉద్యోగాలు

విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ద్వారా ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తూ ఆఖరి ఏడాది లోకి ప్రవేశించిన విద్యార్థులకు ప్రాంగణ నియామకాలు ప్రారంభం అయ్యాయి. గత రెండు రోజులుగా ప్రముఖ ఐటి కంపెనీ లు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) క్యాప్ జెమిని నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో 202 మంది ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగాలు లభించినట్లు గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ వంకీశెట్టి సోమయాజులు శుక్రవారం వెల్లడించారు. క్యాప్‌జెమిని సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఉద్యోగాలకు ఎంపిక చేసుకుందని తెలిపారు. ఎంపికైన గీతం విద్యార్థులకు ఏడాదికి రూ. 4.25లాల వార్షిక వేతనం నుంచి రూ. 11 లక్షల వార్షిక వేతనం వరకు లభించనున్నదని ఆయన పేర్కొన్నారు. డెల్లాయిట్ ఐబిఎమ్, మూసిగ్మా, ఫ్యూచ ర్ ఫస్ట్ బోష్, మైక్రాన్ హెచ్‌డియు టాటా ఎల్క్సీ గీతం విద్యార్థులను ప్రాంగణ నియామకాలు జరపడానికి ఆసక్తి కనబరిచాయని ఆయన పేర్కొన్నారు. ప్రముఖ అంతర్జాతీ సంస్థల్లో ఉద్యోగాలు సాధించడానికి గీతం జిసి జిసి ద్వారా ఇచ్చిన శిక్షణ వృత్తిక్ష వికాస తరగతులు సాంకేతిక సదస్సులు నమూనా ఇంటర్వ్యూలు హ్యాకథాన్ పోటీలు ఉపయోగపడ్డాయని ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థులను గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ కె నాగేంద్రప్రసాద్ అభినందించారు విద్యార్థులలో నైపుణ్యాలను పెంచడానికి పరిశ్రమలతో కలిసి సిలబస్‌లో మార్పులు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. జిసిజిసి డిప్యూటీ డైరెక్టర్ ఎ వెంకటేష్ మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలను గుర్తించి విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం ద్వారా మెరుగైన ఫలితాలను సాధిస్తున్నామన్నారు.

## గంటా, బండారు, గండికి జాబితాలో దక్కని సీట్లు

### మూడో జాబితాలోనూ కానరాని పేర్లు -నాలుగో జాబితా కోసం వేచి చూడాల్సిందేనా?

విశాఖసిటీ, మార్చి 22 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ మూడో జాబితా శుక్రవారం విడుదల చేశారు. గెలుపు గుర్రాలను బరిలోకి దింపాలని చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికి రెం డు జాబితాలు విడు దల చేయ్యాగా గంపెడు ఆశలతో ఉన్నా సీనియర్లు మూడువ జాబితా లో కొంత మంది పేర్లు రాకపోవడంతో అయోమయంలో పడ్డారు. వారికి ఈసారియేనా తమ పేర్లు జాబితాలో వస్తాయని అనుకున్నారు.కానీ పొత్తులలో భాగంగా తమ అధిస్థానం త్యాగం చేయటం తప్పదని వారికి మెసేజ్‌లు పంపుతున్నారు.శాసన సభకు 144 స్థానాలకు. 17 లోక్‌సభ స్థానాలలో టీడీపీ అభ్యర్థులు పోటీ చేయ నున్నారు. దీంతో తొలివిడతలో భాగంగా 94 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన చంద్రబాబు రెండో విడతలో భాగంగా 34 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు.తరువాత 11 అసెంబ్లీ స్థానాల తోపాటు 13 లోక్‌సభ స్థానాలకూ అభ్యర్థులను ప్రకటించేశారు.ఈ ప్రకటన తరువాత పలువురు సీనియ ర్లు మాజీ మంత్రుల అభ్యర్థిత్వాల పై సందేహాలు తెరపైకి వచ్చాయి.ఇక కేవలం 5 అసెంబ్లీ ,4 లోక్‌సభ స్థానాలకు మాత్రమే అభ్యర్థులను ప్రకటించాల్సి ఉండటంతో సీనియర్ నేతలు,పలువురుమాజీ మంత్రులకు ఈ సారి టిక్కెట్లు దక్కే అవకాశం లేదని విషయం నిర్ధారణ అయిపోనట్లే అని అంటు న్నారు.దీంతో ఆ సీనియర్ల లిస్ట్ తెరపైకి రావడంతోపాటు వారిలో ఎవరెవరు ఎలాంటి నిర్ణయాలు తీసుకోబోతున్నారనేది ఆసక్తిగా మారింది.ఇప్పటి వరూ ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో విశాఖ టీడీపీ చెందిన మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు,బండారుసత్యనారాయణ,గండి బాజ్జీ పేర్లు జాబితాలో కనిపించలేదు.

## జగనన్న గెలుపు-పేదవాడి జీవితంకి ఓ అద్భుత మలుపు : ముత్తంశెట్టి

విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త



ఎన్నికల ప్రచార సభ ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బొత్సా ఝాన్సి ముఖ్య అతిధిగా వెల్లంకి పంచాయితీలో ఘనంగా నిర్వహిం చడం జరిగింది. 5వరోజు ఎన్నికల ప్రచారంలో దూకుడుగా దూసుకు పోతున్న ముత్తంశెట్టి పయనం ప్రచార కార్యక్రమానికి విచ్చేసిన ముత్తంశెట్టికి బొత్స ఝాన్సీకి అడుగడుగునా వెల్లంకి పంచాయితీ ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిమానులు జై జగన్ జై అవంతి రావాలి జగన్ కావాలి అవంతి అంటూ నినాదాలతో హోరెత్తిస్తూ మంగళహారతలతో సాదర స్వాగతం పలకడం జరిగింది. ప్రచారంలో భాగంగా అవంతి పంచాయితీ దారిపోడువునా ప్రజలకు అభివాదం చేసుకుంటూ ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను బొత్సా ఝాన్సీని అఖండ మోజారిటీతో గెలిపించాలని అవంతి అభ్యర్థించారు. అనంతరం అవంతి ప్రజలను ఉద్దేశించి మాట్లా డుతూ గత ప్రభుత్వాలు పాలనకు వైసీపీ ప్రభుత్వంలో జగనన్న అందించిన పాలనకు మద్య వ్యత్యా సం ప్రజలైన



మీకే బాగా తెలుసునని గత ప్రభుత్వాలు పాలన మాదిరిగా వైసీపీ పాలనలో లంచాలు లేవు. దళారి పరిస్థితి లేదు నాయకులు పథకాలు అమలు కానీయకుండా అడ్డుకునే పరిస్థితి లేదు అర్హత ఉంటే చాలు కులం మతం ప్రాంతం పార్టీ చూడకకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అక్కడ కూర్చొని బటన్ నొక్కితే నేరుగా మీ ఖాతాల్లో కే డబ్బులు జమ అవుతున్నాయి తొలి కోడి కూయక మునుపే మీ గడప దగ్గర కు వాలంటీర్లు వచ్చి తలుపు తట్టి చిరునవ్వుతో ఠంచన్ గా పెన్షన్లు తో పాటు మీ పథకాలు అందించడం జరుగుతుంది.ముఖ్యమంత్రి మళ్ళీ జగనన్న వస్తేనే మీకు సంక్షేమ పథకా లు అమలు పాలనతో పాటు మరింత సుపరిపాలన అందించడం జరుగుతుంది లేదంటే గతం లో మా దిరిగా కాళ్ళు అరిగేలా తిరిగే పరిస్థితి లంచాలు ఇవ్వడం ఇలా ప్రతీది నరకం చూడటమే కనుక మీకు అన్నం పెట్టె వారు కావాలో సున్నం పెట్టే వారు కావాలో మీకు మీరుగా ఆలోచించుకొని భీమిలి లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను మూడోసారి ముచ్చటగా యంపి అభ్యర్థిగా అఖండ మెజారిటీతో గెలిపిం చాలని అభ్యర్థించారు.ఈ ప్రచార సభలో ఆనందపురం మండలం వైసీపీ శ్రేణులు ఆయా ఆయా పదవు ల్లో ఉన్నవారు సచివాలయంకన్వీనర్లుగృహ సారధులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పోల్గొన్నారు.

## ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పల్లా శ్రీనివాసరావు ప్రకటనతో వేపచెట్టు దగ్గర బౌరమ్మకు ప్రత్యేక పూజలు

అగనంపూడి, మార్చి 22, ప్రభాతవార్త



బిజెపి జనసేన టిడిపి గాజువాక నియోజకవర్గానికి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పల్లాశ్రీనివాసరావును ప్రకటించిన సందర్భంగా 79వ వార్డు వేపచెట్టు దగ్గర ఉన్న బౌర్రవ ాంబ తల్లి వద్ద 79వ వార్డు తెలుగుమహిళ అధ్యక్షురాలుగొల్లవిల్లి కనకభవాని ఆ్వర్యంలో జయర జిని,రామలక్ష్మి, నాగలక్ష్మి పల్లా శ్రీనివాసరావుకు వౌర్రమాంబ ఆశీస్సులు ఉండాలనిపూజలు జరిపి తిలకం పెట్టిహారతి ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పల్లాశ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళకు రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యత ఇచ్చినది తెలుగుదేశంపార్టీయేనని టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు మహిళకు అక్క, చెల్లెలుగా వారు జీవనోపాధి స్వసక్తిగా చేసుకోవాలని ఎన్నో పథకాలుపెట్టారన్నారు. మొట్టమొదటిగా మహిళకు 33 శాతం రిజర్వేషన్ ప్రవేశపెట్టి ఆర్టీసిలో మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు. అగనంపూడి ఆరాధ్యదేవత బౌర్రమాంబ తల్లి ఆశీస్సులు కలగాలని ఈ ప్రాంతము అభివృద్ధి చెందాలని అందరూ సుఖ సంతోషాలతో ఉండాలనికోరారు. 79వ వార్డు కార్పొరేటర్ రౌత్ శ్రీనివాసరావు విశాఖ పార్లమెంటరీ టిఎన్టీయుసి అధికార ప్రతినిధి బలిరెడ్డి సత్యనారాయణ 79వ వార్డు టిడిపి కార్యదర్శి బొబ్బరి సూర్య 85వ వార్డు టిడిపి అధ్యక్షులు కర్రి దశేంద్ర వార్డు టిడిపి బిసి సెల్ అధ్యక్షులు సింగిడి సింహాచలం టిడిపి నాయకులు పల్లెల నాగేశ్వరరావు,కరణం జగదీష్, కత్తిప్రదీప్,చంద్రతిలక్ పాల్గొన్నారు.

## క్షయ నివారణపై జిమ్‌సర్‌లో అవగాహన కార్యక్రమం

విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త




ప్రపంచ క్షయనివారణ (ప్రపంచ టిబి దినం) దినోత్సవ సందర్భంగా గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) లో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈసందర్భంగా వైద్య నిపుణులు వై ఎస్ ఆర్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె బాబుజి, విశాఖ టి బి కంట్రోల్ ఆఫీసర్ డాక్టర్ సి హెచ్ ఫనేంద్రబాబు, విశాఖ ఛాతి అసుపత్రి సూపరింటెండ్ డాక్టర్ ఆర్ సునీల్‌కుమార్ జిమ్‌సర్ ప్రొవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి గీతాంజలి జిమ్‌సర్ శ్వాసకోశ వ్యాధుల విభాగం అధిపతి డాక్టర సాంబశివరావు, జిమ్‌సర్ డీన్ డాక్టర్ ఎస్ పిరావు హాజరై ప్రసంగించారు. వారు ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలోని అత్యంత ప్రమాదకరమైన వ్యాధులలో టిబి ఒకటని దీని కారణంగా ఏటా 1.6 మిలియన్ల జనాభా మరణిస్తున్నారని తెలిపారు ప్రపంచ ఆరోగ్య సంస్థ 2030 సంవత్సరం నాటికి టిబిని పూర్తిగా అరికకట్టాలన్న లక్ష్యంతో ప్రపంచ దేశాలకు దిశ నిర్దేశం చేసిందన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరు టిబి వ్యాప్తి పట్ల అవగహన కలిగి ఉండాలని నివారణకు కృషి చేయాలని సూచించారు. టిబి వ్యాప్తిని అరికట్టడానికి వ్యాధినిరోధక శక్తిని పెంచుకునేలా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. కార్యక్రమంలో జిమ్‌సర్ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ రామాంజనేయలు డాక్టర్ నిఖిల, డాక్టర్ కె వెంకటేశ్వరరావు, డాక్టర్ జి ఇందిర డాక్టర అప్పలరాజు, తదితరులు పాల్గొని విద్యార్థులు టిబి నివారణకు సంబంధించిన నినాధాలను ప్రదర్శించారు.

## పాడేరు అసెంబ్లీ ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థిపై కొనసాగుతున్న ఉత్కంఠ

### మూడు పార్టీల ఆశావాహులు టిడిపి, జనసేన, బిజెపి అధిష్టానం నిర్ణయంపై తీవ్ర ఉత్కంఠ

### -పాడేరు టిక్కెట్ టిడిపికే ఇవ్వాలి -జనసేన పార్టీకే కేటాయించాలి -పొత్తుల్లో పాడేరు సీటు బిజెపికి కేటాయించినట్టు ప్రచారం -మూడు పార్టీల నేతలు అధిష్టానంపై టిక్కెట్‌కై ఒత్తిడి

పాడేరు.మార్చి22,ప్రభాతవార్త

అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమెంట్ ఎంపి అభ్యర్థి చెట్టి తనూజ రాణి,అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్య లింగంని,పాడేరు అసెంబ్లీ ఎమ్మెల్యేమత్స్యరాస విశేశ్వరరాజు అభ్యర్థులను వైసిపి అధిష్టాణం ప్రకటించి వారం రోజులు కావస్తున్నా తెలుగు దేశం,జనసేన,భారతీయ జనతా పార్టీల (ఎన్డీఎ) కూటమి ఉమ్మడి అభ్యర్థులను ప్రకటించే పరిస్థితి లేకపోవడంతో మూడు పార్టీల నేతల్లో,ఆయా పార్టీల కార్యకర్తల్లో తీవ్ర నిరుత్సాహం నెలకొనిఉంది.అంతేకాకుండా మూడు పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థుల ఆశావాహుల్లో ఎవరికి టిక్కెట్ కేటాయిస్తారో అంటూ జరుగుతున్న పరిణామాలను బట్టీ ఉత్కంఠగా మూడు పార్టీల అధిష్టాణం నిర్ణయంపై ఎదురు చూస్తున్నారు.అధికార వైసిపి అరకు పార్లమెంట్ పరిధిలో ఎంపి,ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించగా ఆయా అభ్యర్థులు ఎన్నికల ప్రచారం సైతం ప్రారంభించారు.అయితే తెలుగుదేశం.జనసేన,బిజెపి పార్టీలు పొత్తుల కారణంగా ఎటుతేల్చలేని పరిస్థితిలో ఉండటంతో ఈపార్టీల్లో అంతా గంగదరగోళంగా మారింది.పాడేరు అసెంబ్లీ టిక్కెట్ తెలుగుదేశం పార్టీకే ఇవ్వాలంటూ ఆశావాహులు పాడేరు ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి,కొట్టగుళ్లి సుబ్బారావు,ఎంవివి ప్రసాద్,కిల్లు వెంకటరమేష్‌నాయుడు స్వయంగా టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వద్ద విజ్ఞాప్తి చేసారు.అంతేకాకుండా పాడేరు టిక్కెట్ నాకంటే నాకు కేటాయిస్తే పాడేరులో టిడిపి జెండా ఎగురవేస్తామంటూ మీకు పాడేరు ఎమ్మెల్యే బహుమతిగా ఇస్తామంటూ చంద్రబాబునాయుడుకు విజ్ఞాప్తులు చేసారు.అలాగే పాడేరు టిక్కెట్ జనసేన పార్టీ కి కేటాయిస్తే గిరిజన ప్రజలు, యువత జనసేనకు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని జనసేన జెండా పాడేరులో ఎగురవేస్తామంటూ పాడేరు ఇన్‌చార్జి డాక్టర్ వంపూరు గంగులయ్య పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ కోరారు.అయితే టిడిపి,జనసేనలు అనూహ్యంగా బిజెపితో పొత్తు పెట్టుకోవడంతో పొత్తు ధర్మంలో భాగంగా ఎంపి,ఎమ్మెల్యే సీట్లు సర్దుబాటు ఇరుపార్టీల అధినేతలు చేసుకుంటూ ఎంపి స్థానాలను,ఎమ్మెల్యే స్థానాలను ఏఏ పార్టీలకు కేటాయించాలనే దానిపై నిర్ణయానికి వచ్చి పాడేరు అసెంబ్లీ బిజెపికి,అరకు పార్లమెంట్ సీటు బిజెపికి కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు.దీంతో పాడేరు అసెంబ్లీ టిక్కెట్ ఆశిస్తున్న టిడిపి ఆశావాహుల్లో నిరుత్సాహం చెందారు.టిడిపి అదినేత చంద్రబాబు పాడేరు టిక్కెట్ టిడిపి కే కేటాయించేలా పునరాలోచించాలని కోరారు.అయితే పొత్తుల్లో ఉమ్మడి అభ్యర్థి గా బిజెపి అభ్యర్థికే కేటాయించాలని నిర్ణయం తీసుకోవడంతో ప్రస్తుతం పరిణామాలు దృష్ట్యా పాడేరు టిక్కెట్ గత వారం రోజులు అవుతున్నా ప్రకటించకుండా ఉన్నారు.దీంతో ఏ పార్టీకి టిక్కెట్ వస్తుందో నంటూ ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు.పొత్తుల్లో భాగంగా బిజెపికే పాడేరు అరకు కేటాయించారని ఉమ్మడి ఎన్డీఎ అభ్యర్థి విజయానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఆయా పార్టీల అధిష్టాణం నుంచి సాంకేతాలు వస్తున్నా కేడర్‌లో మాత్రం నిరుత్సాం నెలకొంది.గెలిచే స్థానాన్ని పొత్తులంటూ నియోజకవర్గంలో బలం లేని బిజెపికి ఇస్తే ఎలా అంటూ టిడిపి,జనసేన పార్టీల ఆశావాహులు అధినాయకులను ప్రశ్నిస్తూ పాడేరు టిక్కెట్‌పై పునరాలోచించాలని విజ్ఞాప్తులు చేస్తున్నారు.ఈ పరిణామాల మద్య పాడేరు టిక్కెట్ అభ్యర్థి ప్రకటించడంతో జాప్యం జరుగుతన్నట్టు తెలుస్తోంది.ఈరోజు రేపు అంటూ సాగదీస్తున్నారే తప్పా పాడేరు టిక్కట్ ప్రకటించకుండా ఉత్కంఠలో పెట్టారు.పొత్తుల్లో భాగంగా పాడేరు సీటు బిజెపికే కేటాయింస్తే మా పరిస్థితి ఏమిటంటూ టిడిపి,జనసేన పార్టీ కేడర్‌లో అయోమయంనెలకొని ఉంది.శుక్రవారం తెలుగుదేశం పార్టీ ప్రకటించిన అసెంబ్లీ,ఎంపి అభ్యర్థుల జాబితాలో పాడేరు లేకపోవడంతో పాడేరు టిక్కెట్ పై ఇంకా సస్పెన్షన్ కొనసాగుతునే ఉంది.అంతేకాకుండా అరకు పార్లమెంట్ బిజెపికి కేటాయించినా ఇంతవరకూ బిజెపి అదిష్టాణం అభ్యర్థి పేరును ప్రకటించలేదు.పాడేరు అసె ంబ్లీతో పాటు అరకుపార్లమెంట్ టిక్కట్ రెండూ ఒకే సారి బిజెపి అధిష్టాణం ప్రకటించే అవకాశాలు ఉన్నాయని బిజెపి వర్గాలు పేర్కొంటు న్నాయి.పొత్తుల్లో ఎవరికీ ఏ సీటు కేటాయి ంచారో అదే సీటు కేటాయింపులు ఉంటాయని మార్పులు జరిగే అవకాశాలు ఉండవని బిజెపి నాయకు లు అంటున్నారు.అలాగే పాడేరు టిక్కట్ ప్రకటించకపోవడంతో టిడిపి కే కేటాయిస్తారని ఆశగా తెలుగు దేశం పార్టీ శ్రేణులు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు.పాడేరు అసెంబ్లీ,అరకు పార్లమెంట్ స్థానాలకు సంబందించిన జాబితా సోమవారం వరకూ ప్రకటించే అవకాశాలు లేవంటూ ఆయా పార్టీల నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఏదిఏమైనా పొత్తుల కారణంగా అభ్యర్థులను ప్రకటించడంలో జాప్యం జరుగుతుండటంతో ఆయా పార్టీల కేడర్‌లో నిరుత్సాహంలో ఉన్నారు.పొత్తులు కారణంగా పాడేరు నియోజకవర్గం జనసేన.తెలుగుదేశం పార్టీల్లో మాత్రం నిరుత్సాహం నెలకొంది.అయితే ఎన్డీఏ అభ్యర్థిగా ఏ పార్టీ ప్రకటించినా ఆ అభ్యర్థి విజయానికి ఎంత వరకూ సహకరిస్తారో వేచిచూడాల్సిందే.

## ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలి

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున స్పష్టీకరణ

విశాఖసిటీ, మార్చి 22 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల షెడ్యూలు విడుదల అయిన నాటి నుంచి ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా అమలుచేయాలని జిల్లా ఎన్నికల అధికారి .జిల్లా కలెక్టక్ డాక్టర్ ఎ.మల్లికార్జున ఆర్.ఓలకు సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిన నాటి నుంచి జారీ చేయబడే విద్యుత్ ,తాగునీరు,ఇతర బిల్లులపై ముఖ్యమంత్రులు, మంత్రులు, ఇతర రాజకీయ ప్రతినిధులు ఫోటోలుగాని వారి సందేశాలు గాని ఉండరాదని తేల్చిచెప్పారు. ఎన్నికల షెడ్యూలుకు మందు జారీ చేసిన లబ్దిదారుల ధృవపత్రాలు, శిలాఫలకాలపై ప్రచురించబడిన ఫోటోలు ,రాజకీయ ప్రతినిధుల సందేశాలలో ఎటువంటి జోక్యం అవసరం లేదని ఈ విషయాన్ని ఎన్నికల ప్రవర్తన నియమావళి మాన్యువల్ లోని పేరా 9.6.1లో స్పష్టం చేయబడిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## అమ్మవార్లకు వెండి కవచాలు బహూకరణ



విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త

ఋషికొండ లో గల శ్రీమహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం నగరానికి చెందిన ఆరుగురు నగరానికి స్నేహితులు రూ. 20లక్షల విలువ చేసే ఆభరణాలను విరాళంగా ఇచ్చారు. ఆలయంలో గల గోదాదేవి అమ్మవారికి పద్మావతి అమ్మవారికి ఆంజనేయస్వామికి ఈ వెండి కవచం సమర్పించారు. ఆలయంలో గల శ్రీ గోదాదేవి అమ్మవారికి పద్మావతి అమ్మవారికి, ఆంజనేయస్వామికి ఈ వెండి కవచం సమర్పించారు. చెక్క శ్రీరామమూర్తి చెక్క తాతబాబు పువ్వాడ శేషగిరిధర్, సంక మృత్యుంజయరావు, గ్రంధీ రాంజీ డాక్టర్ భవాని ప్రసాద్ టి గణేష్ కుటుంబ సమేతంగా పాల్గొని ఈ వెండి కవచనం మంగళ వాయిద్యాలు నడుమ ఆలయంలోకి తీసుకుని వెళ్లి అమ్మవార్లకు సమర్పించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓ జగన్మోహన్ ఆచార్యులు ఆర్య ఇన్స్పెక్టర్లు శివ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం డ్రగ్స్ రాజధానిగా చేస్తున్న వైసిపి : బుద్ధ నాగజగదీష్

అనకాపల్లి, మార్చి 22, ప్రభాతవార్త



వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విశాఖ కేంద్రంగా గంజాయి రవాణా జరుగుతుందని కేంద్ర నిఘావర్గాలు గతంలోనే చెప్పారని, మరలా ఇప్పుడు విశాఖ సిపి విశాఖ నుండి గంజాయి రవాణా జరుగుతుందని తేటతెల్లంచేశారని టిడిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్దనాగజగదీశ్వరరావు వైసిపి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. శుక్రవారం పార్లమెంట్ కార్యాలయంలో పట్టణశాఖ ముఖ్యనాయకులతో మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ జగన్‌ముఠా పాపాల పుట్ట ఒక్కొక్కటిగా బద్దలవుతోందని, ఇక ఎలాగూ అధికారంలోకి రావడం అసాధ్యమని తెలిపోవడంతో ఆఖరి గడియల్లో వైసిపి చీకటి మాఫియాలు జాక్‌పాట్‌లు కొట్టేపనిలోనిమగ్నమయ్యాయని, నిన్న విశాఖ తీరంలో బ్రెజిల్ నుంచి తరలిస్తున్న 25వేల కిలోల డ్రగ్స్ పట్టుబడ్డాయన్న వార్త విశాఖ అనకాపల్లి జిల్లాల్లోని ప్రజలను కలవరపరిచిందన్నారు. విశాఖలోని ఓ ప్రైవేట్ కంపెనీ పేరుతో ఈ డ్రగ్స్ దిగుమతి చేసుకున్నాయంటే జె-గ్యాంగ్ ఎంత బరితెగిస్తుందో అర్థం చేసుకోవచ్చని నాగజగదీష్ అన్నారు. ఈ భారీ డ్రగ్స్ మాఫియాకు కేరాఫ్‌అడ్రస్ నూటికి నూరుపాళ్ళు తాడేపల్లి ప్యాలెస్, గతంలో కాకినాడ ఎమ్మెల్యే చంద్రవేఖర్‌రెడ్డి బినామీకిచెందిన ఓ డబ్బా కంపెనీ (షీట్రేడింగ్‌కంపెనీ, విజయవాడ) పేరుతో వచ్చిన 21 వేల కోట్ల విలువైన డ్రగ్‌సను ముంద్రా పోర్టులో స్వాధీనంచేసకోగా, దేశవ్యాప్తంగాసంచలనం సృష్టించిన విషయం తెల్సిందే.తాడేపల్లి ప్యాలెస్ కనుసన్నల్లోనే డ్రగ్స్, గంజాయి మాఫియాలు చెలరేగిపోతున్నాయని తెలుగుదేశంపార్టీ ఎప్పటి నుంచి ఆందోళన చేస్తూ వసో ందని, ఈ చీకటి వ్యవహారాలను బయటపెట్టామన్న అక్కసుతోనే గతంలో వైసిపి మూకలు టిడిపి కేంద్ర కార్యాలయంపై కూడా దాడికి తెగబడ్డాయని నాగజగదీష్ అన్నారు. ఇటువంటి నీచమైన పనులకు పాల్పడుతున్న వైసిపిని రానున్న ఎన్నికల్లో బంగాళాఖాతంలో కలిపే విధంగా ప్రజలు తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమమడిపార్టీకి ఓట్లువేసి వైసిపిని సాగనంపాలని ఓటర్లకు బుద్దనాగ జగదీష్ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షుడు డాక్టర్ కెకెవిఎ నారాయనరావు, కోట్ని రామకృష్ణబోడి వెంకటరావు, కుప్పిలి జగన్‌మల్లగణేష్, గుడాల సత్యనారాయణ, జంప మల్లిఖార్జునరావు బొడ్డేడ మురళీపొలిమేర నాయుడు దూలం ప్రసాద్ విల్లూరి రమణబాబు, కాండ్రేగుల సత్యనారాయణ, పాలపునాయుడు, కొయిలాడ గణేస్ పట్నాల నరసింహామూర్తి, పిల్లా తారకేశ్వరరావు, కొమ్మర్తి నారాయణ కొణతాల బాలబుద్దఈశ్వరరావు ఆకేటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ కేసులో మా వల్ల ఆలస్యం జరగలేదు

### ఇందులో ఏ రాజకీయపరమైన కోణాలు లేవు : సీబీఐ ఆరోపణలపై సీపీ రవిశంకర్ స్పందన



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ పోర్టులోని కంటెయినర్‌లో డ్రగ్స్ కేసుపై పూర్తిగా సిబిఐ దర్యాప్తు చేపడుతోందని నగర సిపి రవిశంకర్ అన్నారు. శుక్రవారం విశాఖ పోలీస్ సమావేశ మందిరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ పోర్టులోని కంటెయినర్‌లో డ్రగ్స్ కేసుపై పూర్తిగా సిబిఐ దర్యాప్తు చేపడుతోందని, సిబిఐ డాగ్ స్క్వాడ్ సహకారం కోరితే ఇచ్చామని అన్నారు. తమ వల్ల సోదాలు ఆలస్యమయ్యాయని చెప్పడం సరికాదన్నారు. నగరంలో డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నట్లు చెప్పారు. కంటెయినర్ టెర్మినల్ తమ కమిషనరేట్ పరిధిలోకి రాదని చెప్పారు. కస్టమ్స్ ఎస్పీ పిలిస్తే వెళ్లినట్లు వివరించారు. సిబిఐ విధి నిర్వహణకు తమవల్ల ఆటంకం కలగలేదని సిపి స్పష్టం చేశారు.

**డాగ్ స్క్వాడ్ కావాలని పిలిచారు.. తర్వాత వద్దన్నారు!**

అంతర్జాతీయ డ్రగ్ రాకెట్ కేసులో సీబీఐ అధికారులు డాగ్ స్క్వాడ్ కావాలని తమను అడిగినట్టు సీపీ రవిశంకర్ చెప్పారు. ఆ తర్వాత డాగ్ స్క్వాడ్ వద్దని చెప్పారన్నారు. కేవలం డాగ్ స్క్వాడ్ కోసమే స్థానిక పోలీసులు వెళ్లారని సీబీఐ విన్నపం మేరకు పోలీసులు అక్కడికి వెళ్లారన్నారు. విశాఖపోర్టు తమ పరిధిలో ఉండదని తాము కేంద్ర ఎన్నికల సంఘం పర్యవేక్షణలో పనిచేస్తున్నామన్నారు. విధి నిర్వహణలో తమపై ఎవరూ ఒత్తిడి చేయలేరని ఏపీ పోలీసులపై సీబీఐ ఎలాంటి ఆరోపణలు చేయలేదన్నారు. ఇందులో ఏ రాజకీయపరమైన కోణాలు లేవని ఏదైనా నిర్ధారించుకున్న తర్వాతే, మీడియా ప్రచురించాలని కోరుతున్నామని రవిశంకర్ తెలిపారు. ఇదే సమయంలో తమపై ఎలాంటి పొలిటికల్ ఒత్తిడిలేదని స్పష్టం చేశారు.

**విశాఖను డ్రగ్స్ ఫ్రీ సిటీగా చేస్తున్నాం!**

విశాఖ నగరాన్ని డ్రగ్స్ రహిత సిటీగా చేస్తున్నామని పోలీస్ కమిషనర్ రవిశంకర్ అన్నారు. తమ పరిధిలోలేని ప్రైవేటు పోర్టుకు కస్టమ్స్ అధికారులు పిలిస్తేనే వెళ్లామన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా వార్తలు రాయడం మంచిది కాదని కావాలని ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికి వదంతులు సృష్టిస్తున్నారన్నారు. విశాఖ డ్రగ్స్ వ్యవహారాన్ని సీబీఐ చూస్తోందన్నారు. విశాఖ చాలా సేఫ్ సిటి అన్నారు. తమ వల్ల సోదాలు ఆలస్యం జరిగాయనే వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. వాళ్ల టెక్నికాలిటీ కోసం అలా రాశారు తప్పితే ఇందులో వాస్తవం లేదని రవిశంకర్ వెల్లడించారు. అంతే తప్ప వారి సీబీఐ విధి నిర్వహణకు ఏ విధమైన అడ్డూ తమ వల్ల కలగలేదన్నారు. విశాఖలో మాదక ద్రవ్యాల మీద ఉక్కు పాదం మోపుతున్నామన్నారు. ఇందులో ఏ రాజకీయపరమైన కోణాలు లేవని తెలిపారు.

## మిరియాల చాటున డ్రగ్స్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

దేశంలోనే అతి పెద్ద డ్రగ్స్ డీల్ కేసులో సీబీఐ అధికారులు దూకుడు పెంచారు. మిరియాల మాటున డ్రగ్స్‌ను లోడ్ చేయించి విశాఖకు పంపడంతో ఆ వ్యవహారం ఇంటర్ పోల్ కనిపెట్టింది. దీంతో సిబిఐకు సమాచారం అందివ్వడంతో పోర్టులో 25వేల కేజీల డ్రగ్స్‌ను పట్టుకున్నారు. వేల కోట్ల రూపాయల డ్రగ్ రాకెట్‌ను ఇంటర్‌పోల్ గుర్తించడంతో ఆపరేషన్ 'గరుడ'లో భాగంగా లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. దాంతో సంధ్యా ఆక్వా కంపెనీ ప్రతినిధుల చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. అయితే దేశంలోని వివిధ పోర్టులకు డ్రై ఈస్ట్ దిగుమతి అవుతోంది. విశాఖకు పెద్దఎత్తున యూరోపియన్ దేశాల నుంచి ప్రతీ నెలా ఐదారు కంటైనర్లలో డ్రై ఈస్ట్ దిగుమతి అవుతున్నట్లు తెలుస్తోంది. అయితే సంధ్యా ఆక్వా ఎక్స్‌పోర్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హరి పేరుతో ఆర్డర్లు వెళ్తున్నట్లు తెలిపింది. ఈ ఏడాది జనవరి 14న బ్రెజిల్లో ఐసీసీబీ అనే కంపెనీ నుంచి రొయ్యల మేతతో వినియోగించే ఈస్ట్ కొనుగోలు చేసినట్లు వెల్లడించింది. ఓషన్ నెట్వర్క్ ఎక్స్‌ప్రెస్ లైన్ 224348 సీల్‌తో ఉన్న కంటెయినర్ జర్మనీ మీదుగా మార్చ్ 16న విశాఖ పోర్టుకు వచ్చింది. మార్చి 19న సంధ్యా ఆక్వా ప్రతినిధుల సమక్షంలో సీబీఐ బృందం కంటైనర్‌ను పరిశీలించింది. అందులో మాదక ద్రవ్యాలు ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు. కానీ అవి డ్రగ్స్ కాదని బ్రెజిల్ కంపెనీ నిర్ధారిస్తామనుకుంటున్నారని సంధ్యా ఆక్వా యాజమాన్యం చెబుతోంది. అదే సమయంలో సీబీఐ విచారణకు సహకరిస్తామంటుంది. అయితే, ఆంధ్రప్రదేశ్‌లో గతంలో ఎన్నడూ లేని రీతిలో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. బ్రెజిల్ నుంచి విశాఖ తీరానికి వచ్చిన ఓ కంటైనర్లో ఏకంగా 25 వేల కిలోల మత్తు పదార్థాలను గుర్తించారు. సీబీఐ, కస్టమ్స్ అధికారులు, వైజాగ్‌లోని సంధ్య ఆక్వా ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ కంపెనీ పేరుతో ఈ లోడ్ బుక్ అయ్యింది. ఆక్వా ఎక్స్‌పోర్ట్స్ కంపెనీకి బ్రెజిల్ నుంచి డ్రగ్స్ లోడ్ వస్తుందని ఈ నెల 18న ఇంటర్‌పోల్ ఢిల్లీలోని సీబీఐకు సమాచారం ఇచ్చింది. అంతర్జాతీయ డ్రగ్ రాకెట్ ప్రమేయం ఉన్నట్లు హెచ్చరించింది. దీంతో వెంటనే ఆపరేషన్ గరుడ చేపట్టింది సీబీఐ. విశాఖలోని సీబీఐ, కస్టమ్స్ అధికారులను అప్రమత్తం చేశారు. ఢిల్లీలోని సీబీఐ ఉన్నతాధికారులు జనవరి 14న బ్రెజిల్లోని శాంటోస్ పోర్ట్ బయల్దేరిన సరుకు రవాణా నౌక. జర్మనీలోని హ్యాంబర్గ్ మీదుగా ఈ నెల 16న విశాఖ చేరింది. షిప్ తీరానికి చేరగానే కంటైనర్లను చెక్ చేశారు. దర్యాప్తు బృందం అధికారులు ఇందులో 25 కిలోల చొప్పున డ్రై ఈస్ట్‌తో మిక్స్ చేసిన డ్రగ్స్ వెయ్యి బ్యాగుల్లో నింపి ఉన్నాయి. ఈ నెల 19నే నార్కోటిక్స్ మెటీరియల్, నిపుణుల బృందంతో వచ్చిన సీబీఐ అధికారులు కంటైనర్లో డ్రగ్స్ ఉన్నట్లు నిర్ధారించారు. సీజ్ చేసిన కొకైన్ విలువ రూ.50 వేల కోట్లు ఉంటుందని అంచనా వేశారు. ఆపరేషన్ గరుడలో భాగంగా సీబీఐ డ్రగ్స్‌ను సీజ్ చేసి ఏ1గా సంధ్య ఆక్వా ఎక్స్‌పోర్ట్ లిమిటెడ్ పేరుస్తూ కేసు నమోదు చేసింది. ఇదిలా ఉండగా తాము ఈ ఏడాది కొత్త ఫీడ్ ఫ్యాక్టరీ ప్రారంభించామని, రొయ్యల మేత తయారీకి మొదటి సరుకు డ్రై ఈస్ట్ బ్రెజిల్ నుంచి తెప్పించామని ఆక్వా కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు. 19న సరుకును ల్యాబ్ టెస్ట్ తీసుకెళ్లారని, మరోసారి చెకింగ్ జరుగుతుందని అన్నారు. తాము ఆర్డర్ చేసింది డ్రై ఈస్ట్ వచ్చిందని తాము భావించామని, అందులో ఏముందో తమకు తెలియదని ఆక్వా కంపెనీ ప్రతినిధులు స్పష్టం చేశారు. డ్రగ్స్ అంటుండడంతో ఇది ప్రభుత్వాలకు సంబంధించిన అంశమని, తాము మాత్రం సీబీఐ విచారణకు సహకరిస్తామని సంధ్య ఆక్వా కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు. ఏదేమైనా డ్రై ఈస్ట్ ఆర్డర్ చేస్తే.. డ్రై ఈస్ట్ మిక్స్ డ్రగ్స్ ఎలా వచ్చాయన్నది విచారణలో తేలాలి. దీనికి వెనుకున్నది అంతర్జాతీయ డ్రగ్స్ మాఫియా అయితే...అసలు నిందితులను పట్టుకోవడానికి పూర్తి స్థాయిలో సీబీఐ సాక్ష్యాధారాలను సేకరించాల్సి ఉంటుంది. మరోవైపు డ్రగ్స్ కంటైనర్ వేదికగా రాజకీయ విమర్శలు పప్పున్నాయి. ఎన్నికల తరుణంలో అగ్రంగా మారింది వైజాగ్ డ్రగ్స్ కేసు తీవ్ర ఆరోపణలు చేస్తున్నాయి ప్రతిపక్షాలు. సంధ్యా ఎక్స్‌పోర్ట్స్‌తో రాజకీయ పార్టీల సాన్నిహిత్యంపై ఆరోపణలు, ప్రత్యారోపణలు వినిపిస్తున్నాయి. అయితే, ఏ రాజకీయ పార్టీతోనూ తమకు సంబంధం లేదని సంధ్యాఆక్వా ఎక్స్‌పోర్ట్స్ ప్రకటించింది.

**సంధ్యా ఆక్వా పరిశ్రమలో సీబీఐ దాడులు...**

కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం మూలపేటలో ఉన్న సంధ్య ఆక్వా ఎక్స్‌పోర్ట్స్ పరిశ్రమలో సీబీఐ దాడులు ముగిశాయి. శుక్రవారం ఉదయం 11గం.ల నుంచి ఏడుగురు సీబీఐ అధికారులు బృందం వివిధ భాగాల్లో తనిఖీలు నిర్వహించారు. ఇప్పటికే పరిశ్రమలో పనిచేస్తున్న సిబ్బంది, కూలీల నుంచి వివరాలు సేకరించారు. ల్యాబ్‌ను పరిశీలించిన ఫోరెన్సిక్ బృందాన్ని పిలిపించారు. వైజాగ్ నుంచి వచ్చిన ఫోరెన్సిక్ బృందం. ల్యాబ్‌లో ఉన్న వివిధ శాంపిల్స్ సేకరించి విశాఖకు తీసుకెళ్లారు. బ్రెజిల్ నుంచి 25వేల కేజీల మాదకద్రవ్యాల కంటెయినర్ సంధ్య ఆక్వా ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో బుక్ అయి విశాఖ చేరుకున్న విషయం తెలిసిందే. ఇంటర్‌పోల్ అప్రమత్తం చేయడంతో రంగంలోకి దిగిన సీబీఐ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా సంధ్య ఆక్వా ఎక్స్‌పోర్ట్స్‌కు సంబంధించి పలు చోట్ల తనిఖీలు నిర్వహిస్తున్నారు.

## భార్య, కుమారుని అదృశ్యం

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త





ఇంటి నుండి బయటకు వెళ్లిన భార్య, కుమారుడు అదృశ్యమై నట్టు ఓ వ్యక్తి కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం పోలీసులు అందించిన వివరాల మేరకు, కంచరపాలెం కప్పరాడ ప్రాంతంలో నివాసం ఉంటున్న మూల ధర్మారావుకి భార్య రమ(29), ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇదిలా ఉండగా రెండో కుమారుడు ఫాల్గుణ(15) పుట్టిన రోజు బట్టలు కొనడానికని భర్త దగ్గర నుండి వెయ్యి రూపాయలు తీసుకొని ఈనెల 20న సాయంత్రం రమ, కుమారుడితో కలిసి ఇంటి నుండి బయటకు వెళ్ళింది. అలా వెళ్లిన వారిద్దరూ రాత్రి అయిన ఇంటికి చేరకపోవడంతో వారికోసం భర్త ధర్మారావు బంధువుల ఇళ్ళ వద్ద, చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికాడు. వారి ఆచూకీ లభించకపోవడంతో స్థానిక పోలీసులకు ధర్మా రావు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఆచూకీ తెలిసినవారు పోలీసులకు సమాచారం అందించాల్సిందిగా హెచ్‌సి వై.ప్రకాశరావు విజ్ఞప్తి చేశారు. సీఐ ఎస్.భాస్కరరావు నేతృత్వంలో కంచరపాలెం హెచ్‌సి వై.ప్రకాశరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఖాకీ దాష్టీకం

### అనుమానంతో భార్యకు గుండు గీయించిన కానిస్టేబుల్ -అదనపు కట్నం కోసం నిత్యం వేధింపులు -ఫోర్త్ టౌన్ పీఎస్‌లో కేసు నమోదు -అనకాపల్లి టౌన్ కానిస్టేబుల్ అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ఓ ఖాకీ దాష్టీకం తీవ్రరూపం దాల్చింది. కట్టుకున్న భార్యపై అనుమానంతో నిత్యం వేధిస్తూ చివరకు శిరోమండలం చేయించాడు. అక్కడితి ఆగకుండా ఆమెపై హత్యాయత్నానికి పాల్పడడంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. పోలీసుల సమాచారం మేరకు రైల్వే న్యూకాలనీకి చెందిన భవాని శంకర్ అనకాపల్లి టౌన్ పీఎస్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. ఈయనకు తాటిచెట్లపాలెంకు చెందిన మహాలక్ష్మితో వివాహం జరిగింది. గత కొన్నేళ్ళుగా అదనపు కట్నం కోసం కానిస్టేబుల్ భవాని శంకర్ తన భార్యను వేధిస్తూ వచ్చాడు. అనుమానంతో ప్రతీ రోజు గొడవలు పడుతూ వచ్చాడు. ఈ మేరకు ఈ నెల 21న రైల్వే న్యూకాలనీలో తన ఇంట్లో భార్యపై దాష్టికానికి ఒడిగట్టాడు. భార్య కనుబొమ్మలు తొలగించి, బలవంతంగా గుండు గీయించాడు. అక్కడితో ఆగకుండా ఆపై హత్యాయత్నానికి పాల్పడ్డాడు. అలాగే తన కుటుంబంతో కలిసి ఆమెపై భౌతిక దాడులు జరిపాడు. దీంతో బాధితురాలు ఫోర్త్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫోర్త్ టౌన్ సిఐ విజయ్‌కుమార్ నేతృత్వంలో అనకాపల్లి టౌన్ పీఎస్ కానిస్టేబుల్ భవాని శంకర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం అతనిని కోర్టుకు తరలించారు. న్యాయస్థానం నిందితుడికి 14 రోజుల రిమాండ్‌ను విధించింది.

## రాష్ట్ర భవిష్యత్తు టిడిపితోనే : చింతకాయల విజయ్

గొలుగొండ, మార్చి 22, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలు పడుతున్న ఇబ్బందులను దూరం చేసే సమయం దగ్గర పడిందని త్వరలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. గుండుపాల గ్రామంలో ఏర్పాటుచేసిన శంఖారావం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రస్తుత పాలనలో ప్రజలు అన్నీ గమనిస్తున్నారని రాష్ట్ర భవిష్యత్తు తెలుగుదేశం పార్టీతోనే ముడిపడి ఉందని ఆలోచన చేస్తున్నారని అన్నారు. అన్ని విధాల ప్రజలను మోసం చేసి మహిళలకు అన్యాయం చేసిన ముఖ్యమంత్రిని సాగనంపాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మద్యం లేకుండా చేస్తానని మాట ఇచ్చి నేడు మాట తప్పారన్నారు. విద్యుత్ చార్జీలు, నిత్యావసర సరుకులు ధరలు ఇష్టానుసారంగా పెంచుకుంటూ పోయి సామాన్యుడి బ్రతుకు దుర్భరంగా మారిందని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశంజనసేన పార్టీకి ఓటేసి అయ్యన్నపాత్రుని గెలిపించుకుందామని కోరారు. ఈ ఐదేళ్ల పాలనలో సామాన్యుడు గొంతుపై ఉక్కు పాదం మోపారు అని కష్టాన్ని చెప్పుకునే అవకాశం లేకుండా దౌర్జన్యకాండ కొనసాగించారని విజయ్ అన్నారు. అనంతరం గుండు పాల గ్రామం నుండి వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో 10 కుటుంబాలను పార్టీ కండువాతో ఆహ్వానించారు. మరో 50 రోజుల్లోనే రాష్ట్రం సుస్థిరపలములకు అడుగుపెడుతుందని టిడిపి జనసేన బిజెపి కూటమి అధికారంలోకి వస్తుం దని ప్రజలకు సంక్షేమంతో పాటు అభివృద్ధి సమానంగా కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అడిగేర్ల అప్పలనాయుడు, మాజీ ఎంపీటీసీ రవివర్మ, మాజీ సర్పంచ్ తోపాటు గ్రామ ముఖ్య నాయకులు పాల్గొనగా, వివిధ పంచాయతీల నుండి సర్పంచులు ఆదపరెడ్డి గోపాలకృష్ణ, కొల్లు రాంబాబుతోపాటు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



## కేకే రాజుని ఎదుర్కోనలేకే మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన విష్ణుకుమార్ రాజు





విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త

విశాఖ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజుని ఎదుర్కొనలేక బిజెపి మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మహిళల పైన కేకే రాజు పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని విశాఖ ఉత్తర నియోజకవర్గానికి చెందిన వైసీపీ మహిళలు పలువురు విమర్శించారు. ఈ మేరకు విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన వికేంద్రీకరణ ద్వారా అన్ని ప్రాంతాలు అభివృద్ధితోపాటు మన ఉత్త రాంధ్ర అభివృద్ధి చెందాలని సదుద్దేశంతో విశాఖను పరిపాలన రాజధాని చేద్దామని నిర్ణయించడం జరి గిందని అన్నారు. అలాంటి ఉత్తరాంధ్ర అభివృద్ధిని చంద్రబాబునాయుడు అడ్డుకుంటున్నారు కాబట్టే ఆనాడు కేకే రాజు ఆధ్వర్యంలో మేమందరం చంద్రబాబు నాయుడుని విశాఖ విమానాశ్రయంలో అడ్డు కోవడం జరిగిందని అన్నారు. కేకే రాజుకి మహిళలంటే అపారమైన గౌరవమని అటువంటి వ్యక్తి పైన నియోజకవర్గం మహిళలపైన విష్ణుకుమార్ రాజు అనుచిత వ్యాఖ్యలు చాలా బాధాకరమని అన్నారు. మీ పార్టీ నాయుకుడు సోము వీర్రాజు మోసం చేశాడని మీ పార్టీ వాళ్ళే ఫిర్యాదు చేశారంటే మీకు గానీ, మీ పార్టీ నాయుకులకు గానీ మహిళపై ఎటువంటి గౌరవం ఉందో అర్థం అవుతుందని విమర్శించారు. వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం విష్ణు కుమార్ రాజుపై నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో, విశాఖ ఉత్తర నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు.విశాఖ ఉత్తర నియోజకవర్గానికి చెందిన పలువురు మహిళలు పాల్గొన్నారు. వైసిపి మహిళా విభాగం జోనల్ ఇన్‌చార్జి పీల వెంకటలక్ష్మి, రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పేడాద రమణకుమారి, కార్పొరేటర్లు సాది పద్మా రెడ్డి, పి.ఉషశ్రీ, చల్లా రజిని కంటిపాము కామేశ్వరి, ఆళ్ల

## విశాఖ దక్షిణ నియోజకవర్గంలో వంశీకృష్ణ యాదవ్‌కి నీరాజనాలు





విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త

జనసేన టీడీపీ బీజేపీ ఉమ్మడి అభ్యర్థి వంశీ గెలుపుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని ముస్లిం పెద్దలు, పలువురు నాయకులు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ఆప్యాయంగా వంశీకి ప్రజా సంఘాల నేతలు ఘన స్వాగతం పలికారు. వివిధ వార్డుల్లో నాయకులు ప్రజలతో మమేకమై పార్టీ గెలుపులో సహకరించాలని పిలుపు నిచ్చారు. వాడవాడలా మహిళలు, స్థానిక నేతలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి, ప్రత్యేక ప్రణాళిక చేస్తున్నామని ప్రతి వార్డులో పర్యటన చేసి, వివిధ సమస్యలపై స్థానిక నాయకులను, స్వయంగా ప్రజలను అడిగి వంశీ కృష్ణ అడిగి తెలుసుకున్నారు.

## వైసీపీ ఎమ్మెల్యే అసత్య ప్రచారం!

నర్సీపట్నం, మార్చి 22, ప్రభాతవార్త

వైఎస్ఆర్ పార్టీ ఉమాశంకర్ ప్రజా ధనాన్ని దోచుకున్నారా.. ఉమాశంకర్ అవినీతి నాయకుడని తేల బోతుందా? అధికారం మీద ఆశతో కన్నుమిన్ను తెలీకుండా ఘాతుకాలకి పాల్పడుతున్నాడు.. వైసీపీ ఎమ్మెల్యే. ఇటీవల నర్సీపట్నం మున్సిపాలిటీ 10వ వార్డుకి చెందిన ఓ యువకుని బీమా సొమ్ము వచ్చాయని పార్టీ కార్యాలయానికి తీసుకువెళ్ళి.. పూర్తి విషయం తెలపకుండా.. మభ్యపెట్టి మెడలో వైసీపీ కండువా వేసి వైసీపీలో చేరిపోయాడంటూ అబద్దపు ప్రచారం చేశారని, ఫోటోలు తీశారని వాస్తవానికి తామంతా వైసీపీ వర్గీయులమని కుర్రాడు ప్రకటించాడు. రాజకీయ ప్రయోజనాలు కోసం మా అమ్మని నన్ను మభ్యపెట్టడం బాధకారం అని వాపోయారు. ఇలా తన ఒక్కడినే కాదు ఎందరో యువతను తమ పార్టీలోకి వచ్చారంటూ అసత్య ప్రచారాలు చేసుకుంటున్నారని, నిజానికి అక్కడ పార్టీలో ఎవరు చేరడంలేదని కూడా తెలిపారు. అబద్ధాలు చెప్పడం, కుట్రలు చేయడం, రాజకీయాలు ఆడడం అలవాటు ఐపోయిందని.. ప్రజలకు మేలు చెయ్యడంలో విఫలం అయ్యరని తెలుస్తుంది. దీన్నిబట్టి రానున్న రోజుల్లో తప్పుడు వాగ్దానాలతో కూడిన హామీలే ఇస్తారని అర్థమౌతుంది. కుటుంబాలను చీల్చేందుకు మరిన్ని కుట్రలు, పన్నాగాలు పన్నుతారని ఇలాంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని స్థానిక ప్రజలు కోరుతున్నాను. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను ఎలా మోసం చేశారో తెలుసుకొండని పేర్కొన్నారు. వైఎస్ఆర్‌సీ ప్రభుత్వం పేద ప్రజలు ఇళ్ల స్థలాల కేటాయింపు, ఇతర ప్రభుత్వ పథకాల ప్రయోజనాల మంజూరులో అవినీతి ఎంతవరకు జరిగిందో జరగలేదు ఆ దేవుడికే తెలియాలని అయితే ఇలాంటి వాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి" ఎన్నికల వేళ తప్పుడు వాగ్ధానాలతో ప్రజలకు చేరువయ్యారని ప్రయత్నాలు చేస్తున్నారాని అన్నారు. అవకాశవాద రాజకీయాలు చేస్తూ కుటుంబాలను విభజించి, యువతను తప్పుడు దిశలో ప్రయాణించేలా చేస్తున్నారని స్థానిక యువత పేర్కొన్నారు.

## జగనన్న ఆలోచనా విధానం ప్రజాహితమే : ముత్తంశెట్టి

విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త

ఎన్నికల ప్రచారంలో భాగంగా 5వ రోజు విశాఖ ఎంపి అభ్యర్థి బొత్సా ఝాన్సి ముఖ్య అతిధిగా భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తాళ్ళవలసలో ఎన్నికల ప్రచారం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. 5వ రోజు ప్రచారంకి విచ్చేసిన బొత్సా ఝాన్సికి అవంతి శ్రీనివాసరావు పిలుపుతో తాళ్ళవలసలో ఎన్నికల ప్రచారం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. చిల్ల హరి గజమాలతో ముఖ్య అతిధులుగా సమాంజలి ఘటించారు. అనంతరం బోని సన్నిబాబు ఆధ్వర్యంలో నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంకి పూల మాలలు వేసి జైభీమ్ జై జై భీమ్ నినాదాలతో హోరెత్తించారు. ప్రచారంలో భాగంగా 2 5ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం పాలనపై మీ అభిప్రాయం తెలుపమని ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రజలను అడగగా గత ప్రభుత్వాలు పాలనలో మేమంతా లంచాలుతో దళారీ వ్యవస్థతో నరకం చూసామని వైసీపీ ప్రభుత్వం జగనన్న పాలనలో వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా మా వద్దకే ప్రతీ పథకం ప్రతీ సేవలు అందుతున్నాయని మావార్డులో మీరు మున్నెన్నడూ లేని విధంగా అభివృద్ధి చేశారని మళ్ళీ ముఖ్యమం త్రిగ జగనన్న మా భీమిలికి మీరే రావాలని కోరుకుంటున్నామని ముక్త కంఠంతో అవంతి పాలనా నాయకత్వం ని బలపరచడం జరిగింది. బొత్సా ఝాన్సి మాట్లాడుతూ నేను కూడా విశాఖ జిల్లా అడనడుచునే అని మీ అందరితో నాకు రాజకీయ పరంగా కాకుండా సొంత గడ్డగా మంచి అనుబంధం ఉందని పదవి అంటే అధికారంగా కాకుండా ప్రజలకు మంచి సేవలు అందించే విధంగా ఉండాలన్నాదే నా రాజకీయ ప్రస్థానం అని బొత్స సత్యనారాయణ కోసం మీ అందరికి బాగా తెలుసునని ఏదైనా మంచి చెస్తానను అని మావిస్తే తప్పనివారని విశాఖ జిల్లా రాజధానిగా అయితే ఉత్తరాంధ్ర బాగుపడు తుంది కనుక జగనన్న పాలనపై మాకంటే లబ్ది పొందిన మీకే బాగా తెలుసు కనుక రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను ఎంపిగా సోదరుడు అవంతిని ఎమ్మెల్యేగా అఖండ మెజారిటీతో గెలుపించాలని కోరడం జరిగింది. అనంతరం ప్రజలతో ముత్తంశెట్టి మాట్లాడుతూ తన తండ్రి అయిన దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనను తన ఊపిరిగా చేసుకొని పేద బడుగు బలహీన వార్గల వారి అభివృద్ధి శ్రేయస్సే ధ్యేయంగా ప్రజలు పక్షాన ఓ సైనికుడులా పాలతో పనిచేస్తున్న ఏకైక ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి అని వివక్ష చూపకుండా సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాకుండా అర్హత ఉండి కూడా ఏ ఒక్కరు ఏ కారణం చేతనైనా వివిధ సంక్షేమ పథకాలు పొందని అర్హులను జల్లెడ పట్టి మరీ ఏటా రెండు దఫాలుగా ఎలాంటి అవినీతి లంచం లేకుండా నేరుగా వారి ఖాతాల్లో జమ చేసే విధానం రాజకీయ చరిత్రలో ఒక్క వైసీపీ పాలనలోనే చూస్తున్నాం అని ప్రజలకు ఉచిత మెరుగైన వైద్యం కార్పొరేట్ స్కూల్‌కి దీటుగా ఉండే విద్య, లంచం లేని వాలంటీర్ల ద్వారా నేరుగా అందే పాలన మెండుగా పండే రైతన్నల పంట పండాలన్నా ఇలా ప్రతీ సంక్షేమంతో కూడిన పాలన కావాలంటే ఏపీకి మళ్ళీ జగనే రావాలి అంటూ ఈరోజుల్లో రాజకీయ పాలనలో వినూత్న ఆలోచనలకు శ్రీకారం చుట్టడం తో పాటు మాట ఇచ్చి మాట తప్పని నాయకత్వం ఒక్క జగనన్నలోనే చూసామని ఓట్లు కోసం పనిచేసే మనసు జగనన్నది కాదని ప్రజలుకు మంచి సేవలు అందించడమే ఆయన నాయకత్వంకి నిదర్శనంఅని మానవత్వం ఆయన కులం ప్రజాసేవ నాయకత్వం అయన పాలన ప్రస్థావన అని, నేను మీకు మంచి చేసాను అని మీకు అనిపిస్తే నాకు ఓటు వేసి గెలిపించడండి అనే నాయకుడు దేశంలో ఎవరైనా ఉన్నారా అంటే అది కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని ఆయన పాలనలో ప్రతీ ఒక్కరు సంతోషంగా ఉన్నారని ఇది మరువకుండా రాబోయే ఎన్నికల్లో వైసీపీ పార్టీ నా గెలిపించేలా ఫ్యాన్ గుర్తుపై ఓటేసి భీమిలిలో నన్ను గెలిపించాలని అలాగే గెలుపుకై నాయకులు కార్యకర్తలు బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో తాళ్ళ వలస వైసీపీ శ్రేణులు ఆయా పదవుల్లో ఉన్నవారు సచివాలయం కన్వీనర్‌లు గృహసారధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్తలు 25కుటుంబాలు వైసీపీలో చేరిక

విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త

కుంచాలమ్మ కాలనీ స్థిర నివాసులైన ఎన్నో సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకి అనేకమైన సేవలు అందించినటువంటి వీరికి ఇటువంటి కష్టకాలంలో కూడా ఆ పార్టీ ఆదుకోకపోవడంతో పైగా పార్టీ నాయకులు ముఖం చాటు వేయడంతో మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన అనేకమైనటువంటి సంక్షేమ పథకాలుతో పాటు నాడు-నేడులో భాగంగా పాఠశాల అభివృద్ధి వైద్యశాల అభవృద్ధి గ్రామ సచివాలయాలు గ్రామ వాలంటీర్ వ్యవస్థ ఎలా చెప్పుకుంటూ పోతే పేదల పాలిట ఎన్నొ చిరస్మరణీయమైన సంక్షేమ పథకాలతో పేదల ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న సంక్షేమ సారధి మన నాయకుడు జగన్మోహన్‌రెడ్డి పరిపాలన చూసిన వీరందరూ కూడా ఈరోజు మన వైఎస్ఆర్ పార్టీలో చేరడమే కాకుండా మన పశ్చిమ నియోజకవర్గం నుంచి మంచి మనిషి కష్టాలు తీర్చే నాయకుడు మన ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌ని పార్లమెంట్ అభ్యర్థిగా బొత్స ఝాన్సి లక్ష్మి గెలుపే ధ్యేయంగా పనిచేయడం సిద్ధమని తెలియజేస్తూ ఆనంద్ పేద ప్రజల కష్టాలు పరిష్కరించే తీరునీ చూసి ఏ పార్టీ అని చూడకుండా కష్టం వస్తే ఆ కష్టాన్ని ఆయన దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి ఆ ఇబ్బందులను పరిష్కరించి ప్రజల గుండెల్లో సుస్థిరమైన స్థానాన్ని ఏర్పరచుకున్నటువంటి గౌరవం ఆనంద్ ని గెలిపించుటలో కీలక పాత్ర వహిస్తామని స్థానిక నాయకులు మాకు భరోసా ఇచ్చి మనస్ఫూర్తిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబంలోకి ఆహ్వానించినందుకు మా కుంచాలమ్మ కాలనీ గ్రామస్తులందరికీ మనస్ఫూర్తిగా హృదయపూర్వక పాదాభినందనాలు తెలియజేసుకుంటూ మరి ఈ చేరికలతో మన 75వ వార్డు నెంబర్ పోలింగ్ బూత్ యావత్ 14 వార్డులో ఒక 90శాతం వరకు గౌరవంకి ఓటు వేసే విధంగా మారిపోతుందని ఆశిస్తూ మాకు అవకాశం ఇచ్చినటువంటి ప్రనతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ఇప్పుడు చేరికల కార్యక్రమం ప్రతి ఒక్కరిని గౌరవప్రదంగా కుటుంబ సభ్యుల ఆదరించాలని స్థానిక నాయకులకు ఆనంద్ దిశానిర్దేశం చేసి కలిసి పనిచేయాలని చెప్పడం జరిగింది. పార్టీలో చేరిన 25కుటుంబాల వారు మునకాల నాగేంద్ర కుమార్ కొల్లి లక్ష్మి మహేంద్రడ మహేష్, బొబ్బిలి సతీష్, వంగా రమణమ్మ, మునకాల సూర్యనారాయణ, మున కాల రమణమ్మ, చుక్కా పైడితల్లి మునగదాల భరత్‌కుమార్, సియ్యాద్రి కనకమహాలక్ష్మి మహేంద్రడా అప్పల నరసమ్మ సకల సుబ్బలక్ష్మి మూర్తి మల్లేశ్వరి తదితరులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వంతుగా పార్టీ కార్యకర్తలుగా పనిచేయుటకు సిద్ధమై పార్టీలో పారి శ్రామిక ప్రాంత పార్టీ కార్యాలయం నక్కవాని పాలెం నందు సాయంత్ర ఆనంద్‌కుమార్ చేతుల మీదుగా పార్టీ కండువా వేసి వైసీపీ కుటుంబంలోకి ఆహ్వానించడం జరిగింది. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపార. ఈకార్యక్రమానికి 58వ వార్డు కార్పొరేటర్ గులివెందల లావణ్య మండల క్లస్టర్ పార్టీ అధ్యక్షులు అంగారాం ప్రసాద్ జేసి ఎస్ కన్వీనర్ పిల్లా కన్నబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ధర్మాల వేణుగోపాల్ రెడ్డి, పిట్ట అప్పలరెడ్డి, సిరిపురం సత్యవతి, కోట సుబ్బలక్ష్మి అయినవిల్లి రాంబాబు, ఉరుకుటి కన్నబాబు, తాడి సత్యానందం అల్లం సునీత సీనియర్ నాయకులు, గొండేశి పెద్ద సత్యనారాయణరెడ్డి బెల్లం కొండ వరహాలు, సాల్మన్‌రాజు, కాశీ విశ్వనాధరావు, కోటా కృష్ణారెడ్డి తదితరులు ఈ చేరికల కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆడారి ఆనంద్‌కుమార్‌కి అడుగడుగునా నీరాజనాలు

విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త

ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం 63వ వార్డు అధ్యక్షులు సోమాధుల సురేష్ వార్డు ఇంచార్జి పిలక రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకుని ఆ సమస్యల పరిష్కారానికి ఆయన హామీ ఇచ్చారు.పశ్చిమ నియోజకవర్గం ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్న నాటి నుంచి నియోజకవర్గంలో పరిస్థితిని మీరు గమనించి నాకు ఓటు వేయ్యాలా లేదా అన్నది మీరే నిర్ణయించుకోవాలని ఆయన తెలియజేశారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మనం గెలిపించుకోవాలని ఆయన ప్రజలకు తెలియజేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన విన్నపాలను ఆలకించి తక్షణమే వాటి పరిష్కారా నికి తన సొంత నిధులతో సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం పరిధిలోని కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు ఇన్చార్జులు మండల పార్టీ అధ్యక్షులు జేసిఎస్ కన్వీనర్లు సచివాలయం కన్వీనర్లు పార్టీ సీనియర్ నాయకులు, ఆర్పీలు వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు వైసీపీ కుటుంబ సభ్యులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విశాఖ టీడీపీ ఎంపీ అభ్యర్థిగా శ్రీభరత్

విశాఖసిటీ, మార్చి 22 ప్రభాతవార్త

లోక్‌సభ టీడీపీ ఎంపీ అభ్యర్థిగా శ్రీభరత్ ను ప్రకటిస్తున్నాట్లు ఆ పార్టీ ప్రధాన కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల మూడో జాబితాను టీడీపీ ప్రకటించింది. 13 మంది ఎంపీ ,11 అసెంబ్లీ స్థానాలకు సంబంధించిన జాబితాను విడుదల చేసింది. విశాఖ టీడీపీ ఎంపీ మాత్కుమిల్లి శ్రీభరత్‌ను ప్రకటించింది.

## కె.జి.బి.వి. ప్రిన్సిపాల్‌ను అభినందించిన జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటలక్ష్మమ్మ

నక్కపల్లి, మార్చి 22, ప్రభాతవార్త





స్థానిక కె.జి.బి.వి పాఠశాలను శుక్రవారం జిల్లా విద్యాశాఖాధికారి ఎం. వెంకటలక్ష్మమ్మ ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా పాఠశాల ఆవరణ అంతా ఆహ్లాదంగా, పరిశుభ్రమైన వాతావరణంలో ఉండడమే కాకుండా చిన్నారులందరూ మంచి క్రమశిక్షణగా ఉండడం చూసి ప్రిన్సిపాల్ సలీమ్‌తో పాటు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఇతర సిబ్బందిని ప్రశంసించారు. అనంతరం పదవతరగతి విద్యార్థినుల వద్దకు వెళ్లి పరీక్షలు జరుగుతున్న తీరుపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు వ్రాసిన పరీక్షలలో ఎంతమంది ఉత్తీర్ణులవుతారని అడుగగా అందరూ ఉత్తీర్ణులవుతామని చెబుతుండడంతో ఆమె వారిని ప్రశంసించారు. పదవ తరగతి అనంతరం చిన్నారులు ఏ అంశంపై ఆసక్తి ఉందో దానిపై దృష్టి సారించి అవగాహన కల్పించుకోవాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ఎన్నికల కోడ్ అమలులో భాగంగా ఆవరణ లో కోడ్ అమలు ఖచ్చితంగా పాటించాలని ఆమె పేర్కొన్నారు. ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పు అని హెచ్చరించారు. పాఠశాలలోకి ఎవరిని అనుమతించరాదని ప్రత్యేకంగా పనివేళలో సూచించారు. పదవ తరగతి పరీక్షలు పూర్తయ్యేంతవరకు విద్యార్థుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మిగతా విద్యార్థులు పరీక్షలు అయ్యేంతవరకు వేసవిని దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## ఎన్నికల ప్రచారంపై వైకాపా నాయకత్వం చర్చ

నక్కపల్లి, మార్చి 22, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వైకాపా అభ్యర్థి విజయానికి పనిచేసే విషయంలో మండలాల వారీగా ఎన్నికల ప్రచారంపై ప్రారంభించేందుకు శుక్రవారం వైకాపా ముఖ్యనాయకులు పెద్దఎత్తున చర్చించారు. మండలం అడ్డు రోడ్డు సమీపంలో ఉన్న సమన్వయ కర్త ప్రస్తుత అభ్యర్థి కంబాల జోగులు గృహంలో ఎన్నికల ప్రచారంపై చర్చ నిర్వహించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు, గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ ఆధ్వర్యంలో కంబాల జోగులతోపాటు రాష్ట్ర సూక్ష్మ మధ్యతరహా పరిశ్రమల శాఖ చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జిల్లా వ్యవసాయ మండల చైర్మన్, నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిక్కాల రామారావు, పార్టీ మండల శాఖ అధ్యక్షులు బొలిశెట్టి గోవిందు, సీరం నరసింహమూర్తి, ధనిశెట్టి బాబూరావు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పైల రమేష్, జిల్లా నాయకులు శ్రీపతి రాజు, సర్పంచ్ కర్రి సత్యనారాయణ మధు వర్మ తదితరులు చర్చించారు. ఇదిలా ఉండగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ ఈనెల 24న ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పాయకరావుపేట మండలం నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించేందుకు సిద్ధమయ్యామని తెలిపారు. అభ్యర్థి కంబాల జోగులు విజయానికి మండలాల వారీగా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ పిలుపునిచ్చారు.

## టిడిపిలో చేరిన గంగాధర్

నక్కపల్లి, మార్చి 22, ప్రభాతవార్త



మండలంలోని బంగారమ్మపేట మాజీ సర్పంచ్ కోవిరి గంగాధర్ వైకాపా నుంచి టిడిపిలో శుక్రవారం చేరారు. మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి గోసల శ్రీకాంత్‌ల నాయకత్వంలో బంగారమ్మ పేటకు చెందిన 50 మంది మత్స్యకారులు పార్టీలో చేరేందుకు ఆహ్వానించారు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ప్రస్తుత పాయకరావుపేట టిడిపి అభ్యర్థి వంగలపూడి అనిత పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అనిత మత్స్యకారులకు భరోసా ఇచ్చారు. మీకు అండగా ఉంటానని ఇప్పుడు టిడిపిని బంగారమ్మపేట మత్స్యకారులు ఆదరిస్తూ వస్తున్నారని రానున్న ఎన్నికల్లో కష్టపడి పని చేయండి మీ అండగా ఉంటానని అన్నారు. ఈ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, పెద్ద తీనార్ల ఎంపిటిసి మెరుగు నాగేశ్వరరావులు ఉన్నారు.

## పలు గ్రామాల్లో తొలగించిన ఫ్లెక్సీలు ఎండిఓ




నక్కపల్లి, మార్చి 22, ప్రభాతవార్త

ఎన్నికలు కూడా అమలులోకి ఉన్న కారణంగా రాత్రి పగలు అని చూడకుండా ఆర్వో గీతాంజలి ఆధ్వర్యంలో ఎంపిపి బృందం పెద్ద ఎత్తున గ్రామాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎక్కడైనా ఫ్లెక్సీలు ఉన్నా ప్రభుత్వ శిలాఫలకాలు మూసి వేయకుండా విగ్రహాలు మూసి వేయకుండా ఉన్న అటువంటి వాటిపై సంబంధిత సిబ్బందితో వాటిని తొలగించే ప్రయత్నం ముమ్మరం చేశారు. ప్రభుత్వ శిలా ఫలకాలపై మూసివేసే కార్యక్రమం చేస్తున్నారు. గురువారం ఎండిఓ వి.శ్రీనివాసరావుతోపాటు సీనియర్ అసిస్టెంట్ జ్యోతి కలిసి అక్కడున్న సిబ్బందితో కలిసి మండలంలోని చందనాడ, ఎన్.నరసాపురం తదితర గ్రామాల్లో పర్యటించి ఉన్న ఫ్లెక్సీలను తొలగించడంతోపాటు శిలాఫలకాలకు పేపర్ అంటించే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి గ్రామంలో ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎక్కడైనా కోడ్ అమల్లో ఉంటుండగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సక్రమంగా వ్యవహరించకపోతే చర్యలు తప్పు అని ఎండిఓవి శ్రీనివాసరావు హెచ్చరించారు.

## వాసవి కుటుంబ సురక్ష చెక్కుల పంపిణీ

చోడవరం, మార్చి 2, ప్రభాతవార్త



అంతర్జాతీయ వాసవి క్లబ్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వాసవి కుటుంబ సురక్ష పథకంలో ఇప్పటికే ఎంతోమందికి ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని జిల్లా గవర్నర్ వై.నర్సింగ్‌రావు చెప్పారు. శుక్రవారం ఈ పథకం కింద లబ్ధి పొందిన రావికమతానికి చెందిన కొనగళ్ళ లక్ష్మణరావు, నర్సీపట్నం చెందిన కేతవరపు విజయ్ కుటుంబాలకు శుక్రవారం లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి క్లబ్‌లో ప్రతి సభ్యుడు వాసవి కుటుంబ సురక్ష పథకంలో సభ్యులుగా చేరాలని కోరారు. ప్రతి ఒక్క కుటుంబానికి ఇది అవసరమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ వాసవి క్లబ్ కార్యవర్గ సభ్యులు ఎస్.శ్రీను, క్యాబినెట్ సెక్రటరీ కెవివి స్వామి, ట్రెజరర్ కే.పూర్ణిమ, ఆర్‌సి పి.సతీష్, కే.నాగేశ్వరరావు, జిల్లా ఇన్‌చార్జులు కే.శేఖర్‌బాబు, కె.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మశ్రీకి సంఘీభావం తెలిపిన సకురువీధి వాసులు

చోడవరం, మార్చి 22, ప్రభాతవార్త



చోడవరం నియోజకవర్గ అభ్యర్థిగా మరల రంగంలోకి దిగిన స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీకి చోడవరం సకురు వీధి వాసులు సంఘీభావం శుక్రవారం వారు మాట్లా డుతూ ప్రజాసంక్షేమం మీ పాలన లో మేము సిరి పొందడం ఘన విజయానికి నాంది అని కొనియాడారు. ప్రజలంతా మీ వైపే ఉన్నారని గతం కన్న అధిక మెజార్టీతో గెలుస్తారని అందుకు తగ్గట్లుగా తాము పని చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ధర్మశ్రీని కలసినవారిలో సకూరు పెంటారావు కుటుంబ సభ్యులు కోటి తదితరులు వున్నారు. ఎంఎల్ఏ వారికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే గడిచిన నాలుగున్నర యేళ్ళ కాలంలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ విజయానికి దోహదపడాలని కోరారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలులోకి వస్తాయని చోడవరం ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ప్రజలకు వివరించాలన్నారు.

## అన్ని వర్గాలకు మేలు తెదేపాతోనే..

గాజువాక,మార్చి 22, ప్రభాతవార్త



రాష్ట్రంలో అన్ని వర్గాలకు, సమాన్యం, మేలు తెదేపాతోనే అని జనసేన, బీజేపీ, తెదేపా ఉమ్మడి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాక ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెదేపాలో చేరికలు వేగం పుంజుకున్నాయి. వివిధ పార్టీలకు చెందిన వారే కాకుండా, ప్రజలు స్వచ్ఛందంగా పార్టీ తీర్థం పుచ్చుకునేందుకు గాను క్యూ కడుతున్నారు. ఈ క్రమంలో పాత గాజువాక తెదేపా కార్యాలయంలో 64వ వార్డు, గొడ్డువానిపాలెంకి చెందిన పలువురు పార్టీలో చేరారు. వార్డు తెదేపా అధ్యక్షుడు కొవిరి హరికృష్ణ, స్థానిక నాయకులు నమ్మి శ్రీనివాస్, పలివెల రమణమ్మల సారథ్యంలో వీరందరికీ మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ పాలనలో విసుగుచెందిన వారంతా ఆ పార్టీని వీడుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నమ్మి శ్రీను, సూపర్ సిక్స్ పథకాల పట్ల ఆకర్షితులైనవారు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని చెప్పారు. తెదేపా, జనసేన, భాజపా కూటమి విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు, ఘాలోక్, నమ్మి సింహాద్రి పాల్గొన్నారు.

## సేవతోనే నాయకత్వ లక్షణాలు అలవడుతాయి..



గాజువాక, మార్చి 22, ప్రభాతవార్త

విద్యార్థులు జీవితాంతం సేవా కార్యక్రమాలను కొనసాగించాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథక ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డా.ఎస్.హరినాథ్ అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్-1, యూనిట్-2 ఆధ్వర్యంలో ఇందిరా కాలనీ బర్మా కాలనీలలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరాల ముగింపు సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ సేవ చేయడం వల్ల నాయకత్వ లక్షణాలు అలవాడతాయని అన్నారు. ఇతరుల కోసం జీవించడం ప్రారంభించి నప్పుడే నిజమైన జీవితం ఆరంభం అవుతుందని ఆయన అన్నారు. గత వారం రోజులుగా వివిధ సేవా కార్యక్రమాలను చేపట్టిన విద్యార్థినులను ఆయన అభినందించారు. వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమానికి యూనిట్-1 ప్రోగ్రాం అధికారి ఎ.సంధ్యారాణి అధ్యక్షత వహించారు. సమావేశంలో గౌరవ అతిథులుగా కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, జూనియర్ కాలేజ్ యాజమాన్య ప్రతినిధి సిస్టర్ జయశీల పాల్గొని మాట్లాడారు. గతవారం రోజులుగా విద్యార్థినులు చేపట్టిన వివిధ కార్యక్రమాల వివరాలను సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయాదేవి వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడి బాలలకు స్టీలుపాత్రలను పంపిణీ చేశారు. అంతకుముందు అంతర్జాతీయ జల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఇందిరా కాలనీ మరియు బర్మా కాలనీలో ర్యాలీ చేశారు. మానవహారంగా ఏర్పడ్డారు. మొత్తం కార్యక్రమాలను జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి సమన్వయం చేశారు.

## వైకాపా పాలనపై ప్రజలు విసుగుచెందారు

గాజువాక, మార్చి 21, ప్రభాతవార్త



ఐదేళ్ల వైకాపా పాలనపై ప్రజలు విసుగుచెందారని, అభివృద్ధి సంక్షేమం తెదేపాతోనే అని బీజేపీ, జనసేన, తెదేపా ఉమ్మడి గాజువాక అభ్యర్థిగా పల్లా శ్రీనివాసరావు అన్నారు. బీజేపీ, జనసేన, తెదేపా ఉమ్మడి గాజువాక అభ్యర్థిగా బరిలో దిగుతున్న పల్లా శ్రీనివాసరావుకు గాజువాక శిష్ట కారణాల సామాజిక వర్గానికి చెందిన ప్రజలు గురువారం మద్దతు తెలిపారు. గాజువాక తెదేపా కార్యాలయంలో పల్లాను కలిసి అభినందిస్తూ సంఘీభావం తెలిపారు. శిష్టకర్ణాల నేతలు మాట్లాడుతూ రాష్ట్ర పరిస్థితి అగమ్యగోచరంలో ఉందని, రేపటి పిల్లలు భవితవ్యం ఎలాఉండబోతుందోనన్న ప్రతి మధ్యతరగతి కుటుంబీకులలో ఆందోళన నెలకొందన్నారు. ఒక్క అవకాశం అని రాష్ట్రం అధోగతి పాలు అయిన సంగతి తెలిసిందే. శిష్ట కరణాలు చాలా పేదరికంలో ఉన్నారు వారి భవిష్యత్తు తెలుగుదేశం పార్టీ అని నమ్ముతున్నామని అన్నారు. గాజువాక నియోజకవర్గం నుంచి పల్లా శ్రీనువాసరావు గెలిపించాలని ఆకాంక్షిస్తూ ఆయన ప్రతీ పేదవాడి కష్టాలు తెలిసిన నాయకులు కనుక గాజువాక నియోజకవర్గం నకు పల్లా శ్రీనువాసరావు నాయకత్వం, రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం అవసరం ఎంతైనా ఉంది అని నమ్ముతూ ఆయన గెలుపు కోసం మా శిష్టకరణాలు మద్దతు ప్రకటిస్తున్నామని అన్నారు. ఆయన అత్యధిక మెజారిటీతో గెలుపును ఆకాంక్షిస్తూ సంఘీభావం తెలిపారు. తెలుగు దేశం రాష్ట్ర కమిటీ కన్వీనర్ అక్కుమహంతి రాజా మాట్లాడుతూ పూర్తి మద్ధతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్, బలివాడ సత్యారావు, బాసంగి తిరుపతిరావు, కె.గౌరీ ప్రసాదరావు, పి.శ్రీనువాసరావు, ఎం.సత్యనారాయణ, బెహరా రాధాకుమారి, బలివాడ విజయకుమారి, నాగుమంత్రి వేంకటేశ్వరరావు, ముంగండ సుబ్రమణ్యప్రసాద్, మంత్రి సత్యారావు, సివ్వాం రమేష్, బాసూరి శ్రీనువాసరావు, పొట్నూరు ఫణీంద్ర, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## 69వ వార్డులో టీడీపీ-జనసేన-బీజేపీ ఆత్మీయ సమావేశం

గాజువాక, మార్చి 22, ప్రభాతవార్త



జీవీఎంసీ 69వ వార్డు నాతయ్య పాలెంలో శుక్రవారం టీడీపీ-జనసేన-బీజేపీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు. అభివృద్ధి సంక్షేమం ఒకే పదాన నడవాలంటే టీడీపీని అధికారంలోకి తీసుకురావాలని శ్రీనివాసరావు కోరారు. గాజువాక అభివృద్ధి కూటమితోనే సాధ్యమని ఆయన చెప్పారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## పరిపాలన రాజధాని అంటూనే విశాఖను గంజాయి డ్రగ్స్‌కి గంజాయి అడ్డాగా మార్చారు

గాజువాక, మార్చి 22, ప్రభాతవార్త



పరిపాలన రాజధాని అంటూనే విశాఖను గంజాయి, డ్రగ్స్‌కి అడ్డాగా మార్చిన ఘనత వైకాపా ప్రభుత్వానిదేనని జనసేన, తెదేపా, బీజేపీ ఉమ్మడి గాజువాక అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు ఆరోపించారు. శుక్రవారం జీవీఎంసీ 67వ వార్డులో కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన టిడిపి. జనసేన, బిజెపి, ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లా డారు. 67వ వార్డ్ జోగవానీ పాలెం వద్ద జరిగిన ఈ సమావేశంలో పల్లా మాట్లాడుతూ విశాఖ సి పోర్టులో రూ.50 కోట్లు విలువచేసే 2500 కేజీల డ్రగ్స్‌ను గుర్తించిన సిబిఐ అధికారులకు, వైకాపా పెద్దల ఆదేశాలతోనే స్థానిక పోలీస్ యంత్రాంగం సహకరించకుండా మీనా మీసాలు లెక్కించిందని అన్నారు. సంధ్య ఆక్వా యజమాని వీరభద్రరావు సోదరుడు కునం పూర్ణచంద్రావు, వైసిపి ఫౌండర్ సభ్యుడని, వైసీపీ అగ్రనాయకత్వంతోను, విజయసాయి రెడ్డి వరకు ఆయన ఆత్మీయుడనీ అని అన్నారు. గతంలో ఆశిష్ ట్రేడర్స్ పేరుతో ముంద్రా పోర్ట్‌లో రూ.20 కోట్ల హెరాయిన్ దొరికిందని దానికి కాకినాడ చెందిన వైసిపి ఎమ్మెల్యేపై అనేక ఆరోపణలు వచ్చాయని అన్నారు. ఎ2గా ఉన్న విజయసాయిరెడ్డి అధ్యక్ష ఎన్ని కల విజయం సాధించిన బ్రెజిల్ అధ్యక్షుడికి ట్విట్టర్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారంటే వైకాపా నాయకులకు ఈ డ్రగ్స్‌తో ఉన్న సంబంధం ఏమిటో ఈ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని అన్నారు. ఇప్ప టికైనా సిబిఐ అధికారులు విచారణ జరిపి డ్రగ్స్ కేసులో ఉన్న వైకాపా పెద్దలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెదేపా జనసేన బీజేపీ నాయకులు గొలగాని గోపీచంద్, గుంటూరు శంకర్రావు, తమ్మిరి శివప్రసాద్. పల్లా రంగా యాదవ్, కొమనపల్లి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## జీకేవీధిలో పది పరీక్ష కేంద్రాలను సందర్శించిన డీఈవో

### మాస్ కాపీయింగ్‌కి తావు లేకుండా పరీక్షలు నిర్వహించండి : డీఈవో బ్రహ్మాజీరావు

గూడెంకొత్తవీధి, మార్చి 22, ప్రభాతవార్త



పదవ తరగతి పరీక్షలు చూసి రాతలకు తావు లేకుండా నిర్వహించాలని అల్లూరి జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీరావు అన్నారు. శుక్రవారం జీకేవీధిలో పదవి తరగతి పరీక్ష కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి విద్యార్థులు రాస్తున్న పరీక్ష విధానాన్ని పరిశీలించారు. చూసి రాతలకు తావు లేకుండా జాగ్రత్తగా పరీక్షలు నిర్వహించాలని మండల విద్యాశాఖ అధికారులకు ఆదేశించారు. అనంతరం మండల విద్యాశాఖ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సక్రమంగా మెనూ అమలు చేయు చర్యలను చేపట్టి ప్రభుత్వ పాఠశాలలను సందర్శిస్తూ బాల బాలికల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలన్నారు. మండల విద్యాశాఖ అధికారులు, ఇతర విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నక్కలమెట్టలో ఎన్నికలకు మేం సిద్ధం మా బూత్ సిద్ధం

### వైకాపా గెలవడం ఖాయం -జగన్ ముఖ్యమంత్రి కావడం ఖాయం : పిఎసిఎస్ చైర్మన్ అరుణ్‌కుమార్

గూడెంకొత్తవీధి, మార్చి 22 ప్రభాతవార్త



రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రావడం ఖాయం మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్య మంత్రి కావడం ఖాయమని పిఎసిఎస్ చైర్మన్ వంతల అరుణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం నక్కల మెట్ట గ్రామంలో ఎన్నికలకు మేం సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా వైకాపా ప్రభంజనం ఖాయమని మేలు జరిగితేనే ఓటేయమని అడిగే అర్హతను కూడా ఇతర రాజకీయ పార్టీలు కోల్పోయాయని వైకాపా పార్టీని ప్రజలు మళ్లీ కావాలంటున్నారని పాడేరు నియోజకవర్గ వైసిపి అసెంబ్లీ అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వర రాజును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రభుత్వ పాలన నచ్చి ప్రజలే వెన్నంటి ఉండి అఖండ మెజారిటీతో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజల సంక్షేమం దిశగా పనిచేసిన పార్టీగా వైకాపా చరిత్రలో నిలిచిపోతుందని మళ్లీ ముఖ్యమంత్రి పీఠాన్ని జగన్మోహన్ రెడ్డికి బహుమా నంగా ఇవ్వడానికి ప్రజలు నిర్భయంగా ముందుకు కదులుతున్నారని అన్నారు. వైసీపీ మండల కన్వీనర్ నూకరాజు, బాబి, కృపానందం, వార్డు మెంబర్ త్రినాధరావు, అప్పన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవ ర్యాలీనీ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ విజయ సునీత

పాడేరు, మార్చి22, ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ ఎం.విజయసునీత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.సి.జమాల్ బాషా ఆధ్వర్యం లో ప్రపంచ క్షయవ్యాధి నివారణా ముందస్తు దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ ఎం.విజయసునీత పచ్చజెండా ఊపి ప్రపంచ క్షయ వ్యాధి నివారణా దినోత్సవ ర్యాలీని అంబేద్కర్ విగ్రహం పాత బస్టాండ్ వద్ద ప్రారంభించారు. ఈ ర్యాలీ ఐటిడిఎ కార్యాలయం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్, మెడికల్ కాలేజీ డా.పల్మనలజీ మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలు, పాటించవలసిన జాగ్రత్తలు తీసుకోవలసిన మందులు, వైద్య ఆరోగ్య సిబ్బంది వారి బాధ్యతలను తెలిపారు. పొగాకు వాడటం వలన కలిగే దుష్ప్రభావాలను వివరిస్తూ ప్రజలందరికీ పొగాకు ఉత్పత్తులు వాడకమునకు దూరంగా ఉండాలని సూచించారు. ఏ.ఎస్.ఆర్ జిల్లాలో క్షయవ్యాధిని గణనీయంగా తగ్గించడానికి వైద్య ఆరోగ్య సిబ్బంది అందరూ కృషి చేయాలని, దీనికోసం ప్రత్యేక డ్రైవులు నిర్వహించాలన్నారు. ఇందులో డిస్ట్రిక్ట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.విశ్వామిత్ర, మెడికల్ కాలేజ్ పల్మనలజీ డా.ప్రియాంకదర్శని, జిల్లా క్షయ వ్యాధి నివారణా విభాగం డా.పూర్వజా, వైద్యాధికారులు, జిల్లా నర్సింగ్ కాలేజీ స్టూడెంట్స్, డ్రగ్ అడిక్షన్ సెంటర్ స్టాఫ్, ఎంఎల్‌హెచ్‌పిస్ (సిహెచ్ఓ) పాడేరు గవర్నమెంట్ నర్సింగ్ కాలేజ్ స్టూడెంట్స్ ఆశా వర్కర్స్, డిస్ట్రిక్ట్ ఎన్‌టిఈపి ప్రోగ్రామ్ డిపిఓ పొంగి శేషగిరి, వెంకటేశ్వరులు, జిల్లా వైద్యశాఖాధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పాడేరు నియోజకవర్గంపై జనసేన, తెలుగుదేశం, బీజేపీ పార్టీల అధిష్టానాలు పునరాలోచించాలి

### పాడేరు జనసేనపార్టీ ఇన్‌చార్జ్ డా.వంపూరు గంగులయ్య



పాడేరు, మార్చి22, ప్రభాతవార్త

ప్రస్తుతం పాడేరులో ఉన్నటువంటి రాజకీయపరిస్థితులు నియోజకవర్గ ప్రజలకు కూటమి కార్యకర్తలకు విపరీతమైన గందరగోళనికి గురిచేస్తోంది కూటమి అధిష్ఠానాలు ఒక నిర్ణయనికొచ్చి వాస్తవిక పరిస్థితులు సమీక్షించి సరైన అభ్యర్థి ఎంపిక చేయాలని లేదంటే వైసీపీకి అనుకూలంగా మారే అవకాశాలు ఉన్నాయని పాడేరు జనసేనపార్టీ ఇన్చార్జ్ డా.వంపూరు గంగులయ్య అన్నారు. పాడేరు జనసేన పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశమై డా.వంపూరు గంగులయ్య మాట్లాడుతూ ప్రస్తుతం పాడేరులో ఉన్నటువంటి రాజకీయ పరిస్థితులు నియోజకవర్గ ప్రజలకు కూటమి కార్యకర్తలకు విపరీతమైన గందరగోళనికి గురిచేస్తోంది కూటమి అధిష్ఠానాలు ఒక నిర్ణయనికొచ్చి వాస్తవిక పరిస్థితులు సమీక్షించి సరైన అభ్యర్థి ఎంపిక చేయాలని లేదంటే వైసీపీకి అనుకూలంగా మారే అవకాశాలున్నాయనీ పునరుద్ఘాటించారు. అర్బన్ నియోజకవర్గాల మాదిరిగా సర్వేలకు అనువైన నియోజకవర్గం కాదని కూటమి పార్టీల ఆశావహులు ఇచ్చేటటువంటి రిపోర్ట్ ఆధారంగా అభ్యర్థి ఎంపిక చేయరాదని గిరిజన ప్రజలు, కార్యకర్తల మనోభావాలు గుర్తించి నిర్ణయం తీసుకోవాలన్నారు అలాగే జనసేనపార్టీ కి టికెట్ కేటాయిస్తే కచ్చితంగా వైసీపీ పార్టీకి సరైన ప్రత్యర్థి అవుతుందని యువతలో వైసీపీపై తిరుగుబాటు స్వరం బలంగా ఉందని కూటమి సహాయంతో బారి మెజారిటీతో గెలిచే అవకాశముందని ఆయన అన్నారు. జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఒకసారి పాడేరు నియోజకవర్గంపై ఒక ఆలోచన చేయాలని కార్యకర్తలు, గిరిజన ప్రజలు కోరుతున్నారన్నారు పొత్తు ధర్మం పాటిస్తామని అంటూనే బలహీనమైన అభ్యర్థి ఎన్నుకుంటే అది కూటమికి తప్పకుండా నష్టమే జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో రూరల్ జిల్లా ఉపాధ్యక్షురాలు కిట్లంగి పద్మ, అధికార ప్రతినిధి బోనుకుల దివ్యలత, ప్రధాన కార్యదర్శి ఉల్లి సీతారామ్, జి.మాడుగుల మండల అధ్యక్షులు మసాడి భీమన్న, కొయ్యూరు మండల అధ్యక్షులు గూడెపు లక్ష్మణ్‌రావు, గౌరవ అధ్యక్షులు తెరవాడ వెంకటరమణ, రాజుబాబు, తదితర ముఖ్య నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

## యలమంచిలి రూరల్‌లో కేంద్ర సాయుధ బలగాలు కవాతు



యలమంచిలి, మార్చి 22, ప్రభాతవార్త

యలమంచిలి రూరల్ పరిధిలోని ఎనిమిది గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలు కవాతు నిర్వహించారు. శుక్రవారం ట్రైనీ డీఎస్పీ భవ్య, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గఫూర్ ఆధ్వర్యంలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు భరోసా కల్పించేందుకు రూరల్ సర్కిల్ పరిధిలోని జంపపాలెం కొక్కిరాపల్లి పెద్దపల్లి పిఎన్ఆర్ పేట బయ్యవరం పులపర్తి ఏటికొప్పాక పురుషోత్తపురంలో కేంద్రంలో సాయుధ బలగాలు మార్చి ఫస్ట్ నిర్వహించారు. ఎన్నికల విధులపై వచ్చిన కేంద్ర బలగాలకు ఆయా ప్రాంతాలపై అవగాహన కల్పించారు. రూరల్ ఎస్సై సింహాచలం ఏఎస్ఐలు కేంద్ర బలగాల సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఏఐటియుసి మహాసభలను జయప్రదం చేయండి..

యలమంచిలి, మార్చి 22,ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా ఏర్పడిన తరువాత ఏఐటియుసి మహాసభను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు గనిశెట్టి ఏసుదాసు పిలుపునిచ్చారు. శనివారం అనకాపల్లి రోటరీ హాల్ నందు జిల్లా ఏఐటీయూసీ ప్రథమ మహాసభ జరుగుతుందని ఈ సమావేశానికి ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు రాష్ట్ర జిల్లా కార్మిక నాయకులు పాల్గొన్నారు. ఈ మహాసభలు జిల్లాలో వివిధ కార్మిక ఉద్యోగ సంఘాలు ఆయా సమస్యలు పోరాటాలపై చర్చించడం జరుగుతుందని ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని మండలాల అన్ని కార్మిక సంఘాలు ప్రతినిధులు పాల్గొనాలని ఏసుదాసు పిలుపునిచ్చారు.

## నైపుణ్య శిక్షణకు ఎంపికైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

యలమంచిలి, మార్చి 22, ప్రభాతవార్త



స్థానిక శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తమిళనాడు రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఐ ఫోన్ల తయారీ సంస్థ జీకే హ్యూమన్ రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ విద్యార్థులకు నిర్వహించిన ఇంటర్వ్యూలలో 15మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.చంద్ర శేఖర్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు సంస్థ ముఖ్య కేంద్రం కాంచీపురంలో ఉచిత వసతి భోజన ఏర్పాట్లతో పాటు నెలకు పదహారు వేల రూపాయలను స్టైపెండ్‌గా అందిస్తారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఎంపిక చేసిన జీకే హ్యూమన్ రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు రాజు, సుధాకర్‌లను ప్రిన్సిపాల్ అభినందించారు. కార్యక్రమంలో జేకేసి కో-ఆర్డినేటర్ కే.వెంకన్న, హిందీ లెక్చరర్ డా.సుధ, జేకేసీ మెంటార్ మార్టిన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

### అరకు రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్



అరకులోయ, మార్చి 22, ప్రభాతవార్త

రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకోవాలని అరకు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక గ్రామ సచివాలయంలో స్వీప్ కార్యక్రమం నిర్వహించి ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. పోలింగ్ కేంద్రాల్లో రెండు కంపార్ట్‌మెంట్లు ఉంటాయని ఒకటి అసెంబ్లీకి, మరొకటి పార్లమెంటుకు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఓటర్ జాబితాలో పేరును సరిచూసుకొని ఎన్నికల సంఘం నిర్దేశించిన గుర్తింపు కార్డులను వెంట తీసుకొని వెళ్లాలన్నారు. ఓటర్ ఐడి కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డు, ఎంప్లాయ్ గుర్తింపు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంకు పాస్ బుక్ వీటిలో ఏ ఒక్కటి నైనా వెంట తీసుకొని వెళ్లి ఓటు నమోదు చేయాలన్నారు. అరకు నియోజకవర్గంలో 304 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. పోలింగ్ కేంద్రాలకు ర్యాంపులు, మరుగుదొడ్లు నిర్మించడం జరిగిందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని చెప్పారు. అనంతరం ఓటు హక్కు వినియోగంపై పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వివిఎస్ శర్మ, తహశీల్దార్ సుధాకర్, జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి రహీం, సోమేశ్, పలువురు ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

## యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు ఓటమే ధ్యేయంగా పనిచేయండి

### రాబోయేది జనసేన, టీడీపీ, బిజెపి ఉమ్మడి ప్రభుత్వమే -ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయకుమార్

మునగపాక, మార్చి 23 ప్రభాతవార్త



యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు ఓటమే ధ్యేయంగా పనిచేయాలని యలమంచిలి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన మునగపాక జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యల మంచిలి నియోజకవర్గ జనసేన, టిడిపి, బిజెపి ఉమ్మడి అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ ఆదేశాల మేరకు సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పనిచేస్తున్నామని తెలిపారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎలమంచిలి అసెంబ్లీ సీటు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ప్రచార రథాలను రెడీ చేసుకున్నామని తెలిపారు. నియోజకవర్గంలో టిడిపి ఇన్చార్జికు, సీనియర్ నాయకులకు యలమంచిలి సీటు జనసేనకి కేటాయించామని చెప్పడం జరిగిందని పేర్కొన్నారు. జనసేన టిడిపి బిజెపి ఉమ్మడిగా ప్రచారంతో ముందుకు సాగుతామని తెలిపారు. అచ్యుతాపురం అనకాపల్లి రోడ్డు ఐదు సంవత్సరాలలో వేయలేక ఓట్లు దండుకోవడం కోసం మేర బాణీలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడుతుందని వివరించారు. జగన్ రెడ్డి బట్టలలో నొక్కడం తప్ప అకౌంట్లోకి డబ్బులు జమ అవ్వలేదని అన్నారు. జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి కార్యాచరణతో ముందుకు వెళ్తామని తెలిపారు. జనసేన నాయకులు జనపరెడ్డి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం, ఏ.వి.సత్యనారాయణ, కాళ్ల చంద్రమోహన్, కోరుకొండ ప్రసాద్, పాలిపీని సత్యనారాయణ, ఆడారి శ్రీకాంత్, కోశాధికారి ఎల్లపు సంతోష్ కుమార్, కోర్ కమిటీ సభ్యులు వాసు, మూర్తి, కోరుకొండ కాశీ, వీర మహిళలు మళ్ల సరోజినీ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ సంక్షేమ పాలన చారిత్రాత్మకం

విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త

జగన్ సంక్షేమ పాలన చారిత్రాత్మకమని లంకవానిపాలెం సర్పంచ్ వేచలపు దొరబాబు అన్నారు. అనకాపల్లి జిల్లా కె కోటపాడు మండలం లంకవానిపాలెం గ్రామంలోని శ్రీబంగరమ్మ ఆలయంలో ఉదయం స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. జగన్ ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం అభివృద్ధిని వివరిస్తూ గ్రామంలో చేపట్టిన అభివృద్ధి వివరిస్తూ గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను తెలయపరుస్తూ మరోమారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఆశీర్వదిస్తే ప్రజలకు మరింత మెరుగైన పాలన సంక్షేమం అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే అభ్యర్థిగా బూడి ముత్యాలనాయుడుకి మరోమారు అవకాశం కల్పించాలని ఓటర్లను అభ్యర్థించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీసి అంటే బ్యాక్ వర్డ్ క్యాస్ట్ కాదు బ్యాక్ బోన్ అని నిరూపించిన జగన్ ప్రభుత్వం అని జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసిందంటూ హర్షం వ్యక్తం చేస్తూ జగనన్నకు అండగా ఉంటామని ఎమ్మెల్యే ఎదుట స్పష్టం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయని విధంగా అన్నింటిలో బీసీలకు జగన్ ప్రభుత్వం చేయని విధంగా అన్నింటిలో బీసీ లకు జగన్న ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. బిసి లంటే బ్యాక్ వర్డ్ క్యాస్ట్ కాదు బ్యాక్ బోన్ అని ప్రభుత్వం నిరూపించిందన్నారు. వైఎస్ఆర్ చేయూత, నేతన్న హస్తం, రజకులు, టైలర్లు నాయి బ్రహ్మణులు ఆటోవాలాలకు ఆర్థిక సహాయం బీసీలకు చెందిన విద్యార్థుల తల్లులకు అమ్మఒడి తదితర పథకాలు ద్వారా సింహభాగం బీసీలు లబ్ధి పోంది ఆర్థికంగా అభివృద్ధి చెందేలా సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. జగన్ పాలనలోనే సామాజిక న్యాయం జరుగుతోందన్నారు. 53కార్పొరేషన్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నామినేటడ్ పదవలుల్లో ఉన్నావారితో పాటూ వార్డు మెంబర్ల వరకు బీసీ కుటుంబ జనసముద్రంలో ఉందన్నారు. 82వేల మంది బీసీలు రాజకీయ సాధికారతతో పదవుల్లో ఉన్నారని బిసిల హృదయంలో జగన్...జగన్ హృదయంలో బిసిలు ఉన్నారన్నారు. అన్ని వర్గాలకు అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత జగన్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.

## పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులుగా పేడాడ రమణికుమారి నియామకం

విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త

విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులుగా డా.బి ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు, రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పేడాడ రమణికుమారి నియమితులైన సందర్భంగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి విశాఖ డైరి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు ఎస్ ఎ రహెమాన్, పీలా ఉమారాణి, యలమంచిలి మున్సిపల్ చైర్మన్ పిల్లా రమాకు మారి, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, జీవీఎంసీ కోఆప్షన్స్ సభ్యులు బెహరా భాస్కరరావు, కార్పొరేటర్లు, మండల కమిటీ ప్రెసిడెంట్ వార్డు అధ్యక్షులు క్లస్టర్ కన్వీనర్లు సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశాఖకు ఓ ఆయుధం దొరికింది...!

విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త

విశాఖ పార్లమెంట్ స్థానానికి తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపి ఉమ్మడి అభ్యర్థిగా 33ఏళ్ళ యువనేతను శుక్రవారం ప్రకటించారు. ఆయువకుడే శ్రీభరత్...29సంవత్సరాలు వయస్సులో రాజకీయరంగ ప్రవేశం చేసి విశాఖ పార్లమెంట్ స్థానానికి పోటీచేసి స్వల్ప మెజారిటీతో ఓటమిని పాలైన ఓ యోధుడు ఆయన. ఓటమిని పక్కన పెట్టి కుటుంబం కంటే తనను నమ్మిన ప్రజలే ముఖ్యమనుకుని గత నాలుగేళ్ళుగా ప్రజల వెంటే నడుస్తున్న విశాఖ సుపరిచితుడైన శ్రీభరత్ కు విశాఖ యుంతలో మంచి క్రేజ్ ఉంది ఆయన గురించి చాలామందికి తెలియని విశేషాల సమాహారం ఇది జీవితాన్ని ఆస్వాదించా ల్సి న సమయంలో మామూలు యువకుడిగా మారుమూల గ్రామాల నుంచి ఉక్కు కార్మికుల ఉద్యమం వరకు సమస్యల లోతును అర్థం చేసుకుంటూ గత నాలుగేళ్ళు లో శ్రీభరత్ నడిచిన తీరు ఎంతో ఆసక్తి కలిగిస్తుంది. అమెరికాలోని పర్డ్యూ యూనివర్సిటీ నుంచి ఇంజనీరింగ్ పూర్తి చేసి ప్రపంచ ప్రఖ్యాత స్టాన్ ఫర్డ్ విశ్వవిద్యాలయంలో విదా ్యరంగంపై ఉన్నత డిగ్రీని చదివిన శ్రీభరత్ స్వర్గీయ డాక్టర ఎమ్ వి వి ఎస్ మూర్తి ఆకాల మరణంతో గీతం విద్యా సంస్థల బాధ్యతను స్వీకరించారు. 2019లో జరిగిన ఎన్నికలలో విశాఖ పార్లమెంటు స్థానానికి పోటీ చేశారు. ఈ బాధ్యతలకు ముందు కుటుంబ వ్యాపారాల నిర్వహణలో ముఖ్యంగా విద్యుత్ ఉత్పాదన రంగంలోని పరిశ్రమలను పర్యవేక్షించి మంచి అనుభవం గడించారు. స్టార్టప్ పరిశ్రమల ప్రోత్సాహంతో ముందుండి నడిపించిన శ్రీభరత్, పారిశ్రామిక సదస్సులలో చేసిన ప్రసంగాలు జాతీయ స్థాయి నిపుణులు ప్రసంసలను అందుకున్నారు. ఏ అంశంపైన అయినా ఆనర్గళంగా ప్రసంగించగలిగిన ఈ యువనేత విషయ పరిజ్ఞానాన్ని మేధావులు సహితం విస్మయపోతారంటే అతిశయోక్తి కాదు. ప్రపంచంలోని వివిధ దేశాలలో పర్యటిస్తూ వర్తమాన భౌగోళిక రాజకీయాలపై పట్టు సాధించడమే కాకుండా తనను మరింతగా మలచుకోవడానికి హైదరాబాద్ కేంద్రంగా కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ అనే విజ్ఞాన కేంద్రాన్ని నెలకొల్పారు ఐక్య రాజ్య సమితిలో పనిచేసిన నిపుణులు వివిధ దేశాలలో భారత రాయబారులుగా సేవలందించిన ప్రముఖులు, భారతీయ రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు వంటి మేధావులు ప్రపంచ బ్యాంక్ నిపుణులు, పలువురు పార్లమెంట్ సభ్యులు పద్మనాభయ్య వంటి విశ్రాంత ఐఎఎస్ అధికారులతో జరిగే చర్చలలో ప్రధాన ఆకర్షణ కూడా మన యువకుడే అంతేకాదు మరోపక్క గీతం విద్యాసంస్థలలోని విశాఖ హైదరాబాద్ బెంగళూరు ప్రాంగణాలలో వందలది విద్యార్థులు విదేశాలలోని పూర్వవిద్యార్థులతో జూమ్ మీటింగ్ ల ద్వారా పలకరిస్తూ మార్గదర్శకం చేస్తుంటారు 10మంది వైస్ ఛాన్సలర్ లతో సమానం ఆయన ఆలోచనా విధానం అనే ప్రశంసలు లభిస్తున్నాయంటే శ్రీభరత్ మేధస్సు ఏపాటిదో అర్థం అయి ఉంటుంది. తన రోజువారీ కార్యక్రమాలలో ప్రజలకు సంబంధించినవి తప్పని సరిగా ఉండేలా శ్రీభరత్ చూసుకుంటారు. రాజకీయంగా వ్యక్తి గత విమర్శలు చేయకూడదనే నియమానికి కట్టుబడి ఉన్న ఈ యువనేత విశాఖలో వివిధ సమస్యలమీద డైలాగ్ విత్ భరత్ పేరిట చర్చా కార్యక్రమాలను నిర్వహిస్తూ యువతరం లో క్రేజ్ సంపాదించుకున్నారు. పార్లమెంటు నియోజకవర్గంలో ఏ కార్యక్రమానికి పిలిచినా విధిగా హాజరవడం ఆనవాయితీగా పెట్టుకున్నారు. తనకు ఓటు వేసిన వారే కాదు విశాఖ ప్రజానీకానికి నాయకుడనని అంటారు. కోవిడ్ 19సమయంలో గీతం విద్యాలయం వసతిగృహాలను చికిత్సా కేంద్రాలుగా మార్చడానికి ముందుకు వచ్చారు గీతం ఆసుపత్రిలో గీతం ఉద్యోగులతో తెల్లకార్డులు ఉన్న పేదప్రజానీకానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని తీసుకున్న నిర్ణయం ఓ సంచలనం కర్పొరేట్ ఆసుపత్రులలో ప్రవేశం లభించని దాదాపు 5వేల మంది గీతంలో కోవిడ్ చికిత్సతో ప్రాణాలను నుంచి బయటపడ్డారు. కోవిడ్ తరువాత కూడా ప్రజలు విజ్ఞప్తి మేరకు విశాఖ వ్యాప్తంగా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు ఎల్ జి పాలిమర్స్ దుర్ఘటనసమయంలో ను ప్రజల వెంట ఉంటూ అండగా నిలిచారు. విశాఖ మొత్తం స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణకు పోరాడుతున్న సందర్భంలో మద్దతుగా నిరాహార దీక్షలలో పాలుపంచుకున్నారు. విశాఖ అగ్నిమాపక కేంద్రం ఆధునీకరణకు రూ. 50లక్షలు విరాళంగా అందించడం ఆయనకు విశాఖకు గల అభిమానానికి తార్కాణం. దేశ రక్షణలో ప్రాణాలు అర్పించిన నౌకాదళ సిబ్బంది కుటుంబాలకు గీతంలో నామమాత్రపు ఫీజుతో చదివే అవకాశం కల్పించారు.ఓ ఫైర్ ఉన్న యువకుడు వచ్చాడు...ఇప్పుడు మన భాధ్యత ఓటుతో గెలిపిస్తే చాలా మన విశాఖకు ఓ ఆయుధం దొరికినట్లే.

## టీడీపీ పార్లమెంటు ప్రధాన కార్యదర్శిగా

విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ప్రతి ఒక్కరిని గుర్తిస్తుందని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంటు ప్రధాన కార్యదర్శిగా నియమితులైన పాలం శెట్టి శ్రీనివాసరావు శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సామాన్య కార్యకర్తలకు కూడా గుర్తింపు లభిస్తుందని ఇందుకు పొలమరశెట్టి శ్రీనివాసరావు సాక్ష్యం అని అన్నారు. ప్రతి కార్యకర్త తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవానికి కృషి చేయాలని చెప్పారు జరగబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ, జనసేన బిజెపి కూటమి విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవి రావు, విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గణబాబు మాజీ శాషనసభ్యులు పి విష్ణుకుమార్‌రాజు, చిక్కాల విజయబాబు, కార్పొరేటర్లు, గొల్లగాని వీర రావు, దాడి వెంకట రమష్, గోడి నరసింహాచారి, పోలమరి శెట్టి నరసకుమారి, కేదారి లక్ష్మి, బొడేటి మోహన్ పివి రమణ కోయిలాడ వెంకట్ విల్లూరి చక్రవర్తి ఎర్నాగుల జగదీష్, ఈతలపాక సుజాత ఊరుకుటి డేవిడ్, పి జయరాజ్‌జాన్, గొర్లె అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతాధికారులతో ప్రధాన ఎన్నికల అధికారి సమీక్ష

విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త

విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయంనుంచి శుక్రవారం ఎన్నికల సన్నద్ధత తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తున్న రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా....కలెక్టరేట్‌లోని వీసీ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ విశాఖ జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్, డిఆర్‌ఓ కె మోహన్‌కుమార్ ఆర్డిఓ హుస్సేన్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## గండి బాబ్జికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తాం...

విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త

విశాఖ దక్షిణ నియోజకవర్గం టిక్కెట్ దక్కకపోవడంతో నిరాస చెందిన గండి బాబ్జీకి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ నుంచి భరోసా లభించింది. లోకేష్ వద్దకు బాబ్జీని స్వయంగా విశాఖ తెలుగుదేశంపార్టీ పార్లమెంట్ అభ్యర్థి శ్రీభరత్ తీసుకువెళ్లారు. పార్టీలో సముచిత స్థానం కల్పించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన లోకేష్ పార్టీ అధికారంలోకి వస్తే తగిన ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు. గత మూడేళ్లుగా విశాఖ దక్షిణ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి బాబ్జీ చేసిన కృషి మరువలేనిదన్నారు. భరత్ మంచినాయుకుడిని పార్టీవదులు కోకూడదనే ఉద్ధేశంతో బాబ్జీని లోకేష్ వద్దకు తీసుకువెళ్లానని తెలిపారు. మిత్రపక్షాల పోత్తులో భాగంగా జనసేన పార్టీకి దక్షిణ నియోజకవర్గం కేటాయించారని కార్యకర్తలకు అండగా బాబ్జి రాకతో దక్షిణ నియోజక వర్గంలో కూటమి అభ్యర్థి విజయం తథ్యమని తెలిపారు. బాబ్జీతో వ్యక్తిగతంగా నాకు మంచి అనుభంధం ఉంది ఈ అనుబంధం భవిష్యత్తులోను ఇలానే కొనసాగుతారని తెలిపారు. పార్టీ కోసం కష్టపడే వ్యక్తులకు ఎప్పుడూ అండగా ఉండటం నా భాధ్యతగా భావిస్తానని భరత్ తెలిపారు.

## పది పరీక్షల్లో మాస్ కాపీకి అవకాశం ఇవ్వొద్దు : ఐటీడీఏ పిఓ వి.అభిషేక్



అరకులోయ, మార్చి 22, ప్రభాతవార్త

పది పరీక్షల నిర్వహణను ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేసారు. కొత్త భల్లుగూడ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలలో జరుగుతున్న పది పరీక్షల విధానాన్ని పిఓ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. విద్యార్థులకు తాగునీటి సదుపాయాలు, విద్యుత్ సౌకర్యం ఉండే విధంగా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాఠశాలలో అత్యవసర వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలన్నారు. బయట వ్యక్తులు ఎవరు పాఠశాలలోకి ప్రవేశించకూడదని స్పష్టం చేశారు. సహాయ గిరిజన సంక్షేమాధికారి మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎన్నికల నియమావళి పక్కాగా అమలు జరగాలి : జిల్లా కలెక్టరు రవిపట్టన్ శెట్టి

అనకాపల్లి, మార్చి22, ప్రభాతవార్త



జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నియమావళి శత శాతం అమలు పరచాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టరు రవిపట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరు కార్యాలయంలో ఎన్నికల ప్రక్రియపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణస్థాయి నుండి గ్రామస్థాయి వరకు ఎక్కడా ఉల్లంఘనలకు అవకాశమీయరాదన్నారు. అనుక్షణం అప్రమత్తంగా వుండాలన్నారు. 9 చెక్ పోస్టుల వద్ద తనిఖీలు క్షుణ్ణంగా నిర్వహిచాలన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్స్, స్టాటిక్ టీమ్‌లు, వీడియో వీవింగ్ మొదలైన వారు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. నియమావళి పరిశీలన, అమలు అధికారులు నిశితంగా గమనిస్తూ వుండాలన్నారు. ఉల్లంఘనలు, డబ్బు- మద్యం, మాదక ద్రవ్యాల రవాణాలపై ఉన్నతాధికారులకు ఎటువంటి ఫిర్యాదు రాకముందుగానే చర్యలు చేపట్టాలన్నారు. తమ శాఖల పనులను చేస్తూ ఎన్నికల పనులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అంతకు ముందు రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు గూర్చి అన్నిజిల్లాల ఎన్నికల అధికారులతో సచివాలయం నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పెండింగ్‌లోఉన్న ఫార్మ్-7,8లను ఈనెల 26 నాటికల్లా పరిష్కరించాలని జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. పోలింగ్ స్టేషన్లలో కనీస వసతుల కల్పన, అనుమతుల జారీని వేగవంతం చేయడం, సివిజిల్ ద్వారా అందే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించడం, ఎలక్ట్రానిక్ సీజన్ మేనేజ్మెంట్ సిస్టం పటిష్టంగా అమలుపరచడం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో అనకాపల్లి నుండి కలెక్టరు రవిపట్టన్ శెట్టితోపాటు జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ్‌రాజ్, డి.ఆర్.ఓ. బి.దయానిధి, ఆర్డీవోలు ఎ.చిన్నికృష్ణ, హెచ్.వి.జయరామ్, డిఎంఅండ్ హెచ్‌వో డా.ఎ.హేమంత్, గ్రామ వార్డు ప్రత్యేకాధికారి మంజులవాణి, ఆడిట్ అధికారి గోవిందరాజులు, ఆర్టీవో ప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.

## జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



పీఎం పాలెం, మార్చి 22, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ పంచముఖ ఆంజనేయ, శ్రీ షిర్డీ సాయినాధ సహిత శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో శోభకృత్ నామ సంవత్సరం శుక్ల పక్షం త్రయేదసి శుక్రవారం శ్రీదుర్గాలమ్మ అమ్మవారికి ఉదయం నుండి కుంకుమార్చన, పుష్ప అర్చన మొదలగు పూజ కార్యక్రమాలు ఆలయం అర్చకులు, పట్నాల హరి ప్రసాద్ శర్మ, మూర్తి శర్మ తదితరులు జరిపించారు. సాయంత్రం వేళలో అమ్మవారికి పంచామృత అభిషేకాలు జరిపించి నీరాజన మంత్ర పుష్పం తీర్థ ప్రసాద వితరణ చేయించారు. ఈ ఆలయంలో దుర్గానగర్ వాస్తవ్యులు రామరాజు, సునీత దంపతుల ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన పులిహోర ప్రసాదంను భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఆలయ నిర్వాకులు పిళ్ళా సూరిబాబు, పి.వి.జి అప్పారావు, నాగోతి తాతారావు, పిళ్ళా శ్రీనివాసరావు, పోతిన పైడిరాజు, పొట్నూరి హరికృష్ణ, దుక్క వరం, మరుపిల్లి ఆనంద్, నాగోతి అప్పలరాజు, పిళ్ళా రాజు, భోగవిల్లి రాము, పిళ్ళా వెంకటరమణ, పిళ్ళా అప్పన్న, ఎస్.శ్రీను, పి.రాంబాబు తదితరులు ఉన్నారు.

## సీతంలో ఘనంగా జరిగిన ప్రపంచ జల దినోత్సవం

మాధవధార, మార్చి 22, ప్రభాతవార్త




స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం కళాశాలలో ప్రపంచ జల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. శాంతి, సుస్థిరతను పెంపొందించడంలో నీటి వనరుల ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం శాంతి కోసం నీటిని అందించడం అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా విచ్చేసిన వాటర్ సప్లై అసిస్టెంట్ ఇంజనీర్, హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ జి.సురేష్, సామరస్యం, శ్రేయస్సును పెంపొందించడంలో నీటి కీలక పాత్రపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. నీటి నిర్వహణలో విస్తృతమైన నైపుణ్యంతో, సురేష్ ఇతివృత్తంపై దృష్టి సారించి అంతర్దృష్టితో కూడిన ప్రదర్శనను అందించారు. ఆయన ప్రసంగం న్యాయబద్ధమైన నీటి వినియోగం, పరిరక్షణ ప్రయత్నాలు, నీటి భద్రతను నిర్ధారించడానికి, నీటికొరత నుండి ఉత్పన్నమయ్యే సంఘర్షణలను తగ్గించడానికి సహకార చర్యల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీతం డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ ప్రపంచ నీటి దినోత్సవం ప్రాముఖ్యతను తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో నీటిని సంరక్షించడానికి స్పష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. నీటి పరిరక్షణ, శాంతియుత సహజీవనం ప్రోత్సహించడంలో విద్యా సంస్థల కీలక పాత్రను గూర్చి తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి మాట్లాడుతూ, శాంతి కోసం నీరు అనే థీమ్‌ను వివరించారు. స్వచ్ఛమైన నీటి లభ్యత, సామాజిక స్థిరత్వం, ప్రపంచ శాంతి ప్రయత్నాల మధ్య పరస్పర అనుసంధానాన్ని తెలిపారు. అలాగే మరింత స్థిరమైన, సామరస్యపూర్వక భవిష్యత్తు కోసం నీటి సంబంధిత సవాళ్లను పరిష్కరించాల్సిన ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా.జి.రవికిషోర్, విభాగ ఇన్‌చార్జి ఎం.భార్గవి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శిరీష పర్యటన..



ఎటపాక, మార్చి 23, ప్రభాతవార్త

ముంపు మండలాల్లో రంపచోడవరం నియోజక వర్గం టీడీపి, బిజెపి, జనసేన పార్టీలు బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష పరిచయ కార్యక్రమంలో భాగంగా ముంపు మండలాల్లో కిలారి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో శుక్రవారం పర్యటించారు. ఈ పరిచయ కార్యక్రమంలో జనసేనా బీజేపీ టీడీపీ ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు కార్యకర్తలను ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష మర్యాదపూర్వకంగా కలిశారు. జనాసేన పార్టీ మండల అధ్యక్షుడు గంగాధర్ ఉపాధ్యక్షుడు మందా సుబ్రమణ్యం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమె కార్యకర్తలను ఉద్దేశించి అందరు సమన్వయంతో కలిసి ముందుకు సాగాలి అని టీడీపీనీ గెలిపించాలని అని అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి వెంట వైస్ ఎంపీపీ దోంతు మంగేశ్వర రావు, మాచినేని రాజేష్ నలజల శ్రీకాంత్, సర్పంచ్ కోర్స భద్రమ్మ, మొల సతీష్ ఏలూరి వెంకన్న, రెడ్డి రామకృష్ణ, యర్రా మహేష్, మానికల వీర స్వామి, బోల్ల రమేష్ ఉన్నారు.

## వాడ్రాపల్లిలో శ్రీపారిపల్లెమ్మ పండుగ గోడ పత్రిక ఆవిష్కరణ



### పోస్టర్ ఆవిష్కరిస్తున్న గ్రామ పెద్దలు

మునగపాక, మార్చి 23, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలోని అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీపారి పల్లెమ్మ పండుగ మహోత్సవం ఈ నెల 26న నిర్వహించడం జరుగుతుందని ఉత్సవ కమిటీ చైర్మన్ మళ్ల కనుమునాయుడు తెలిపారు. దీనిలో భాగంగా పారి పల్లమ్మ దేవాలయం ఆవరణలో వాడ్రాపల్లి గ్రామ పెద్దలు గోడపత్రిక ఆవిష్కరించారు. పారిపల్లెమ్మ పండుగను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామ సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు, మళ్ల వరహా నర్సింగరావు, మళ్ల శేషు, బొడ్డేడ సత్యనారాయణ, పెతకంశెట్టి శివాజీ, పెతకంశెట్టి భాస్కరరావు, పెతకంశెట్టి మనోహర్,మళ్ల అప్పలనాయుడు, బుజ్జి, పెతకంశెట్టి నాయుడు, మద్దాల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ సమస్యకు పరిష్కార మార్గమే లేదా?

7వ పేజీ తరువాయి..

ఆ సామాజిక వర్గాల నుంచి వ్యతిరేకత వ్యక్త ముపుందనే ఆందోళన పార్టీలో వ్యక్తం అవుతుంది. వెలమల ప్రాధాన్యత ఎక్కువ ఉండే ఉత్తరాంధ్రలో ఆ సామాజిక వర్గానికి ఒక సీటు కూడా ఇవ్వకపోవడం జనసేనకు ఇప్పటికే శాపంగా మారిది. ఆ పరిస్థితుల్లో దక్షిణ నియోజకవర్గ సమస్యను ఎలా పరిష్కరించాలో అర్థం కావడం లేదు.

### చోద్యం చూస్తున్న విశాఖలోని పార్టీ పెద్దలు...

జనసేనకు విశాఖలోని పార్టీ పెద్దలు జనసేనకు విశాఖలో పెద్దపెద్ద నేతలే ఉన్నారు. ఇద్దరు ప్రధానకార్యదర్శులు, ఒక పిఎసి సభ్యుడు విశాఖ నగరంలో ఉన్నారు. ఒక ప్రధాన కార్యదర్శులు టి.శివశంకర్ ప్రధానిమోడీ సభలో వేదిక మీద కూడా కూర్చున్నారు. మరో ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ ఇబ్బందులు పడుతున్న వంశీ విలేకరుల సమావేశాల్లో కనిపిస్తున్నారు. వీరితోపాటు వంశీ సామాజిక వర్గానికే చెందిన పీఏసి సభ్యుడు కోనతాతారావు ఉన్నారు. వీరు ముగ్గురు సమస్య పరిష్కారానికి పిసరంత ప్రయత్నం కూడా చేయకపోవడం గమనార్హం. అదేదో వంశీ వ్యక్తిగత సమస్య అయినట్టు పట్టించుకోవడం మానేశారు. దీంతో దక్షిణవర్గపోరు ఎటుదారితీస్తుందో అర్థం కావడం లేదు.

## ఎల్.పురంలో వైసీపీలో చేరికలు.. పార్టీ కండువాతో ఆహ్వానించిన ఎమ్మెల్యే గణేష్



గొలుగొండ, మార్చి 22, ప్రభాతవార్త

గడచిన ఐదేళ్ల వైసిపి పాలనలో అర్హులం దరికీ సంక్షేమాన్ని ఇంటికి చేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ అన్నారు. ఏఎల్ పురం మేజర్ పంచాయతీలో ఎమ్మెల్యే గణేష్ సమక్షంలో టిడిపి నుంచి వైసీపీ పార్టీలో సుమారు వందమంది చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ అర్హత ఒక్కటే కొలమానంగా అర్హులందరికీ సంక్షేమాన్ని ఇంటికే చేర్చి ప్రజా పాలన అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. ప్రతిపక్షంగా ఉన్న తెలుగుదేశం పార్టీ ఏ నాడు ప్రజల పక్షాన లేదని కార్యకర్తలని ధనికులుగా మార్చారన్నారు. అవినీతి సొమ్ముతో ఇల్లు కట్టుకున్న అయ్యన్నపాత్రుడు నేడు గద్వాల్ పలుకుతూ గెలిపించాలంటూ గ్రామాలు పట్టుకు తిరుగుతున్నారని ప్రజలు నమ్మరు అన్నారు. పార్టీ చేస్తున్న సంక్షేమాన్ని ప్రజలు గుర్తించారని సుస్థిరమైన సంక్షేమం ప్రజా పాలన వైసీపీ వైసీపీతోటే సాధ్యమని నేడు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకు సిద్ధమని మెడికల్ కాలేజ్ తీసుకురావడం అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. ఇప్పటికే ప్రజా ఆదరణ కోల్పోయి టిడిపి అధికారం కోసం అందరూ ఆదరణ కావాలంటూ వెంపర్లాడుతుందన్నారు. వైసిపి ఎప్పుడూ ఒంటరిగానే ఎన్నికల బరిలో నిలుస్తూ వచ్చిందని ఈ ఎన్నికల్లో కూడా ఒంటరిగానే పోటీ చేస్తుందన్నారు. ఎదుర్కొనే దమ్ము లేక నేడు పలు పార్టీలను మద్దతుగా చేసుకొని సిద్ధమవుతుందని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. ఇకనైనా ప్రగడ్బాలు మాని హుందాతనంగా వ్యవహరించాలని పలికారు. ప్రజా ఆదరణ ఉన్న వైసీపీకి ప్రజల పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర నాయుడు మాట్లాడుతూ మేజర్ పంచాయతీ నుంచి ఎమ్మెల్యే గణేష్‌కు 2024 ఎన్నికల్లో 2000 ఓట్లు మెజార్టీ ఇచ్చేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల మణికుమారి, జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు, స్థానిక సర్పంచ్, వైసీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, సచివాలయాలు కన్వీనర్ కొరుప్రోలు ఫణి శాంతారాం, వైస్ ఎంపీపీ సుర్ల ఆదినారాయణ, జక్కు నాగమణి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ ముఖ్య నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మత ప్రాతిపదికన రూపొందించిన సిఏఏను రద్దు చేయాలి



### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు

నర్సీపట్నం, మార్చి 22, ప్రభాతవార్త

మత ప్రాతిపదికన రూపొందించిన సిఏఏను రద్దు చేయాలని శుక్రవారం నర్సీపట్నం రామారావుపేట కూడలిలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు మాట్లాడుతూ 1955 పౌరసత్వం చట్టాన్ని సవరణలు చేసి, పౌరసత్వం సవరణ చట్టం 2019ను తీసుకొచ్చారన్నారు. తీవ్రమైన ప్రజావ్యతిరేకతతో ఐదేళ్ల పాటు అపి, ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నేడు సిఎఎ నిబంధనల నోటిఫికేషన్ ప్రకటించారన్నారు. ఈ చర్యలతో బిజెపి ఎన్నికలలో లబ్ది పొందడానికి పూనుకుందన్నారు. పొరుగు దేశాలుండి వచ్చిన అన్ని మతాస్తులకు పౌరసత్వం కల్పించడానికి అనుమతించి, కేవలం ముస్లింములుకు వర్తించకపోవడాన్ని సిపిఎం ఖండిస్తుందన్నారు. నేడు ముస్లింలను, రేపు మరో మతస్తులకు అవలంభిస్తారని చెప్పారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. స్వాతంత్రం పోరాటంలో దేశంలో ప్రజలందరూ కుల, మతలకు అతీతంగా ఐక్యంగా పాల్గొన్నారని, నేడు ఐక్యంగా జీవిస్తున్నారన్నారు. బీజేపి పాలనలో దేశానికి ఓరిగిందేమి లేదన్నారు. దీంతో రాజకీయ మనుగడు కొరకు ఇటువంటి చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. ఈ బిజెపిని ఆంధ్రప్రదేశ్లో వైసీపీ, టిడిపి, జనసేన పార్టీలు నెత్తిన మోస్తున్నాయన్నారు. ఈ పార్టీల వెనకాల ఉన్న మైనార్టీలను కూడా తమ రాజకీయ ప్రయోజనాలకు బీజేపికి తాకట్టు పెడుతున్నాయని దుయ్యబట్టారు. కావున దేశంలో రాజ్యాంగ పరిరక్షణకు, ప్రజల హక్కుల కోసం, దేశ అభివృద్ధికి కొరకు పోరాడుతున్నా ఇండియా కూటమిని ప్రజలు ఆదరించాలని, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యతిరేకగా ఉన్న పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్.గౌరి, సత్తిబాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియామవళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

### పార్టీ సంబంధిత కార్యక్రమాలకు దూరంగా ఉండాలి : ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఎస్ఐ అప్పలసూరి



గూడెంకొత్తవీధి, మార్చి 22, ప్రభాతవార్త

ఎన్నికల నియామావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని జీకేవీధి ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఎస్ఐ అప్పలసూరి అన్నారు. నోడల్ అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం పంచాయితీ కార్యదర్శులతో సచివాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఎన్నికల కోడ్ అమలుపరచటంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించిన అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని ఉద్యోగులు సచివాలయ సిబ్బంది వివిధ పార్టీల ప్రతినిధులతో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనరాదని, అలా చేస్తే వారిపై చర్యలు తప్పవని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల కార్యకలాపాలను ఎప్పటికప్పుడు నివేదించాలన్నారు. వివిధ పార్టీల ప్రతినిధులు, ఉద్యోగులు ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే సువిధ యాప్ ద్వారా తెలియజేయాలని సూచించారు. సువిధ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని, ఎప్పటికప్పుడు ఎన్నికల కార్యకలాపాలను యాప్ ద్వారా తెలియచేయాలని సూచించారు. ఈవోపిఆర్డి పాపారావు పంచాయితీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి నుంచి వైసీపీలోకి 50 మంది చేరిక

అనకాపల్లి, మార్చి 22, ప్రభాతవార్త




కసింకోట మండలంలోని టీడీపి, జనసేన, బీజేపీ కూటమికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సుందరయ్య పేట, ఆనందపురం, లాలం కొత్తూరు గ్రామానికి చెందిన 50 మంది కూటమి నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి వైసీపీలో చేరారు. శుక్రవారం మండలంలో సుందరయ్య పేట, ఆనందపురం, లాలం కొత్తూరు గ్రామాల నుండి బైక్ ర్యాలీతో అనకాపల్లి వైసిపి పార్టీ కార్యాలయం వచ్చి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ సమక్షంలో పార్టీ కండువాలు ధరించి వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ వారిని కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ రానున్న రోజుల్లో వైసిపిలోకి మరిన్ని చేరికలుంటాయన్నారు. మూడు పార్టీలలో కూడా అసంతృప్తి తో ఉన్నవారు తనతో టచ్‌లో ఉన్నారని అన్నారు. పార్టీలో యువతకు తగిన ప్రాధాన్యం ఇస్తామన్నారు. జనసేన, టిడిపికి రాజీనామా చేసి వైసిపిలో చేరిన కిల్లంపల్లి బ్రహ్మజీ, బండారు సురేష్‌కుమార్, రెడ్డి బాలాజీ, బండారు నాయుడు, మొల్లి గణేష్, పైల రమేష్, రావడ రాజు, అడిగర్ల మణికంత, బండారు చిన్న శ్రీను, పొన్నాడ రమణ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, మండల పార్టీ అధ్యక్షులు పెద్ధిశెట్టి గోవింద్, పట్టణ పార్టీ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో గణితం పరీక్షకు 97.8% విద్యార్థులు హాజరు : డీఈఓ వెంకటలక్ష్మమ్మ

అనకాపల్లి, మార్చి 22, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో భాగంగా శుక్రవారం గణితం సబ్జెక్ట్ పరీక్ష నిర్వహించబడిందని జిల్లా విద్యాశాఖాదికారిణి ఎం.వెంకటలక్ష్మమ్మ తెలిపారు. జిల్లాలో పరీక్షలను 108 పరిక్షా కేంద్రాలలో నిర్వహించగా రెగ్యులర్‌గా 21258 మందికి గాను 21142 మంది హాజరైయారని, 116 మంది పరీక్షకు హాజరు కాలేదన్నారు. ప్రయివేటుగా 1312 మందికి గాను 942 మంది హాజరైయ్యారని, 370 మంది పరీక్షకు హాజరు కాలేదన్నారు. మొత్తం 22570 మందికి గాను 22084 మంది హాజరైయ్యారని 486 మంది పరీక్షకు హాజరు కాలేదన్నారు. 97.8% విద్యార్థులు హాజరైయ్యారని, జిల్లా విద్యాశాఖాధికారి 7 పరిక్షా కేంద్రాలను, 8 స్క్వాడ్ బృందాలు 46 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసారని అన్నారు. పరీక్షలు, పరీక్షా కేంద్రాల్లో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని, ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు జిల్లా విద్యాశాఖాధికారిణి ఎం.వెంకట లక్ష్మమ్మ తెలిపారు.

## మాజీ ఉక్కు ఉద్యోగిపై రికార్డ్స్ దుర్వినియోగం కేసు నమోదు



గాజువాక, మార్చి 22, ప్రభాతవార్త

ఉక్కు సిడబ్ల్యూసి చెందిన రికార్డ్స్‌ను దుర్వినియోగం పాల్ప డ్డారని ఉక్కు విశ్రాంతి ఉద్యోగి సి.హెచ్.వి సత్యనారాయణ అలియాస్ (టక్ సత్యనారాయణ)పై స్టీల్‌ప్లాంట్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 20వ తేదీన నమోదైన ఈ కేసు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబం ధించిన వివరాలు.. ఉక్కు ఆంధ్ర కేసరి కళ క్షేత్రం సెక్రటరీగా సి.హెచ్. వి.సత్యనారాయణ అలియాస్ (టక్ సత్యనారాయణ) గతంలో బాధ్యతలు నిర్వహించేవారు. అయితే ఉద్యోగ విరమణ పొందిన అనంతరం వేరొక ఉద్యోగిని ఉక్కు యాజమాన్యం సి.డబ్ల్యూ.సి-2(ఆంధ్ర కేసరి కళక్షేత్రం)కి కార్యదర్శిగా నియమించటం జరిగింది. దీనితో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఉక్కు ఉద్యోగులు శుభకార్యాలుకి మాత్రమే ఇవ్వాలసిన కళక్షేత్రాన్ని ప్రయివేట్ వ్యక్తులకి ఇచ్చి భారీగా వసూల్ చేసారని తెలిసింది. దీనితో సి.డబ్ల్యూ.సి కమిటీ, యూనియన్ సభ్యులు ఆయన్ని ప్రశ్నించి రికార్డ్స్ పరిశీలన చేయాలని కమిటీలో నిర్ణయం తీసుకున్నారు. ఇది సహించలేని టక్ సత్యనారాయణ ఆయన చేసిన అవినీతి, ప్రయివేట్ వ్యక్తులకి అక్రమంగా కళక్షేత్రాన్ని కేటాయించటం వెలుగులోకి వస్తుందన్న భయంతో అనాధికారికంగా సదురు రికార్డ్స్ భద్రపరిచే ఆఫీస్‌లోకి ప్రవేశించటానికి ప్రయత్నం చేశారు. ఆఫీస్‌కి తాళం వేసి ఉండటంతో ఎలక్ట్రికల్ కటింగ్ మిషన్‌తో కటింగ్ చేసి గదిలో ఉన్న రికార్డ్స్ దొంగిలించి ధ్వంసం చేశారు. దీనితో సి.డబ్ల్యూ.సి సెక్రటరీకి సమాచారం రావటంతో వెళ్లి గది చూడగా రికార్డ్స్ లేకపోవటం, గది తాళం కట్ చేసి ఉండటంతో స్టీల్ ప్లాంట్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. దీంతో స్టీల్ ప్లాంట్ పోలీసులు ఆయనపై ఐపీసీ 427,448,380,506 సెక్షన్స్‌తో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సుమారు కోటి రూపాయల వరకు టక్ సత్యన్నారాయణ అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

# రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పురస్కారాని ఎంపికైన అల్లూరి జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ ఎల్.హిమగిరి

## ఉత్తమ విశిష్టసేవ పురస్కారానికి ఎంపికైన సిఐ హిమగిరిని అభినందించిన జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా



పాడేరు, మార్చి22, ప్రభాతవార్త

పోలీస్ శాఖలో ఉత్తమ విశిష్ట సేవలు అందిస్తున్న అల్లూరిసీతారామరాజు జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఎల్.హిమగిరి సేలను గుర్తించి పోలీస్ శాఖ ఉన్నతధికారులు ఉగాది పురష్కారం-2024 గాను ఇన్‌స్పెక్టర్ హిమగిరికి ఉత్తమ సేవా పతకంకు ఎంపిక చేసారు.ప్రతీ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం సేవ,కఠిన సేవ,ఉత్తమ సేవ,మహోన్నత సేవ పతకాలను ప్రభుత్వం అందిస్తూ వస్తూ ఉంది. పోలీస్ శాఖలో అందరినీ ప్రోత్సాయించాలనే ఉద్దేశ్యంతోవ్యాప్తంగా ఉగాది పురష్కారాలు వేడుకలను నిర్వహిస్తుంది.పోలీస్ శాఖలో ఉత్తమ విశిష్ట సేవలు అందిస్తున్న వారిని ఎంపిక చేసి ఈ ఉగాది పురష్కారాల్లో పతకాలను అందజేసి ఉత్తమ సేవా ప్రశంసా పత్రాన్ని మోడల్‌ను అందజేసి ఘనంగా సన్మానిస్తూ ఉంటుంది.ఉగాది పురష్కారం-2024లో అల్లూరి జిల్లాలో ఉత్తమ విశిష్ట సేవలు అందించిన స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ ఎల్.హిమగిరిని ఆశాఖ ఉన్నతధికారులు ఎంపిక చేసారు.ఉత్తమవిశిష్ట సేవ పురష్కారానికి ఎంపికైన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎల్.హిమగిరిని అల్లూరి సీతారా మరాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అభినందించారు.అలాగే పోలీస్ శాఖలో ఉన్న పలువురు ఉన్నత ధికారు లు,పోలీస్ సిబ్బంది,సబ్‌ఇన్‌స్పెక్టర్లు ఇన్‌స్పెక్టర్ హిమగిరి ని అభినందిస్తూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసారు.

# 25న సంగోడి గ్రామంలో శ్రీసిద్ధి సంగమేశ్వరస్వామి ఆలయం ప్రారంభోత్సవం

## హాజరుకాకనున్న శ్రీస్వరూపనంద స్వామీజీ, శ్రీరాజయోగిని బ్రహ్మకుమారి రజిని దీదీ : శ్రీభగవాన్ దయానిధి మహర్షి



పాడేరు, మార్చి22, ప్రభాతవార్త:

ఈనెల 25వ తేదీన పాడేరు మండలం మినుములూరు పంచాయితీ సంగోడి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీసిద్ధి సంగమేశ్వర స్వామి వారి ఆలయం ప్రారంభోత్సవం జరగనుందని ఆలయ నిర్వాహకులు, ఈశ్వరీయ ఆధ్యాత్మిక సేవా సంఘం పేర్కొన్నారు.ఈ ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విశాఖ శారదాపీఠాధిపతి శ్రీస్వరూపనంద స్వామీజీ,కాకినాడ,కోనసీమ,రాజమండ్రి,పాడేరు జిల్లాల సబ్ జోనల్ ఇన్‌చార్జి శ్రీరాజయోగిని బ్రహ్మకుమారి రజిని దీది,పాడేరు శ్రీబాల త్రిపుర సుందరి శక్తిపీఠం.పాడేరు మండలం వంతాడపల్లి ఆశ్రమానికి చెందిన శ్రీభగవాన్ దయానిధి మహర్షి హాజరు కానున్నారని నిర్వాహకులు తెలిపారు.ఈ ఆలయం ప్రారంభోత్సవం సందర్భంగా స్పటిక శిలింగం, ,రామేశ్వర,గోపేశ్వర,పార్వతీదేవి,గణపతినందీశ్వరుడు,ఆలయశిఖరకలశముల ప్రతిష్ట మహోత్స వం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ నిర్వాహకులు తెలిపారు. శ్రీసిద్ధి సంగమేశ్వర స్వామి ఆలయ ప్రారంభోత్సవం 25వ తేదీ ఉదయం 9.45 నిమిషాలకు ప్రారంభించనున్నామన్నారు.ఈ ఆలయానికి రావలసిన భక్తులు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి పాదాలు ఎదురుగా ఉన్నడల్లాపల్లి వెళ్లే రహదారిలో భక్తులు రావాలని నిర్వాహకులు తెలియజేసారు.కావునా భక్తులు,గిరిజన ప్రజలు,వ్యాపారులు,భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థప్రసాదాల నుస్వీకరించి ఆశిస్సులు పొందాలని ఈశ్వరీయ ఆధ్యాత్మిక సేవా సంఘం కోరారు.ఈనెల 23వ తేదీ నుంచి గోపూజ,యాగశాల ప్రవేశం,గణపతి పూజ,నిత్యపూజ,హోమం,ప్రాణప్రతిష్ట,కుంభ పూజ తదితర ప్రత్యేక పూజలునిర్వహించనున్నామని నిర్వాహకులు తెలిపారు.25వ తేదీన ఆలయం ప్రారంభోత్సవం సందర్భంగా అన్న ప్రసాద కార్యక్రమం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఆలయ ప్రారంభోత్సవం విజయవంతం చేయాలని ఈశ్వరీయ ఆధ్యాత్మిక సేవా సంఘం ప్రతినిధులు కోరారు.

# రాష్ట్రస్థాయి 'రెజ్లింగ్' పోటీల్లో కొయ్యూరు ప్రతిభ..!

## 8 బంగారు, 1 కాంస్య పతకాలతో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కైవసం

కొయ్యూరు, మార్చి22, ప్రభాతవార్త



ఈనెల20నుండి 21వరకు చిత్తూరు డిఎస్ఎ గ్రౌండ్ వేదికగా జరిగిన అంతర్‌జిల్లా(రాష్ట్రస్థాయి) అండర్20 మెన్ మరియు ఉమెన్ ఛాంపియన్‌షిప్ 2024 రెజ్లింగ్‌పోటీల్లో కొయ్యూరు రెజ్లింగ్ అకాడమీకిచెందిన గిరిజన విద్యార్థులు ఉత్తమప్రతిభ కనబర్చి 8బంగారు,1 కాంస్య పతకంసాధించి ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించారు.అదే విధంగా అండర్15 విభాగంలో రాష్ట్రస్థాయిలో బాలికలు ఓవర్‌ఆల్ ఛాంపియన్‌షిప్ పొందియున్నారు.దీనితో విజేత విద్యార్థులంతా జాతీయస్థాయి కుస్తి పోటీలకు అర్హతసాధించారు. వీరంతా ఈనెల26న ఉత్తర్‌ప్రదేశ్ నొయిడాలో జరగబోయే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. కాగా అండర్20 బాలుర విభాగంలో పి.బుజ్జిబాబు,వి.మహేష్, పి.రమేష్, ఎం.రమణబాబు, సిహెచ్.మహేష్, అండర్15 బాలుర విభాగంలో జె.దారవెంకట్,వి.శ్రీనుబాబు, జి.దుర్గాప్రసాద్, అలాగే అండర్15 బాలికల విభాగంలో జి.నాగలక్ష్మి నవ్యకుమారి,కె.తబిత రెజ్లింగ్ విజేతలుగా నిలిచినవారిలో ఉన్నారు. ఐటిడిఎ పరిధిలో కొనసాగుతున్న కొయ్యూరు రెజ్లింగ్ అకాడమీలో శిక్షణపొందిన వీరంతా ఈనెల26నుండి 21వరకు జాతీయస్థాయి రెజ్లింగ్‌పోటీల్లో పాల్గొననుండటంపై విజేతవిద్యార్థులను, అకాడమి ఇన్‌స్ట్రక్టర్ పిడి అంబటినూకరాజును పలువురు అభినందనలతో ముంచెత్తుతున్నారు.

# శ్రీశ్రీఎర్రగొండమ్మతల్లికి సాంప్రదాయ నైవేద్యం

## జాతర నిర్వహణకు ఏర్పాట్లు -ఆలయ కమిటీచైర్మన్ గొడ్డేటి మహేష్



కొయ్యూరు, మార్చి22, ప్రభాతవార్త

మండలంలోని నడింపాలెం, శరభన్న పాలెం గ్రామాలమధ్య వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ ఎర్రగొండమ్మతల్లి అమ్మవారికి అనాదిగా వస్తున్న ఆచారసాంప్రదాయం ప్రకారం శుక్రవారం భక్తులు పెద్దఎత్తున పాల్గొని పసుపు,కుంకుమ నైవేద్యాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయక మిటీ చైర్మన్, అరకుఎంపీ గొడ్డేటి మాధవి సోదరుడు గొడ్డేటిమహేష్ మాట్లాడుతూ- అమ్మవారికి జాతర నిర్వహించేముందు నైవేద్యాలు సమర్పించడం అనవాయితీగా అనాదిగా వస్తుందన్నారు.ఆలయంపేరిట ఎటువంటి మనులు, మాణిక్యాలు, మాన్యాలు లేనందున పూర్తిగా దాతల విరాళాలపై ఆధారపడి జాతరను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.విరాళాలసేకరణ కొన్ని అటు,ఇటుగా ఉన్నప్పటికీ సాంప్రదాయంగా ముందు మొక్కులు చెల్లించి, అటుపై సమయానుకూలంగా జాతర నిర్వహించడం జరుగుతుందన్నారు.జాతర నిర్వహణ తేదీలను పూర్వాపరాలపై చర్చించి నిర్ణయించడం జరుగుతుందన్నారు.సమావేశంలో ఆలయకమిటీ సభ్యులు జంపాలచంద్రమణ,సుర్యవన్, సంపరిత్రి మూర్తులు,ఇతరభక్తులు నడింపాలెంగ్రామప్రజలు పాల్గొన్నారు.

# ఘాట్‌రోడ్డులో చెట్లుమాయం -ఆరోపణపై 'విజిలెన్స్'

## విజిలెన్స్ డిఎఫ్ఓ రవిశంకరశర్మ తనిఖీ -ఫారెస్టు సిబ్బంది పాత్రపై ఆరా?

కొయ్యూరు, మార్చి22, ప్రభాతవార్త



మండలంలోని చింతలమ్మ ఘాట్‌రోడ్డులో ఎన్‌హెచ్516ఇ హైరోడ్డు పనుల్లోభాగంగా తొలగించాల్సిన చెట్లుకంటే అధికంగా చెట్లు అక్రమంగా నరికివేతకు గురై మాయమయ్యాయన్న ఆరోపణలతో శుక్రవారం విజిలెన్స్ డిఎఫ్ఓ రవిశంకరశర్మ చింతలమ్మఘాట్ రోడ్డువద్ద తనిఖీలు నిర్వహించారు. రోడ్డుపనులు ఎంతవరకు సాగుతున్నాయి. వాస్తవంగా ఎన్నిచెట్లు నరకాలి? ఎన్ని నరికారు? అనే విషయాలను ఆరాతీసారు. అధికంగా చెట్లు ఏమైనా నరికివేతకు గురయ్యాయా?అని తనిఖీచేసారు. ఈ సందర్భంగా హైరోడ్డు కాంట్రాక్టరు ఏజెంటును పిలిపించి కూడా వివరణ సేకరించారు. అటుపై శింగవరం ఐటిడిఏజీలి వద్దగల తాత్కాలిక కలపడిపోను సందర్శించి,వీలైనంత త్వరగా కలపను వేలం వేయాలని సిబ్బందిని ఆదేశించారు. కలపడిపోను తనిఖీచేసిన ఆయన సంతృప్తి వ్యక్తపరచినట్లు సమాచారం. కాగా ఫారెస్టుసిబ్బంది పాత్రపై కూడా ఆరాతీసిన ఆయన చెట్లు మాయమయ్యాయని ప్రచారంసాగడం కేవలం ఆరోపణలేనని, వాస్తవంకాదని ప్రాథమికనిర్ధారణకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ జగదీష్, కొయ్యూరు ఎఫ్ఎస్ఓ సింహాద్రి, పలువురు ఫారెస్టుసిబ్బంది పాల్గొన్నారు.

# పదోతరగతి పరీక్షలకు 18 మంది గైర్హాజర్ : ఎంఇఓ-2 టి.సూర్యరెడ్డి

రాజవొమ్మంగి, మార్చి 22, ప్రభాతవార్త

శుక్రవారం జరిగిన పదోతరగతి లెక్కల పరీక్షకు అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల నాలుగు పరీక్షాకేంద్రాల్లో 18 మంది విద్యార్థిని, విద్యార్థులు హాజరు కాలేదని మండల విద్యాధికారి..2 తూము సూర్యారెడ్డి తెలిపారు. 18 మందిలో ముగ్గురు రెగ్యులర్, 15 మంది ప్రైవేటు విద్యార్థులు అనియంఇఓ తెలిపారు. రాజవొమ్మంగి జెడ్పి ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 148 మందికి 145 మంది, గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాల కేంద్రంలో 124 మందికి 121 మంది, జెడ్డంగి పరీక్షాకేంద్రంలో 123 మందికి 121 మంది, సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాల పరీక్షాకేంద్రంలో 72 మందికి 62 మంది పరీక్షలను వ్రాసారన్నారు. నాలుగు పరీక్షా కేంద్రాల్లో పరీక్షలను తనిఖీ చేయడానికి ఏజెన్సీ డిఇఒ వై.మల్లేశ్వరరావు, వై.రామవరం డిప్యూటీ తహశీల్దార్ సుధాకర్‌తో స్క్వాడ్ బృందం వచ్చారన్నారు.

# ఓటరు గుర్తింపు కార్డులు పంపిణీ : మండల తహశీల్దారు డి.వి.సత్యనారాయణ



రాజవొమ్మంగి, మార్చి 22, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో 52 పోలింగ్ కేంద్రాలు పరిధిలో ఓటరు గుర్తింపు కార్డులను బియల్‌ఓలు పంపిణీ చేస్తున్నట్లు మండల తహశీల్ధారు డి.వి.సత్యనారాయణ తెలిపారు. 3135 కార్డులకు శుక్రవారం ఒక్కరోజున 1800 ఓటర్లు గుర్తింపు కార్డులను పంపిణీ జరిగిందని డిప్యూటీ తహశీల్ధారు అల్లు సత్యనారాయణ వెల్లడించారు. ఓటరు గుర్తింపు కార్డు లేని వారు సంబందిత బియల్‌ఓకు తెలుపాలని అన్నారు.

# మారేడుబాక వైద్యశిబిరంలో 45 మందికి వైద్యసేవలు : డా.నాగార్జున

రాజవొమ్మంగి, మార్చి 22, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం మారేడుబాక పంచాయతీ అదే గ్రామంలో శుక్రవారం జెడ్డంగి పిహెచ్‌సి వైద్యాధికారి డా.నాగార్జున ఆద్వర్యంలో వైద్యశిబిరం జరిగింది. 45 మంది రోగులకు డా.నాగార్జున వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ప్రతీ ఒక్కరూ వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై డా.నాగార్జున అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో డా.నాగార్జున, హెచ్‌వి చిన్నయ్యమ్మ, యంపిహెచ్‌ఇఓ లక్ష్మణరావు, యం.యల్.హెచ్.పి కె.సరస్వతి, హెల్త్‌అసిస్టెంట్ కోండ్ల రాజబాబు, ఎఎన్ఎమ్ రాజులమ్మ, 104 పైలెట్ శివకనకరాజు, ఆశవర్కర్లు ఒడుగుల గన్నిక, మాడెం వెంకటలక్ష్మి, సుర్ల సోమయ్యమ్మ పాల్గొని రోగులకు సేవలను అందించారు.

### నేడు వాతంగిలో వైద్యశిబిరం : డా.యామినిప్రియ

రాజవొమ్మంగి మండలం వాతంగి గ్రామంలో శనివారం జెడ్డంగి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ఆద్వర్యంలో వైద్యశిబిరం జరుగుతుందని పిహెచ్‌సి వైద్యాధికారిణి డా.యామినిప్రియ తెలిపారు. అనారోగ్య సమస్యలు, దీర్ఘకాలిక రోగ సమస్యలతో బాధపడుతున్నవారు వైద్యశిబిరానికి వచికచసేవలను పొందాలన్నారు.

# 12 అంగన్వాడీ కేంద్రాల ఆన్‌లైన్‌కు 20 కి.మీ వెళ్ళాల్సిందే



## ఎయిర్‌టెల్ అందుబాటులో తప్పని ఇబ్బందులు

రాజవొమ్మంగి, మార్చి 22, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం వంచంగి, మారేడుబాక పంచాయతీల్లో గల అంగన్‌వాడీ వర్కర్లు రోజువారీ విధులను ఆన్‌లైన్‌లో పంపాలంటే ఒకవైపు ప్రయాణం 20 కి.మీ వెళ్ళాల్సి వస్తోంది, కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం జె,అన్నవరం గ్రామ సమీపంలోకి వచ్చిన ఆన్‌లైన్ అయిన తరువాత తిరిగి మరలా 20 కి.మీ ప్రయాణం చేసి స్వగ్రామాలకు వెళ్ళాల్సి వస్తోంది. జి.కొత్తపల్లి, వంచంగి, రత్నాలపేట, బలిజిపాడు, మారేడుబాక, మంగంపాడు గ్రామాలకు చెందినఅంగన్‌వాడీ వర్కర్లుకి ఇది ఒక కష్టతరమైన పనిగా తయారైంది. ఇదే తరహాలో కొండలింగంపర్తి, కరుదేవపాలెం, పెదగర్రంగి, దుర్గానగర్, మద్దిబందల, చికిలింత గ్రామాలకు చెందినవారు జెడ్డంగి సమీపానికి జిమోసిగ్నల్ కోసం రావాల్సి వస్తోంది, ఈప్రాంతాల్లో బి.యస్.యన్.ఎల్, ఎయిర్‌టెల్ సెల్‌టవర్లుని ఇటీవల నిర్మించడంతో బాటు సెల్‌సేవలను వినియోగిస్తున్నారు. ఈవిషయంపై సెక్టార్ సూపర్‌వైజర్ నాగజయలక్ష్మిని ప్రభాతవార్త పోన్‌లో వివరణ కోరగా 12 అంగన్‌వాడీ కేంద్రాల్లో సిగ్నల్ సమస్య ఉందన్నారు. సంబందిత అంగన్‌వాడీ వర్కర్లు తమకు అందుబాటులో ఉన్న సెల్‌సేవలపై అర్జీని తీసుకుని ఉన్నతస్థాయి అధికారులకు పంపుతామన్నారు. అక్కడ నుండి ఆదేశాలు వస్తే సెల్‌పోన్ సిమ్‌లు మార్చవచ్చునని అన్నారు.

# అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఎన్నికల కోడ్ నిబంధనలు పాటించాలి

## ఎంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు



రాజవొమ్మంగి, మార్చి 22, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయంలో ఎన్నికల కోడ్‌పై మండలస్థాయి అధికారులుతో సమావేశం జరిగింది. ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలో ఎన్నికల కోడ్ నిబందనల ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వ పథకాలు ప్లెక్స్‌లు, బ్యానర్లు జెండాలు, రాజకీయ నేతల పోటోలు ఉంటే వెంటనే వాటిని తొలగించాలన్నారు. శిలాఫలకాలుపై పోటోలు ఉంటే వాటిపై పేపర్లను అంటించాలన్నారు. పార్టీల కార్యాక్రమాలు, సమావేశాలులో ఏఒక్క ప్రభుత్వ ఉద్యోగి పాల్గొనరాదని యంపిడిఓ తెలిపారు. జనాలు గుమిగూడి ఉన్న ప్రాంతాలకు వెళ్ళి ఎన్నికల జయాపజయాలపై మాట్లాడరాదన్నారు. సోషల్‌మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈసమావేశంలో మండలస్థాయి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు



కొయ్యూరు, మార్చి22, ప్రభాతవార్త

మండలంలోని ఎం.మాకవరం పంచాయితీ, పిట్టచలం గ్రామానికి చెందిన కిలె అచ్చిరాజు అనే వ్యక్తిని నాటుసారా విక్రయిస్తుండగా కొయ్యూరుపోలీసులు దాడిచేసి పట్టుకున్నట్టు కొయ్యూరు ఎస్ఐ రామకృష్ణ శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. ఈమేరకు నిందితుడు కిలె అచ్చింరాజుపై కేసునమోదుచేసి రిమాండ్‌కు తరలించినట్టు వివరించారు. ఈ సందర్భంగా కొయ్యూరు ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ-నాటుసారా తయారీ చేసినా,విక్రయించినా,కలిగిఉన్నా కఠినచర్యలు తీసుకుంటామని,ప్రతీ ఒక్కరూ నాటుసారాకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.కార్యక్రమంలో సిబ్బంది మూర్తి పాల్గొన్నారు.

# ఎస్‌బిఐ కార్డ్ టైటాన్ నుండి కొత్త క్రెడిట్ కార్డ్ విడుదల

ఆరిలోవ, మార్చి 22, ప్రభాతవార్త

ఆభరణాలు, గడియారాలు, కళ్ళజోళ్ళు, సంప్రదాయ వస్త్రాల విభాగాల్లో అగ్రగామి సంస్థ టైటాన్ కంపెనీ లిమిటెడ్ భాగస్వామ్యంతో భారతదేశంలోనే అతిపెద్ద ప్యూర్ ప్లే క్రెడిట్ కార్డు జారీదారు ఎస్‌బిఐ కార్డు టైటాన్ ఎస్బిఐ కార్డును విడుదల చేసింది. వినియోగదారుల ఆకాంక్షాత్మక వ్యయ అవసరాలను తీర్చడానికి ఈ తరహా షాపింగ్ క్రెడిట్ కార్డును రూపొందించారు. టైటాన్ ఎస్బిఐ కార్డ్ వివిధ జీవనశైలి వర్గాలలో ఖర్చులపై వేగవంతమైన ప్రయోజనాలను అందిస్తుంది. క్యాష్ బ్యాక్‌లు టైటాన్ గిఫ్ట్ వోచర్లు, రివార్డ్ పాయింట్స్ వంటి ఫీచర్లతో, కార్డుదారులు ఏడాదికి రూ.2 లక్షల కంటే ఎక్కువ విలువైన ప్రత్యేక ప్రయోజనాలను పొందవచ్చు.జ్యూవెలరీ రంగంలో మొట్టమొదటిసారిగా వచ్చిన ఈ కార్డు వినియోగదారులకు జ్యూవెలరీ షాపింగ్ ఒక ఉత్తేజకరమైన, సమానమైన ప్రతిఫలిదాయకమైన వ్యవహారంగా మారుతుంది.కార్డు హోల్డర్లు తమ ఆఫ్లైన్ , ఆన్లైన్ స్టోర్లలో మియా, క్యారెట్లేన్, జోయా నుండి టైటాన్ ఎస్బీఐ కార్డును ఉపయోగించి షాపింగ్ చేసినప్పుడు 5శాతం క్యాష్బ్యాక్ పొందడానికి అర్హులు.

# టాటా ఏఐఏ రైజింగ్ ఇండియా ఫండ్‌ను విడుదల చేసిన టాటా ఏఐఏ లైఫ్

విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త

భారతదేశంలోని ప్రముఖ జీవిత బీమా సంస్థల్లో ఒకటైన టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ (టాటా ఏఐఏ) రైజింగ్ ఇండియా ఫండ్‌ను విడుదల చేసింది. ఇది భారతదేశ వృద్ధి కధనంలో పాల్గొనేందుకు వినియోగదారుల కోసం ఒక ప్రత్యేక మార్గాన్ని తెలుస్తుంది ఈ కొత్త ఫండ్ ఆఫరింగ్ (ఎన్ఎఫ్ఓ) మార్చి 31 2024 వరకు తెరిచి ఉంటుందని టాటా ఏఐఏ చీఫ్ ఇన్విస్ట్‌మెంట్ ఆఫీసర్ హర్షద్ పాటిల్ తెలిపారు. ఎన్ఎఫ్ఓ కాలంలో యూనిట్ కు రూ.10ఎన్ఎ వీతో యూనిట్లు అందించబడతాయి రైజింగ్ ఇండియా ఫండ్ ఆత్మనిర్భర్ భారత్ కధను నడిపించే కీలక రంగాలు కంపెనీలలో పెట్టుబడి పెడుతుంది. వీటిలో మౌలిక సదుపాయాలు తయారీ బ్యాంకింగ్ డిజిటల్ రక్షణ మొదలైనవి ఉన్నాయన్నారు. టాటా ఏఐఏ అందించే యులిప్ ఫండ్స్ లో పెట్టుబడి పెట్టడం ద్వారా భారతీయ ఈక్విటీ మార్కెట్ యొక్క దీర్ఘకాలిక వృద్ధి సంభావ్యత నుంచి మా వినియోగదారుల ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు.

# గెలాక్సీ ఎ55 5జి, గెలాక్సీ ఎ.35 5ల విడుదల

జగదాంబ, మార్చి 22, ప్రభాతవార్త

భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, ఈ రోజు అద్భుతమైన ఆవిష్కరతో కూడిన గెలాక్సీ ఎ55 5జి మరియు గెలాక్సీ ఎ 35 5లను విడుదల చేస్తున్నట్టు ప్రకటించింది నూతన ఎ సిరీస్ మొబైల్ పరికరాలు గొరిల్లాగ్లాస్ విక్టస్ ప్లస్‌రక్షణ ఎఐ ద్వారా మెరుగు పరచబడిన కెమెరా ఫీచర్‌లు మరియు అనేక ఇతర కొత్త ఫీచర్‌లతోపాటు ట్యాంపర్-రెసిస్టెంట్ సెక్యూ రిటీ సొల్యూషన్, శాంసంగ్ నాక్స వాల్ట్‌తోసహా బహుళ ప్రతిష్టాత్మక ఫీచర్స్‌తో సహా మరెనోన నూతన ఫీచర్స్‌ను కలిగి ఉంటాయి. గత రెండు సంవత్సరాలుగా భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న స్మార్ట్‌ఫోన్ సిరీస్‌గా గెలాక్సీ ఎ సిరీస్ నిలిచింది. ఇది భారతదేశ ఎంజెడ్ వినియోగదారుల నడుమ అపారమైన ప్రజాదరణను ప్రదర్శిస్తుంది. గెలాక్సీ ఎ 55 5జి అండ్ ఎ 35 5జి విడుదల ఫ్లాగ్‌షిప తరహా ఆవిష్కరణను అందరికి అందుబాటులోకి తీసుకురావాలనే ఏమా నిబద్ధతను బలోపేతం చేస్తుంది.ఈ సెగ్మెంట్‌లో మా నాయకత్వాన్ని ఏకీకృతం చేయడంలో మాకు సహాయపడతాయనిశాంసంగ్ ఇండియా ఎంఎక్స్ బిజినెస్, వైసప్రెసిడెంట్, ఆదిత్య బబ్బర్ అన్నారు. ఇప్పుడు ప్రవేశపెడుతున్న మూడు రకాలు అధునాతన రంగులలో అందుబాటులో ఉన్నాయన్నా రు.ఆసమ్ తిలక్, ఆసమ్ ఐస్‌బ్లూ, ఆసమ్ నేవీలో లభిస్తాయి. ఇది మునుపెన్నడూ చూడని అద్భుతమైన తక్కువ కాంతి చిరతాలను ఉత్పత్తి చేస్తుంది.

# సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించటానికి రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలి



## చింతూరు ఎఎస్‌పి రాహుల్ మీనా

చింతూరు డిశంబర్ 22ప్రభాతవార్త

రాబోవు సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించటానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని చింతూరు ఎయస్‌పి రాహుల్‌మీనా కోరారు.శుక్రవారం చింతూరులో పోలీసు స్టేషన్‌లో నాలుగు మండలాలకు చెందిన అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పార్టీల నాయకులు ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా పాటించాలని,పార్టీలు ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించే కార్యక్రమాలకు మూడు రోజులు ముందుగానే స్దానిక పోలీసు స్టేషన్‌లో అనుమతులు తీసుకోవాలని,లౌడ్ స్పీకర్లు వాడే సమయంలో తక్కువ సౌండు పెట్టుకోవాలని,ప్రచార కార్యక్రమాలు ఎమైనా ఉదయం ఆరుగంటల నుండి రాత్రి 10గం॥ వరకు మాత్రమే నిర్వహించాలని ,అల్లర్లు,గొడవలు లేకుండా చూడాలని,ఎన్నికల నియమావళిని ఉల్లంగిస్తె చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో టిడిపి,బిజెపి,వైసిపి,కాంగ్రెస్,సిపిఐ,సిపిఎం,జనసేన తదితర పార్టీల నాయకులు ,చింతూరు సిఐ గజేంద్రా,చింతూరు యస్.ఐ.శ్రీనివాస్,మోతుగూడెం యస్.ఐ.గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# నీటిని సంరక్షించకుంటే భవిష్య తరాలకు ఇబ్బందికరమే

## చింతూరు సిహెచ్‌సి ప్రధాన వైద్యాధికారి కోటిరెడ్డి



చింతూరు డిశంబర్ 22ప్రభాతవార్త

నీటిని అందరు పొదుపుగా వాడుకోవటంతో పాటు సంరక్షించకుంటె భవిష్య తరాలకు ఇబ్బంది కరమే అని చింతూరు సిహెచ్‌సి ప్రధాన వైద్యాధికారి కోటిరెడ్డి అన్నారు.శుక్రవారం ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా నీటి వినియోగం,నీటిని ఎలా పొదుపు చేయాలని, నీటిని వృదాచేయకుండా ఎలా పొదుపుగా వాడుకోవాలి అనే అంశంపై ఆసుపత్రిలో అవగాహన సదస్సు నిర్వహించారు.భూగర్భ జలాలు పెంపొందించటం ,ఇంటి ఆవరణలో ఇంకుడు గుంటలు తవ్వటం వంటి అంశాలను వివరించారు.జనాభా పెరుగుదల కారణంగా భవిష్యత్తులో నీటి కష్టాలు కూడా తప్పవని ,ఇప్పటి నుంచే భవిష్యత్తు గురించి జాగ్రత్త చర్యలు ఉండాలని వారుసూచించారు.ఈ కార్యక్రమములో ఎఫికోర్ కోఆర్డినేటర్ నిర్మల,ఆసుపత్రి సిబ్బంది,రోగులు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానందలో శ్రీవాత్సవ పుట్టినరోజు వేడుకలు



జగదాంబ, మార్చి 22, ప్రభాతవార్త

వన్‌టౌన్ శ్రీస్వామి వివేకానంద సంస్థలో వైఎస్సార్‌సీపి యువనాయకుడు శ్రీవాత్సవ పుట్టినరోజు వేడుకలను చిన్నారుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంత శ్రీవత్సవ ముందుగా కేక్ కట్‌చేసి ట్యూషన్ విద్యర్థులకు పంచిపెట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలా విద్యార్థుల మధ్య జన్మదినం జరపుకోవడం చాలాఅదృష్టంగా భావిస్తున్నానని సంతోషం వ్యక్తం చేసారు.నాకు వివేకానంద సంస్థకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. మా తండ్రి, మా తాతగార్లు సంస్థ ప్రారంభం నుండి ఎంతో సన్నిహితంగా ఉండి సంస్థ అభివృద్ధిలో కృషిచేసారన్నారు. వారి అడుగుజాడల్లో నడుచుకుంటూ ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతున్న వివేకానంద సంస్థను అభినందించారు. ఈకార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు దుర్గారావు, సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు, సంస్త సభ్యులు, ట్యూషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు ఆయుర్వేద మెడికల్ క్యాంప్ నిర్వహణ

విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త

విశేష ఆయుర్వేద నిలయం కేరళీయ పంచకర్మ సెంటర్ ఆద్వర్యంలో 23న శనివారం ఉదయం 10గంటల నుంచి 1 వరకు సాయంత్రం 4గంటల నుంచి 7గంటల వరకు ఉచిత డాక్టర్ కన్సల్టేషన్ డాక్టర్ ప్రిస్క్రిప్షన్ పై మందులు కొనుగోలుపై 10శాతం రాయితీ వుందన్నారు. ఆయుర్వేద నిలయం ప్రారంభంకులు ఎం ఎస్ పాత్రుడు చేస్తారని అన్నారు. సీనియర్ ఆయుర్వేద వైద్య పంచకర్మ సెంటర్ డా దీవి సీతారామకిషోర్ చేతుల మీదుగా ప్రారంభం వుందన్నారు. అన్ని రకాలముల దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స చేయబడును అని తెలిపారు. ప్రత్యేక సదుపాయాలు ప్రతినెల పుష్యమి నక్షత్రం రోజున పిల్లల ఇమ్యునిటి కొరకు తప్పకుండా స్వర్ణప్రాశ చుక్కలు మందు వేయబడును మా వద్ద ప్రతిరోజు ఆయుర్వేద అభ్యంగనం,ఫేషియల్స్ అందుబాటులో కలవు అని తెలిపారు.

# మహీంద్రా ఆల్ ఎలక్ట్రిక్ ఎక్స్ యూవీ 400 ప్రోరేంజ్ విడుదల

## మూడు కొత్త వేరియంట్‌లు పరిచయం



విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త

భారతదేశపు ప్రముఖ ఎస్యూవీ తయారీ దారు మహీంద్రా మహీంద్రా లిమిటెడ్ ఎక్స యూవీ 400 ప్రోరేంజ్‌ను 15.49లక్షల నుంచి ప్రారంభ ధరతో విడుదల చేస్తున్నట్లు ప్రకటిం చింది తాజా ప్రో శ్రేణి మూడు కొత్త వేరియం ట్‌లను పరిచయం చేసింది. ఈ లాంచింగ్ లో పాల్గొన్న ఆటోమేటివ్ మ్యానుఫ్యాక్చరర్స్ సీఓఓ సీహెచ్ శ్రీనివాసరెడ్డి జీఎం బి శ్రీనివాస్, నియోన్ మోటార్స్ జనరల్ మేనేజర్ మురళీకృష్ణ, మహేంద్ర ఫైనాన్స్ హెడ్ రాజ్‌కుమార్,రతిరాంతాగుర్, ఈసందర్భంగా విలేకరులు సమావేశం లో మాట్లాడుతూ ఈసీ ప్రొ 34.5కే డబ్ల్యుహెచ్ బ్యాటరీ 3.3 కే డబ్ల్యు ఏసీ ఛార్టర్) ఈ ఎల్ ప్రొ (34.5కే డబ్ల్యు ఏసీ ఛార్టర్) అనే బ్యాటరీ2 7.2 కే డబ్ల్యు ఏసీ ఛార్టర్) అనే మూడు వేరియంట్లలో అందుబాటులో ఉందన్నారు. వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో,యాపిల్ కార్‌ప్లే ఫీచర్‌లు ఓవర్‌లో అందుబాటులోకి వస్తాయన్నారు. కొత్త నెబ్యులా బ్లూ కలర్‌తో బోల్ట్‌స్టేట్‌మెంట్‌ను చేస్తుందన్నారు. దీనికి జోడించడంతో పాటు ఎడ్రానాక్స్ కనెక్ట్ చేయ బడిన లక్షణాలను అందించడం మొత్తం వాహన కార్యాచరణ ను మరింత స్తుందన్నారు.నలుపుతో కూడిన గాలితో కూడిన లేద బూడిద రంగు బ్లూ బ్యాక్‌లైటింగ్ తో పాటు కంట్రోల్ నాబ్‌లు షిఫ్ట్ లివర్,వెంట్ బెజెల్స్‌పై శాటిన్ కాపర్ యాక్సెంట్ లు ఎలక్ట్రిక్ పవర్‌ట్రెయిన్ హైలైట్ చేస్తాయన్నారు.

# కూనవరం మండలంలో పర్యటించిన

## రంపచోడవరం తెలుగుదేశం మిత్ర పక్షాల అభ్యర్థిని శీరీష



కూనవరం, మార్చి 22, ప్రభాతవార్త

రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మిత్ర పక్షాల అభ్యర్థి మిరియాల శీరీష అభ్యర్థిగా ఖరారు కావడంతో తొలిసారిగా విలీన మండలాలలోని కూనవరం మండలంలో శుక్రవారం రోజున పర్యటించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతాపార్టీ నాయకులతోనూ ముఖ్య కార్యకర్తలతోనూ పరిచయ కార్యక్రమంలో భాగంగా సమావేశం కావడం జరిగింది. మిత్ర పక్షాల నాయకులు ఆమెకు సాదరంగా ఆహ్వానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలవరం ముంపు మండలాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్ని తనకు తెలుసునని అన్నారు. తెలుగుదేశం పార్టీ మిత్ర పక్షాల కూటమి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. జీఓ నెంబరు 3, పోలవరం నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ, పునరావాసం, ప్రత్యేక జిల్లాతో పాటు మిగిలిన అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల కార్యదర్శి ప్రకాశరావు, గడేసుల రంజిత్‌కుమార్, ఇంటి భాస్కరరావు, ఎటపాక మండల తెలుగుదేశం నాయకులు దొంతు మహేశ్వరరావు, జనసేన నాయకులు సాంబ శివరావు, హేమంత్, భారతీయ జనతా పార్టీ నాయులు నోముల రామారావు, పాయం వెంకయ్య, కుమార్, భూపేష్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మిరియాల శీరీష అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్న తెలుగుదేశం పార్టీలోని ఒకవర్గం నాయకులు ఈ సమావేశానికి హాజరు కాకపోవడం గమనర్హం. మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, పార్టీ అధికారంలో లేకపోయినా నిత్యం ప్రజలతో సమస్యలు పరిష్కారానికి పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ సేవలందించారని ఆమె అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయాలని అధిష్టానం కాస్త పునరాలోచించాలని వారు కోరుతున్నట్లు తెలుస్తుంది.

# రాజకీయ ఈవెంట్స్‌లో పాల్గొంటే తొలగింపు తప్పదు

## గ్రామవాలంటీర్లకు ఎంపిడిఓ లాలం సీతయ్య హెచ్చరిక

కొయ్యూరు, మార్చి22, ప్రభాతవార్త



మండలంలోని అన్నిగ్రామసచివాలయాల్లో పనిచేసే గ్రామ వాలంటీర్లు ఆయా గ్రామాల్లో నిర్వహించే ఎటువంటి రాజకీయ ఈవెంట్స్ లోగాని, బహిరంగసభల్లోగాని పాల్గొంటే అలాంటివారిపై తక్షణమే ఎన్నికలకమిషన్ ఆదేశాల మేరకు తొలగించడం జరుగుతుం దని ఎంపిడిఓ లాలంసీతయ్య శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. ఈ కమిషన్ ఆదేశాలపై ఆయా కార్యదర్శులు, ఎంసిసి (సచివాలయ సిబ్బంది) అప్రమత్తతగా వ్యవహారించకపోతే వారు (కార్యదర్శులు) ఎన్నికలకమిషన్ తీసుకునే చర్యలకు బాధ్యులని ఆయన వివరించారు. ఈమేరకు స్థానిక వాలంటీర్లతో ప్రత్యేకసమావేశం నిర్వహించి, ఈ నిబంధనలు వాలంటీర్లకు తెలియజేయాలని ఆయన గ్రామసచివాలయ కార్యదర్శులకు సూచించారు.

# బొబ్బిలి జనసేనలో రెండువర్గాలు లేవు

బొబ్బిలి:మార్చి22(ప్రభాతవార్త):



బొబ్బిలి జనసేనపార్టీలో రెండు వర్గాలు లేవని నియోజకవర్గ ఇన్‌చార్జి ని నేనే అని గిరడ అప్పలస్వామి వెల్లడించారు .శుక్రవారం కోవిల సెంటర్ పార్టీకార్యాల యంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాకు రెండువర్గాలు లేవని ఎక్కడన ంచే వచ్చి పార్టీ ప్రకటించని నాయకులు మని చెప్పుకొంటున్నారని, జనసేనపార్టీ కార్యకర్తల డేటా తీసుకొంటున్నారని వారు ప్రక్కపార్టీకు అమ్ముకోవడానికి ఈలా చేస్తున్నారని వారిని నమ్మవద్దని తండ్రి ఒకపార్టీ ,కొడుకు ఒక పార్టీ తిరిగి జనాలను మోసం చేస్తున్నారని అన్నారు.ఇక్కడ ఒకేపార్టీ గిరడ అప్పలస్వామి జనసేనపార్టీ ఇన్‌చార్జిఅని ఆయన తెలియజేసారు. ఇటీవల రాష్ట్రపార్టీనాయకులు ఇచ్చిన ఆదేశాలను మేము తూచా తప్పకుండి పాటిస్తామని బాబురావు మాటలు నమ్మవద్దని అన్నారు. మీము అంతా కలిసి జనసేన ,తెలుగు దేశంపార్టీ ఉమ్మడి అబ్యర్థి ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబినాయన)ను గెలుపుకు కలసి పని చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో పార్వతీపురం నాయకులు ఆదాడ మోహనరావు, పెద్దింటి మనోజ్‌కుమార్ మొకరసాయిశంకర్‌బి శంకరరావు,బి దివ్య డి చంద్రమౌళి,డి సందీప్, పైల హారిప్రసాదు పాల్గొన్నారు.

# బొబ్బిలిగూడ్స్‌షెడ్ పాయింట్ రద్ద చేయవదు

బొబ్బిలి:మార్చి22(ప్రభాతవార్త):



బొబ్బిలి గూడ్స షెడ్ పాయింట్ రద్దచేయవద్దని ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్‌కు మొమురాండం ఈసందర్భంగా వారి కార్మిక నాయకుడు వర్మ మాట్లాడుతూ గత 40 సంవత్సరాలు నుండి బొబ్బిలి కేంద్ర ంగా గూడ్స షెడ్‌రైల్వేవేగన్‌లోడింగ్ అన్‌లోడింగ్ కేంద్రాన్ని కొనసాగించాలని జనరల్‌మేనేజర్‌ను కోరామని అతను సాను కూలంగా స్పందించారని అన్నారు.ఈకేంద్రమంద్వారా 5వందమంది హామాలీలు ,2వందమంది మోటారు కార్మికులు బ్రతుకు తున్నామని అన్నారు. టిట్లార్- విజయనగరం మద్య మూడవ లైన్ పనులు జరుగుతున్న దృష్యా బొబ్బిలి గూడ్స షెడ్‌పాయింట్‌ను రద్ద చేయాలని నిర్ణయంతో అనేకమంది కార్మికులు వీధిన పడతారని అన్నారు.ఈప్రయత్నాన్ని నిలుపు దల చేయకపోతే మేము ఉద్యమించవసి వస్తుందని హెచ్చరించారు. బొబ్బిలి నుంచి సాలూరు వెళ్ళే మార్గం వైపుగూడ్స షెడ్ వేగన్‌ను మల్లించి లోడింగ్అన్‌లోడింగ్ జరిపేత ఉభయులకు మంచిదే అన్నారు.నిత్య వసర సరుకు బొబ్బిలి సెంటర్ రవాణా జరుగుతుందని అన్నారు.బొబ్బిలి,బలిజిపేట,సీతానగర ం,పార్వ తీపురం,వేర్‌హౌసింగ్‌కార్పోరేషన్ గోడౌన్స ఎప్‌సిఐకు అందుబాటులో ఉంటుందని అన్నారు .ఈకార్య క్రమంలో ఏఐఎఫ్‌టియూ ఆల్‌ఇండియా కమిటీ సభ్యులు గనేష్ పండా ఒరిస్సా చాసిము లి యా ఆది వాసి సంఘం రాష్ట్రనాయకులు శ్రీకాంత్‌మహంతి,బొబ్బిలి పట్టణక ళాశాల సంఘం కార్యదర్శిదంతులూరి వర్మ,పిరిడి అప్పారావు,సహాయకార్యదర్శివై అప్పారావు,పైలరామకృష్ణ ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్‌ను కలిసి వినతి పత్రం అందజేసి,నేడు కార్మికులు ధర్నా చేసి తన నిరసన తెలియజేసారు.

# వైభవంగా ముగిసిన శ్రీ అచ్చియ్యమ్మ పేరంటాలు తీర్థం

లక్కవరపుకోట, మార్చి 22 ప్రభాతవార్త

మండలంలోని ఎల్.కోట తలారి గ్రామంలో గల శ్రీ అచ్చియ్యమ్మ పేరంటాలు తీర్థం మూడవ రోజు గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిం చేందుకు బారులు తీరారు. నిర్వాహకులు సాయంత్రం నిర్వహించిన ఎడ్లబం డ్ల పరుగు పందాల పోటీలు ఉల్లాసంగా ఉత్సాహంగా సాగాయి. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వాహకులు ఏర్పాటు చేయగా వాటిని చూసేందుకు ప్రజలు చుట్టు పక్కల గ్రామాల నుంచి తరలి వచ్చారు. మూడు రోజులు జరిగిన ఈ తీర్థం గురువారంతో ముగిసింది.

# గెలుపు డిసైడ్ చేసేది ఆయనేనేమో!

సాలూరు, మార్చి 22 ప్రభాతవార్త



సాలూరు పట్టణ పెదహరిజనపేటలో నివాసముంటున్న రిటైర్డ్ ఎక్సైజ్ అధికారి చింతగడ దాస్ మద్దతు కోసం నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న ఇరు పార్టీల అభ్యర్థుల పోటీ పడటం చూస్తే, దళిత, గిరిజన, క్రిస్టియన్ వర్గాల్లో ఆయనకు మంచి పట్టు ఉందని అర్థమవుతుంది. ఈ ఎన్నికల్లో ఆయన చెప్పిన వారికే ఓటు వేసి పరిస్థితి నెలకొని ఉండటతో సాలూరు అభ్యర్థులు ముమ్మరంగా ప్రయత్నాలు మొదలు పెట్టారని పలువురు అనుకుంటున్నారు. ఇది ఎన్నికల సీజన్ అందులోనూ ఈ సారి రాష్ట్రంలో అధికార, ప్రజాపక్షాల మధ్య నువ్వా నేనా అన్నట్లు హోరాహోరీగా పోరు సాగుతోంది. వైసిపి అభ్యర్థి పీడక రాజన్నదొర, టీడీపీ అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణి, అలాగే జనసేన అభ్యర్థి గేదెల రామకృష్ణ సైతం దాస్‌ను మద్దతు కోరినట్లు తెలిసింది. అయితే ఎవరు తన వద్దకు వచ్చిన ఏం చెప్పినా ఓపిగ్గా వింటున్న దాస్ మాత్రం ఇంతవరకు తన మనోగతాన్ని మాత్రం బయటపెట్టలేదనంలో అతిశయోక్తి లేదు.

# పట్టుకోల్పోతున్న వైసిపి

భోగాపురం (పూసపాటిరేగ), మార్చి 22 ప్రభాతవార్త



పూసపాటిరేగ మండలంలోని వివిధ పంచాయతీలకు చెందిన వైసిపి నేతలు ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యం, స్థానిక ఎమ్మెల్యే పనితీరు చూసి ప్రత్యర్థి పార్టీ అయిన జనసేనలోకి వలసలు వెళుతున్నారు. దీనిలో భాగంగా కందివలస పంచాయతీకి చెందిన వైసిపి సర్పంచ్ అభ్యర్థి నక్కన రమణ, పులస రాదాకృష్ణ, వైసిసి ఎంపిటిసి అభ్యర్థి ఇరువురు నేడు పూసపాటిరేగ మండల అధ్యక్షుడు జలపాలి శివ ఆధ్వర్యంలో ఉమ్మడి జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి కండువా కప్పి లోకం మాధి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నారు. కంది వలస నుంచి వచ్చిన నాయకులు మాట్లాడుతూ ఈ వైసిపి అరాచక పాలన నచ్చక పవన్ కల్యాణ్ సిద్ధాంతాలు నచ్చి పార్టీ తీర్థం పుచ్చుకున్నామన్నారు. అలాగే లోకం మాధవి గెలుపుకోసం కృషి చేస్తామన్నారు.

# పార్టీ నమ్మించి మోసం చేశారు : రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గొంప

శృంగవరపుకోట, మార్చి 22 ప్రభాతవార్త



ఎస్.కోట టీడీపీ పార్టీ నుంచి ఎమ్మెల్యే టిక్కెట్ ఇస్తానని పార్టీ అదిష్ఠానం నమ్మించి మోసం చేసిందని రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గొంపకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్.కోట టీడీపీ ఎమ్మెల్యే టిక్కెట్‌ను మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారికి ఖరారు చేయడంతో శుక్రవారం ఎస్.కోటలోని గొంపకృష్ణ పార్టీ కార్యాలయంలో ఆయన నియోజకవర్గ పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గొంపకృష్ణ మాట్లాడుతూ గత రెండేళ్ళుగా ఎస్.కోట నియోజకవర్గంలో టీడీపీ పార్టీ బలోపేతానికి పార్టీ నాయకులు, కార్యకర్తల సహాయంతో ఎంతో కృషి చేశానని అదేవిధంగా గతంలో విజయనగరంలో ఎస్.కోట నియోజకవర్గంలో జరిగిన చంద్రబాబు, లోకేష్ సభలను విజయవంతం చేసేందుకు తనవంతు కృషి చేశానన్నారు. నిత్యం పార్టీ కోసం పని చేసిన నాకు టిక్కెట్ ఇవ్వకుండా వేరొకరికి టిక్కెట్‌ను ఖరారు చేయడం సరికాదన్నారు. గురువారం రాత్రి కూడా అదిష్ఠానం నుంచి నాకు టిక్కెట్ ఖరారైందని ఫోన్ ద్వారా సమాచారం వచ్చిందని శుక్రవారం నాడు ప్రకటించిన మూడో జాబితాలో టిక్కెట్ వేరొకరికి ప్రకటించడం సమంజసం కాదని ఆయన తెలిపార. ఇకపై నాయకుల, కార్యకర్తలు అభిష్టం మేరకే నడుచుకుంటానని ఏ నిర్ణయం తీసుకున్నా మీ వెంట నడుస్తానని గొంపకృష్ణ ఆఖరి మాటగా తెలిపారు. ఎస్.కోట ఎమ్మెల్యే టిక్కెట్‌ను గొంపకృష్ణకు కేటాయించకపోవడంతో గొంపకృష్ణ వర్గీయులు రగిలిపోతున్నారు. ఎస్.కోట నియోజకవర్గంలో గొంపకృష్ణ చేసిన సేవలను పార్టీ గుర్తించలేదని ఓడిపోయే వారికి పార్టీ టిక్కెట్‌ను కేటాయించిందని ఇదెక్కడి న్యాయమంటూ నాయకులు, కార్యకర్తలు మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో గొంపకృష్ణను ఇండిపెండెంట్‌గా పోటీ చేయాలని నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. గొంపకృష్ణను ఎమ్మెల్యేగా గెలిపిస్తామని తెలిపారు. మొత్తం మీద ఎస్.కోటలో రానున్న ఎన్నికల్లో టీడీపీ పార్టీకి రెబల్‌గా గొంపకృష్ణ ఇండిపెండెంట్‌గా దిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

# పెదమేరంగి జంక్షన్‌లో ఏనుగులు

కురుపాం, మార్చి 22 ప్రభాతవార్త



పెదమేరంగి జంక్షన్ ప్రధాన రహదారి వద్ద ఏనుగులు రావటంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. శుక్రవారం సాయంత్రం రోడ్డుపైకి సుబ్బద్రవలస నుంచి వచ్చి ఏడు ఏనుగులు తిరుగుతున్నాయి. ప్రదాన రహదారిపైకి రావటంతో ట్రాఫిక్‌కు కొంత సేపు అంతరాయం ఏర్పడింది. ఫారెస్టు అధికారులు ఏవిధమైన సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటూ ఏనుగులను తరలించే ప్రయత్నం చేస్తున్నారు.

# నాటుసారా తయారీ కేంద్రాలపై పోలీసులు

పాచిపెంట, మార్చి 22 ప్రభాతవార్త



ఒడిసా రాష్ట్రంలో సుంకి సమీపాన ఉన్న లావుడి, కందిలవలస, పులిగుంట గ్రామాల్లో నాటుసారా తయారు చేస్తున్న స్థావరాలపై ఒడిసా ఆంధ్ర పోలీసులు సే సంయుక్త దాడి శుక్రవారం నిర్వహించినట్లు పాచిపెంట ఎస్.ఐ నారాయణరావు విలేకర్లకు తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు ఎ.ఎస్.పి సునీల్ సోరెన్ ఆధ్వర్యంలో సాలూరు రూరల్ సిఐ బాలకృష్ణ పాచిపెంట ఎస.ఐ నారాయణరావు సుంకి ఎస్.ఐ, సుంకి పోలీసులు మూకుమ్మడిగా నాటుసారా తయారు చేస్తున్న స్థావరాలపై దాడి చేసి 140 లీటర్లు నాటు సారాను స్వాదీన పరుచుకుని నాలుగు వేల రెండు వందల లీటర్లు బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు ఆయన తెలిపారు. సుంకి ఎస్.ఐ నాటుసారాను స్వాదీన పరుచకుని నాటుసారా తయారీ స్థావరాల నిర్వాకులపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# మూడో జాబితాలోను వెల్లడి కాని చీపురుపల్లి టీడీపీ అభ్యర్థి

గరివిడి (చీపురుపల్లి), మార్చి 22 ప్రభాతవార్త

చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ఎంపిక మూడో జాబితాలోను వెల్లడి కాక పోవడంతో చీపురుపల్లి నియోజకవర్గ దేశం నాయకులు, కార్యకర్తల్లో తీవ్ర నిరాశ చోటు చేసుకుంది. కార్యకర్తలు, నాయకులు తీవ్ర అసహనానికి లోనవుతున్నారు. అదిష్టానం తీరుపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదినేత తీరుని గర్హిస్తున్నారు. ప్రత్యర్థి పార్టీ నాయకులు ప్రచారంలో ముందుంటే టీడీపీ అభ్యర్థి విషయంలో అదినేత నాన్చుడు దోరణి అవలంబించడం దారుణమని దేశీయులు మండి పడుతున్నారు. టీడీపీ మూడో జాబితా శుక్రవారం ఉదయం వెల్లడైంది. మూడో జాబితాలోనైనా చీపురుపల్లి దేశం అభ్యర్థి ఎరనేది వెల్లడవుతుందని ఆశించిన నియోజకవర్గ దేశీయులకు నిరాశే ఎందురైంది. చీపురుపల్లి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కిమిడి నాగార్జునకు టిక్కెట్ కేటాయింపు విషయంలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు తాత్సారం చేయడం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా త్వరితగతిన చీపురుపల్లి టీడీపీ అభ్యర్థి వెల్లడించకపోతే పార్టీకి నష్టమని ఆపార్టీయులు పేర్కొంటూ అభ్యర్థిని వెల్లడించాలని అదినేతకు అభ్యర్థిస్తున్నారు. మరి అదినేత చంద్రబాబునాయుడు తన నిర్ణయాన్ని ఎప్పుడు వెల్లడిస్తారో నిరీక్షించాల్సిందే.

# చేసిన అభివృద్ధిని చూసి ఓటేయ్యండి :డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విజయనగరం అర్బన్, మార్చి 22 ప్రభాతవార్త



నగరంలో చేసిన అభివృద్ధి, నీతివంతమైన పాలన చూసి మరోసారి తనను శాసనసభ్యునిగా ఎన్నుకోవాలని కోలగట్ల వీరభద్రస్వామి ప్రజలను కోరారు. శుక్రవారం ఐదవ డివిజన్ బాబామెట్టలోని ద్వారకానగర్ నుంచి ప్రారంభించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలకు అందుతున్న సంక్షేమాన్ని గుర్తు చేస్తూ ఓటర్లను అభ్యర్థించారు. ద్వారకనగర్ ప్రాంత వాసులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన అనంతరం కోలగట్ల విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమం, నగరంలో తాము చేసి అభివృద్ధి, అందుబాటులో ఉండటం వంటి కార్యక్రమాలను చూసి ఓట్లు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. మరోసారి శాసనసభ్యునిగా తనను గెలిపిస్తే సమస్యలు లేని విజయనగరంగా తీర్చిదిద్దుతామన్నారు. సంక్షేమ నిధులు ప్రజల ఖాతాల్లో వైసిన వైనం ఏపీలోని వైసీపీ ప్రభుత్వంలో తప్పించి దేశంలో మరెక్కడా లేదన్నారు. నియోజకవర్గ పరిధిలో 23 వేల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చిన ఘనత తమదేనన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నగర అధ్యక్షుడు ఆశపు వేణు, ఫ్లోర్ లీడర్ ఎస్.వి.వి.రాజేష్, స్థానిక కార్పొరేటర్ గాదం మురళీ, వైసిపి నాయకులు ఈశ్వర్ కౌశిక్, బొద్దాన అప్పారావు తదతరులు పాల్గొన్నారు.

# టూ టౌన్ ఏరియాలో పోలీసులు ఫ్లాగ్‌మార్చ్

విజయనగరం అర్బన్, మార్చి 22 ప్రభాతవార్త



జిల్లా ఎస్పీ ఎం.దీపికా పాటిల్ ఆదేశాల మేరకు శుక్రవారం విజయనగరం టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పూల్‌బాగ్,ఖాదర్ నగర్,బాబామెట్ట,దాసన్నపేట ప్రాంతాల్లో టూటౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.రామారావు, ఎస్.ఐ రాజేష్ వారి ఆధ్వర్యంలో సివిల్, కేంద్ర బలగాలు సంయుక్తంగా ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. వచ్చే నెల 13న రాష్ట్రంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ముందుస్తు చర్యల్లో బాగంగా ఈ మార్చ్‌ను నిర్వహించామన్నారు.శాంతియుతంగా ఎన్నికల నిర్వాహకులకు ప్రజలందరూ సహకరించాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల సమాచారాన్ని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు అందజేయాలని కోరారు.

# ఓటమి భయంతోనే డిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అక్రమ అరెస్టు

విజయనగరం అర్బన్, మార్చి 22 ప్రభాతవార్త



రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి భయంతోనే డిల్లీ ముఖ్య మంత్రి ఆప్ అదినేత అరవింద్ కేజ్రీవాల్‌ను బిజెపి ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయించిందని ఆప్ రాష్ట్ర అధికార ప్రతినిధి దయానంద్ ఆరోపిం చారు. శుక్రవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కేజ్రీవాల్ అరెస్ట్ ప్రజాస్వామ్యానికి చీకటి రోజు అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాతంత్ర వాదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు. కేజ్రీవాల్ అరెస్టును వారు తీవ్రంగా ఖండించారు. లిక్కర్ కేసులో ఒక్క రూపాయి అవినీతి జరిగినట్లు దర్యాప్తు సంస్థలు నిరూపించలేకపోయాయన్నారు. ఈ కేసులో ఇప్పటికే డిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, ఎంపి సంజయ్‌సింగ్‌లను అరెస్టు చేసిన బిజెపితో తాము రాజీ పడకపోవడం వల్లే సీఎం కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారన్నారు. మోడీ పాలనలో అవినీతి, బంధుప్రీతి, అక్రమాలు, అత్యాచారాలు చేసిన వారు, బ్యాంకులకు ఎగనామం పెట్టినవారు స్వేచ్ఛగా సమాజంలో తిరుగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్ నేతలు పూసపాటి ప్రతాప్‌వర్మ, అనిల్, శ్రీనివాస్, వామపక్ష నేతలు కూడా పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలే వైసీపీని గెలిపిస్తాయి : జోగారావు

పార్వతీపురం, మార్చి 22 ప్రభాతవార్త



వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే రాష్ట్రంలో ప్రజలు జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ఆదరించి వైసిపికి ఓటు వేసి మళ్ళీ సీఎం చేస్తారని స్థానిక వైసిపి అభ్యర్థి అలజంగి జోగారావు అన్నా రు. శుక్రవారం పట్టణంలో పురపాలక సంఘంలో ఉన్న గిజబ కాలనీలో జోగారావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి తమ ప్రభుత్వం వల్ల మీ ఇంటిలో మంచి జరిగితే మళ్ళీ వైసికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గం ప్రజలందరూ మరొక్కసారి తనను గెలిపిస్తే నియోజకవర్గం సమస్యలతో పాటు పట్టణంలో అనేక సమస్యలను తీర్చడమే తన బాధ్యతని ప్రజలందరికీ కూడా మాట ఇస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా కౌన్సిలర్లు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కృషి చేయాలి

గుమ్మలక్ష్మీపురం, మార్చి 23 ప్రభాతవార్త



బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కృషి చేయాలని జిల్లా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర ఎం.ఎస్.రాణి కోరారు. శుక్రవారం ఆమె భద్రగిరి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయ సమావేశ మందిరంలో బాల్య వివాహాల నిర్మూలన వారోత్సవాల్లో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ 0 నుంచి 18 సంత్సరాల లోపు వయస్సుగల బాలికలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమన్నారు. అంతేకాకుండా వయస్సులోనే వివాహాలు చేసుకోవడం వల్ల ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తయన్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం పది వేల రూపాయల నిధులు మంజూరు చేసిందని ఆ నిధులతో కేంద్రంలో చేపట్టాల్సిన పనులు వారం రోజుల్లోగా పూర్తి చేయాలని అంగన్వాడీ కార్యకర్తలకు పిడి సూచించారు. ప్రదానంగా అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆర్ఒఆర్ వాటర్ ప్లాంటేషన్, మొక్కలు నాటడం, ఫ్యాన్లు, కు9ర్చీలు, టీడీ ఏర్పాట్లు, ఇంకుడు గోతులు తవ్వించడం తదితర పనులను త్వరితగతిన పూర్తి చేయాన్నారు. అనతరం జిల్లా బాల్య సంరక్షణ విభాగం లీగల్‌కు ప్రొఫెషనల్ అధికారి శ్రీధర్ బాల్య వివాహల నిర్మూలనపై, మహిళా చట్టాలపై అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భద్రగిరి ఐసిడిఎస్ పిఒ సుశీలదేవి, సూపర్‌వైజర్లు, ప్రాజెక్టు పరిధిలో గల అంగన్వాడీ కార్యకర్తలంతా హాజరయ్యారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

# ఘనంగా శ్రీ వరసిద్ది వినాయక ప్రతిష్ట మహోత్సవాలు

వేపాడ, మార్చి 22 ప్రభాతవార్త



మండలంలని నీలకంఠరాజపురం గ్రామంలో మూడు రోజుల పాటు శ్రీ వరసిద్ధి వినాయక ప్రతిష్ట మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. బుధవారం నుంచి శు క్రవారం వరకు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య హోమాలు, ప్రత్యేక పూజలు, అబిషేకాలు నిర్వహిస్తూ శ్రీ వరసిద్ది వినాయక ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. అలాగే శుక్రవారం మద్యాహ్నం బారీ అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిసర గ్రామాల ప్రజలు రెండు వేల మంది వరకు హాజరై స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అలాగే మూడు రోజుల పాటు రాత్రింబవళ్లు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వమించడంతో వినాయక విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# ఘనంగా ప్రపంచ జల దినోత్సవం

లక్కవరపుకోట, మార్చి 22 ప్రభాతవార్త



మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రపంచ జలదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి హెచ్.ఎం పైడిపునాయుడు సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులకు నీటి అవశ్యకతను వివరించారు.మానవాళికి ఎంత ఉందో వివరించారు.నీటిని ఎక్కడ వృద్దా చేయకుండా ప్రతి నీటి బోట్టును ఒడిసి పట్టుకుని వినియోగించుకోవాలన్నారు. వాతావరణ సమతుల్యాన్ని పాటించాలని సూచించారు.

# ఫ్లాగ్ మార్చ్

రామభద్రపురం, మార్చి 22 ప్రభాతవార్త



ప్రజలకు అన్ని వేళలా పోలీస్ యంత్రాంగం భరోసా ఇస్తుందనే నమ్మకం ఇచ్చేందుకే ఎన్నికల వేళ అన్ని గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తామని సిఐ తిరుమలరావు తెలిపారు. శుక్రవారం రొంపల్లి, సీతారాంపురం పంచాయతీల్లో కేంద్ర పోలీసు బృందాలు, స్థానిక స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో పోలీసు కవాత్ నిర్వహించారు. ప్రతీ పౌరుడు నిర్భయంగా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా తమ యంత్రాంగం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు.

# మిమ్స్ ఉద్యోగుల సమ్మె చట్ట విరుద్దం

## ఉత్తర్వులు జారీ చేసిన జెసిఎల్ గణేషన్ మిమ్స్ యాజమాన్యం వెల్లడి

నెల్లిమర్ల,మార్చి 22 ప్రభాతవార్త



నెల్లిమర్ల మిమ్స్ ఉద్యోగులు గత 50 రోజులుగా చేపట్టిన సమ్మె చట్ట విరుద్ధమని కార్మిక శాఖ ప్రకటించిందని, ఈ మేరకు విశాఖపట్నం సంయుక్త కమీషనర్ ఎ.గణేషన్ ఉత్తర్వులు (లెటర్ నం.సి/490/2024 తేది 21.3.2024) జారీచేశారని మిమ్స్ యాజమా న్యం వెల్లడించింది. మిమ్స్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మిమ్స్ యాజమాన్య ప్రతినిధి, డీన్ డాక్టర్ సిహెచ్.లక్ష్మీకుమార్ ఈ వివరాలను వెల్లడించారు. మిమ్స్ ఉద్యోగులు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా, సమ్మె నోటీసు ఇవ్వకుండా మెరుపు సమ్మెకు దిగడం చట్ట విరుద్ధమని జెసిఎల్ ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారని ఆయన పేర్కొన్నారు. కార్మికులు, ఉద్యోగులు సమ్మెకు వెళ్లేందుకు సుమారు ఆరు వారాల ముందు సమాచారం ఇవ్వాల్సి ఉందని, కనీసం 14 రోజుల ముందు యాజమాన్యానికి నోటీసు అందజేయాల్సి ఉందని ఇక్కడ,అవేవీ పాటించకుండా సమ్మె కు వెళ్లడం వల్ల కార్మిక వివాదాల చట్టం 1947 సెక్షన్ 22(1) ప్రకారం సమ్మెను చట్టవిరుద్దమని స్పష్టం చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని డీన్ డాక్టర్ లక్ష్మీకుమార్ వెల్లడించారు.వైద్య కళాశాల, ఆసుపత్రి అత్యవసర వైద్య సేవలు, ప్రజా వినియోగ సేవలు కిందకు వస్తుందని జెసిఎల్ పేర్కొన్నట్లు వివరించారు. ఈ తరహా సంస్థల్లో ఉద్యోగులు కార్మిక చట్టాలకు అనుగుణంగా నడవకుండా, నియమ నిబంధనలు పాటిం చకపోవడం వల్ల చట్టవిరుద్దమని ప్రకటించినట్లు తెలిపారు. చట్ట విరుద్ధంగా సమ్మెకు వెళ్లడంతో పాటు ఆందోళన కార్యక్రమాలకు, హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నట్లు పోలీసు అధికారుల ద్వారా, పత్రికల ద్వారా తెలుస్తున్నట్లు ఆఉత్తర్వుల్లో జెసిఎల్ పేర్కొన్నారని ఆయన చెప్పారు.మిమ్స్ ఉద్యోగులు తలపెట్టి న చట్ట వ్యతిరేక సమ్మెను విరమించి తక్షణమే విధుల్లో చేరాలని, సమస్యలను కార్మిక శాఖ అధికారుల వద్ద చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని జెసిఎల్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొనట్లు లక్ష్మీకుమార్ స్పష్టం చేశారు.జెసిఎల్ ఉత్తర్వులకు కట్టుబడి మిమ్స్ ఉద్యోగులు తక్షణమే విధుల్లో చేరాలని ఆయన పిలుపునిచ్చారు.

### టి.వి రమణది అవాస్తవ ప్రచారం

మిమ్స్ ఉద్యోగులను తప్పు దారి పట్టించి బలవంతంగా సమ్మె చేయిస్తున్న టివి రమణ మాటలను నమ్మవద్దని ఆయన సూచించారు. మిమ్స్‌లో వైద్యులు లేరని, విద్యార్దులకు తరగతులు జరగడం లేదని చేస్తున్న తప్పుడు ప్రచారం పూర్తి అవాస్తవమని ఆయన పేర్కొన్నారు.రమణ నిజస్వరూపాన్ని ఉద్యోగులు ఇప్పటికైనా తెలుసుకోవాలని ఆయన సూచించారు.

# ఎస్.కోట టిక్కెట్ కోళ్ళ లలితకుమారికే...!.

విజయనగరం, మార్చి 22 ప్రభాతవార్త ప్రతినిధి



ఎట్టకేలకు ప్రతిష్ఠంభన తొలిగింది...మూడో జాబితాను విడుదల చేస్తూ అభ్యర్థులు ఎవరనే దానిపై నెలకొన్న సస్పెన్స్‌కు టీడీపీ తెరదించింది. ఎస్.కోట అసెంబ్లీ నియోజకవర్గం కూటమి అభ్యర్థిగా కోళ్ళ లలితకుమారి పేరు అధికారికంగా వెలువడింది..దీంతో ఇప్పటి వరకూ నెలకొన్న సందిగ్ధం వీడింది..ఎస్.కోట నియోజకవర్గ అభ్యర్థిత్వాన్ని కోళ్ళ లలితకుమారి, గొంప కృష్ణ ఆశించారు. పార్టీ కార్యక్రమాలను కూడా పోటీ పడి మరీ నిర్వహించారు. దాదాపు అదే స్థాయిలో లాబీయింగ్ కూడా నిర్వహించారు...మొదటి రెండు జాబితాల్లో ఎస్.కోట నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థి పేరుని ప్రకటించకపోవడంతో అభ్యర్థిత్వాన్ని ఆశించిన వారితో పాటు కూటమిలో ఉన్న నాయకులు, కార్యకర్తల్లో ఉత్కంఠ మరింత పెరిగిపోయింది...ఈ నేపథ్యంలో వీటన్నింటికీ తెరదించుతూ టీడీపీ హై కమాండ్ మూడో జాబితాను విడుదల చేసింది...లలితకుమారి పేరుని అధికారికంగా ప్రకటించింది.

### అసంతృప్తితో రగిలిపోతున్న గొంప కృష్ణ

కాగా లలితకుమారి పేరుని ప్రకటించిన నేపథ్యంలో టిక్కెట్ ఆశించి భంగపడిన గొంప కృష్ణతో పాటు ఆయన వర్గీయులు రగిలిపోతున్నారు..పార్టీ అధిష్టానంపై తీవ్ర అసంతృప్తి,వ్యక్తం చేస్తు న్నారు..ఈ విషయాన్ని గొంప కృష్ణ స్వయంగా వెల్లడించారు. పార్టీ తనకు అన్యాయం చేసిందంటూ ఆయన గోడు వెళ్ళబోసుకున్నారు..కాగా పార్టీ అధిష్టానం టిక్కెట్ ఇవ్వలేదు కాబట్టి స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో దిగాలని గొంప కృష్ణ వర్గీయులు ఆయనపై వత్తిడి తీసుకొస్తున్నారు..మరి ముమ్ముందు ఆయన ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో,పార్టీ అధిష్టానం ఆయన్ని ఏ విధంగా బుజ్జగిస్తుందో వేచి చూడాలి..!

# ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై కేసులు నమోదు

విజయనగరం మార్చి 22 ప్రభాతవార్త ప్రతినిధి

ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై నేటి వరకు 12 కేసులు నమోదైనట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. ఎన్నికల సంఘం సూచన్ల మేరకు ఎన్నికల నియామావళి ఉల్లంఘనపై కేసులు నమోదు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. జిల్లాలో శుక్రవారం వరకు 12 ఉల్లంఘన కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.ఎస్.కోట నియోజకవర్గంలో మూడు కేసులు,రాజాం నియోజక వర్గంలో రెండు కేసులు, నెల్లిమర్ల నియోజకవర్గంలో రెండు కేసులు,చీపురుపల్లి నియోజకవర్గంలో ఒకటి, బొబ్బిలి నియోజక వర్గంలో ఒకటి, విజయనగరం నియోజకవర్గంలో మూడు కేసులు నమోదు చేసినట్లు వివరించారు. అనుమతి లేకుండా ప్రచారం, ఓటర్లను ప్రలోభపెట్టేలా వస్తు పంపిణీలు, మద్యం బాటిళ్ల అక్రమ నిల్వలు, కొత్తగా పనులు ప్రారంభించినందుకు గరివిడి, ఎస్.కోట మండలాల్లో కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

### ఐదురుగు వలంటీర్లు తొలగింపు

ఎన్నికలు కోడ్ ఉల్లంఘించి, రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో పాల్గొన్నందుకు ఐదుగురు వలంటీర్లపై వేటు పడింది. రాజకీయ పార్టీల సమావేశంలో పాల్గొన్న గరివిడి మండలం చుక్కవలసకు చెందిన దబ్బాక వెంకటలక్ష్మి, పార్టీ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న విజయనరానికి చెందిన గురజాపు చంద్రశేఖర్, గంగి మురళి, కుప్ప గురుమూర్తి, బసవరాజును విధుల నుంచి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు.

# గోవాలో ఎన్టీఆర్ 'దేవర' పార్ట్-1

యంగ్ టైగర్ ఎన్టీఆర్, కొరటాల శివ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీబడ్జెట్ పాన్ ఇండియా మూవీ దేవర పార్ట్ 1. బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. బాలీవుడ్ స్టార్‌సైఫ్ అలీఖాన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆగస్టు 10న ఈచిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. గాజాగా దేవర మేకర్స్ సినిమా నుంచి వర్కింగ్ స్టిల్‌ను విడుదల చేశారు.. ఇందులో ఎన్టీఆర్‌తోపాటు దర్శకుడు కొరటాల శివ, రాజు సుందరం, మాస్టర్ సరికొత్త లుక్‌లో కన్పిస్తున్నారు.






రాజుసుందరం కొరియోగ్రఫీ అందించారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ నిర్మిస్తున్నారు. అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.

# 'ది గోట్ లైఫ్' ప్రీరిలీజ్ ఈవెంట్

మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన ది గోట్ లైఫ్.. ఈనెల 28న పాన్‌ఇండియా స్థాయిలోమలయాళంతోపాటు హిందీ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో విడుదల కానుంది.. ఈసినిమాను టెన్యామిన్ రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా బ్లెస్సీ రూపొందించారు. విజువల్ రొమాన్స్ బ్యానర్ ఈసినిమాను మాలయాళ పరిశ్రమలో భారీ బడ్జెట్‌తో నిర్మించింది..




మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ది గోట్ లైఫ్ సినిమాను తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ చేస్తోంది.. తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. హీరో పృథ్వీరాజ్ సుకుమారన్, డైరెక్టర్ బ్లెస్సీ, హాలీవుడ్ నటుడు జిమ్మీ జీన్ లూయిస్, మైత్రీ నుంచి నిర్మాత వై.రవిశంకర్, శశి పాల్గొన్నారు.

# 'నీ దారే నీ కథ' టీజర్ లాంచ్

జెవి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వంశీ జొన్నలగడ్డ నిర్మాతగా, దర్శకుడిగా వ్యవహరిస్తూ తేజేష్ వీర, శైలజ సహనిర్మాతలుగా ప్రియతమ్ అంజన, విజయ్, అనంత్ వేబ్ ముఖ్యపాత్రల్లో నటించిన చిత్రం నీ దారే నీ కథ .. టీజర్ లాంచ్ ఈవెంట్‌ను తెలుగు ఫిలిం జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సీనియర్‌జర్నలిస్టు ప్రభు, క్రిటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్ కొండేటి చేతులమీదుగా ఘనంగా జరిగింది.. మొత్తం కొత్త టీంతోన ఈ ఈవెంట్‌ను నిర్వహించారు. మ్యూజిక్ బ్యాక్‌డ్రాప్‌తోమొత్తం కొత్తవాళ్లతో ఈసినిమా యువతను ఆకట్టుకునేలా ఉంటుంది.. నిర్మాత




తేజేష్ మాట్లాడుతూ, ఎలాంటి బ్యాగ్రౌండ్ లేకుండా కొత్తవాళ్లం అందరూ కొత్త టీంతోనే ఈసినిమాను నిర్మిస్తున్నామని తెలిపారు. ఇది మా మొదటి సినిమా అయినా ఎక్కడా కాంప్రమైజ్ అవ్వకుండా చాలా కొత్తగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారని తెలిపారు.. నిరానమత శైలజ జొన్నలగడ్డ మాట్లాడుతూ, సినిమా మీద ఉన్న ప్యాషన్‌తో ఈసినిమాను నిర్మించామని తెలిపారు. మంచి టీం దొరికిందని తెలిపారు. కార్యక్రమంలో నిర్మాత, దర్శకుడు వంశీ మాట్లాడుతూ, మ్యూజిక్ ఒక మంచి ఫీల్‌అందిస్తుందని తెలిపారు.



న్యూ ఫోటో లుక్: ప్రగ్యాజైస్వాల్

# రావు రమేష్ 'మారుతీనగర్ సుబ్రమ్మాణ్యం' సాంగ్

రావు రమష్ హీరోగా, టైటిల్‌రోల్ పోషించినచిత్రం మారుతీ నగర్ సుబ్రమ్మాణ్యం.. లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించారు.. రావు రమేష్ సరసన ఇంద్రజ నటించారు.. అంకిత్ కొయ్య, రమ్య పసుపులేటి, హర్షవర్ధన్ నటించారు.. పీబిఆర్ సినిమాస్, లోకమాత్రమే సినిమాటిక్స్ సంస్థలపై



ఈసినిమా రూపొందుతోంది. బుజ్జిరాయుడు పెంట్యాల, మోహన్ కార్యనిర్మాతలు. ఇటీవల విడుదల చేసినఫస్ట్‌లుక్‌కుమంచి స్పందన వచ్చింది. ఇప్పటి వరకు సినిమా చరిత్రలో ఎవరూ చేయని విధంగా ప్రేక్షకుల చేత క్యూఆర్‌కోడ్ స్కాన్ చేయించి ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. తాజాగా సినిమా టైటిల్ సాంగ్ విడుదల చేశారు. అనంతరం మేకర్స్ మాట్లాడారు.. లుంగీలో రావు రమేష్‌గారి లుక్‌బాగుందని ఎంతో మంది సందేశాలు పంపిస్తున్నారని అన్నారు. ఆయన్ని చూస్తే నేటివ్ ఫీలింగ్ వచ్చిందన్నారు. సినిమా సైతం అలాగే ఉంటుందని చెప్పారు.

# జీవితాలను మార్చే 'ఈ రోజుల్లో'

తాజాగా కన్నడ ఫిల్మ్ ఇండస్ట్రీలో సంచలన విజయం సాధించిన చిత్రం ఈ రోజుల్లో. గుడ్ సినిమా గ్రూప్‌బ్యానర్‌పై క్రియేటివ్ దర్శకుడుమారుతి దర్శకత్వంలో వచ్చిన సినిమా ఈ రోజుల్లో.. శ్రీనివాస్, రేష్మ ముఖ్యపాత్రల్లో నటించారు. ఈసినిమాకుజేబీ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 23న



విడుదల కానుంది.. ఈనేపథ్యంలో యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. కేవలం 50లక్షలతో చేసిన ఈసినిమా అప్పట్లో సంచలన విజయం సాధించిందని తెలిపారు.

# 'టిల్లుస్క్వేర్' రిలీజ్ డేట్

సిద్ధు జొన్నలగడ్డ హీరోగా తాజాగా టిల్లు స్క్వేర్ అనే చిత్రంలో నటిస్తున్నారు. డీజే టిల్లుకు స్వీక్వెల్‌గా రాబోతోంది.. ఈచిత్రం కోసం అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ప్రకటనతోనే ఈ సీక్వెల్‌పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. రాధిక, టికెట కొనకుండా, ఓ మై లిల్లీ పాటలతో పాటు ఇతర ప్రచార చిత్రలు విడుదలై సినిమాపై అంచనాలు పెంచేశాయి.. తాజాగా ఈచిత్రం సెన్సార్ కార్యక్రమాలు ముగించుకుంది.. ఆత్యంత వినోదభరితంగా ఉండే చిత్రాన్ని అందించటానికి చిత్ర యూనిట్ చేసిన ప్రయత్నాన్ని మెచ్చుకున్నారు. ఈచిత్రాన్ని వారు ఎంతగానోఆస్వాదించారు. ముఖ్యంగా టిల్లు పాత్ర అతను పలికే సంభాషణలు వారిని ఎంతగానో అలరించాయి.. సెన్సార్



బోర్డు ఈచిత్రానికి యుబైఎ సర్టిఫికెట్ అందించింది.. ఈచిత్రం డీజే టిల్లును మించిన విజయాన్ని సాధిస్తుందని మేకర్స్ తెలిపారు. ఈసినిమాను అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటించింది. ఆమె తనకెరీర్‌లోతొలిసారి లిల్లీ అనే బోల్డ్ క్యారెక్టర్‌ను పోషించింది.. ఇప్పటికే ఆమె పాత్రకి సంబంధించిన ప్రచార చిత్రాలు విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సిద్ధు జొన్నలగడ్డ ఈచిత్రానికి కథనం, సంభాషనలు అందించగా మల్లిక్‌రామ్ దర్శకత్వం వహించారు. ఈచిత్రానికి సాయి ప్రకాషన ఉమ్మడి సింగు సినిమాటోగ్రఫీ అందించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్ని నిర్మించారు. మార్చి 29న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా

# 'శ్రీరంగనీతులు' నుంచి లిరికల్ సాంగ్

సుహాస్, కార్తీక్‌రత్నం, రుహాని శర్మ విరాజ్ అశ్విన్ ముఖ్యతారలుగా రూపొందిన చిత్రం శ్రీరంగనీతులు.. ప్రవీణ్‌కుమార్ విఎస్‌ఎన్ దర్శకుడు.. రాధావి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై వెంకటేశ్వరరావు బల్మూరి నిర్మించారు. ఏప్రిల్ 12న ఈచిత్రం విడుదలకానుంది.. ఈచిత్రాన్ని ప్రముఖ పంపిణీదారుడు,నిర్మాత ధీరజ్ మొగిలినేని విడుదల చేస్తున్నారు. ఈచిత్రం నుంచి ఎక్కడ ఉండాలని.. అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు.. శ్రీమణి సాహిత్యం అందించారు..



హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందించారు.. యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న చిత్రంలో ఉండే ఆసక్తికరమైన కథ, కథనాలను ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేస్తూనే, మనసును హత్తుకునేలా ఉంటాయని తెలిసింది.. కొత్తదనంతోపాటు పూర్తికమర్షియల్ అంశాలతో రూపొందిన చిత్రమని మేకర్స్ తెలిపారు. నిర్మాత మాట్లాడుతూ,తప్పకుండా ఈచిత్రం అందరి ఆదరణ పొందుతుందనే

# వైభవంగా 'తలకోన' ప్రీరిలీజ్ ఈవెంట్

అక్షర క్రియేషన్ పతాకంపై నగేష్ నారదాసి దర్శకత్వంలో దేవర శ్రీధర్‌రెడ్డి నిర్మాతగా అప్సర రాణి ప్రధాన పాత్రలో నటించిన థ్రిల్లర్ మూవీ 'తలకోన'..ఈ చిత్రం అన్ని పనులుపూర్తిచేసుకుని మార్చి 29న విడుదల కానుంది.. ఈ సందర్భంగా యూనిట్ ఫిల్మ్ ఛాంబర్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌నునిర్వహించారు.. ప్రముఖ నిర్మాతలు రామసత్యనారాయణ, సాయి వెంకట్, డిఎస్‌రావు, ప్రముఖ హీరో రమాకాంత్, డిస్ట్రిబ్యూటలర్స్ పార్థురెడ్డి తదితరులు పాల్గొన్నారు. చిత్ర నిర్మాత శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ, మా హీరోయిన్ అప్సర రాణి ఇప్పటి వరకు చేయని వెరైటీ పాత్రలో




చేస్తారని అన్నారు.. యాటన్ నేపథ్యంలో ఉంటుందన్నారు.. కార్యక్రమంలో దర్శకుడు నరేష్ నారదాసి మాట్లాడుతూ,అప్సర రాణివి చూస్తూకశ్మీర్ యాపిల్‌లా కన్పిస్తుందని అన్నారు.. మా లాంటి చిన్న సినిమాలకు సరైన షోస్ ఇచ్చి సినిమాలను బతికించాలని అన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ అప్సర రాణి తదితరులు మాట్లాడారు.

# 'తండేల్'.. హైదరాబాద్‌లో శరవేగంగా షూటింగ్

నాగచైతన్య అక్కినేని, సాయిపల్లవి జంటగా నటిస్తున్న దేశభక్తి అంశాలతో కూడిన రస్టిక్ లవ్‌స్టోరీ తండేల్.. షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది.. చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నారు. గీతా ఆర్ట్స్ పతాకంపై బన్నీవాసు నిర్మిస్తున్నారు.. ఈచిగ్రాన్నిమెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. తండేల్ సెట్స్ నుంచి కొన్ని షూట్‌డైరీస్ ఇపుడు బయటకు వచ్చాయి. నటీనటులు, సాంకేతిక నిపుణుల మధ్య వైబ్, స్నేహపూర్వక అనుబంధాన్ని ప్రతిభింభించాయి.. ఒక ఫొటోలో చందూ మొండేటి అల్లు అరవింద్‌కు ఒక సన్నివేశం గురించి వివరిస్తుండగా, మరో ఫొటోలో బన్నీవాసు, నాగచైతన్య, చందూ మొండేటి మధ్య సరదా సంభాషణనుచూపుతోంది.. నాగచైత్య,



సాయిపల్లవి డీగ్లామరస్‌అవతార్‌లో కన్పిస్తునాననరు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తునాననరు.

==============

# మూడో జాబితాలో మరో ముగ్గురు...!.




శ్రీకాకుళం, మార్చి 22 ప్రభాతవార్త ప్రతినిధి

ఎట్టకేలకు ప్రతిష్ఠంభన తొలిగింది...మూడో జాబితాను విడుదల చేస్తూ అభ్యర్థులు ఎవరనే దానిపై నెలకొన్న సస్పెన్స్‌కు టీడీపీ తెరదించింది. శ్రీకాకుళం జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేసే అభ్యర్థులను ప్రకటిస్తూ టీడీపీ హై కమాండ్ మూడో జాబితాను విడుదల చేసింది. పలాస నియోజకవర్గం నుంచి గౌతు శిరీష, పాతపట్నం నుంచి మామిడి గోవిందరావు, శ్రీకాకుళం నియోజకవర్గం నుంచి గొండు శంకర్ పేర్లతో పాటు శ్రీకాకుళం పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థిగా కింజరాపు రామ్మోహన్ నాయుడి పేరుని అధికారికంగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో శిరీష, గోవిందరావు, శంకర్ వర్గీయుల్లో హర్షం వ్యక్తం అవుతుండగా ఆ యా నియోజకవర్గాల నుంచి అభ్యర్థిత్వాలను ఆశించిన వారి వర్గీయుల్లో తీవ్ర అసంతృప్తి, అసహనం వ్యక్తమవుతోంది...పలాస నియోజకవర్గాన్ని పొత్తులో భాగంగా ఇంకెవరికైనా కేటాయిస్తారేమోనని ఇప్పటి వరకూ టీడీపీ క్యాడర్‌లో టెన్షన్ ఉండేది...కానీ ఎట్టకేలకు శిరీష అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయడంతో ఆమె అనుయాయులు కేరింతలతో సంబరాలు చేసుకుంటున్నారు. ఇక పాతపట్నం నియోజకవర్గం నుంచి టిక్కెట్ ఆశించిన కలమట వెంకట రమణ వర్గీయులు ఆగ్రహంతో రగిలిపోతున్నారు..తమ అసంతృప్తిని, అసహనాన్ని బాహాటంగానే వ్యక్తం చేస్తున్నారు. తామంటే గిట్టని నాయకులు కావాలనే ఇదంతా చేశారనే భావనతో టిట్ ఫర్ టాట్ లాగా సదరు నేతలకు గుణపాఠం చెప్పాలని భావిస్తున్నారు..అవసరమైతే స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో దిగి తమ సత్తా ఏంటో చూపించాలని కలమట వర్గీయులు ఆయన కుటుంబంపై వత్తిడి తీసుకొస్తున్నారు..ఇక శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గంలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ఇక్కడి నుంచి అభ్యర్థిత్వం ఆశించి భంగపడిన గుండ లక్ష్మీదేవి వర్గీయులు టీడీపీ హై కమాండ్‌పై కారాలూ, మిరియాలూ నూరుతున్నారు..బహిరంగంగానే టీడీపీ అగ్ర నేతలపై తమ గుస్సా చూపిస్తున్నారు. ఒకటి రెండు అడుగులు ముందుకేసి పార్టీ అగ్ర నేతల ఫొటోలను తగులబెట్టి తమ నిరసన వ్యక్తం చేశారు...స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని గుండ కుటుంబంపై క్యాడర్ వత్తిడి తీసుకొస్తోంది...కాగా ఈ నియోజకవర్గం నుంచి అభ్యర్థిత్వం ఆశించిన గొండు శంకర్ వర్గీయుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి...కేరింతలు కొడుతూ క్యాడర్ సంబరాలు చేసుకుంటున్నారు.. అయితే గుండ లక్ష్మీదేవి వర్గీయులు అసంతృప్తితో ఉన్నారని తెలుసుకున్న గొండు శంకర్ గుండ కుటుంబాన్ని ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు..గుండ అప్పల సూర్యనారాయణ, ఆయన సతీమణి గుండ లక్ష్మీదేవి తనకు తల్లిదండ్రులతో సమానమని చెబుతూ వారి ఆశీస్సులతో శ్రీకాకుళం నియోజకవర్గంలో గెలుస్తానని గొండు శంకర్ అంటున్నారు...!.

**ఎంపీ అభ్యర్థిగా రాము....!.**

కాగా అందరూ ఊహించినట్టే శ్రీకాకుళం పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థిగా కింజరాపు రామో మ్మహన్ నాయుడి పేరుని మూడో జాబితాలో అధికారికంగా ప్రకటించారు..ఇది ఊహించిన పరిణామమే కాబట్టి రామ్మోహన్ ఇక అధికారికంగా ఎన్నికల ప్రచారం, వ్యూహ ప్రతివ్యూహాల్లో నిమగ్నమయ్యారు...!.

# పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంతగా సందర్శించిన ఏపీఎస్సీపీసిఆర్ సభ్యులు సీతారాం

ఆముదాలవలస(పొందూరు), మార్చి 22 ప్రభాతవార్త



పదో తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్న పొందూరు మండలం కింతలి, తాడివలస పరీక్ష కేంద్రాలను రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం, విద్యాశాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారులు, గ్రామ సచివాలయాల మహిళా సంరక్షణ విభాగం అధికారులు, గ్రామ సచివాలయాల మహిళా సంరక్షణ, సంక్షేమ కార్యదర్శులతో కలిసి శుక్రవారం ఆకస్మిక పర్యటన జరిపారు. విద్యార్థులు సౌకర్యవంతంగా పరీక్షలు రాస్తున్నారా? వెలుతురు, గాలి పరిపూర్ణవంతంగా అందుతున్నాయా? మంచి నీటి సౌకర్యం, ప్రాథమిక వైద్య సదుపాయాలు కల్పించారా?, పరీక్షలు రాసేందుకు సరిపడా నిష్పత్తిలో టేబుళ్లు, కుర్చీలు సమకూర్చారా? లేదా? పరీక్ష రాస్తున్న విద్యార్థులకు వడదెబ్బ వంటి అనారోగ్య పరిస్థితులు ఎదురైతే వైద్యపరంగా ఎటువంటి ముందస్తు చర్యలు చేపట్టారో అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగ విద్యార్థులెంతమంది రాస్తున్నారు? వారికి కల్పించిన ప్రత్యేక ఏర్పాట్లుపైన క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. పరీక్ష రాస్తున్న సమయంలో విద్యుత్ అంతరాయం ఏర్పడితే తిరిగి పునరుద్దరణకు విద్యాశాఖాధికారులు, విద్యుత్ శాఖాధికారుల సమన్వయంతో ఎటువంటి యుద్ధ ప్రాతిపదిక చర్యలు చేపడుతున్నారో అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమంలో భాగంగా రాష్ట్రంలో పదో తరగతి పరీక్షలు రాసే ఏ ఒక్క విద్యార్థి సదుపాయాలు లేమితో పరీక్ష కోల్పోకూడదన్న లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్‌పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పదో తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్‌శాఖ, ఆర్టీసీ, పోలీస్, విభిన్న ప్రతిభావంతులు శాఖ, విద్యాశాఖ, వైద్య ఆరోగ్యశాఖాధికారులతో సమీక్ష సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి వారిని సమాయత్తపర్చినట్లు చెప్పారు. దీనిలో భాగంగానే పరీక్ష కేంద్రాలను సందర్శించి లోటుపాట్లుపై ఉన్నతాధికారులకు నివేదికలు అందజేసున్నామని అన్నారు. ఈ పర్యటనలో పొందూరు మండల విద్యాశాఖాధికారి పి.రామరాజు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిడిపిఓ ఎస్.అనురాధ, పిఏసిఎస్ మెట్ట మల్లేశ్వరరావు, పంచాయతీ సెక్రటరీలు, గ్రామ సచివాలయ మహిళా, సంక్షేమ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

ఆముదాలవలస, మార్చి 22 ప్రభాతవార్త



ఉమ్మడి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని సమన్వయ కమిటీ సమావేశంలో నాయకులన్నారు. బీజేపీ-జనసేన- తెలుగుదేశం సమన్వయకమిటీ సమావేశంలో శుక్రవారం మాట్లాడారు. రాష్ట్రంలో ఆరాచక పాలన అంతమొందించేందుకు అధినాయకులు తీసుకున్న సమిష్టి నిర్ణయానికి అంతా కట్టుబడి ఉండాలని టీడీపీ జిల్లా అధ్యక్షులు, నియోజక వర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కూన రవికుమార్ అన్నారు. వైకాపా దుష్ట పాలనకు చరమగీతం పాడి రాష్ట్ర ప్రజలకు విముక్తి కల్పిద్దామని పిలుపునిచ్చారు. బీజేపి ప్రతినిధి పేడాడ సూర్యనారాయణ మాట్లాడుతూ అధికార పార్టీ విధానాలపై ప్రజలు విసుగు చెందారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తరిమి కొట్టేందుకు ఎదురుచూస్తున్నారని అన్నారు. మనస్పర్థలు వీడి అభ్యర్థి రవికుమార్ గెలుపుకై పని చేద్దామన్నారు. జనసేన ప్రతినిధి రామ్మోహన్‌రావు మాట్లాడుతూ ఉమ్మడి మేనిఫెస్టో అమలుపై ఇంటింటా ప్రచారం చేసి మద్దతు కూడగట్టాలన్నారు. కార్యక్రమంలో జనసేన-బీజేపీ-టీడీపీ అభ్యర్థులు సమన్వయంగా వ్యవహరించి అభ్యర్థిని గెలిపించుకునేందుకు కార్యాచరణపై చర్చించారు. అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కండువాలు మార్చుకుని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమం లో పిసిని చంద్రమోహన్, ఆనేపు రామకృష్ణ, తమ్మినేని విద్యాసాగర్, చంద్రశేఖర్, అమర్నాథ్, నూకరాజు, సనపల ఢిల్లీశ్వరరావు, గొండు రఘునాథరావు, పీరుకట్ల విశ్వప్రసాద్, పైడి మురళీమోహన రావు, బొడ్డేపల్లి గౌరీపతి, చింతాడ అప్పారావు, పాత్రుని పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

# పొంచి ఉన్న ప్రమాదం... చోద్యం చూస్తున్న అధికారులు

**రహదారి మధ్యలో ఏర్పడిన రంధ్రం**

సంతబొమ్మాళి, మార్చి 22 ప్రభాతవార్త



సంతబొమ్మాళి-బోరుభద్ర రహదారిలో పాలేశ్వర స్వామి ఆలయం సమీపంలో ప్రధాన రహదారిపై పెద్దగొయ్యి ఏర్పడింది. దీంతో ఈ రహదారి వెంబడి వెళ్లే వాహనాలకు ప్రమాదం పొంచి ఉందని చెప్పక తప్పదు. నిత్యం ఈ రహదారి వెంబడి బస్సులు, లారీలు, ఆటోలు తిరుగుతుంటాయి. ఎవరైనా అదమరచి వాహనాలు నడిపితే గోతిలో పడాల్సిందే. ఇటీవల గెయిల్ ఇండియా కంపెనీ యాజమాన్యం గ్యాస్ పైప్ లైన్ కోసం కాలువలు తవ్వేశారు. ఈ పైప్‌లైన్ కోసం ప్రధాన రహదారులు, రోడ్డు తవ్వకుండా అండర్ గ్రౌండ్ డ్రిల్లింగ్ జరిపి పైపులు వేశారు. అయితే ఈ అండర్ గ్రౌండ్‌లో తప్పిన చోట రహదారి కుంగిపోయి పెద్ద గొయ్యి ఏర్పడింది. ప్రస్తుతం దీనిపై చెట్టుకొమ్మలు వేసి ప్రమాదం జరగకుండా కొంత మంది యువకులు తాత్కాలిక చర్యలు చేపట్టారు. ఇంతకుముందు ఇక్కడ రహదారి కుంగిపోయి రంధ్రం పడితే రహదారులు, భవనాలు శాఖ అధికారులు సూచనల మేరకు గెయిల్ ఇండియా కంపెనీ యాజమాన్యం కాంక్రీటుతో పూడ్చి వేశారు. మళ్లీ దానిపక్కనే రోడ్డు మధ్యలో రంధ్రం ఏర్పడింది. ఇది ఏర్పడి నెల రోజులు అవుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని విమర్శలు వినిపిస్తున్నాయి. నిత్యము భారీ వాహనాలతో నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిపై ప్రమాదం జరగకుండా ఏర్పడిన గుంతను పూడ్చి వేసే చర్యలు చేపట్టాలని వాహన చోదకులు, స్థానికులు కోరుతున్నారు.

# చీకటి పాలన పోవాలి... స్వర్ణాంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం కావాలి



నరసన్నపేట, మార్చి 22 ప్రభాతవార్త

నరసన్నపేట మండలం చేనులవలస, ఉప్పరపేట, అంబోజిపేట, నడగాం గ్రామాల్లో వైసీపీని వీడి టీడీపీలో కీలక నేతలు మరియు కుటుంబాలు చేరాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా మడపాం, ముసిడిగట్టు, లుకలాం, కొత్తపోలవలస, నడగాం, కామేశ్వరిపేట, కొబాగం పంచాయతీల పరిధిలో గల గ్రామాల్లో ఎన్నికల ప్రచారంనకు వచ్చిన ఉమ్మడి అభ్యర్థులు రామ్మోహన్‌నాయుడు, బగ్గు రమణమూర్తిలకు, ఉమ్మడి నాయకులకు గ్రామ మహిళలు, నాయకులు, కార్యకర్తలు మంగళహారతులు, పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో పర్యటించి సైకో పాలనను ఇంటికిపంపించి సైకిల్ పాలనకు ప్రజలందరూ మద్దతు తెలుపుతూ రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అనంతరం అంబోజిపేట మాజీ సర్పంచ్, నడగం గ్రామ నాయకులు గొట్టం చిన్నంనాయుడు, కొనపల రమణ, వంజల రాంబాబు, బొంగు రామకృష్ణ, కొల్ల అరుణమ్మ, రుక్కు రవి, గొట్ట రమణ, ప్రెగడ వెంకన్న, గొట్ట త్రినాధరావు, ఇంకా 50కి పైగా కుటుంబాలను పార్టీలోకి చేర్చడం జరిగింది. చేనులవలస గ్రామంలో సరిపల్లి సూర్యప్రకాష్, ఉప్పరపేట నుంచి పది కుటుంబాలు వైసీపీ పార్టీ వీడి టీడీపీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జ్ బలగ ప్రవీణ్‌కుమార్, జనసేన మండల నాయకులు రుక్కు శ్రీరామమూర్తి, యాబాజి చంద్రశేఖర్, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్‌కుమార్, మండల నాయకులు శిమ్మ చంద్రబాబు, శేఖర్, ప్రధాన కార్యదర్శి అడపా చంద్రశేఖర్, సీనియర్ నాయకులు జల్లు చంద్రమౌళి, శిమ్మ జగన్నాథం, సర్పంచ్ సూరన్ననాయుడు, రావాడ కృష్ణ, బగ్గు అప్పారావు, రాష్ట్ర జిల్లా నియోజకవర్గ ఉమ్మడి కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు ఆదేశాలతో ఉచిత వైద్య శిబిరం

కాశీబుగ్గ, మార్చి 22 ప్రభాతవార్త



హైకోర్టు ఆదేశాలు ప్రకారం ఈ నెల 23న పలాస మండలం బొడ్డపాడు గ్రామంలో జరగబోయే ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పలాస ఇన్‌చార్జ్ మెజిస్ట్రేట్ బిఎంఆర్ ప్రసన్న లత తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి జూనైద్ అహ్మద్ మౌలానా హాజరు కానున్నారని జడ్జి ప్రసన్నలత తెలిపారు. కిడ్నీ సంబంధించిన సమస్యలపై ఉచితవైద్య శిబిరంలో క్రియోటివిటీ చెక్ చేసి రోగులకు మందులు ఇవ్వనున్నారు. అనంతరం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్నారు. ఈ మెగా వైద్య ఉచిత శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షులు ఎన్.విశ్వేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ, జిఎంఎస్, ట్రజరర్ వాకాడ రవి, బి.రవికుమార్ పట్నాయక్, జి.ప్రభాకర్, కోత రజనికుమార్, ఎస్.వెంకటరమణ, సూపరింటెండెంట్ పాణిగ్రాహి, కోర్టు సిబ్బంది, పోలీసులు, మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాకరాపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార వారోత్సవాలు



సంతకవిటి, మార్చి 22 ప్రభాతవార్త

మండలంలో శుక్రవారం కాకరాపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. తల్లిదండ్రుల సమక్షంలో ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. పిల్లలకు పౌష్టికాహారం గురించి చెప్పడం జరిగింది. ఆకుకూరల్లో గుడ్లు, ఖర్జూరం, జొన్నపిండి, చోడిపిండి, జామ్, పళ్లు వాటిల్లో ఏ ఏ విటమిన్లు ఉంటాయో చెప్పడం జరిగింది. పిల్లలకు పౌష్టికాహారం ఇవ్వడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని అంగన్వాడీ టీచర్లు చెప్పారు. పౌష్టికాహారాల గురించి వివిధ టీచర్లు వివరించారు.

# కుటుంబ రాజకీయాలకు స్వస్తి చెప్పండి

**ఇండిపెండెంట్ అభ్యర్థి గాంధీ**

బూర్జ, మార్చి 22 ప్రభాతవార్త



ఇప్పటికైనా కుటుంబ రాజకీయాలకు స్వస్తి చెప్పిన నాడే ఆముదాలవలస నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆముదాలవలస నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి సువ్వారి గాంధీ అన్నారు. శుక్రవారం బూర్జ గ్రామంలో ఇంటింట ప్రచారాన్ని చేపట్టారు. ఇంటింటికి వెళ్లి రానున్న సార్వత్రిక ఎన్నికలలో తనకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మామ అల్లుళ్లను గెలిపించినంత కాలం నియోజకవర్గం అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంటుందని అన్నారు. కొత్తగా పోటీ చేస్తున్న తన లాంటి వ్యక్తులకు అవకాశం కల్పించి నియోజకవర్గ అభివృద్ధికి మద్ధతు పలకాలని ప్రజలను అభ్యర్థించారు. ప్రజల అండదండలు ఉన్నంత వరకు ప్రజా సంక్షేమం కోసం ప్రజల మధ్యనే నిరంతరం ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గాంధీ అభిమానులు అనిల్‌కుమార్, ప్రశాంత్, మోహన్ చౌదరి, ఆదినారాయణ, రవి, బగాది మోహన్, గోపాల్, జనార్ధన్, జగ్గుపల్లి మధు, తులసి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోవిందపురంలో ఆరోగ్య సురక్ష



సంతబొమ్మాళి, మార్చి 22 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం గోవిందపురం సచివాలయంలో శుక్రవారం ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ జి.ఉమాసుందరి, ఈఓపిఆర్‌డి గోపాలరావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. డాక్టర్ సుధీర్ రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎస్.ఢిల్లేశ్వరరావు, ఫార్మాసిస్ట్ సుబ్రహ్మణ్యం, ఎంఎల్‌హెచ్‌పి పార్వతి, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు వినియోగంపై అవగాహన

పాతపట్నం, మార్చి 22 ప్రభాతవార్త

పాతపట్నం మండలంలోని శోద, సీది, రంకిని గ్రామాల్లో ఓటర్లకు ఓటు వినియోగంపై అవగాహన కార్యక్రమాలు శుక్రవారం నిర్వహించారు. ఎస్‌హెచ్‌జి వంద శాతం ఓటు హక్కు వినియోగించుకోవాలని ఏపీఎం మనోరత్నం తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సీసీఎస్ శ్రీధర్, పి.ప్రభావతి, ఎస్.ప్రభావతి, అప్పలస్వామి, కృష్ణవేణి, విఓఎఎస్ సీది శారద, సోద రాజారావు, దండాసి రవి, వీఓ ప్రెసిడెంట్స్ శారదమ్మ, సుందరమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

# ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో తహశీల్దార్ సమావేశం

పాతపట్నం, మార్చి 22 ప్రభాతవార్త



నియోజకవర్గ పరిధిలో గల ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహశీల్దార్ ప్రసాదరావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు అందరూ పాటించాలన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించి చేసిన ముద్రణలు సంఖ్య వారి వివరాలను స్థానిక కార్యాలయానికి తెలియజేయాలన్నారు. ప్రతి ఒక్క ప్రింటింగ్ ప్రెస్ యజమానులు ఎన్నికల నియమావళిని అనుసరించాలని కోరారు.

# ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



పాతపట్నం, మార్చి 22 ప్రభాతవార్త

పాతపట్నంలో గల ద్వారకాపురం గ్రామం రోడ్డు ప్రక్కనే ఉన్న గుట్టపై ఆంజనేయస్వామి గుడి నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ముఖ్యఅతిథిగా సర్పంచ్ ఉమామహేశ్వరరావు హాజరై కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన గ్రామప్రజలతో చేయడం జరిగింది.

# త్రాగునీటి సరఫరాకు సాంకేతిక సమస్య

**రోజు విడిచి రోజు నీటి సరఫరా : కమిషనర్**

రాజాం, మార్చి 22 ప్రభాతవార్త

మంచినీటి సరఫరాకు సంబంధించి రేగిడిలో ఉన్న హెడ్ వర్క్ మూడు మోటార్లలో ఒక మోటారుకు సాంకేతిక లోపం తలెత్తడంతో, సరఫరా చేసి మంచినీటి సౌకర్యం కొంత జాప్యం వాటిల్లిందని కమిషనర్ జె.రామప్పలనాయుడు, ఏఈ వెంకట్ తెలిపారు. పాడైపోయిన మోటారు మరమ్మతు అయ్యేందుకు కనీసం వారం రోజులు పట్టవచ్చునని అంచనా వేస్తున్నారు. రెండు మోటార్లతో 24 గంటలు పంపింగ్ చేయడం వీలుపడదని, ఎక్కువ లోడింగ్ జరిగితే మొదటికే ముప్పు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. కావున ఉన్న రెండు మోటార్లు సహాయంతో మున్సిపాలిటీలో మంచినీటి ట్యాంకులకు వేళలు కుదించి పంపింగ్ జరుగుతుందని తెలిపారు. దీంతో రెండు రోజులు ఒకసారి అంటే రోజు తప్పించి రోజు మంచినీటి సరఫరా అవుతుందని తెలిపారు. కావున ఈ జాప్యానికి స్థానికులు సహకరించాలని కోరారు.

శ్రీకాకుళం వార్త



# క్రోమా వేసవి క్యాంపెయిన్ ప్రారంభం

గార, మార్చి 22 ప్రభాతవార్త

క్రోమా తమ వేసవి ప్రచారాన్ని మే 2024 వరకు ప్రకటించింది. వేసవి ప్రారంభంతో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను ఎదుర్కోవడానికి కస్టమర్‌లు తమ ఇళ్లను సిద్ధం చేసుకునేందుకు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న వేళ ఎదురులేని డీల్స్ మరియు చెల్లింపు సౌలభ్యంతో తాజా గాడ్జట్‌లతో సమ్మర్ సేల్ సరైన అవకాశాన్ని అందిస్తోంది. వినియోగదారులు 1.5 టన్ స్ప్లిట్ ఏసీలను కేవలం 1,500 నుంచి స్టోర్‌లు, క్రోమా డాట్‌కామ్‌లో కొనగొలరు. కస్టమర్లు ఏదైనా ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకుని వచ్చి కొత్త ఏసీని ఇంటికి తీసుకెళ్లవచ్చు. 250కి పైగా ఎయిర్ కండిషనర్లు, 300కి పైగా రిఫ్రిజిరేటర్లు, రూమ్ కూలర్లు, ఫ్యాన్‌లతో ఆకర్షణీయమైన ఎక్స్ఛేంజ్ మరియు అప్‌గ్రేడ్ ఎంపికలు క్యాష్‌బ్యాక్ ఆఫర్లు మరియు 24 నెలల వరకు ఫ్లెక్సిబుల్ ఈఎంఐ ప్లాన్‌లతో రూ.45వేలు వరకు ప్రయోజనాలు పొందండి.

# ప్రచారాలకు అనుమతులు తప్పనిసరి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సమూన్ వెల్లడి**

శ్రీకాకుళం, మార్చి 22 ప్రభాతవార్త



జిల్లాలోని ఆయా నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న వివిధ రాజకీయ పార్టీల ప్రచారాలకు అనుమతులు తప్పనిసరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ శుక్రవారం వెల్లడించారు. నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న సమావేశాలకు, లౌడ్‌స్పీకర్లుకు అనుమతులు తప్పనిసరిగా ఉండాలన్నారు. తాత్కాలికంగా పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసినా, ప్రచారాలకు వినియోగించే వాహనాలకు, వీధుల్లో నిర్వహించే సమావేశాలకు లౌడ్ స్పీకర్లు, సభా వేదిక, బారికేడ్లు ఏర్పాటు చేసినా, అంతర్ జిల్లాల్లో తిరిగే వాహనాలు, ఇంటింటా ప్రచారానికి, ర్యాలీలకు అనుమతులు తీసుకోవాలని చెప్పారు. అభ్యర్థులు ఒక వాహనానికి నియోజకవర్గంలో తిరగడానికి తీసుకున్న అనుమతి ఆ నియోజకవర్గంలో తిరగడానికి మాత్రమే ఆ వాహనాన్ని వినియోగించాలన్నారు. లౌడ్ స్పీకర్స్‌తో ఉన వాహనాలకు, కరపత్రాలు పంపిణీకి, బేనర్లు, పార్టీజెండాలు పెట్టేందుకు, పోస్టర్లు హోర్డింగ్‌లు ఏర్పాటు చేయాలన్నా అనుమతులు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. ఆన్‌లైన్‌లో అనుమతులు కావాలంటే 48 గంటలు ముందు సువిద యాప్‌లో గాని, ఆఫ్‌లైన్‌లో సంబంధిత రిటర్నింగ్ అధికారికి ధరఖాస్తు చేసి 24 గంటల్లో అనుమతి పొందవచ్చున్నారు. ఆయా రాజకీయ పార్టీలు గమనించి పార్టీకి సంబంధించిన ఏ కార్యక్రమంకైనా అనుమతులు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు.

# సీజర్స్ మేనేజ్‌మెంట్ సిస్టం వినియోగాన్ని విస్తృత పర్చండి

**రాష్ట్రష ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా**

శ్రీకాకుళం, మార్చి 22 ప్రభాతవార్త

సీజర్స్ అంశంపై సిఎస్, డిజిపిలతో భారత ఎన్నికల సంఘం అధికారులు ఏప్రిల్ 3వతేదీన సమీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో ఎలక్ట్రానిక్ సీజర్స్, మేనేజ్‌మెంట్ సిస్టం వినియోగాన్ని విస్తృతస్థాయిలో మెరుగుపర్చాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజర్స్ అంశంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలను అప్రమత్తం చేయాలని జిల్లా పరిధిల్లోనే కాకుండా సరిహద్దు ప్రాంతాల్లో కూడా నిఘాను పటిష్ట పర్చాలన్నారు. ప్రతి సరిహద్దు చెక్‌పోస్టు వద్ద కనీసం ఒక కెమెరాతో స్టాటిక్ సర్వలెన్స్ టీంను ఉంచాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే మీడియా ప్రతినిధులతో పాటు ఆయా శాఖల ఉద్యోగులకు వారి విజ్ఞప్తి మేరకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుంచి ప్రతిరోజూ తొమ్మిది నివేదికలను భారత ఎన్నికల సంఘానికి పంపాల్సి ఉందని, ఈ నివేదికలు పంపే విషయంలో ఏ మాత్రం అలక్ష్యం వహించకుండా సకాలంలో నివేదికలను అందజేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుంచి జిల్లా నుంచి కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్‌కమార్, సహాయ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, ఆర్డీఓ సి.హెచ్.రంగయ్య, డిఆర్‌డిఏ పీడీ కిరణ్‌కుమార్, ఐసిడిఎస్ పీడీ బి.శాంతిశ్రీ, జిఎస్‌టి అసిస్టెంట్ కమిషనర్ రాణి మోహన్, సిపిఓ ప్రసన్నలక్ష్మి, లీడ్ బ్యాంక్ మేనేజర్ సూర్యకిరణ్, టీటీసీ చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా ఆడిట్ అధికారి సుల్తానా, సెబ్ అధికారి తిరుపతి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుబ్బారావు, ఔషద నియంత్రణ శాఖ ఏడి చంద్రరావు, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి వాసుదేవరావు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.చెన్నకేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సీపీ ప్రభుత్వం హయాంలో గ్రామాలు అభివృద్ధి



ఇచ్ఛాపురం, మార్చి 22 ప్రభాతవార్త

వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో గ్రామాలు అభివృద్ధి చెందాయని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలం ధర్మపురం, కొఠారి గ్రామాల్లో పర్యటించారు. ప్రభుత్వ అభివృద్ధి గురించి వివరించారు. పథకాల లబ్ధి గురించి వివరించారు. మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ ఛైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, చిట్టిబాబు, నూకయ్య, మోహనరావు, మనోజ్, రుక్మిణి, ధనలక్ష్మి, శారద, తదితరులు పాల్గొన్నారు.


# రికార్డుస్థాయిలో వీధి, బజారుగుత్త ఆశీలు వేలంపాట

ఇచ్ఛాపురం, మార్చి 22 ప్రభాతవార్త

గత రెండుసార్లు రద్దు చేసిన మున్సిపల్ వీధి, బజారుగుత్త ఆశీలు వేలంపాటలు రికార్డుస్థాయి పలికాయి. గత నెల 21న వేలం పాటలు నిర్వహించగా 23లక్షల ఒక వెయ్యి రూపాయలకు పాట పాడడంతో సుమారు 6 లక్షల రూపాయల ఆదాయం తగ్గుతుందని భావించి కౌన్సిల్ రద్దు చేసింది. మార్చి 12న మరోమారు వేలంపాటలు నిర్వహించగా స్వల్పంగా పెరిగి 23లక్షల 15వేలకు పాట రాగా ఇంత స్వల్ప మొత్తంలో పెరగడంపై మరోమారు కౌన్సిల్ రద్దు చేసింది. దీంతో షీల్డ్ టెండర్లను పిలవగా దాట్ల నూకమ్మ 30లక్షల 50వేల 555 రూపాయలకు దక్కించుకున్నారు. ఇది గత ఆర్థిక సంవత్సరం కంటే లక్షా 60వేల 555 రూపాయలు అధికం కావడం విశేషం. గతంలో రెండుసార్లు పాటలు దక్కించుకున్న వారు కూడా షీల్డ్ టెండర్లులో 29లక్షల రూపాయలకు కోడ్ చేయడం విశేషం. అలాగే కమేళా పాటను కూడా తిప్పన రమణారెడ్డి 2లక్షల 707 రూపాయలకు దక్కించుకున్నారు. ఇది కూడా గతం కంటే 45వేల 207 రూపాయలు అధికంగా ఆదాయం రావడం విశేషం. గతంలో స్వేచ్ఛావతి సంబరాలు దృష్ట్యా ఆదాయం వచ్చిందని ఈ ఏడాది నష్టం వస్తుందని రెండుసార్లు పాటలు దక్కించుకున్నవారు సైతం ఇంత మొత్తానికి ఎలా కోడ్ చేసారో ఇప్పుడు మరి నష్టం రాదా అంటూ విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

# పాతపట్నం తెలుగుదేశంలో రాజీనామాలు పర్వం

మెళియాపుట్టి, మార్చి 22 ప్రభాతవార్త



తెలుగుదేశం మెళియా పుట్టి మండల అధ్యక్షుడు భాస్కర్ గౌడ్‌తో సహ పలువురు తెలుగుదేశం పార్టీ సభ్యత్వానికి వివిధ హోదాల్లో ఉండే పార్టీ పదవులకు సామూహికంగా రాజీనామా చేశారని తెలిపారు. పార్టీ కష్టకాలంలో పార్టీని ముందుండి నడిపించిన కలమట వెంకటరమణకి కాకుండా వేరే వాళ్లకు టికెట్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధినాయకత్వం మనసు మార్చుకుని కలమట వెంకటరమణమూర్తికి పాతపట్నం టికెట్ ఇవ్వాలని కోరారు. అప్పటి వరకు వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని తెలిపారు. దీంతో పాటు మండల ప్రధాన కార్యదర్శి ఉర్లను వసంతం, జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ సిలారు మండల తెలుగు యువత అధ్యక్షులు బసవ పరమేశ్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు పడాల శ్రీను, మండల రైతు సంఘం అధ్యక్షులు సిరిపురం వెంకటరావు, క్లస్టర్ ఇన్‌చార్జ్ మాలతి శ్రీధర్, వివిధ హోదాల్లో ఉన్న సభ్యులు తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేశారు.

# ఐపిఎల్‌కు వీళ్లు చాలా స్పెషల్



## అందరి కళ్లు వారిపైనే

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** మండు వేసవిలో కోట్ల మంది క్రికెట్ అభిమానులను ఉత్కంఠభరితంతంగా, అలరించే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024, సీజన్ 17 హై టెన్షన్ జట్ల మధ్య ప్రారంభం అయింది. ముఖ్యంగా ఐపీఎల్ అంటే దుమ్ము రేపుతూ చెలరేగిపోయే ఇండియన్ క్రికెటర్లు ఈ సారి ఎలాంటి ఆటతీరు కనపరుస్తారో అని కోట్ల కళ్లు ఎదురు చూస్తు న్నాయి. ఈ నేపథ్యంలోనే ఐపీఎల్ 17వ సీజన్‌లో ఇండియన్ టీమ్‌లో ప్రధానంగా కొందరు ఆటగాళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టారు. అటువంటి ఆటగాళ్ల గురించి తెలుసుకుంటే ఐపీఎల్‌లో అందరి చూపు మహేంద్రసింగ్ ధోనీ మీద ఉంటాయి. ఈ లెజెండ్‌కి ఇదే చివరి ఐపీఎల్ అన్న అనుమానలకు తోడుగా, చాలా కూల్‌గా తన కెప్టెన్సీ వదిలేసి మరింత షాక్‌కు గురి చేశాడు. ఇక అంతర్జాతీయ క్రికెట్‌లో ధోనీని చూడలేమన్న భావనలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అభిమానులు ఉన్నారు. ముఖ్యంగా ఇండియా ఫ్యాన్స్ ధోనీ కోసమే ఈ సారి చెన్నై మ్యాచ్‌లు చూస్తారనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇక ముంబయ్ ఇండియన్స్ ఆటగాడు, టీం ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మపైనే అభిమానులు ఎంతో ఆశలు పెట్టుకున్నారు. రికార్డు స్థాయిలో తమ జట్టుకు 5 టైటిళ్లు అందించిన రోహిత్‌ను కాదని ముంబై ఇండియన్స్ యాజమాన్యం ఈ సారి హార్థిక్ పాండ్యాని కెప్టెన్‌ను చేశారు. రోహిత్ శర్మను కెప్టెన్సీ నుండి పక్కన పెట్టడంతో నెట్టింట్లో మీమ్స్ బాగా వైరల్ అయ్యాయి. కానీ ప్రాక్టీస్‌లో అందరితో కలిసి పాల్గొనడం, ప్రధానంగా హార్థిక్‌తో మామూలుగానే ఉండటంతో రోహిత్ మీద కెప్టెన్సీ తొలగింపు ప్రభావం ఏమీ లేదని అభిమానులు నమ్ముతున్నారు. కానీ మ్యాచ్‌లు జరిగే కొద్దీ రోహిత్ శర్మ వ్యవహారం ఎలా ఉంటుందనేది మాత్రం. ఆసక్తికర అంశంగా తయారయింది. మరోపక్క టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ టన్నుల కొద్దీ పరుగులు తీసిన రికార్డు ఉన్నా చాంపియన్‌గా నిలవలేదనే లోటు బెంగుళూరు ఆటగాళ్లతో పాటు, అభిమానులను కలవరపరుస్తోంది. దీంతో ఈ సారి ఎలాగైనా కప్ కొడతాం, అందుకు ఏం చేయాలో అంతా చేస్తాం అన్న విరాట్ మాటలతో, అలాగే బెంగుళూరు అమ్మాయిలు విమెన్ టైటిల్ సాధించడంతో మరి మెన్స్ క్రికెట్ టీం ఏం చేస్తుందో అన్న చర్చ ఊపందుకుంది. ఈ పరిస్థితుల్లో రాయల్ చాలెంజర్స్ ఈ సారి మరింత కసిగా కప్ వేటలో బరిలోకి దిగనుందనేది అర్థమవుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకునే అభిమానుల కళ్లు విరాట్‌తో పాటు, రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు మీద ఉంటాయనడంలో ఎటువంటి సందేహం లేదు. కాగా గత ఏడాది రోడ్డు ప్రమాదంలో గాయపడి కోరుకుని ఈ ఐపీఎల్‌కి అందుబాటులోకి వచ్చిన రిషబ్ పంత్ ఈ సారి ఎట్రాక్షన్ ప్లేయర్‌గా ఉన్నాడు. వికెట్ కీపర్‌గా తన ప్రదర్శన ఎలా ఉండబోతోందన్న ఆసక్తి కలుగుతోంది. దాదాపు 15 నెలలు క్రికెట్‌కు దూరంగా ఉన్న రిషబ్ ప్రాక్టీస్‌లో ఫిట్‌గానే కనిపించాడు.

అలాగే ముంబై పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా మళ్లీ లీగ్‌లో కనపించనున్నాడు. ఇప్పటికే ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌లో దుమ్ము రేపే ప్రదర్శన ఇచ్చిన ఈ రేసుగుర్రం ఈసారి ముంబయ్‌కి బలం అవ్వను న్నాడు. ఇక కోల్‌కతా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, గాయంతో గతంలో లీగ్ మధ్యలో దూరమైన కేఎల్ రాహుల్ ఈ సారి అందుబాటులోకి రావడంతో అందరి కళ్లూ అతనిమీదే ఉన్నాయి. వీరితో పాటు అందరి చూపు ముఖ్యంగా టీమిండియా సెలెక్టర్ల చూపు ఉన్న ఆటగాళ్లు జితేశ్ శర్మ, సంజు శాంసన్‌లు ఉన్నారు. టీ-20 ప్రపంచ కప్‌నకు రిషబ్ పంత్ పూర్తి ఫిట్‌నెస్ సాధించని పక్షంలో పంజాబ్ కింగ్స్‌కు ఆడుతున్న జితేశ్ శర్మ, రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజు శాంసన్ టీమిండియా వికెట్ కీపర్ల జాబితాలోముందు వరుసలో ఉంటారు. ఇప్పటికే పంత్ గైర్హాజరీలో కొన్ని మ్యాచ్‌లు ఆడిన జితేశ్, సంజూ ఈ ఐపీఎల్ ప్రదర్శనని బట్టి టీమిండియా ప్రపంచ కప్ విమాన మెక్కే ఆటగాళ్లలో ముందుంటారు.



### టీమిండియాలో వికెట్‌కీపర్ కోసం

# ఆరుగురు పోటీ

## ఐపిఎల్‌లో చూపిన ప్రతిభతోనే వరల్డ్ కప్‌కు ఎంపిక

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** క్రికెట్ లవర్స్ ఎంతగానే ఎదురు చూస్తున్న అంతర్జా తీయ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024 సీజన్ 17 ప్రారంభమైంది. ఈ టోర్నీ క్రికెట్ అభిమాను లకు పూర్తి స్థాయిలో ఎంటర్‌టైన్మెంట్ అందించ నుంది. అయితే దీని తర్వాత కూడా ఫ్యాన్స్‌కు కిక్కిచ్చే టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి. జూన్‌లో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) టీ20 ప్రపంచ కప్ ప్రారంభం నుంది. అయితే అంతర్జాతీయ ప్రీమియర్ లీగ్‌లో చూపిన ప్రతిభ ఆధారంగానే భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) టీ20 వరల్డ్ కప్‌కు ప్లేయర్లను ఎంపిక చేయనుంది. అయితే వికెట్ కీపర్‌గా ఎవరికి అవకాశం వస్తుందనేది ఆసక్తికరంగా మారింది. దీనికిగాను ఆరుగురు ప్లేయర్లు పోటీ పడుతు న్నారు. వీరిలో రిషబ్ పంత్, ఇషాన్ కిషన్, జితేష్ శర్మ, కేఎల్ రాహుల్, ధృవ్ జురెల్, సంజూ శాంసన్‌లు ఈ స్థానం కోసం పోటీపడు తున్నారు. భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు టీమిం డియా బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో స్ట్రాంగ్ ప్లేయర్లను ఎంపిక చేస్తుంది. కానీ వికెట్ కీపర్ స్లాట్ ఫిల్ చేయడమే కష్టంగా మారుతుంది. మే 2వ తేదీతో టీ 20 వరల్డ్‌కప్ సెలక్షన్ పూర్తవు తుంది. అయితే సెలక్టర్ల దృష్టిలో పడాలంటే వికెట్ కీపర్ బ్యాటర్లు అంతర్జాతీయ ప్రీమియర్ లీగ్-2024లో అద్భుతమైన కీపింగ్ స్కిల్స్‌ను ప్రదర్శించాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో ఈ ఒక్క అవకాశం వీరిలో ఎరికి దక్కుతుందనేది ఆసక్తికరంగా మారింది. కాగా రిషబ్ పంత్ బెస్ట్ వికెట్ కీపర్ అని చెప్పుకోవచ్చు. యాక్సిడెంట్ తర్వాత కొన్ని నెలుగా క్రికెట్‌కు దూరమైన ఈ టాలెంటెడ్ ప్లేయర్ ఐపీఎల్‌తో రీ ఎంట్రీ ఇస్తున్నాడు. ఇప్పటికే ఢిల్లీ కెప్టెన్ కమ్ కీపర్‌గా బాధ్యతలు చేపట్టాడు. లీగ్‌లో పంత్ ఆట తీరును బట్టి అతన్ని టీ 20 వరల్డ్ కప్‌కు ఎంపిక చేసే అవకాశం ఉంది. సెల్కర్లు వికెట్ కీపర్ స్థానం కోసం మరికొంత మందిని కూడా పరిశీలిస్తు న్నారు. వారిలో జితేష్‌శర్మ ఒకరు. ఈ ప్లేయర్‌కు ఇటీవల టీ 20 ఇంటర్నేషనల్స్ ఆడిన అనుభవం ఉంది. సంజు శాంసన్, ధృవ్ జురెల్ కూడా ఈ స్థానం కోసం పోటీ పడుతున్నారు. కానీ వారిని తీసుకుంటారా లేదా అనే దానిపై అనిశ్చితి నెల కొంది. వీరిద్దరిలో వరల్డ్ కప్ మ్యాచ్‌ల్లో ఎవరు ఆడాలనేది రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజు శాంసన్ నిర్ణయిస్తాడు. అదే జట్టులో వికెట్ కీపర్ ధృవ్ జురెల్‌కూడా ఉన్నాడు. జురెల్ ఎంత వరకూ వికెట్ కీపర్‌గా ఆడతాడనే సందేహం ఉంది. ఎందుకంటే ఈ టీమ్‌లో శాంసన్ వికెట్ కీపర్‌గా వ్యవహరిస్తాడు.

ఫలితంగా అంతర్జాతీయ ప్రీమియర్ లీగ్ సమయంలో జురెల్ వికెట్, కీపింగ్ స్కిల్స్ చూపించే అవకాశం రాకపోవచ్చు. మరో పోటీదారుడు కెఎల్ రాహుల్ గాయం నుండి పూర్తిగా కోలుకోవాల్సిన అవసరం ఉంది. అతడు ఐపీఎల్ ఆడేందుకు ఫిట్‌గా ఉన్నా, కీపింగ్ చేయవద్దని వైద్యులు సూచించడంతో తన ప్రయ త్నాలు ఎంత వరకూ నెరవేరతాయనేది సందిగ్ధమే అవుతుంది. డీల్ ఆర్డర్ ఆప్షన్లు టీ20 వరల్డ్ కప్‌కు మిడిల్‌ఆర్డర్ సెలక్షన్ కూడా మేనేజ్‌మెం ట్‌కు సవాలుగానే ఉంది. టాప్ ఆర్డర్‌లో రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, శుభమన్ గిల్ ఆడవచ్చు. వికెట్ కీపర్‌కూడా బలమైన మిడిల్ లేదా లోయర్ మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ అయిఉండాలి. ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్‌ను ప్రపంచ కప్‌కు సెలక్ట్ చేసే అవకాశాలు బహు అరుదుగా ఉన్నాయి. ఎందుకంటే భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డులో యాక్టివ్‌గా ఉండే ఆటగాళ్లకే ప్రాధాన్యతన ఉంటుంది.

### ఒలింపిక్స్ ప్రారంభ వేడుకల్లో

## రష్యా అథ్లెట్లపై నిషేధం



**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** పారిస్‌లో త్వరలో ప్రారంభం కాబోతున్న ఒలింపిక్స్ ఆరంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనకుండా అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐవోసీ) రష్యాతో పాటు, బెలారస్ అథ్లెట్లపై నిషేధం విధించింది. జూలై 26వ తేదీన జరిగే ఈ ప్రారంభ వేడుకల్లో అథ్లెట్ల పరేడ్‌ను గతానికి భిన్నంగా స్టేడియంలో కాకుండా సీన్ నదిలో నిర్వహించనున్నారు. వేలాది మంది అథ్లెట్లు ఐఫిల్ టవర్ దిశగా పడవలపై వెళ్తూ పరేడ్ చేయనున్నారు అయితే విశ్వక్రీడల్లో తటస్థ అథ్లెట్లుగా పొల్గొంటున్న రష్యా, బెలారస్ ప్లేయర్లను వీక్షకులుగా మాత్రమే అనుమతిస్తామని అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ స్పష్టం చేసింది. ఈ వేడుకల్లో ఆ రెండు దేశాల క్రీడాకారులను భాగస్వాములం చేయబోమని వెల్లడించింది. ఉక్రెయిన్‌పై యుద్ధం కారణంగా ఈ రెండు దేశాలపై అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ నిషేధం విధించినట్లు తెలిపింది. ఇక సస్పెండ్ చేసిన అంతర్జాతీయ బాక్సింగ్ సంఘం (ఐబీఏ)తో రష్యా, బెలారస్ దేశాల జాతీయ సమాఖ్యలు సంబంధాలు తెంచుకోవాలని అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ సూచించింది.



### బ్యాడ్మింటన్ టోర్నీలో రెండో రౌండ్‌లో

## సింధు ఓటమి

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** స్విస్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ క్రీడాకారిణి పివీ సింధు రెండో రౌండ్‌లోనే నిష్క్రమించింది. ఉమెన్స్ సింగిల్స్ రెండో రౌండ్‌లో సింధు 21-16, 19-21, 16-21 తేడాతో జపాన్ షట్లర్ టోమోకా మియాజాకి చేతిలో పరాజయం పాలైంది. హోరా హోరీగా సాగిన ఈ మ్యాచ్‌లో పోరాడి ఓడింది. తొలి గేమ్‌ను నెగ్గి శుభారంభం చేసిన ఆమె చివరి రెండు గేమ్‌లను కోల్పోయింది.

నిర్ణయాత్మక మూడో గేమ్‌లో ప్రత్యర్థిని నిలువరించలేకపోయిన సింధు మ్యాచ్‌ను జపాన్ క్రీడాకారిణికి సమర్పించింది. మరోవైపు పురుషుల సింగిల్స్‌లో భారత యువ షట్లర్ ప్రియాన్ష్ రజావత్ క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లాడు. రెండో రౌండ్‌లో ప్రియాన్ష్ 21-14, 21-13 తేడాతో చైనా ఆటగాడు లీ లాంక్సీని చిత్తు చేశాడు. మరో షట్లర్ కిరణ్ జార్జ్ 21-18, 21-19 తేడాతో జపాన్‌కు చెందిన టకుమా ఒబయాషిపై గెలుపొంది రెండో రౌండ్‌కు చేరుకున్నాడు.

ఉమెన్స్ డబుల్స్‌లో గాయత్రి గోపిచంద్-ట్రీసా జాలి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. రెండో రౌండ్‌లో గాయత్రి జోడీ 21-10, 21-12 తేడాతో మరో భారత జంట ప్రియా-శ్రుతిపై గెలుపొందింది. మరో భారత జంట తనీషా క్రాస్టో-అశ్విని పొన్నప్ప జోడీకి రెండో రౌండ్‌లోనిరాశ తప్పలేదు. జపాన్‌కు చెందిన రుయ్ హిరోకామి-యునా కాటో జోడ చేతిలో 21-17, 21-16 తేడాతో అశ్విని జోడీ పరాజయం పాలైంది.

# 8.3%గా భారత్ ఆర్థికవృద్ధి

## నీతి ఆయోగ్ మాజీ సిఇఒ

**న్యూఢిల్లీ, మార్చి 22:** ఆర్థికవృద్ధిపరంగా భారత్ రానున్న కాలంలో జపాన్, జర్మనీ దేశాలను దాటిమూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా నిలుస్తుందని నీతి ఆయోగ్ మాజీ సిఇఒ అమితాబ్‌కాంత్ చెప్పారు. వచ్చే ఐదేళ్లలో భారత్ వృద్ధిపెరుగుతూనే ఉంటుందన్నారు. భారత్ ఆర్థికవృద్ధి గడచిన మూడు త్రైమాసికాలలో 8.3శాతంగా ఉందని ఐఎంఎఫ్ స్వయంగా వెల్లడించిందని కాంత్ అన్నారు. అంతేకాకుండా ప్రపంచ ఆర్థిక విస్తరణకుగాను వచ్చే దశాబ్దకాలంలో భారత్ 20శాతం వాటాను సమకూరుస్తుందని అన్నారు. 2047 నాటికి భారత్ 35 లక్షల కోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా మారేందుకు దక్షిణాది భారత్ కూడా కీలకం అవుతుందన్నారు. ఇందుకుగాను భారత్ ముందుగా నైపుణ్య శిక్షణ, సామర్థ్యం పెంపుపై దృష్టిసారించిందన్నారు. ప్రపంచ దేశాలకు భారత్ 30శాతం నైపుణ్యం ఉన్న మానవవనరులను అందిస్తోందన్నారు. 2047 నాటికి మరింత పెరుగుతుందని, భారీ కంపెనీలు భారత్‌లో మరింతవృద్ధి నమోదుచేయడంతోపాటు



ఎంఎస్ఎంఇలు, ఎస్ఎంఇలకు కూడా చేదోడువాదోడుగా నిలుస్తాయని, పరిశోధన అభివృద్ధి రంగం మరింతగా పెరుగుతుందని జిడిపిలో ప్రస్తుతం ఉన్న 0.7శాతం నుంచి కనీసం 2.5 నుంచి మూడుశాతం వరకూ వృద్ధిని నమోదు చేస్తుందన్నారు. భారత్‌లో ప్రస్తుతం అమలవుతున్న జిఎస్టీ వల్ల భారీ డివిడెండ్లు అంటే ఆదాయవనరులు అందుతున్నాయన్నారు. అలాగే దివాలా స్మృతిని అమలులోకి తీసుకువచ్చామని, రియల్‌ఎస్టేట్ రెగ్యులేషన్ చట్టంవల్ల ఇన్వెస్టర్లకు భద్రత పెరిగిందని అన్నారు. అంతేకాకుండా ఈ చట్టంవల్ల రియాల్టీలో క్రమశిక్షణ, క్రమబద్ధీకరణ పెరుగుతూ వచ్చిందని మాజీ సిఇఒ వెల్లడించారు.

## ఐటి కంపెనీలకు యాక్సెంచర్ షాక్

**వాషింగ్టన్, మార్చి 22:** యుఎస్ ఆధారిత టెక్ దిగ్గజం యాక్సెంచర్ ఆర్థిక అనిశ్చితి కారణంగా 2024 ఆర్థిక సంవత్సరానికి తన రాబడి అంచనాను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. సవరణ ఫలితంగా ప్రీమార్కెట్ ట్రేడింగ్ షేర్లలో 5.6శాతం క్షీణత ఏర్పడింది. గతంలో 2024 కాలానికి కంపెనీ తన వృద్ధిని 2-5శాతంగా అంచనా వేయగా, ప్రస్తుతం దానిని 1-3 శాతం మధ్యకు తగ్గిస్తున్నట్లు వెల్లడించింది. ఆర్థిక అనిశ్చితులతో క్లయింట్లు కన్సల్టింగ్ సేవలపై ఖర్చులను తగ్గించే సవాలుతో కూడిన పరిస్థితుల మధ్య తాజా గ్రోత్ అంచనాల సర్దుబాటు నెలకొంది. ప్రస్తుతం యాక్సెంచర్ ఐటి కన్సల్టింగ్ సేవల్లో దిగజారిన డిమాండ్‌తో పోరాడుతోంది. దీనికి తోడు ప్రపంచ వ్యాప్తంగా ద్రవ్యోల్బణ పరిస్థితుల దృష్ట్యా సెంట్రల్ బ్యాంకులు అధిక వడ్డీరేట్లను కొనసాగించడంతో తీవ్రమైన పరిస్థితులను చూస్తున్నాయి. టెక్ పరిశ్రమలో డీల్స్ మందగించడంతో యాక్సెంచర్ ఉద్యోగుల తొలగింపులను ప్రారంభించింది. ఉద్యోగులకు తొలగింపుల పరిహారం ఈ యేడాది 450 మిలియన్ డాలర్లకు చేరుకుంటుందని కంపెనీ అంచనా వేస్తోంది. గత యేడాదిలో ఇది 1.1 బిలియన్ డాలర్లుగా ఉన్న విషయం విదితమే. ఈ సమయంలో కంపెనీ దాదాపు 19వేల మంది ఉద్యోగులను తగ్గించింది. ఇక దేశీయ టెక్ దిగ్గజాలైన టిసిఎస్, ఇన్ఫోసిస్ కూడా ఈ యేడాది ప్రారంభంలో నిరుత్సాహకమైన త్రైమాసిక ఫలితాలను ప్రకటించాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా కార్పొరేట్ కంపెనీలు వెచ్చిస్తున్న ఖర్చులో తిరోగమనాన్ని ప్రతిబింబిస్తుంది. గత ఆరు త్రైమాసికాలుగా పరిశ్రమ వృద్ధి క్షీణిస్తున్నట్లు బైర్డ్ ఈక్విటీ విశ్లేషకులు గుర్తించారు.



యాక్సెంచర్ మళ్లీ బలమైన వృద్ధి బాట పెట్టేందుకు కొన్ని సంవత్సరాలు అవసరమయ్యే అవకాశం ఉందని వారు చెబుతున్నారు. ఇతర భారతీయ టెక్ కంపెనీల పరిస్థితులు కూడా కష్టతరంగానే కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ప్రఖ్యాత టెక్ కంపెనీల భవిష్యత్తు ఆర్డర్ బుక్ చాలా వీక్ గ్రోత్ కలిగి ఉన్నాయి. యాక్సెంచర్ కొత్త బుకింగ్‌లు రెండవ త్రైమాసికానికి 2శాతం క్షీణించి 21.58 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. కమ్యూనికేషన్స్, మీడియా అండ్ టెక్నాలజీ విభాగం నుంచి వచ్చే ఆదాయం సంవత్సరానికి 8శాతం తగ్గింది.

## ఎన్‌ఫ్యూజ్ సొల్యూషన్స్ లిస్టింగ్ భేష్

**ముంబై, మార్చి 22:** ఎన్‌ఫ్యూజ్ సొల్యూషన్స్ ఐపిఒ ర్యాలీ చేసింది. కంపెనీ షేర్లు ఎన్ఎస్ఇ ఎస్ఎంఇలో రూ.115కి లిస్టయ్యాయి. బంపర్ లిస్టింగ్ తర్వాత కంపెనీ షేర్లు ఇంట్రాడేలో గరిష్టంగా ఒక్కోటి రూ.120 మార్కుకు చేరాయి. ఇంట్రాడేలో ఈ షేరు 2శాతానికిపైగా క్షీణించి రూ.12 మార్కుకు పడిపోయాయి. ఎన్‌ఫ్యూజ్ సొల్యూషన్ లిమిటెడ్ ఐపిఒ తాజా ఇష్యూ ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.22.44 కోట్లుగా ఉంది. ఐపిఒ కోసం కంపెనీ 23.38 లక్షల తాజా షేర్లను జారీ చేసింది. మార్కెట్లో జాబితా చేయబడిన ఐపిఒ మార్చి 15 నుంచి 19 వరకు రిటైల్ ఇన్వెస్టర్ల కోసం తెరిచి ఉంది. ఈ క్రమంలో ఒక్కో షేరు ప్రైస్ బ్యాండ్ ధరను కంపెనీ రూ.91-96గా నిర్ణయించింది. అలాగే లాట్ పరిమాణాన్ని 1200 షేర్లుగా నిర్ణయించింది. రిటైల్ ఇన్వెస్టర్లు ఒక్క లాట్ కొనుగోలు కోసం రూ.1,15,200 వెచ్చించారు. మార్చి 14న యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి కంపెనీ రూ.6.37 కోట్లను విజయవంతంగా సమీకరించింది. 3 రోజుల సబ్‌స్క్రిప్షన్ సమయంలో ఐపిఒ మొత్తంగా 400 కంటే ఎక్కువ సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది.




## రూ.9.4 లక్షల కోట్ల ఆపిల్ సంపద ఆవిరి!

# వాణిజ్యం

**వాషింగ్టన్, మార్చి 22:** స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో ఏకఛత్రాధిపత్యంతో అపారలాభాలు గడిస్తున్న ఆపిల్‌పై వివిధ దేశాలు కన్నెర్ర చేస్తున్నాయి. మార్కెట్‌లో పోటీ అనేదే లేకుండా గుత్తాధిపత్యం కొనసాగిస్తున్నందుకు ఆపిల్‌పై యాంటీ ట్రస్ట్ చట్టాల ఉల్లంఘన కింద అమెరికా న్యాయశాఖ కేసు దాఖలు చేసింది. ఇప్పటికే ఐరోపా దేశాల్లో ఇలాంటి కేసులు ఎదుర్కొంటున్న ఆపిల్‌కు సొంత దేశంలో కూడా ఇదే పరిస్థితి ఎదురవడంతో ఉక్కిరిబిక్కిరవుతోంది. ఆపిల్ ఇన్వెస్టర్లలో టెన్షన్ పెరుగుతుండడంతో కంపెనీ షేరు ధర భారీగా తగ్గింది. ఆపిల్ షేరు 4.1శాతం మేర క్షీణించడంతో దాని మార్కెట్ విలువలో 113 బిలియన్ డాలర్ల మేర అంటే దాదాపు రూ.9.41 లక్షల కోట్లు తుడిచిపెట్టుకుపోయాయి. ఫలితంగా ఈ యేడాది ఇప్పటివరకు నష్టాలు 11శాతానికి చేరుకున్నాయి. మూడు లక్షల కోట్ల సంపదతో ఒకప్పుడు ప్రపంచంలో అత్యంత విలువైన సంస్థగా పేరు పడ్డ ఆపిల్ తాజాగా నాస్‌డాక్, ఎస్అండ్‌పి సూచీల్లో నిరాశాజనకంగా కనిపించింది. తాజాగా అమెరికా న్యాయశాఖ ఆపిల్‌పై సంచలన ఆరోపణలు చేసింది. మార్కెట్‌పై గుత్తాధిపత్యంలో కస్టమర్ల నుంచి డబ్బులు దండుకుంటోందని ఆరోపించింది. 'ఈ పరిస్థితిని ఇలాగే కొనసాగనిస్తే మార్కెట్‌పై ఆపిల్ పట్టు మరింత బిగుసుకుంటుంది. కంపెనీలు నిబంధనలు ఉల్లంఘిస్తున్నందుకు కస్టమర్లు అధిక ధరలు చెల్లించే పరిస్థితి రాకూడదు' అని న్యాయశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. తన గుత్తాధిపత్యం ఆధారంగా ఆపిల్ కస్టమర్లు, డెవలపర్లు, కంటెంట్ క్రియేటర్లు, ఆర్టిస్టులు, పబ్లిషర్లు, చిన్న వ్యాపారుల నుంచి అధిక మొత్తం వసూలు చేస్తోందని అమెరికా ప్రభుత్వం ఆరోపించింది. మార్కెట్ వర్గాల సమాచారం ప్రకారం, యాప్ స్టోర్ ద్వారా ఆపిల్ అద్భుత లాభాలు గడిస్తోంది. డెవలపర్ల నుంచి యాప్ స్టోర్ 30 శాతం వరకూ కమిషన్ వసూలు చేస్తోంది.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం తీవ్ర ఒడుదుడుకుల మధ్య లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల బలహీన సంకేతాలు, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ సూచీలపై ప్రభావం చూపించాయి. అటు ఐటి షేర్లలో నష్టాలు మార్కెట్ సెంటిమెంట్‌ను మరింత దెబ్బతీశాయి. శుక్రవారం ఉదయం 72,231 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమైన సెన్సెక్స్ కాసేపటికే 72,172 పాయింట్లకు పడిపోయింది. మధ్యాహ్నం తర్వాత కాస్త కోలుకున్న సూచి ఒక దశలో 73వేల మార్క్‌ను దాటింది. ఆ తర్వాత మళ్లీ అమ్మకాల ఒత్తిడికి గురైంది. చివరికి 190.75 పాయింట్లు పెరిగి 72,831.94 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 84.80 పాయింట్లు పెరిగి 22,096.75 పాయింట్ల వద్ద నిలిచింది. ఇంట్రాడేలో 72,172పాయింట్ల కనిష్టానికి పడిపోయింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.34 పైసలు క్షీణించి రూ.83.47గా ముగిసింది. మెటల్, ఆటో, రియాల్టీ, ఎఫ్ఎంసిజి, హెల్త్‌కేర్ రంగాల సూచీలు రాణించాయి. ఐటి షేర్లు 2శాతానికిపైగా కుంగాయి. నిఫ్టీలో యుపిఎల్, మారుతి సుజుకి, హీరో మోటార్స్, బజాజ్ ఆటో, సన్‌ఫార్మా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. విప్రో, ఇన్ఫోసిస్, ఎల్‌టిఐ మైండ్‌ట్రీ, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టిసిఎస్ షేర్లు నష్టాల్లో ముగిసాయి.




## స్పైస్‌జెట్ క్రెడిట్ సూయిస్ బకాయిలు చెల్లింపు

**ముంబై, మార్చి 22:** దేశీయ విమాన సంస్థ స్పైస్‌జెట్ తన బకాయిలను క్లియర్ చేసిందని క్రెడిట్ సూయిస్ బ్యాంకు శుక్రవారం సుప్రీంకోర్టుకు తెలిపింది. బ్యాంక్ రిక్వెస్ట్ మేరకు ఈ కేసు విచారణను జులై నెలాఖరుకు వాయిదా వేసింది. ఈ వివాదం నవంబర్ 2011 నాటి నుంచి సాగుతుంది. అప్పటి కళానిధి మారన్ యాజమాన్యంలోని స్పైస్‌జెట్, ఎస్ఆర్ టెక్నిక్స్‌తో 10 సంవత్సరాల ఎయిర్ క్రాఫ్ట్ సర్వీసింగ్ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. అయితే ఒప్పందం ప్రకారం చెల్లింపులను స్వీకరించడానికి అన్ని హక్కులను క్రెడిట్ సూయిస్‌కు అప్పగించగా, స్పైస్‌జెట్ దాదాపు రూ.200 కోట్లకుపైగా చెల్లింపులు చేయకపోవడంతో సూయిస్ బ్యాంకు పిటిషన్ దాఖలు చేసింది. ఈ కేసులో భాగంగా గత విచారణలో చెల్లింపులను ఆలస్యం చేయవద్దని కోర్టు స్పైస్‌జెట్‌ను ఆదేశించింది. అయితే కోర్టు ఆదేశాలను సంస్థ ఉన్నతాధికారులు ఉద్దేశపూర్వకంగా పాటించడం లేదని ఆరోపిస్తూ ధిక్కార చర్యలను తీసుకోవాలని క్రెడిట్ సూయిస్ మార్చి 2023లో పిటిషన్ దాఖలు చేసింది. ఫిబ్రవరి 15 నాటికి చెల్లించాల్సిన 15 మిలియన్ డాలర్లలో 13.75 మిలియన్ డాలర్లు మాత్రమే అందుకున్నట్లు క్రెడిట్ సూయిస్ కొద్ది కాలం క్రితం కోర్టుకు తెలిపింది. పెండింగ్‌లో ఉన్న బకాయిలను మార్చి 15 లోగా చెల్లించాలని కోర్టు ఎయిర్ లైన్‌ని ఆదేశించగా, తాజాగా స్పైస్‌జెట్‌బకాయిలను క్లియర్ చేసిందని క్రెడిట్ సూయిస్ సుప్రీంకోర్టుకు తెలపడం విశేషం.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.